ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, జూలై 22, 2002

11శా. స. VIII స. వాల్యూం -- VI సంబరు -- 6

శకసంవత్సరము - 1924, ఆషాఢం - 31

**MONDAY, THE 22nd JULY, 2002**

**11 L.A. VIII S. VOL-- VI No. - 6**

***31- ASHADH , 1924 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

-------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఎనిమిదవ సమావేశము : ఆరవరోజు )
**సోమవారము, జూలై 22, 2002**
**సభ ఉ. గం. 8 .30 ని. లకు సమావేశమైంది**
( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. అర్జీల సమర్పణ

6. సభాసమక్షంలో ఉంచిన పత్రములు

7. ప్రభుత్వ బిల్లులు

    1. 2002, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉపలోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు
    2. 2002, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు) (సవరణ)బిల్లు
    3. 2002, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినవి)

8. ప్రకటన

    ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

    రాష్ట్రంలో పనికి ఆహార కార్యక్రమం అమలులోని అవకతవకల గురించి

10. ప్రభుత్వ తీర్మానము

    పనికి ఆహార కార్యక్రమాన్ని రాష్ట్రంలో యింకా కొనసాగించాలని కేంద్రాన్ని కోరుతూ

11. చట్టబద్ధ తీర్మానము

    1. 2002, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్సు ఆర్డినెన్సును నిరాకరిస్తూ

12. ప్రభుత్వ బిల్లు

    1. 2002, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్సు బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 9/2002)

13. చట్టబద్ధ తీర్మానము

    2. 2002, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కలిగించు (సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

14. ప్రభుత్వ బిల్లు

    2. 2002, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయముల అభివృద్ధికి వీలు కలిగించు (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 10/2002)

15. చట్టబద్ధ తీర్మానము

    3. 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

16. ప్రభుత్వ బిల్లు

    3. 2002, ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల (రెండవ సవరణ) బిల్లు

ఎల్.ఎ.బిల్లు 11/2002

17. ప్రకటన

    ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

----------

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకసిర):– అధ్యక్షా, రాష్ట్రములో 280 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకొన్నారు.

శ్రీ నోముల నర్శింహయ్య (నక్రెకల్):– నల్గొండ, సిరిసిల్లా, దుబ్బాక తదితర గ్రామాల్లో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు.

శ్రీ కె.చంద్రశేఖరరావు (సిద్ధిపేట):– అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. మీరు వెంటనే చర్చకు అనుమతినివ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట):- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్థులకు 2000 సంవత్సరం జూలై నుండి డి.ఎ. ఇవ్వడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ చెల్లిస్తోంది.

(అంతరాయం)

( కాంగ్రెస్, బి.జె.పి. సి.పి.ఐ.(ఎమ్), టి.ఆర్.ఎస్. పార్టీలకు సంబంధించిన శాసనసభ్యులు తమ తమ స్థానాల్లో నిలబడి తామిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై మాట్లాడడానికి ప్రయత్నించారు)

MADAM SPEAKER: Let me first read out the Adjournment Motions.

An Adjournment Motion given notice of by Sri Y.S. Rajasekhara Reddy and others, Sri Indrasena Reddy and others, Sri K. Chandrasekhar Rao and others and Sri Nomula Narasimhaiah and others with regard to " Deplorable condition of the weavers and failure of the Government inspite of its repeated assurances to help them, leading to many suicides by Weavers in the State ", has been disallowed.

శ్రీనోముల నర్సింహయ్య :- మీరు తెలుగులో చదవండి మేడమ్. తెలుగులో చదివితే కనీసం ప్రజలైనా వింటారు.

మేడమ్ స్పీకర్ :- మీరు ఇంగ్లీష్‌లో ఇచ్చారు కదా.

మేడమ్ స్పీకర్ :-దయచేసి సభ్యులు కూర్చోండి. నేను అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అలౌ చేయడం లేదు. మీరు రూల్ 304 క్రింద గానీ, రూల్ 74 క్రింద గానీ వస్తే నేను అలౌ చేసే విషయం పరిశీలిస్తాను. రఘువీరారెడ్డి గారు మీరు ఎస్.ఎన్.క్యూ. ఒకటి ఇచ్చారు. దాన్ని నేను అడ్మిట్ చేస్తాను. మీరు అప్పుడు మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగస్థులకు 2000 సంవత్సరం జూలై నుండి డి.ఎ. ఇవ్వడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ చెల్లిస్తోంది. అలాగే దేశంలోని ఇతర రాష్ట్రాలన్ని డి.ఎ.ని చెల్లిస్తున్నాయి. ప్రతి విషయంలోను ఇతర రాష్ట్రాలతో పోల్చుకొనే ఈ ప్రభుత్వం, రాష్ట్రంలోని రిటైర్డ్ ఉద్యోగస్థులకు డి.ఎ. ఇవ్వడానికి ఎందుకు వెనుకాడుతోంది. రిటైర్డ్ ఎంప్లాయిస్ అంత పనికిరాకుండా ఉన్నారా?

మేడమ్ స్పీకర్ :-దయచేసి సభ్యులు కూర్చోండి. నేను అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని అలౌ చేయడం లేదు. మీరు రూల్ 304 క్రింద గానీ, రూల్ 74 క్రింద గానీ వస్తే నేను అలౌ చేసే విషయం పరిశీలిస్తాను.

ఎన్.ఇంద్రసేనారెడ్డి :- ఓ.కె.

## నక్షత్రపు గురుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### దళితుల అభ్యున్నతికి అభివృద్ధి కార్యక్రమాలు

ప్రశ్న నెం.41(4973)

సర్వశ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి(అల్లూరు), గద్దె బాబూరావు(చీపురుపల్లి), డి. శివరాం(కందుకూర్) - గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ)  దళితుల అభ్యున్నతి కోసం రూ.570 కోట్ల పెట్టుబడి వ్యయంతో ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించిన విషయం వాస్తవమేనా?

ఆ)  అంటరానితనం వంటి సాంఘీక దురాచారాల నిర్మూలనకు ఉద్యమాలపై దృష్టిని కేంద్రీకరిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?ఇ) అయితే, దళితులపై దాడును నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

ఇ) అయితే, దళితులపై దాడును నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ జె.ఆర్. పుష్పరాజ్ )**

అ)  సంక్షేమ, అభివృద్ధికర కార్యక్రమాల ద్వారా షెడ్యూలు కులాలవారి అభ్యుదయం కోసం ప్రభుత్వం 2002-03 సంవత్సరంలో రూ.642.75 కోట్ల మొత్తాన్ని ఆమెదించింది.  ఇంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు కులాల సహకార ఆర్థిక సహాయ సంస్థ, 2002-03 సంతవ్సరంలో 1,12,040 మంది షెడ్యూలు కులాలకు చెందిన లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించడానికి రూ.180.75 కోట్లతో ఒక కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తున్నది.

ఆ)  అవునండి.  అంటరాని తనాన్ని నిర్మూలిరచడానికి, షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలవారిపై అత్యాచారాల నివారణకు గానూ, 2001, నవంబరు 1వ తేదీ నుండి 3వ తేదీ వరకు ఒక ముమ్మర ఉద్యమాన్ని ప్రారంభించడమయింది.  ఈ ఉద్యమానికి తరువాయిగా అన్ని జిల్లాలలోనూ కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు ఒక నిరంతర కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

ఇ)  శాంతి సంఘాలు, అవగాహన శిబిరాలను రూపొందించడం, గుర్తించిన ప్రాంతాలలో అవగాహన కేంద్రాలు వర్కుషాపులను ఏర్పాటుచేయడం, అత్యాచారాలు ఎక్కువగా జరిగే జిల్లాలలో ప్రత్యేక అధికార్లను నియమించడం, గుర్తించిన జిల్లాలను జిల్లాకలెక్టర్లు, ఎస్.పి. ఆర్.డి.ఓ., డెప్యూటి పోలీసు సూపరింటెండెంట్లు సాధ్యమైనంత తరచుగా సందర్శించడం, ద్వారా వివిధ చర్యలు తీసుకోవడం, 9 ప్రత్యేక సెషన్స్ కోర్టులను ఏర్పాటు చేయడం, శాశ్వత ఎస్.సి, ఎస్.టి. కమీషన్‌ను ఏర్పాటు చేయడం, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషల్లో పోస్టర్ల ద్వారా పి.సి.ఆర్. పి.ఓ..ఎ. చట్టంలోని నిబంధనలకు విస్తృత ప్రచారం కల్పించడం వంటి వివిధ ఇతర చర్యల ద్వారా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల వారిపై జరిగే దాడుల నివారణకు ప్రభుత్వం, చర్యలు తీసుకున్నది.

శ్రీ ఆదాల ప్రభాకరరెడ్డి:-  అధ్యక్షా, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రములో ఎస్.సి. ఎస్.టి. ల అభివృద్ధి కార్యక్రమాలను చాలా ముమ్మరంగా చేస్తున్నారు.  మంత్రి గారు సమాధానం చెపుతూ రూ.642.75 కోట్లను బడ్జెటులో కేటాయించామని అన్నారు. అందు రూ.180 కోట్లతో కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నదని చెప్పారు.  సంతోషం.

ఉ.8.40

ఇంకా  మెరుగైన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా అనేక సందర్భాలలో ముఖ్య మంత్రి గారు చెప్పారు.   మనకు స్కావెంజర్స్ రీహెబిలిటేషన్ గా గత సంవత్సరం ఎంత ఖర్చు పెట్టారు?  ఈ సంవత్సరం ఎంత ఖర్చు పెట్టబోతున్నారు?  ఏ ఏ పథకాలను అమలు చేస్తున్నారో మంత్రి గారు తెలియజేయాలి.  ఎస్.సి, ఎస్‌టి హాస్టల్స్‌లో మేనేజ్‌మెంట్  ఇంప్రూవ్ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో  తెలియజేయాల్సిందిగా  వారిని కోరుతున్నాను.   అన్ని కార్యక్రమాలలో ఈ హాస్టల్స్ మేనేజ్‌మెంట్  ఇంప్రూవ్‌మెంట్‌కై చేపడుతున్న చర్యలు, ల్యాండ్ పర్చేజ్ , ల్యాండ్ డెవలప్‌మెంట్,  హార్టి కల్చర్  డెవలప్‌మెంట్ కార్యక్రమాలు  చేస్తున్నాము అంటున్నారు.  వాటి ఫీడ్ బ్యాక్ తెలియజేయాలి.   కమ్యూనిటీ హాల్స్‌కు  గతంలో రూ.1.00 లక్ష ఇచ్చేవారు.  అవి  కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి చాలడం లేదు.   కనుక దానిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నారా?  అలాగే

బ్యాక్ లాగ్ పోస్ట్‌ల భర్తీ చేయడానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు? ఎప్పటిలోగా భర్తీ చేస్తారు అన్న విషయాలను మంత్రి గారిని తెలుపవలసిందిగా కోరుతున్నాను.

డా. డి. శివరాం ః- మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలో దళితుల సంక్షేమం, సౌభాగ్యం కొరకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఇతర రాష్ట్రాల కన్నా చాలా ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే. ఐతే నేను మీ ద్వారా మంత్రి గారిని కోరేది ఈ ఎస్‌సి కార్పొరేషన్స్ ద్వారా దళితులకు ల్యాండ్ పర్చేస్ స్కీము క్రింద సాగు భూమిని , నివాస స్థలాలను గత సంవత్సరం ఎంత చేశారు? ప్రభుత్వానికి ఎన్ని ప్రపోజల్స్ వచ్చాయి? ఆ ప్రపోజల్స్‌లో ఎన్నిటిని శాంక్షన్ చేశారు ? అసలు ఈ విషయాలు మంత్రి గారి దృష్టికి వచ్చాయా? వీటి ప్రాసెస్ విషయంలో చాలా డిలే జరుగుతున్నది. రమారమి ప్రతి కేసుకూ రెండు మూడు సంవత్సరాల సమయం పడుతున్నది . వీటిని స్పీడప్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదా?

కాలనీస్‌లోని లబ్ధిదారులకు కాలనీలలో ఇళ్ల వంటి సదుపాయాలే కాకుండా ఇతర సదుపాయాలు కూడా ఇస్తామంటున్నారు. రాష్ట్ర ప్రయోజనాల యొక్క ఇంటెన్సిటీని డెవలప్ చేయడానికి ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా, ఇతర డిపార్ట్‌మెంట్స్ ద్వారా కార్యక్రమాలు చేపడతారా?

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి (వెంకటగిరి)ః- అధ్యక్షా, మంత్రి గారు సమాధానంలో అన్ని విధాలా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లుగా చెప్పారు. మన దేశంలో గాంధిగారు, ఎన్నో సంస్థలు, ఎందరో వ్యక్తులు ఎన్నో సంవత్సరాలుగా ఈ అంటరానితనాన్ని పారద్రోలాలని కృషి చేశారు. అయినప్పటికీ ఇంకా ఈ అంటరానితనం మన రాష్ట్రంలో ఉండటం సిగ్గుచేటు. ప్రత్యేకించి చిత్తూరు జిల్లా, కుప్పం నియోజక వర్గంలో గూడపల్లి, శాంతిపురం, వేపంజరి నియోజ□క వర్గంలో పూతలపట్టు, గుడిపాడెం మండలలాలలో ఇప్పటికీ ఒక టీ బంక్‌లో టీ త్రాగడానికి అగ్రవర్ణాల వారికి ఒక గ్లాసు, దళితులకు వేరొక గ్లాసుతో అంటరానితనాన్ని పాటిస్తున్న విషయంపై ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నదో చెప్పవలసిందిగా కోరుతున్నాను. మా సహచర సభ్యులు తిప్పేస్వామి నియోజక వర్గంలో కూడా ఈ వివక్ష ఉన్నట్లు వారు చెబుతున్నారు. వారు కూడా తమరు అవకాశం ఇస్తే ప్రశ్న అడగాలనుకుంటున్నారు. ఇది యదార్థమా కాదా మంత్రి గారు తెలియజేయాలి

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం)ః- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు దళితులకు కల్పిస్తున్నామని చెబుతున్నారు. పతి నియోజక వర్గానికి నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించే నిమిత్తం ప్రభుత్వం షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టించి వారికి అద్దెకు ఇచ్చే ప్రపోజల్స్ ఏమైనా ఉన్నాయా? అలాగే ఎస్.సి, ఎస్.టిల కమిషన్‌ను నియామకం చేశారా? చేసినట్లైతే, ఛైర్మన్ మరియు సభ్యుల పేర్లు తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం)ః- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు దళితులకు కల్పిస్తున్నామని చెబుతున్నారు. పతి నియోజక వర్గానికి నిరుద్యోగులైన యువకులకు ఉపాధి కల్పించే నిమిత్తం ప్రభుత్వం షాపింగ్ కాంప్లెక్స్‌లు కట్టించి వారికి అద్దెకు ఇచ్చే ప్రపోజల్స్ ఏమైనా ఉన్నాయా? అలాగే ఎస్.సి, ఎస్.టిల కమిషన్‌ను నియామకం చేశారా? చేసినట్లైతే, ఛైర్మన్ మరియు సభ్యుల పేర్లు తెలియజేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

ప్రభుత్వం దళితులకు ఇచ్చిన బంజరు భూములు, వాటికి సంబంధించిన ఛానల్స్ త్రవ్వకం, అలాగే వారికి ఇచ్చిన పట్టా భూములను సాగులోకి తేవడానికి ప్రభుత్వం ప్రయత్నించినా సాగులోకి తెచ్చే వీలులేని పరిస్థితులు ఉన్నాయి. కనుక ప్రభుత్వం వారి భూములను సాగులోకి తెచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నదా?

దళిత వాడలలో విద్యుత్ సౌకర్యాలు లేక వాడలు అంధకారంలో ఉన్నాయి. కనుక ప్రత్యేకంగా వారికి విద్యుత్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, మంత్రి గారిని స్ట్రైట్‌గా ఒక విషయం స్పష్టం చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రత్యేకంగా దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం రూ.570 కోట్లు వ్యయం చేసినది వాస్తవమే కదా? వారి సమాధానం వారు చెప్పారు. తమ ద్వారా మంత్రి గారిని అడిగేది భారత సర్కార్ దళితులకు సంబంధించి వారు దోపిడీకి గురైనపుడు పునరావాసం కల్పించడం కోసం కొంత డబ్బు కేటాయించింది. ఆ డబ్బు ఏ ఏ జిల్లాలలో ఎంత ఖర్చుపెట్టడం జరిగిందన్న వివరాలు తమ వద్ద ఉన్నాయా? అలాగే వారి అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు మీ ప్రభుత్వం రిలీజ్ చేసిందా లేదా అన్న విషయాన్ని స్పష్టం చేసినట్లయితే వారి అనుమానాలు పోతాయి.

శ్రీ కె. చంద్ర శేఖర రావు :- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. మంత్రి గారు ఎస్.సి అభివృద్ధి కొరకు చాలా కార్యక్రమాలు చేస్తున్నామంటున్నారు. 1996-97 నుంచి దళితుల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు గాను రూ. 379.77 కోట్లు నిధులు విడుదల చేసిన మాట వాస్తవమా? అయితే ఆ డబ్బును పూర్తిగా ఖర్చు పెట్టలేదు. కేవలం రూ 229 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇది వాస్తవమో కాదో మంత్రి గారు చెప్పాలి. వారు అన్ని విషయాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామంటున్నారు. గవర్నమెంట్ బడ్జెట్ సోర్స్ నుంచే నేను ఈ లెక్కలు చెబుతున్నాను. 1996-97 సంవత్సరంలో కేటాయింపులు రూ. 351.81 కోట్లు ఉంటే ఖర్చు చేసినది రూ.328.76 కోట్లు. అలాగే 1997-98 సంవత్సరంలో రూ. 426.11 కోట్లు కేటాయించబడగా, ఖర్చు చేసినది రూ. 318 కోట్లు మాత్రమే. అలాగే 1998-99 సంవత్సరంలో రూ. 442 కోట్లు కేటాయించగా, రూ. 435 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. 1999-2000 సంవత్సరంలో రూ.471 కోట్లు ఖర్చు చేయగా రూ. 364 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అలాగే 2000-01 సంవత్సరంలో రూ.532 కేటాయించగా రూ. 474 కోట్లు ఖర్చు చేశారు. ఇది వాస్తమా కాదా? ఒక్క సంవత్సరం కూడా దళితుల సంక్షేమం కోసం కేటాయించిన దానిని ఖర్చు పెట్టని మాట వాస్తవమా కాదా?

శ్రీ కె.జయరాం (సింగనమల):- అధ్యక్షా, 1-1- 2001 సంవత్సరంలో 50 శాతం అంటరాని తనం మీద కాంపైన్ నిర్వహించడం జరిగింది. ఇలాంటి కాంపైన్స్ తరచూ జరిగితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. అందుకోసం ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? దళితులలో అవేర్‌నెస్ రావాలంటే చాలామంది దళితులు విద్యా వంతులు కావలసి వుంది. బడికి వెళ్లే పిల్లలలో డ్రాపౌట్స్ , మధ్యలో స్కూలు మానివేయడాలూ, అసలు పాఠశాలలకు పోకపోవడం వంటి వాటిని ఇంటెన్సిఫై చేసి అందరు పిల్లలను స్కూలుకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా భూములు కొనుగోలు చేసి ఎస్‌సిలకు ఇస్తున్నారు. అయితే అలా భూములను సేకరించడానికి ఇంకా ఎక్కువ అమౌంటును కేటాయించడానికి ఏమైనా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదా? అదే విధంగా దళితులపై జరుపబడుతున్న ఎట్రాసిటీస్ రెవ్యూ జిల్లా కలెక్టర్, ఎస్‌పి ల ఆధ్వర్యంలో జరుగుతున్నది. దానిలో ఎస్‌సి ప్రజాప్రతినిధులను ఆయా జిల్లాలలో సభ్యులుగా చేసినట్లయితే బాగుంటుంది. ఈ విషయమై మంత్రి గారు ఆలోచన చేస్తారా?

శ్రీ జె. ఆర్. పుష్పరాజ్ :- మేడమ్ స్పీకర్, ప్రభాకర రెడ్డి గారు ఎంతమంది స్కావెంజర్స్‌కు రిహెబిలిటేషన్ కల్పించారని అడిగారు. 2001-02 సంవత్సరంలో స్కావెంజర్స్ రిహెబిలిటేషన్ స్కీము కింద రూ. 32.05 కోట్లు వెచ్చించడం జరిగింది.
ఉ.8.50

తద్వారా 16,484 మంది స్కావెంజర్సు, వాళ్ల మీద మీద ఆధారపడ్డ జీవించే వారిని రిహ్యాబిలేటేట్ చేయడం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 23.9 కోట్ల రూపాయలు స్కావెంజర్సు రిహ్యాబిలిటేషన్ కోసం ఇయర్‌మార్కు చేయడం జరిగింది. ఈ సంవత్సరం చివరికి స్కావెంజర్సు, బాండెడ్ లేబర్, జోగిన్‌లకు రిహ్యాబిలిటేషన్ ప్రోగ్రామ్ పూర్తి చేయడం జరుగుతుంది. ఎస్.సి., ఎస్.టి., 22,982 బ్యాక్‌లాగ్ పోస్టులు వుంటే కేవలం 3,153 పోస్టులు మాత్రమే భర్తీ చేయవలసి వున్నది. అందులొ 1412 పోస్టులు ఎస్.సి.లకు , 1741 పోస్టులు ఎస్.టి.లతో భర్తీ చేయవలసి వున్నది. హాస్టల్సులో మంచి అనువైన వాతావరణం కల్పించడంతోబాటు ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు అన్నీ భర్తీ చేయడం జరుగుతోంది. బయో మెట్రిక్ ఫింగర్ ప్రింటుసు మిషన్సు కూడా దశల వారిగా ఇన్‌స్టాల్ చేయడం జరుగుతోంది. అందులో భాగంగానే ఇప్పటికి 200 మిషన్సు బి.సి., ఎస్.సి. హాస్టల్సులో ఇన్‌స్టాల్ చేయడం జరిగింది. రాజ్యలక్ష్మిగారు అంటరానితనం చిత్తూరు జిల్లాలో వుందని ప్రస్తావించడం జరిగింది. ఈ సమస్యను గురించి పార్టీలకు అతీతంగా అందరం కూడా ఆలోచించవలసిన అవసరం వుంది. ఆధునిక యుగంలో మానవుడు చంద్రమండలానికి చేరగల్గుతున్నాడు. ఈనాడు ఈ అంటరానితనం ఇంకా కొనసాగడం చాలా అమానిషం . దాని గురించే రాష్ట్ర ప్రభుత్వం జస్టీస్ పున్నయ్యగారి కమీషన్ నియామకం చేయడం జరిగింది. జస్టీస్ పున్నయ్యగారు 23 జిల్లాలు పర్యటన చేసి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇస్తే 42 సిఫార్సులకు యధాతథంగా ఆమోదించడం జరిగింది. వాటి అమలు కోసం జి.ఒ.లు ఇచ్చిన సంగతి ఈ సందర్భంగా నేను సభ దృష్టి తీసుకొని వస్తున్నాను.

అందులో ప్రధానమైనటువంటి 36వ రికమెండేషన్ దళితవర్గాల ప్రజలయొక్క ప్రయోజనాలు కాపాడే దానికి ఒక శాశ్వతమైనటువంటి ఎస్.సి., ఎస్.టి. కమీషన్ నియామకం బిల్లును గత అసెంబ్లీ సమావేశాల్లో ఆమోదించిన సంగతి సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. వేమాగారు, కమీషన్ ఛైర్మన్, మెంబర్సు నియామకం జరిగిందని తెలిసిందని చెప్పారు. ఈ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం జరిగింది, ఆమోదం వచ్చిన తరువాత కమీషన్ నియామకం జరుగుతుంది. అంటరాని తనం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే పరిమితమైనది కాదు, సామాజిక రుగ్మతను రూపుమాపడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొని పారదర్శకతతో చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తావున్నాము. భారతదేశంలో అన్నీ రాష్ట్రాలలో ఉన్నది. అంతర్జాతీయ వేదికలో అంటరాని తనం లేదని చెప్పారు. అంటరాని తనం ఉన్నదని చెప్పి ప్రగాఢంగా నమ్మి కమీషన్ నియామకానికి సత్వర చర్యలు తీసుకున్నది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే అని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. జయరామ్‌గారు డ్రాప్‌అవుట్సు నివారణకు చర్యలు తీసుకుంటారా అని అడిగారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ 1997 సంవత్సరంలో బ్యాక్‌టు స్కూలు ప్రోగ్రామ్ పెట్టి 4 లక్షల మందిని తిరిగి సూల్సులో చేర్పించడం జరిగింది. ఈ రోజు మూడు లక్షల మంది కొనసాగుతున్నారు. మొన్న వేసవిలో కూడా 50వేల మందిని బ్యాక్‌టు స్కూల్ ప్రోగ్రాములో చేర్చుకోవడం జరిగిందని చెప్పి ఈ గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

SRI K. CHANDRASEKHAR RAO: Madam, you have to come to our rescue. He did not answer to our questions.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: చంద్రశేఖరరావుగారు 25 నిముషాలు అయినది ఒక ప్రశ్ననే చర్చిద్దామంటే చర్చించండి నాకు అభ్యంతరం లేదు. ఒక్క క్వొశ్చన్‌కు 6 నిముషాలు మనకు 10 ప్రశ్నలు ఉంటాయి 60 నిముషాలలో పూర్తి చేసుకోవాలి.. ఒక ప్రశ్నకు 20 నిముషాలు అయితే ఎట్లాగండి, దయచేసి సహకరించండి, మీరు సీనియర్ సభ్యులు.

SRI K. CHANDRASEKHAR RAO: This is not the way. The Minister did not answer our questions. This is undemocratic.

(అంతరాయం)

శ్రీ జె.ఆర్. పుష్పరాజ్: అధ్యక్షా, చంద్రశేఖరరావుగారు బడ్జెట్ విషయాన్ని ప్రస్తావన చేయడం జరిగింది. 199697లో 354.35 కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ నాడు 642.75 కోట్ల రూపాయలకు బడ్జెట్ పెంచడం జరిగింది. అంటే 81.75 శాతం పెంచడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అన్నీ మొత్తాలను ఖర్చు చేయడం జరిగిందని సభా ముఖంగా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ కె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, ప్రభుత్వ వైఖరికి నిరసన తెలియచేస్తూ కూర్చొంటున్నాను.

## బొర్రా గుహల సమీపాన త్రవ్వకాలు

ప్రశ్న నెం .42(5176)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌరవనీయులైన గనులు, భూగర్భశాస్త్ర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) పెక్కు ప్రయివేటు గనుల కంపెనీలు బొర్రా గుహల చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఖనిజాల కోసం త్రవ్వకాలు జరుపుతూ, ఆ గుహల సౌందర్యానికి హానికలిగిస్తూ, ఆ ప్రాంతాలలో నివశిస్తున్న గిరిజనుల జీవితాలకు నష్టం కలిగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసా;

ఆ) అయితే, ఆ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు భూగర్భశాస్త్ర శాఖ మంత్రి ( శ్రీమతి ఎ. ఉమామాధవరెడ్డి)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి:అధ్యక్షా, ఈ ప్రశ్నకు నా మీద చాలా ప్రెజర్ వచ్చింది. మంత్రిగారు చెప్పిన సమాధానానికి ప్రస్తుతానికి కొంతమేర అంగీకరిస్తున్నాను. బొర్రా గుహల చుట్టుప్రక్కల ప్రాంతాలలో గనులు త్రవ్వడానికి నిషేధించారు. కాని ఈ యొక్క గనులు త్రవ్వకానికి కల్యాణి మినరల్సు, పెర్లెక్స్ ఇండియా లిమిటెడ్, బొర్రా మైకా మైన్సు, అసోసియేటడ్ మైకా ఎక్స్‌పోర్ట్సు ఇలా కొన్ని ప్రయివేటు సంస్థలకు ప్రభుత్వం ఇంతకుముందు మైనింగ్‌కు ఇచ్చిన మాట వాస్తవమా?

ఉ.9.00

ఆ రోజునుండి విశాఖ ఏజన్సీ ప్రాంతంలో ఉండే గిరిజనులు ఏదోరకంగా మైనింగ్ విషయంలో పోరాటం సాగిస్తూనే ఉన్నారు. సమత అనే ఒక స్వచ్ఛంధ సంస్థ అట వికి ప్రాంతంలోని ఖనిజాలు వారికే చెందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్ట్‌కు వెళ్లింది. ఫలితంగా 1997 జులైలో సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చింది. ఆ తీర్పులు గిరిజన ప్రాంతాల్లోని ఖనిజాల త్రవ్వకాల విషయంలో గిరిజనులు కానివారిని అనుమతించవద్దని, గిరిజనులకే కేటాయించాలని చెప్పటం జరిగింది. అప్పటినుండి ప్రైవేటు వ్యక్తులను ఆపివేసి గిరిజనులకే ఇస్తున్నారు. మంత్రిగారు చెప్పింది కూడా కొంతవరకు నేను అంగీకరించాను, అంగీకరించలేదని చెప్పలేదు. ఈ తీర్పును అనుసరించి పులి అనే పేరుగల పరాయి ప్రాంతానికి చెందిన గిరిజనుడు అక్కడకు

వచ్చి ఖనిజాల త్రవ్వకం సాగిస్తూ ఆ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులను చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. పోయిన నెల 13వ తారీఖున బొర్రాగుహలకు దగ్గరలోని జీలుగడ్డ గ్రామంలో 12 గ్రామాల గిరిజనులు ప్రభుత్వ నిర్ణయాలకు నిరసనగా ఆదివాసి ఐక్యవేదిక అనేది ఏర్పాటుచేశారు. బొర్రాగుహల చుట్టుప్రక్కల విలువైన ఖనిజాలైన బాక్సైట్, డోలమైట్, కాల్సైట్, హై గ్రేడ్ లైమ్‌స్టోన్ మొదలైనవి ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి విలువకలిగి రంగురాళ్లు కూడా బొర్రాగుహలవద్ద ఉన్నాయి. భవిష్యత్తులో మైనింగ్ కార్యకలాపాలను మొదలుపెట్టి తిరిగి ఈ ఖనిజాలను వెలికితీయాలని ప్రభుత్వం సంకల్పించినప్పుడు ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీస్‌గా ఏర్పాటుచేసి ఆ ప్రాంత గిరిజనులకు మాత్రమే ఆయా పనులు అప్పగించాలని కోరుతున్నాను. గిరిజనులు కడుపునిండా తినడానికి తిండి కూడా లేని బ్రతుకులు బ్రతుకుతున్నారు కాబట్టి వారికి ఆర్థిక స్తోమత కల్పించే దిశలో ప్రభుత్వంతరపున చేయూత ఇచ్చి ఉపాధి కల్పిస్తామని సభాముఖంగా హామీ ఇవ్వవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న బొర్రా గుహలకు మైనింగ్ కార్యకలాపాలవలన ఎటువంటి హాని కలుగకుండా చూస్తామని ప్రభుత్వం సభాముఖంగా హామీ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి ఎ. ఉమా మాధవరెడ్డి: సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అక్కడ ఉన్న గిరిజనులతో సొసైటీలను ఏర్పాటుచేసి రాబోయే కాలంలో ఇవ్వబోయే లీజులను వారికే ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు రామకృష్ణారెడ్డిగారు అడిగినట్లు అక్కడ ఇల్లీగల్ మైనింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటున్నాము. ముందుముందు ఇల్లీగల్ మైనింగ్ జరగకుండా పూర్తి స్థాయిలో అన్ని చర్యలూ తీసుకుంటామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## లిడ్‌క్యాప్ పార్కుల ఏర్పాటు

ప్రశ్న సంఖ్య. 43 (4942)

సర్వశ్రీ డి. ఉమామహేశ్వరరావు(నందిగామ), కొండబాల కోటేశ్వరరావు(మధిర) – గౌరవనీయులైన ఉపాధికల్పన, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి తత్సంబంధ సర్వీసులు, చిన్నతరహా పరిశ్రమలు, ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి, లిడ్‌క్యాప్, డ్వాక్రాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో రూ.120 కోట్ల వ్యయంతో లిడ్‌క్యాప్ (తోలు పరిశ్రమాభివృద్ధి సంస్థ) పార్కులను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా?
ఆ) తొమ్మిది జిల్లాలలో మూడు దశలలో ఈ పార్కులను ఏర్పాటుచేయాలని కూడా నిర్ణయించిందా?
ఇ) అయితే, మిగిలిన జిల్లాల్లో అట్టి పార్కులను ఏర్పాటుచేయడానికి ఎంతకాలం పడుతుంది?

**ఉపాధికల్పన, ఇన్ఫర్మేషన్ టెక్నాలజి తత్సంబంధ సర్వీసులు, చిన్నతరహా పరిశ్రమలు, ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి, లిడ్‌క్యాప్, డ్వాక్రాశాఖామంత్రి (శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి):**

అ) అవునండీ. రూ.284 కోట్ల మొత్తం పెట్టుబడి వ్యయంతో 5 సంవత్సరాల కాలంలో 94 తోలు పరిశ్రమ పార్కులను ఏర్పాటుచేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయినది.
ఆ, ఇ) ప్రస్తుత సంవత్సరంలో 9 జిల్లాల్లో మొదటి దశగా 7 చిన్నతరహా, 2 మధ్యతరహా, 1 భారీ లెదర్ పార్కులను ప్రతిపాదించడమైనది. రాబోవు 5 సంవత్సరాలలో దశలవారీగా ఈ పథకాన్ని మిగిలిన అన్ని జిల్లాలకు వర్తింపచేయడమవుతుంది.

శ్రీ డి. ఉమామహేశ్వరరావు: రాష్ట్రంలో తోలు పరిశ్రమ మీద ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని ఎన్నో నిరుపేద కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. తోళ్ల పరిశ్రమలో దేశం మొత్తంలో ఆంధ్రరాష్ట్రం ఏ స్థానంలో ఉన్నది? మొదటిదశలో ప్రతిపాదించిన ఈ లెదర్ పార్క్స్ ఎక్కడెక్కడ ఏర్పాటుచేస్తున్నారు? దీనికొరకు ఏదైనా టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ ఫిక్స్‌చేశారా? లెదర్ పార్క్స్ నిర్మాణం విషయంలో లిడ్‌క్యాప్ ఏమేరకు పాత్ర వహిస్తున్నది? దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల కోసం ఉద్దేశించబడిన 'వెలుగు' పథకంద్వారా ఈ లెదర్ పార్క్స్‌కు ఏదైనా డబ్బు కేటాయిస్తున్నారా? కృష్ణా జిల్లాలో ఏ దశలో లెదర్‌పార్క్ నిర్మాణం చేపడతారు?

శ్రీ కొండబాల కోటేశ్వరరావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ మొదటి దశలో 9 జిల్లాల్లో ఈ కార్యక్రమం తీసుకుంటామని చెప్పారు. ఆ 9 జిల్లాలు ఏవేవిగా గుర్తించారు? ఖమ్మం జిల్లా ఏ దశలో ఉన్నది? ఏ స్థాయిలో మెగాపార్క్, మీడియమ్ పార్క్, మినిపార్క్‌లు ఉన్నాయి? ఖమ్మం జిల్లాలో వీటిని ఏ స్థాయిలో ప్రారంభించబోతున్నారు? 5 సంవత్సరాలపాటు ఈ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపడతామని అంటున్నారు. ఏ సంవత్సరంలో ఈ కార్యక్రమం ఖమ్మం జిల్లాలో చేపట్టబోతున్నారు?

డా. ఎమ్. తిప్పేస్వామి(పలమనేరు): మేడమ్ స్పీకర్, ఆంధ్రరాష్ట్రంలో ఏడున్నర లక్షలమంది దళితులకు ఉపాధి కల్పించటం కోసం రూ.284 కోట్లతో 5 సంవత్సరాల కాలవ్యవధిలో 94 తోలు పరిశ్రమ పార్కులను ఏర్పాటుచేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయినదని చెప్పారు. 72 మిని పార్క్‌లు, 16 మీడియం పార్క్‌లు, 6 మెగాపార్క్‌లు ఏర్పాటుచేయాలని ప్రతిపాదించినట్లు, అందులో భాగంగా ఈ సంవత్సరం 7 మిని పార్క్‌లు, 2 మీడియం పార్క్‌లు, 1 మెగాపార్క్ ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ పార్క్‌ల ఏర్పాటుకు ఈ సంవత్సరానికి రూ.44 కోట్లు కావలసి ఉండగా ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం ఇస్తానని చెప్పిన ఈ రూ.44 కోట్లు ఎప్పుడు రిలీజ్ చేస్తారు? ఈ పార్క్స్ నిర్మాణం ఎప్పుడు చేపడుతున్నారు? ఎన్ని పార్క్స్ ఈ సంవత్సరం మొదలుపెట్టారు? వెంటనే వాటిని ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్.ఎ. వేమ: రాష్ట్రంలో ఏయే ప్రాంతాల్లో లెదర్ ఇండస్ట్రీస్ ఎస్టాబ్లిష్ చేయబోతున్నారు? ఏయే జిల్లాల్లో లెదర్ ఎక్కువగా దొరుకుతుందో ఐడెంటిఫై చేశారా? క్రొత్త టెక్నాలజి అలవాటుచేసుకోవటం కోసం ప్రత్యేకంగా సౌత్ కొరియా, థాయ్‌లాండ్‌లకు శిక్షణ నిమిత్తం పంపిస్తున్నారా? ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాల్లో మొదటి దశలో మిని, మీడియం, మెగా పార్క్‌లను ఏర్పాటుచేస్తున్నారా?

శ్రీ ఎస్. రాజయ్య(భద్రాచలం): అధ్యక్షా, రాష్ట్రంలో 7 చోట్ల మాత్రమే మిని లెదర్ పార్క్స్ ఇస్తున్నారు. చేతివృత్తుల మీద ఆధారపడి జీవిస్తున్న దళితులు ఎంతోమంది ఉన్నారు కాబట్టి ప్రతి నియోజకవర్గంలో ఈ మిని లెదర్ పార్క్‌లను ఏర్పాటుచేయాలి. నియోజకవర్గ స్థాయిలో మిని లెదర్ పార్క్‌లను ఏర్పాటుచేసినట్లయితే వారికి ఉపాధి దొరుకుతుంది. ఆ ప్రయత్నం చేస్తారా?

శ్రీమతి ఎ. శారదాంబ( కల్యాణదుర్గ్): లిడ్‌క్యాప్ ఉద్యోగులకు 6 మాసాలుగా జీతాలు చెల్లించటంలేదు. వారికి ఎప్పటిలోగా జీతాలు చెల్లిస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా. జి. కుతూహలమ్మ(వేపంజేరి): అధ్యక్షా, చిత్తూరు జిల్లాలోని వేపంజెర్రి నియోజకవర్గంలోని గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో తోళ్ల పరిశ్రమ స్థాపన కొరకు సుమారు 300 ఎకరాల పట్టా భూమిని పేదవర్గాలవారినుండి తీసుకున్నారు. వారికి ఇప్పటివరకు ఆల్టర్‌నేటివ్ ఎరేంజ్‌మెంట్స్ చూపంచలేదు. ఇది ఎప్పుడు ప్రారంభిస్తారు? హైదరాబాదులో పనిచేసే లిడ్‌క్యాప్

ఉద్యోగులకు 6 నెలలుగా జీతాలు ఇవ్వటంలేదు. తమవద్ద పనిచేసే కొద్దిమంది ఉద్యోగులకే జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉన్న ఈ సంస్థ ఇంత పెద్ద కార్యక్రమం ఎట్లా పూర్తిచేస్తుంది?

డా. జి. ఉమ(తెనాలి): ఈ పార్క్‌లను ఏర్పాటుచేసే జిల్లాలు దళిత జనాభా ప్రాతిపదికపై ఎంపికచేయటం జరుగుతుందా? ఒక్కొక్క పార్క్‌ద్వారా ఎంతమందికి ఉపాధి కల్పిస్తారు?

శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి(నర్సపూర్): నా నియోజకవర్గంలోని జిన్నారం మండలంలోని శివానగర్ గ్రామంలో ఎంతోమంది లెదర్ టానింగ్‌పై ఆధారపడి జీవితం గడుపుతున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలోనే చేపట్టటంవలన పొల్యూషన్‌తో బాధపడుతున్నామనే ఉద్దేశ్యంతో లిడ్‌క్యాప్ ద్వారా మిని లెదర్ పార్క్ ప్రపోజ్ చేయటం జరిగింది. అక్కడ ల్యాండ్ ఎక్వైర్ చేసినప్పటికి ఇప్పటివరకు కార్యక్రమాలేవి చేపట్టలేదు. ఈ కార్యక్రమం చేపట్టటానికి గవర్నమెంట్ బడ్జెట్ రిలీజ్ చేసిందా? ఒకవేళ రిలీజ్ చేసినట్లయితే ఎప్పటిలోగా ఈ కార్యక్రమం చేపడుతున్నారు? ముఖ్యమంత్రిగారు, హోంమంత్రిగారు, మంత్రిగారు ఈ లెదర్ పార్క్స్ ఇంట్రడ్యూస్ చేయటంవల్ల ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుందని చెబుతున్నారు. ఆరు మాసాలనుండి లిడ్‌క్యాప్ ఉద్యోగులకు జీతాలు లేవని తెలుస్తోంది. దీనికి మీరేమంటారు?
ఉ.9.10

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): మేడమ్, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. పాపం, అమాయకులు నన్ను యునానిమస్‌గా లిడ్‌క్యాప్‌కు అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఎందుకంటే, I am unable to do justice to them. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో షేక్‌పేటవద్ద 26, 30 ఎకరాల్లో లిడ్‌క్యాప్ ఇండస్ట్రీ ఉన్నది. మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో రూ.284 కోట్లతో లిడ్‌క్యాప్ సంస్థను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఈ లిడ్‌క్యాప్ ఇండస్ట్రీని ముందుకుతీసుకుపోదలచారా? లేకపోతే దీనిని ఏమి చేయాలనుకుంటున్నారు. ఈ సంస్థ మూతపడే పరిస్థితిలో ఉన్నది, ఉద్యోగులు దయనీయ పరిస్థితిలో ఉన్నారు.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: ఈ సబ్జక్ట్‌పై 10మంది శాసనసభ్యులు మాట్లాడారు, చాలా సంతోషం. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు అధిక ప్రాధాన్యతనిస్తూ విజన్ 2020లో పేర్కొన్నట్లుగా అపరల్ పార్క్స్, లెదర్ పార్క్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు నిర్ణయించారు. అపరల్ పార్క్స్‌ద్వారా మహిళలకు, లెదర్ పార్క్‌లద్వారా ముఖ్యంగా ఎస్.సి.లకు లబ్ధిచేకూరుతుంది. లెదర్ ఇండస్ట్రీపై ఈనాడు దళితులు దాదాపు రెండు లక్షలమంది ఫుల్‌టైమ్ డిపెండెంట్స్‌గా, అయిదున్నర లక్షలమంది పార్ట్‌టైమ్ డిపెండెంట్స్‌గా, మొత్తం కలిపి సుమారు ఏడున్నర లక్షలమంది దీనిపై ఆధారపడి ఉన్నారు. భారతదేశం ప్రపంచం మొత్తంలో 10% లెదర్‌ను ప్రొడ్యూస్ చేస్తున్నది. మన దేశం మొత్తంలో మన రాష్ట్రం 10% లెదర్ ప్రొడ్యూస్ చేస్తున్నది. మనవద్ద ప్రొడక్షన్ ఉన్నప్పటికీ టానింగ్, ప్రాసెసింగ్ మనం చేయటంలేదు. ఈ ప్రక్రియ తమిళనాడు రాష్ట్రంలో ఉన్నది. పంజాబ్, హర్యానా, యు.పి., మధ్యప్రదేశ్, ఆంధ్ర రాష్ట్రాలనుండి తమిళనాడుకు సరుకు వెళ్లటం జరుగుతోంది. రాణిపేట, గుడియాట్టం వంటి ప్రదేశాల్లో టానర్స్ బాగా ఉన్నారు. ఈ విషయాలు కుతూహలమ్మగారికి బాగా తెలుసు. అక్కడ సెమిప్రాసెసింగ్ చేసి ఎక్స్‌పోర్ట్ చేస్తారు, ఫైనల్ ఫినిష్డ్ ప్రొడక్ట్ వారు కూడా చేయటంలేదు. మేజర్ ఇండస్ట్రీస్ వచ్చినప్పటికీ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ అనుకున్నంతగా ఉండటంలేదు. ఇది మంచి పరిశ్రమగా, ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమగా గుర్తించాము. లెదర్ పార్క్‌లు, అపరల్ పార్క్‌లలో ఎక్కువ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్‌కు అవకాశం ఉన్నదని గుర్తించిన మీదట వీటికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాము. గతంనుండి లిడ్‌క్యాప్‌వల్ల పెద్దగా ఉపయోగంలేకపోవటంవల్ల, రూ.10 కోట్ల మేరకు నష్టాలు రావటంవల్ల ఇది వైండప్ చేసే స్థితికి, ఖాయిలా పరిశ్రమ స్థితికి వచ్చింది. ఈమధ్యనే వారికి ఉన్న ఎక్స్‌పర్టైజ్, వారికి ఉన్న అనుభవం దృష్టిలో ఉంచుకుని దీనిని రివైవ్ చేసి దీని ద్వారా ప్రస్తుత కార్యక్రమం

చేపట్టాము. ఏడున్నర లక్షలమందికి ఉద్యోగావకాశాలు కల్పించే పరిశ్రమ మరొకటి రాదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగారు దీనిని అత్యంత ప్రాధాన్యతా రంగంగా తీసుకోవటం జరిగింది. జిల్లాలవారీగా వివరాలు అడిగారు, ఇస్తాను.

కుతూహలమ్మగారు మాట్లాడుతూ జి.డి. నెల్లూరులో తీసుకున్న 380 ఎకరాల పొలం గురించి అడిగారు. నేను కూడా ఆ పొలం చూశాను, అంతా రాకీ ల్యాండ్. అందులో పేద వర్గాలవారికి డి.కె.టి. పట్టాలు ఇచ్చారు. వారికి ఆల్టర్‌నేటివ్‌గా ల్యాండ్ ఇవ్వమని చెప్పాము. వారివారి స్థలాల్లో ఏదైనా డెవలప్‌మెంట్ చేసుకుని ఉంటే ఆ డెవలప్‌మెంట్ కాస్ట్ కూడా ఇవ్వమని చెప్పాము. జిల్లా కలెక్టర్లకు అధికారం ఇచ్చాము. ఉమామహేశ్వరరావుగారు మాట్లాడుతూ ఫండ్స్ కొరకు దీనిని 'వెలుగు' పథకంతో టైఅప్ చేస్తున్నారా అని అడిగారు. ప్రపంచబ్యాంక్‌వారు ఇప్పుడు హైదరాబాద్‌లోనే ఉన్నారు. 'వెలుగు' ద్వారా తీసుకోదలిస్తే ఇంతకంటే మంచి కార్యక్రమం మరొకటి లేదని, పూరెస్ట్ ఆఫ్ ది పూర్‌కు సహాయం అందుతుందని వారికి చెప్పాము. ఫస్ట్ ఫేజ్‌లో తీసుకోదలచిన 7 మిని పార్క్‌లు ఒక్కొక్కదానికి రూ.2 కోట్లు చొప్పున మొత్తం రూ.14 కోట్లు 'వెలుగు' క్రింద ఇవ్వటానికి వారు అంగీకరించారు. వారితో నెగోషియేషన్స్‌లో ఉన్నాము.

మినిపార్క్‌లు ఎక్కడెక్కడ చేపడుతున్నారని గౌరవసభ్యులు అడిగారు. మొదటి దశలో భాగంగా కరీంనగర్ జిల్లాలోని జమ్మిగుంట, మహబూబ్‌నగర్ జిల్లాలోని జగిత్యాల, అనంతపురం జిల్లాలోని సింగనమల, కర్నూలు జిల్లాలోని ఎమ్మిగనూరు, శ్రీకాకుళం జిల్లాలోని సురబొజ్జలి, గుంటూరు జిల్లాలోని మంగళగిరి, నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేటలలో మినిపార్క్‌లు వస్తున్నాయి. జమ్మిగుంట, ఎమ్మిగనూరు, సూళ్లూరుపేటలలో ల్యాండ్ ఎక్వైర్ చేసి ఇచ్చాము, అక్కడ ఆగస్ట్‌నుండి కార్యక్రమాలు స్టార్ట్ చేస్తున్నాము. మీడియం పార్క్‌లు నల్గొండ జిల్లాలోని భువనగిరి, వరంగల్ జిల్లాలోని రాంపూర్‌లలో వస్తున్నాయి. చిత్తూరు జిల్లాలోని కుతూహలమ్మగారి కాన్‌స్టిట్యుయెన్సీ అయిన జి.డి.నెల్లూరులో మెగాపార్క్ వస్తుంది. ఒక్కొక్క మినిపార్క్‌కు 25 ఎకరాలు స్థలం, రూ.2 కోట్లు ఖర్చు అవుతుంది. మీడియమ్ పార్క్‌కు 100 ఎకరాల స్థలం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయటానికి రూ.5 కోట్లు ఖర్చవుతుంది. మెగా పార్క్‌కు 300 ఎకరాల స్థలం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కొరకు రూ.10 కోట్లు కావలసి వస్తుంది. 2002-03 సంవత్సరంలో 7 మినిపార్క్‌లు, 2 మీడియం పార్క్‌లు, 1 మెగాపార్క్ వస్తున్నది. 2003-04 సంవత్సరంలో 2 మినిపార్క్‌లు, 1 మీడియం పార్క్; 2004-05 సంవత్సరంలో 21 మినిపార్క్‌లు, 1 మీడియం పార్క్; 2005-06 సంవత్సరంలో 15 మినిపార్క్‌లు, 9 మీడియం పార్క్‌లు, 2006-07 సంవత్సరంలో 9 మినిపార్క్‌లు, 3 మీడియం పార్క్‌లు, 1 మెగాపార్క్ రాబోతున్నాయి. మొత్తం కలిపి 72 మినిపార్క్‌లు, 16 మీడియంపార్క్‌లు, 6 మెగాపార్క్‌లు వస్తున్నాయి.

తిప్పేస్వామిగారు మాట్లాడుతూ దీనికి బడ్జెట్ కేటాయించలేదని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేయటం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను నెలకొల్పింది. దానినుండి కూడా నిధులు ట్యాప్ చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు అత్యధిక ప్రాధాన్యతా రంగంగా దీనిని గుర్తించారు. దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేస్తున్నాము. ఫండ్స్‌కు ఎటువంటి ఇబ్బందీ లేదు. లిడ్‌క్యాప్‌లో పనిచేసేవారి జీతాలగురించి చెప్పారు. గతంలో ఆవిధంగా ఉన్న మాట వాస్తవమే. వారికి కావలసిన ఫండ్స్ రిలీజ్ చేయటంవల్ల వారికి ప్రస్తుతం ఎటువంటి ఇబ్బంది లేకుండా పేమెంట్స్ చేస్తున్నారు. నాగేందర్‌గారికి కూడా ఎటువంటి ప్రాబ్లం రాదు. కోటేశ్వరరావుగారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎప్పుడు టేకప్ చేస్తారన్నారు. సెకండ్ ఫేజ్‌లో ఖమ్మం జిల్లాలో తప్పకుండా చేపడతాము. గౌరవసభ్యులు మంచి ప్రశ్న లేవనెత్తారు, నేను ఇప్పుడు చెప్పినట్లే చేస్తున్నాము.

## నిమ్స్ మరియు స్విమ్స్‌లలో ప్రత్యేక చికిత్స కోసం గిరిజనులకు సహాయం

ప్రశ్న నెం. 44 (4540-ఎం)

సర్వశ్రీ ఎస్. రాజయ్య, నోముల నరసింహయ్య – గౌరవనీయులైన గిరిజన సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) గుండె జబ్బులతో బాధపడుతున్న గిరిజనులకు నిమ్స్, స్విమ్స్‌లలో అవసరంకాగల ప్రత్యేక చికిత్సలకోసం ప్రభుత్వం సహాయం అందచేస్తున్నదా?

ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి? గత మూడేళ్లుగా ఇందుకోసం ఖర్చుచేసిన మొత్తమెంత?

ఇ) లేనట్లయితే, ఇందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేకి నిధిని ఏర్పాటుచేస్తుందా?

**గిరిజన సంక్షేమశాఖామంత్రి తరపున సాంఘిక సంక్షేమశాఖామంత్రి (శ్రీ జె.ఆర్. పుష్పరాజ్):**

అ) అవునండీ.

ఆ) 96 మంది ప్రయోజనదారులకు చికిత్సను అందించడం జరిగింది. ప్రాజెక్ట్ అధికారి ఇందుకోసం రూ.26,89,396 మొత్తాన్ని ఖర్చుచేశారు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, గిరిజనుల వైద్యంగురించి అడిగితే మంత్రిగారు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని చెబుతున్నారు. గుండెజబ్బు, కేన్సర్, కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న గిరిజనులకు మన రాష్ట్ర రాజధానిలో ఉన్న నిమ్స్, తిరుపతిలో ఉన్న స్విమ్స్‌లలో వైద్యం అందించవలసి ఉండగా అరకొర వైద్యం మాత్రమే అందుతోంది. ఇప్పటివరకు రూ.26 లక్షలు మాత్రమే వారికి అందించినట్లు చెప్పారు. జబ్బునపడినవారు హైదరాబాదుగాని, తిరుపతిగాని వెళ్లినప్పటికీ ప్రయోజనం ఉండటంలేదు. ఐ.టి.డి.ఎ.వారు నామమాత్రంగానే ఇస్తున్నారు. సి.ఎమ్.గారి రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేస్తే 6, 7 నెలలకు వస్తున్నది. ఆ లోపు వారు జబ్బునపడి చనిపోతున్నారు. వీరికొరకు ఏదైనా ప్రత్యేకమైన నిధి ఏర్పాటుచేస్తారా? నిమ్స్, స్విమ్స్‌లలో వీరికొరకు ప్రత్యేకంగా టీమ్స్ ఏమైనా ఏర్పాటుచేస్తారా?

ఉ.9.20

శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్(డోర్నకల్): అధ్యక్షా, ఈ గిరిజనులు, దళితులు అతి పేదవారన్న సంగతి అందరికీ తెలిసిందే. వారికి గుండెజబ్బులు, క్యాన్సర్ లాంటి జబ్బులు వస్తే కేసును బట్టి 50 వేల నుండి రెండు లక్షల రూపాయల వరకుఖర్చవుతుంది. అంతకంటే తక్కువ ఖర్చు కావడం లేదు. అవసరమైతే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం ఇస్తామని చెబుతున్నారు. అలాకాకుండా వారికి అలాంటి జబ్బులు వచ్చినప్పుడు కొరకు చికిత్స నిమిత్తం అవసరమైన ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించివైద్య సహాయం చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె.ఆర్.పుష్పరాజ్: మేడమ్ స్పీకర్, గుండె జబ్బు లాంటి తీవ్రమైన జబ్బులతో బాధపడుతున్న గిరిజన సోదరులను రెఫరల్ ఆసుపత్రులకు పంపించడానికి తగు ఏర్పాట్లు చేయు నిమిత్తం ఐ.టి.డి.ఎ.ప్రాజక్ట్ ఆఫీసర్ వద్ద రెఫరల్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగింది. దాని ద్వారా చిచిత్స చేయడమే కాకుండా అవసరమైతే ముఖ్యమంత్రి సహాయ నిధికి ప్రాసెస్ చేసిన అనంతరం నిధులు రిలీజ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా గిరిజన సోదరుల కోసం 9 జిల్లాలలోని నోటిఫైడ్ ట్రైబల్ ఏరియాలలో ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ హెల్త్ సర్వీసెస్ ప్రాజెక్ట్‌ను ఆపరేట్ చేస్తున్న విషయాన్ని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పటికే వారి ఆరోగ్య పరిస్థితుల మెరుగు కోసం 163 పి.హెచ్.సి.లు, 891 సబ్ సెంటర్లు, 10 ఎ.పి.వి.వి.పి. రెఫరల్ ఆసుపత్రులు

పని చేస్తున్న విషయం తెలిసిందే. అందులో 295 మంది మెడికల్ ఆఫీసర్లు, 613 మందిపురుష మల్టిపర్పస్ హెల్త్‌వర్కర్స్ మరియు 829 మంది స్త్రీమల్టిపర్పస్ హెల్త్‌వర్కర్స్ పనిచేస్తున్నారు. వాటితోపాటు 8500 కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్‌ను అపాయింట్ చేసి వారికి సేవలు అందించడం జరుగుతున్నది. ఇకగుండె జబ్బులు, క్యాన్సర్ తదితర వ్యాధులు, సర్జరీల కొరకు ఐ.టి.డి.ఎ.ప్రాజెక్ట్ ఆఫీసర్ రెఫర్ చేసి అవసరమైతే ముఖ్యమంత్రి సహాయ నిధికి కూడా రెఫర్ చేయడం జరుగుతుంది.

శ్రీ నోములనరసింహయ్యః అధ్యక్షా, మేము మంత్రి గారిని స్పెసిఫిక్‌గా అడిగాము. మాకు సరియైన సమాధానం రాలేదు.అధ్యక్షా, మేము నిరసన తెలుపుతాము. మాకు అవకాశమివ్వండి. అధ్యక్షా, గిరిజనులఆరోగ్యానికి సంబంధించి పత్యేకంగా అరోగ్య నిధి లేకపోవడం వల్ల ఎంతోమంది అనారోగ్యంతో చనిపోతున్నారు. మంత్రి గారేమో అన్ని పి.హెచ్.సి.లున్నాయి. ఇన్ని సబ్ సెంటర్సున్నాయి అని చెబుతున్నారు కాని ఇది నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించినట్లుంది.

మేడమ్ స్పీకర్ః మీరు ప్రొటెస్ట్ చేస్తామని చెప్పి స్పీచ్ ఇస్తున్నారు. ఇటీజ్ నాట్ ప్రాపర్. ఇప్పటికే తొమ్మిదిన్నర అయింది. ఇంకా క్వశ్చన్స్ వున్నాయి.

శ్రీ నోముల నరసింహయ్యః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాల అసమగ్రంగా, ఆధారరహితంగా వుంది. దళితుల, గిరిజనుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి మేము నిరసన తెలియజేస్తున్నాము.

## మండలాలలో బస్టాండుల నిర్మాణం

ప్రశ్న సంఖ్య.45 (4543-డి)

శ్రీ యూనిస్ సుల్తాన్(ఖమ్మం) - గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ప్రతి మండలానికి ఆర్.టి.సి.బస్టాండు ఉంటుందన్న విషయం నిజమేనా?

ఆ. స్థలాన్ని ఏర్పాటు చేసిన చింతకాని మండలంలో బస్టాండు నిర్మించకపోవడానికి గల కారణాలేమిటి?

**రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి ( శ్రీ బి.వి.మోహన రెడ్డి ):**

అ. లేదండీ. ప్రభుత్వ ఉత్తర్వులను పురస్కరించుకొనిఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గంలో గరిష్టంగా రెండు బస్ స్టేషన్లను నిర్మించాలని నిర్ణయించడం జరిగింది.
ఆ. చింతకానిలో రైల్వే స్టేషన్ దగ్గరున్న రోడ్ జంక్షన్ వద్ద గుర్తించిన ప్రభుత్వ భూమి స్థలంలో బస్సులు సుళువుగా తిరగడానికి సరిపోదు. బస్ స్టేషన్ నిర్మించడానికై తగిన స్థలాన్ని ఏర్పాటు చేయవవలసిందిగా రెవిన్యూ శాఖను సంప్రదించడం జరుగుతున్నది.

SRI YOUNIS SULTAN: Madam Speaker, there are five mandals in my constituency of Khammam wherein there is not even single bus stand constructed constructed, as a result of which the the general public are facing a lot of inconvenience. Regarding second question, the Hon'ble Minister says that adequate land is not available to construct the bus stands. Madam Speaker, I would like to bring to the notice of the Government that the Regional Manager of RTC along with the concerned MRO has identified an old MRO building which is sufficient enough to construct a bus stand. But, in this connection, necessary proposals are not sent to the government. The Surpanch concerned had to spend Rs. 20,000 from his own pocket for demolising the said old MRO building in order to build a new building for bus stand. Lastly, Madam Speaker, I would like to know from the Government as to whether there is any proposal with it to construct bus stands if the public come forward with their voluntary contributions.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ఎమ్.ఆర్.ఓ.ఆఫీసు దగ్గర స్థలం చూడడం జరిగింది. కాని అది వూరికి దూరమవుతుందని, ప్రయాణీకులకు ఇబ్బందవుతుందని దానిని క్యాన్సిల్ చేసిన తరువాత రైల్వేస్టేషన్ దగ్గర స్థలాన్ని గుర్తించడం జరిగినప్పటికీ అది కేవలం 20 సెంట్లు మాత్రమే వుంది. ఇంకా 30 సెంట్ల భూమి కావాలని గుర్తించమని రెవిన్యూ అధికారులకు చెప్పడం జరిగింది. కాబట్టి గౌరవసభ్యులు కూడా ఆ విషయంలో పర్స్యూ చేసి మిగతా 30 సెంట్ల భూమిని ఏర్పాటు చేసినట్లయితే వెంటనేబస్టాండు నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా ఎమ్.డి. గారికి కూడా చెప్పడం జరిగింది. ఈ విషయ మై నేను గౌ.శాసనసభ్యులకు 30.12.99న మరియు 17.5.2000 నాడురెండు లెటర్స్ కూడా రాయడం జరిగింది. అవసరమైన స్థలం దొరికిన వెంటనే మేము అక్కడ బస్టాండు కట్టడానికి సిద్ధంగా వున్నాము. మా నార్మ్స్ ప్రకారం బస్టాండు నిర్మాణానికి కనీసం 50 సెంట్ల నుండి రెండెకరాల స్థల అవసరమవుతుంది. కాబట్టి అక్కడ కనీసం 50 సెంట్ల స్థలాన్నైనా ఏర్పాటు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు మా ఎమ్.డి. కోరారు. గౌ.శాసనసభ్యులు కూడా ఆ స్థలం ఏర్పాటు విషయమై జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి తగు ఏర్పాట్లు చేసినట్టయితే వెంటనే నిర్మాణం చేపడతాము.

SRI YOUNIS SULTAN: Madam Speaker, already 1500 square yards of land is allotted which is sufficient enough. The RM himself has expressed satisfaction over it. But, so far, he has not forwarded any proposal to the government for the purpose of construction of a bus stand there on the pretext that the RTC is in doldrums. Despite land is identified, the Minister is misleading the House.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, వారు చెప్పిన స్థలంలో కేవలం 20 సెంట్లు మాత్రమే వుంది. ఇంకా 30 సెంట్ల స్థలం కావాలి. పైగా ఆ స్థలంలో రెండు బిల్డింగులు కూడా వున్నాయి. అందువల్ల అక్కడ ప్రాబ్లమ్ వుంది. కాబట్టి అక్కడ ఏవరైనా దాతలు మేము కోరిన స్థలం ఇవ్వడానికి ముందుకొస్తే బస్టాండు నిర్మించడానికి మేము సిద్ధంగా వున్నాము. రెవిన్యూ అధికారులతో సంప్రదించవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

SRI YOUNIS SULTAN: The RM is saying that the RTC is in losses while the Minister is saying that he is willing to construct the bus stands wherever necessary. Already an extent of 1500 sq.yards land is allotted.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, తగిన స్థలం దొరికిన వెంటనే నిర్మాణం చేపట్టాలని నేను ఎమ్.డి. గారికి కూడా చెప్పడం జరిగింది. తప్పకుండా అక్కడ బస్టాండు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

మేడమ్ స్పీకర్ః సభ్యులను మీ ఛేంబర్‌కు పిలిపించుకొని సమాధానపరచండి.

## ఖమ్మం జిల్లాలో మధిర నుండి నిదానపురం వరకు రోడ్డు వేయుట

ప్రశ్న సంఖ్య.46 (4536-వి)

శ్రీ కొండబాల కోటేశ్వర రావు - గౌరవనీయులైనపంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. ఖమ్మం జిల్లా మధిర నుండి నిదానపురం వరకు నాబార్డు క్రింద ఒక రోడ్డును నిర్మించడానికి ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన వుందా?

ఆ. అయితే ఈ విషయం ప్రస్తుతం ఏ దశలో వుంది?

ఇ. అది ఎప్పటిలోగా పూర్తి చేయడం జరుగుతుంది?

**పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.శ్రీనివాస రెడ్డి) :**

అ. అవునండీ.

ఆ. ఇది పరిశీలనలో వుంది.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ. 9.30

శ్రీ కొండబాల కోటేశ్వరరావుః అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ ఇది పరిశీలనలో వుందని అంటున్నారు. మా నియోజకవర్గ కేంద్రమైన మధిరకు నిధాన్‌పురం అయిదారు కిలోమీటర్ల దూరంలో వుంటుంది. ఎన్నో సంవత్సరాల సరియైన రహదారి లేక మధ్యన వున్న గ్రామస్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా అంబార్‌పేట అనే గ్రామం కుడా వుంది. అక్కడ ఒక చెరువు కూడా వుంది. మట్టి రోడ్డు వుండడం వల్ల వర్షాకాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు అక్కడి గ్రామస్తులు. కావున ఈ రోడ్డును ఈ సంవత్సరం నాబార్డు ప్రోగ్రాములో ఇన్‌క్లూడ్ చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఈ రోడ్డును ఈ సంవత్సరం నాబార్డు ప్రోగ్రాములో ఇన్‌క్లూడ్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## అనంతపురం జిల్లాలో తోటల పెంపకానికి నిధుల కేటాయింపు

**ప్రశ్న నెం . 47( 4538 – ఐ)**

**శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ)–** గౌరవనీయులైన చక్కెర, ఉద్యానవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపూర్ జిల్లాలో తీవ్ర అనావృష్టి పరిస్థితుల దృష్ట్యా పండ్ల తోటలను పెంచడానికి నిధులను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

ఆ) అయితే వాటిని ఎప్పుడు విడుదల చేస్తారు?

**చక్కెర, ఉద్యానవనాల శాఖ మంత్రి( పి. నారాయణస్వామి నాయుడు):**

అ) అవునండీ

ఆ) మెట్ట భూములలో తోటలను పెంచడానికి అనంతపురం జిల్లాకు రూ. 31కోట్ల ప్రత్యేక ప్యాకేజీని మంజూరుచేయడమైంది. రూ. 10 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం విడుదల చేసింది.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో సంభవించే కరువును దృష్టిలో వుంచుకుని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేకమై ప్యాకేజీని ప్రకటించినందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నా. ఈ ప్యాకేజీలో పండ్ల తోటల పెంపకానికి వీలుగా డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యానికి ఎన్ని కోట్లు కేటాయించారు? ఇప్పటివరకు ఎన్ని

నిధులు విడుదల చేశారు? ఎంతమంది రైతులు దీని వల్ల లబ్ధి పొందుతున్నారు? నాకు తెలిసిన సమాచారం ప్రకారం అప్లికేషన్స్ తీసుకుంటున్నారు గాని ఇంతవరకు ఏ ఒక్కరికీ కూడా డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించని మాట వాస్తవం . దాన్ని ఎప్పటిలోగా సరిచేస్తారు? రెండవ క్వశ్చన్ ఏమంటే, అనంతపురం జిల్లాలో ఎంత విస్తీర్ణంలో పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది? ఇంతవరకు ఎంత విస్తీర్ణంలో చేపట్టారో తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. మూడవ క్వశ్చన్ ఏమంటే, అరభై వేల ఎకరాల విస్తీర్ణానికి 36 లక్షల మామిడి అంట్లు ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందువల్ల రైతులందరూ కూడా ఎంతో ఆసక్తితో, నమ్మకంతో పిట్స్ ఏర్పాటు చేసుకున్నారు. కాని ఇంతవరకూ ఆ మామిడి అంట్లను సరఫరా చేయలేదు. కావున ఎన్ని సరఫరా చేయబోతున్నారు? ఎప్పటిలోగా చేస్తారు? ఇక నాలుగవ ప్రశ్న ఏమంటే, చింత, మామిడి, సపోటా పండ్ల తోటల పెంపకానికి...................

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి(తాడిపత్రి): అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబితే, తర్వాత దాని గురించి అడగడానికి మాకు అకాశం వుంటుంది. అధ్యక్షా, గత అసెంబ్లీలో మేము అడిగినపుడు ఈ ప్యాకేజీని ప్రకటించారు. కాని ఈనాటివరకు ఇది మా జిల్లాలో అమలుకాబడలేదు. కాని ఇక్కడ మంత్రిగారేమో రూ. 32 కోట్లు ఇచ్చామని చెబుతున్నారు. మెట్ట ప్రాంతాలలో ఈనాటి వరకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన పాపాన పోలేదు. వీళ్లు కేవలం వాటర్ షెడ్ ఏరియాలో మాత్రమే చిన్న బుష్‌లు అంటే చీను, దానిమ్మ మొక్కలను ఇస్తున్నారు. దాని వల్ల మా అనంతపురం జిల్లాకు ఏమాత్రం లాభం లేదు. మేము చాలా స్పెసిఫిక్‌గా చెప్పాం, మామిడి, వేప లాంటి పెద్ద చెట్లు పెంచాలని, మూడు సంవత్సరాలు డబ్బులు ఇవ్వాలని అడిగాము. దీనికి ప్రచారం కూడా జరిగింది. ఈప్రచారం మూలంగా రైతులందరూ మెట్ట ప్రాంతాలలో పిట్స్ ఏర్పాటు చేసుకున్నారు. కాని ఒక్క మొక్క కూడా ఇవ్వలేదు, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. వీళ్లు చేస్తున్నది కేవలం వాటర్‌షెడ్ ఏరియాలో సెంట్రల్ గవర్నమెంట్ డబ్బును ఖర్చు చేసి చేస్తున్న ప్రోగ్రామే తప్ప మరొకటి కాదు. సొమ్ము ఒకరిది, సోకు ఒకరిదిలా వుండే తప్ప ఈ రాష్ట్ర ప్రభుత్వం తాను చెప్పినటువంటి ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేదు. ఇప్పటికైనా చెప్పిన విధంగా దీన్ని మెట్ట ప్రాంతాలలో అమలు చేస్తారా? చేస్తే అక్కడ ఎంత డబ్బు ఖర్చు చేస్తారు? అలాగే అలాగే దీనికి బడ్జెటులో ఎంత కేటాయించారో మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు 19.2.2002 తేదీన గౌరవ శాసనసభలో అనంతపూర్ జిల్లాలో తరుచూ సంభవించుచున్న తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల నివారణకు కొన్ని పథకాలను ప్రకటించారు. అందులో ఉద్యాన వన శాఖకు సంబంధించి వాటర్‌షెడ్ గ్రామాలలో ప్రతి సంవత్సరం ఒక లక్ష ఎకరాలలో నీటి ఎద్దడిని తట్టుకునే పండ్ల తోటలను మూడు సంవత్సరాల పాటు పెంచడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ పథకానికి రూ. 137.91 కోట్లతో అంచనా వేయడం జరిగింది. నీటి ఎద్దడి తట్టుకునే పండ్ల రకాలైన మామిడి, చింత మరియు సీతాఫల్ రకాలను పెట్టాలని నిర్ణయించడం జరిగింది. ఒక సంవత్సరానికి కావలసిన కార్యక్రమాలన్నింటినీ కూడా సంబంధిత అధికారులు తీసుకోవడం జరిగింది. అందులో నీటిపారుదలకు సంబంధించి డ్రిప్‌ను 66శాతం సబ్సిడీతో ఈ సంవత్సరం 25వేల ఎకరాలకు రాయితీ ఇవ్వడం జరిగింది. అందులో హరిజన, గిరిజన, వెనుకబడిన సన్నకారు, చిన్నకారు రైతులకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. వాటర్‌షెడ్ గ్రామాలలో 70శాతం, మిగిలిన ఇతర ప్రాంతాలలో 30శాతం సబ్సిడీతో పండ్ల తోటలను పెంచడానికి నిర్ణయించడం జరిగింది. మామిడి, సపోటా, దానమ్మ, ఉసిరి, జామ, సీతాఫల్, డాగురేగు, ఆరెంజ్, కొబ్బరి, చింత మొదలైన పదకొండు రకాలను సంబంధిత అధికారుల నుంచి తెప్పించి రైతులకు ఇవ్వడం జరగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చెబుతున్నదంతా వాటర్‌షెడ్‌కు సంబంధించినది. రఘునాథరెడ్డిగారు చాలా క్లియర్‌గా ప్రశ్న వేశారు. మెట్ట ప్రాంతాల గురించి చాలా స్పష్టంగా మేము అడగడం జరిగింది. మెట్టప్రాంతాల గురించి

చెప్పకుండా వాటర్‌షెడ్ ఏరియాల గురించి చెబితే ఇక మేము ఏమి మాట్లాడాలి? వేప, చింత వంటి మొక్కలను పెట్టాలి గాని దానిమ్మ, చీను లాంటి మొక్కలను మెట్టప్రాంతాలలో పెడితే ఇక అక్కడ ఏవిధంగా వర్షపాతం పెరుగుతుంది?

శ్రీ పి. నారాయణస్వామి నాయుడుః అధ్యక్షా, 1.5 లక్షల మామిడి మొక్కలు, 1.5 లక్షల సపోటా మొక్కలను అనంతపురం జిల్లాకు పంపడం జరిగింది. ఉసిరి పదివేలు, సీతాఫల్ ఎనిమిది వేలకు సంబంధించి డబ్బులను ప్రభుత్వం ఇచ్చింది. మెట్ట ప్రాంతాలలో వుండే సన్నకారు, చిన్నకారు ఎస్.సి, ఎస్.టి రైతులందరికీ సరఫరా చేయడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెటులో రూ. 31.10 కోట్లను రిలీజ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, డ్రిప్ ఇరిగేషన్‌కు ఎంత కేటాయించారు? ఎన్ని నిధులు రిలీజ్ చేశారు? దీని వల్ల ఎంతమంది రైతులు లబ్ధి పొందుతున్నారు? 36 లక్షల మామిడి అంట్లు ఇస్తామన్నారు, కాని మంత్రిగారు మాట్లాడుతూ 1.5 లక్షలు ఇచ్చామన్నారు, మిగతా వాటిని ఎప్పటిలోగా ఇస్తారు? తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. నారాయణస్వామి నాయుడుః అధ్యక్షా, మామిడి మొక్కలు 8.5లక్షలు ఇస్తున్నాం . డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 25వేల ఎకరాలకు 60శాతం సబ్సిడీ ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నెల్లూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా

**ప్రశ్న నెం.48 (4539-జడ్)**

**సర్వశ్రీ ఎస్. ఉదయభాను(జగ్గయ్యపేట), జి. చిన్నారెడ్డి(వనపర్తి), కె. వెంకటరెడ్డి(నల్గొండ), కె. ప్రభాకర్ రెడ్డి(తంబళ్లపల్లి), ఆనం రామనారాయణరెడ్డి(రాపూర్), ఆనం వివేకానందరెడ్డి (నెల్లూరు)-** గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నెల్లూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?
ఆ) ఇసుక అక్రమ రవాణా కారణంగా భూగర్భ జల మట్టాలు తగ్గిపోకుండా పరిరక్షించడానికై చర్యలు తీసుకునే ప్రతిపాదనలు ఏవైనా వున్నాయా?

**శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః**

అ) సీలు వేసిన టెండర్-కమ్ - బహిరంగ వేలం విధానం ద్వారా ఇసుక లీజులను మంజూరు చేయడానికై ప్రభుత్వం, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేసింది. నెల్లూరు జిల్లా స్థాయి కమిటి ఇప్పటికే 14 రీచ్‌లను వేలం వేసింది. ఇసుక అక్రమ రవాణాను నిలిపి వేయడానికై జిల్లాస్థాయి కమిటి జరిమాన మొత్తాన్ని పెంచింది. సంబంధిత గ్రామ పంచాయితీల నుంచి ఇసుకను అక్రమంగా తరచించడాన్ని నిలిపి వేయడానికై సాధ్యమైన అన్ని చర్యలను తీసుకోవలసిందిగా పంచాయితీ కార్యదర్శులను ఖచ్చితంగా ఆదేశించడం జరిగింది.
ఆ) అవునండీ. నెల్లూరు జిల్లా కలెక్టరు, భూగర్భజల శాఖ సలహాపై భూగర్భ జల స్థాయిని పరిరక్షించడానికై ఇసుక వేలం పాటల నుండి27 గ్రామ పంచాయితీలను డీనోటిఫై చేశారు.

ఉ.9.40

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో దాదాపు 44 ఇసుక రీచ్‌లున్నాయి. ముఖ్యంగా పిల్లేరు, గండిపాలెం వాగు, బొగ్గేరు, నేరెళ్ల వాగు, పులివాగు, ఉప్పువాగు, పెన్నానది, కైవల్య నది, స్వర్ణముఖి నదీ ప్రాంతాలలో ఈ 44 రీచ్‌లున్నాయి. వీటిల్లో 14 కు మాత్రమే టెండర్లు పిలిచారు. మిగతా వాటిల్లో మాత్రం దొంగతనంగా ఇసుకను మద్రాసుకు తరలిస్తున్నారు. దీని మీద ఫిర్యాదు ఇస్తే పట్టుకున్నప్పటికీ కేవలం నామమాత్రంగా లారీలను సీజ్ చేస్తున్నారు, ఎందుకు ఆవిధంగా జరుగుతోందో చెప్పాలని కోరుతున్నాను. ఈ ప్రాంతాలలో బ్రిడ్జీల ప్రక్కన వున్న పిల్లర్స్ దగ్గర ఇసుకను తీస్తున్నారు. దాంతో బ్రిడ్జీలు వీక్ అవుతున్నాయి. అక్కడ తీయకూడదని నిషేధం వున్నా తీస్తున్నారు. నెల్లూరు పట్టణంలో పాత పెద్ద ఆసుప్రతి దగ్గర, బోడిగాడి తోట దగ్గర ఇసుల రీచ్‌లున్నాయి. వాటికి నవంబరులో టెండర్లు పిలవాల్సి వున్నా పిలవ లేదు. ఇసుక కు సంబంధించిన కలెక్షన్సను మున్సిపాలిటీ వాళ్లు చేస్తున్నారు. ఎమౌంటు కేవలం రూ. 5 లేక 6వేలు మాత్రమే కలెక్ట్ అవుతోంది. మిగతాది పురపాలక సంఘ పాలకులకు గాని, వేరే విధంగా గాని దోపిడీకి గురవుతోంది. పాత పెద్దాసుపత్రి రీచ్ నివాసయోగ్య ప్రాంతంగా మారింది. ఆ ప్రాంతంలో ట్రాక్టర్లు, లారీలు తిరగడం జరుగుతోంది. ఈమధ్యనే అక్కడ రెండు యాక్సిడెంట్లు జరిగాయి, ఒక బిడ్డ కూడా చనిపోవడం జరిగింది. కాబట్టి ఆ వాహనాలకు సంబంధించి ఏదైనా సేఫ్టీ వే ను ఏర్పాటు చేస్తారా? గత రెండు సంవత్సరాల నుంచి ఈ రీచెస్‌లవల్ల వస్తున్న ఆదాయంలో పంచాయితీలకు, మున్సిపాలిటీలకు ఎంతెంత ఇచ్చారు?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, నెల్లూరు జిల్లాలో 61 రీచెస్ గుర్తించబడ్డాయి. ఇసుకను వేలం వేసే అధికారం జిల్లా స్థాయిలోని కమిటీకి ఇచ్చాం . ఆ కమిటీ వాళ్లు ఎక్కడ వేలం వేయాలి, ఎక్కడ వేయకూడదు నిర్ధారణ చేసిన తర్వాతే, కమిటీ సూచన మేరకే సంబంధిత అధికారులు వేలం వేస్తారు. దాని ప్రకారం 14 రీచ్‌లలో మాత్రమే వేలం వేశారు. రూ. 62.23లక్షలు ఈ వేలం ద్వారా వచ్చాయి. ఇసుకను వేలం వేసే అధికారం ఇంతవరకు మైన్స్ డిపార్టుమెంటుకు వుండేది. కాని దాన్ని ఖచ్చితంగా పాటించాలనే ఉద్దేశ్యంతో , జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి వారి సూచనల మేరకు, అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి సంబంధిత గ్రామ కార్యదర్శికి, ఆర్‌డిఓ, ఎంఆర్‌ఓ, డిఎల్‌పిఓ, డిపిఓ, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జాయింట్ కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడం జరిగింది. ఇసుక వేలం వేయని చోట నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే లారీలను ఆపి తక్షణ చర్యలు తీసుకోమని వీళ్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నెల్లూరు జిల్లాలో 76 లారీలను సీజ్ చేశారు. పకడ్బందీగా చేయాలని ప్రతి నిత్యం ఆదేశాలు ఇస్తున్నాం . ఆక్షన్ వేయని చోటు నుంచి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇసుక తరలిపోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాం . వేలం ఎమౌంటు గురించి గౌరవ సభ్యులు అడిగారు. ఇందులో 37.5శాతం గ్రామ పంచాయతీకి, 37.5శాతం మున్సిపాలిటీకి, 25శాతం జిల్లాపరిషత్‌కు వెళుతుంది. ఈ డబ్బు నూటికి నూరు శాతం స్థానిక సంస్థలకే వెళుతోందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆనం వివేకానందరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారే స్వయంగా లారీలను పట్టుకున్నారు. అయితే ఎన్ని కేసులను బుక్ చేశారో చెప్పమనండి. పాత పెద్ద ఆసుపత్రి ఏరియా నివాస ప్రాంతంగా మారింది, అక్కడ లారీలు తిరుగుతున్నందువల్ల యాక్సిడెంట్లు అవుతున్నాయి. కాబట్టి ఆ రూటును మార్చడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డిః అధ్యక్షా, ఒకవేళ ఆ రీచ్ వేలం వేసినటువంటిదైతే, తప్పకుండా అక్కడ వాహనాల రూటును మార్చి యాక్సిడెంట్లు నివారించడానికి చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాజమండ్రి, ఎ.పి. పేపరు మిల్స్‌లో మేనేజింగ్ డైరెక్టరు నియామకం

ప్రశ్న నెం .49(4547-ఎఫ్)

**శ్రీ జి. బుచ్చయ్యచౌదరి(రాజమండ్రి)** - గౌరవనీయులైన భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజమండ్రి ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్లులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కూడా చెప్పుకోదగ్గ సంఖ్యలో వాటాలు వున్న మాట నిజమేనా?
ఆ) అయితే, ఫ్యాక్టరీని సక్రమంగా నిర్వహించి, ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడటం కోసం సదరు మిల్లుకు మేనేజింగ్ డైరెక్టరును నియమించే అవసరం వున్న మాట నిజమేనా?
ఇ) అయితే, చాలా సంవత్సరాల నుండి మేనేజింగ్ డైరెక్టరును నియమించకపోవడానికి గల కారణాలేమిటి?

**భారీపరిశ్రమలశాఖా మంత్రి(శ్రీ కె. విద్యాధర్ రావు)ః**

అ) అవునండీ . రాజమండ్రి ఆంధ్రప్రదేశ్ పేపరు మిల్స్ లిమిటెడ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రస్తుతం ఒక్కొక్కటి రూ. 10/- విలువ గల 30,00,000 ఈక్విటీ వాటాలున్నాయి.
ఆ) అట్టి చెల్లించిన వాటా మూలధనం మొత్తాన్ని నిర్ణయించిన విధంగా కలిగి వున్న ప్రతి పబ్లిక్ కంపెనీకి మేనేజింగ్ లేదా పూర్తి కాల డైరెక్టర్ లేదా మేనేజర్ వుండాలని కంపెనీల చట్టంలోని 269(1) వ విభాగం తెలియజేస్తున్నది.
ఇ)కంపెనీ డైరెక్టర్ల బోర్డు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదాతో పూర్తి కాలిక డైరెక్టరుగా శ్రీ ఆర్.సి. మాల్‌ను నియమించింది. ఆయన 1997, మే 10 వ తేదీన ఛార్జ్ తీసుకుని కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేస్తున్నారు.

శ్రీ జి . బుచ్చయ్య చౌదరిః అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో అత్యంత పెద్ద పరిశ్రమ ఈ ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లు. ఈ మధ్యన మరొక పేపర్ మిల్లును కూడా దీంట్లో కలుపుకున్న విషయం మంత్రి గారి దృష్టిలో వుండే వుంటుందని నేను అనుకుంటున్నాను. దాదాపు రూ. 500 కోట్ల విలువ గల ఈ పరిశ్రమ 1966లో ప్రభుత్వం నుంచి ఒక జాయింట్ వెంచర్‌గా మార్చబడినపుడు షేర్ విలువలో ప్రభుత్వానికి 33శాతం అదే విధంగా పెట్టుబడిదారులైన బంగూర్ వాళ్లకు 33 శాతం, ఆర్థిక సంస్థలు, ప్రజల భాగస్వామ్యానికి గాను 34శాతం వుండాలని నిర్ధారించి షేర్ పేట్రన్ చేశారు. ఎవరైనా సరే ప్రైవేటు యాజమాన్యం గాని, ప్రభుత్వం యాజమాన్యం గాని షేర్లలో తేడాలు వచ్చినపుడు దాన్ని సరిచేయడానికి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి వుండాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈమధ్య కాలంలో ప్రభుత్వం నియమించిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సరైన చర్యలు తీసుకోని కారణంగా షేర్ పేట్రన్ మారిపోయి ప్రభుత్వ షేర్ కేపిటల్ 33 నుంచి 25శాతానికి తగ్గడం, బంగూర్ వాళ్ల పెట్టుబడులు 33 నుంచి 43శాతానికి పెరగడం, అదేవిధంగా ఆర్థిక సంస్థల, ప్రజల షేర్లు 34 నుంచి 22 శాతానికి తగ్గిన విషయం మీదృష్టికి వచ్చిందా? ప్రభుత్వానికి ఎలాంటి లాభం లేకుండానే ఇన్ని షేర్లు తగ్గడానికి కారణమేమిటి? బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సరైన చర్యలు తీసుకోకపోవడానికి గల కారణమేమిటి? బోనస్ షేర్లు, రైట్స్ ఇష్యూ గాని జరగలేదు. దీని వల్ల పెట్టుబడులు పెట్టిన ప్రభుత్వానికి అటు ప్రజలకు తీరని నష్టం జరిగింది. షేర్ పేట్రన్ తగ్గినందుకు రూ. 500 కోట్లలో ఎంత నష్టపోయామో అంచనా వేశారా? లాభాలనీ ప్రైవేటు వాళ్లకు, నష్టాలన్నీ ప్రభుత్వానికి వస్తున్నాయి. ఇండస్ట్రీ నుంచి దుర్గంధం వస్తోందని చెప్పినా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు నోటీసు ఇష్యూ చేసినా బోర్డు డైరెక్టర్లు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

రాజమండ్రి ప్రజలు ఈ కాలుష్యం వల్ల రోగాల బారిన పడుతున్నారు. చివరికి మొన్న క్లోజర్ నోటీసు ఇష్యూ చేసిన తర్వాత ఏమి చేశారో తెలియదు.

అదే విధంగా ఎందుకు ఈ మేనేజింగ్ డైరెక్టర్ నియామకం గురించి ఎడ్వర్టయిజ్‌మెంట్ చేయలేదు? ఎడ్వర్టయిజ్‌మెంటు ఇచ్చి ఎందుకు సమర్ధులైన అధికారిని నియమించలేదు? ఒక ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను ప్రభుత్వ అనుమతి లేకుండా ఏవిధంగా నియమించారు? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. విద్యాధర్‌రావుః అధ్యక్షా, షేర్స్ గురించి బుచ్చయ్య చౌధరి గారు అడిగారు. ఒప్పందం నాటికి అది 33ః33 శాతంగా వున్న మాట వాస్తవం . కాని ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం వాటా 25.8శాతం, ప్రైవేటు కంపెనీది 43శాతం వుంది, అదే విధంగా 31.2శాతం ఇతర ఇనిస్టిట్యూషన్స్ వి వున్నాయి. మేనేజింగ్ డైరెక్టర్ పోస్టు నియామకం సమయంలో ఎందుకు అడ్వర్టయిజ్ చేసి నియమించలేదని అడిగారు. కంపెనీస్ ఆక్ట్ సెక్షన్-269(1) ప్రకారం రూ. 5కోట్ల పెట్టుబడుల పైన ఈక్విటీ వున్న దాంట్లో మేనేజింగ్ డైరెక్టర్, మేనేజర్, ఫుల్ టైమ్ బోర్డ్ అఫ్ డైరెక్టర్, లేదా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను నియమించే అధికారం సెలెక్షన్ కమిటీకి వుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముగ్గురు డైరెక్టర్లున్నారు. వీళ్లందరూ సెలెక్షన్ కమిటీలో వుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ను ఫుల్ టైమ్ డైరెక్టర్‌గా నియమించాలని చెప్పగా, ఆ మేరకు నియమించడం జరిగింది. లాభ నష్టాల గురించి చెప్పాలంటే, ఇది కంటిన్యుయస్‌గా లాభాల్లోనే నడుస్తోంది. ఇది మేనేజింగ్ డైరెక్టర్‌కు సంబంధించిన విషయం . ఇది ప్రైవేటు కంపెనీ కాబట్టి , ఇతర వివరాలు కావాలంటే వేరే మార్గంలో వస్తే సమాధానం ఇవ్వడం జరుగుతుంది. ప్రాఫిట్స్, షేర్స్, వర్కింగ్ పెర్ఫార్మెన్స్ మొదలైనవి ఈ ప్రశ్నకు సంబంధించినవి కావు.
ఉ. 9.50

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః నేను స్పెసిఫిక్‌గా ప్రభుత్వానికి ఉన్న వాటాల గురించి అడిగాను. వాటాలు తగ్గాయి. ప్రభుత్వానికి నష్టం కలిగింది. ప్రభుత్వం తరపున బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఎందుకు స్పందించలేదు? దీని వల్ల ప్రజలకు నష్టం జరిగింది. దీనికి సంబంధించి ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కె. విద్యాధరరావుః అగ్రిమెంట్ ప్రకారం ఈ ప్రభుత్వానికి వాటా కాని, కంపెనీ వాటా కాని అమ్మాలంటే రెండవ వారికి చెప్పకుండా అమ్మటానికి వీలు లేదు. ప్రభుత్వం వాటా, కంపెనీ వాటా కాని అమ్మడం జరగలేదు. ప్రయివేటు షేర్సు కొనుక్కోవడం జరిగింది. దానిలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ఉన్నారు. అవి ఇటీవల వచ్చిన మార్పులు కావు. గతంలో జరిగిన మార్పులు. వారు, వాటాలు ఉన్నాయా? అంటే ఉన్నాయని అన్నాను. If he had any doubt, he could have asked a particular question.

## ఎడ్‌సెట్ 2002లో అవకతవకలు

ప్రశ్న నెం . 50 (5199)

డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. బి.ఇడి – 2002 ప్రవేశ పరీక్షలో అనేక అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం అయిందా?
ఆ. అయితే, అందుకు బాధ్యులైన వ్యక్తులపై తీసుకున్న చర్య ఏమిటి?
ఇ. సకాలంలో హాల్ టికెట్లు పొందని అభ్యర్థులకు మరల పరీక్షను తిరిగి నిర్వహిస్తారా?

ఈ. లేనట్లయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకునే ప్రత్యామ్నాయ చర్యలు ఏమిటి?

**విద్యాశాఖామంత్రి తరపున భారీ, మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి )**

అ.అవునండీ. అనంతపురం జిల్లాలో మాత్రమే డూప్లికేటు హాల్ టికెట్లను పంపిణీ చేయడంలో ఆలస్యం, కొన్ని ప్రశ్నా పత్రాల కొరత ఏర్పడిన ఒక సంఘటన మాత్రమే జరిగింది.
ఆ. విచారణ జరపడమయింది. ఆ విచారణ ఆధారంగా, తప్పిదాలకు బాధ్యులైన వారిపై క్రమశిక్షణా చర్య తీసుకోవడమవుతున్నది.
ఇ. అభ్యర్థులు అందరికీ పరీక్ష ప్రారంభించడానికి ముందే డూప్లికేట్ హాల్ టికెట్లు జారీ చేయడానికి ఏర్పాట్లను చేయడం జరిగినందున, మరల పరీక్ష నిర్వహించే అవసరం లేదు.
ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.కె.లక్ష్మణ్: మేడమ్ స్పీకర్, సంతోషం . మంత్రిగారు ఎడ్‌సెట్ పరీక్షలలో అవకతవకలు జరిగినట్లు ఒప్పుకున్నారు. కేవలం అనంతపురం జిల్లాలో మాత్రమే డూప్లికేట్స్ హాల్‌టికెట్సు పంపిణీ చేయడంలో, ప్రశ్నా పత్రాల కొరత కాని ఒక జిల్లాకు పరిమితమైనట్లు సమాధానం చెప్పారు. వాస్తవంగా 2.65 లక్షల మంది ఎడ్‌సెట్ పరీక్షకు ధరఖాస్తు చేసుకుంటే కనీసం 2.50 లక్షల మందికి హాల్ టికెట్సు పంపిణీ చేయవలసి ఉంది. కాని హాల్ టికెట్సు సకాలంలో పంపిణీ చేయలేకపోవడం అనేది పోస్టల్ డిపార్ట్‌మెంట్ వారి తప్పిదమని, ప్రింటింగ్ ప్రెస్ విజయవాడలో ఉండడం వల్ల సకాలంలో అందలేదనే కారణాలు చెబుతున్నారు. ఎగ్జామ్‌కు ఎంతమంది అప్పియర్ అయ్యారో సమాధానం కావాలి. పది శాతం మందికి సకాలంలో హాల్‌టికెట్సు అందక , ప్రశ్నా పత్రాలు అందక, అనంత పురం జిల్లాలో నాలుగు గంటలు పరీక్ష ఆలస్యం అయింది. ప్రశ్నా పత్రాలు అందక జిరాక్స్ చేయించి ఇవ్వడం వల్ల ఆలస్యం అయిందని చెబుతున్నారు. ఆ విధంగా ప్రశ్నా పత్రాలు లీక్ కావడం జరిగింది. ఒక విద్యార్థికి డూప్లికేట్ హాల్ టికెట్ ఇస్తే, ఆ హాల్ టికెట్ నెంబర్ మీద అప్పటికే ఒక విద్యార్థి పరీక్ష వ్రాస్తున్నాడు. ఆవిధంగా అతనిని త్రిప్పి పంపడం జరిగింది. ఓఎమ్ఆర్ షీట్సు లేక పోవడం వల్ల కొంతమంది పరీక్ష వ్రాయలేకపోయారు. మంత్రిగారు అనంతపురంలోనే జరిగిందని చెబుతున్నారు. విచారణ పూర్తి అయిందని అంటున్నారు. పరీక్ష వ్రాయలేకపోయిన వారికి మరల పరీక్ష నిర్వహించడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందా? లేకపోతే వారు పూర్తిగా ఈ సంవత్సరం కోల్పోయే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో డిఎస్‌సికి అప్పియర్ కావాలంటే వారికి అవకాశం లేకుండా పోయింది. విచారణ నివేదిక గురించి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: ఎడ్‌సెట్ 2002-03 లో ఊహించినదానికంటే ఎక్కువ మంది హాజరయ్యారు. 2.60లక్షల మంది పరీక్షలు వ్రాయడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం లక్షమంది ఎక్కువగా హాజరయ్యారు. అన్ని జిల్లాల నుండి అటెండెన్సు తెప్పించాము. 91.57 శాతం మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడం జరిగింది. అనంతపురం జిల్లాలో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. హాల్ టికెట్సు సరఫరాలో జాప్యం జరగడం వల్ల సెంటర్ సూపర్‌ఇంటెండెంట్సుకు డూప్లికేట్ హాల్ టికెట్సు ఇచ్చే అధికారం ఇవ్వడం జరిగింది. ఎగ్జామినేషన్ రోజు వరకు హాల్‌టికెట్సు ఇచ్చాము. ఏ ఒక్క విద్యార్థి హాల్‌టికెట్ లేకపోవడం వల్ల ఎగ్జామ్ వ్రాయలేదని, ఇంతవరకు మాకెవరు రిపోర్టు చేయలేదు. అందువల్ల తిరిగి పరీక్షలు నిర్వహించవలసిన అవసరం లేదు. విచారణ జరిపిన రిపోర్టు వచ్చింది. దాని మీద స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం డిపార్ట్‌మెంట్ పరంగా డిస్‌ప్లినరీ ప్రొసీడింగ్సు ఇనిసియేట్ చేయడం జరిగింది.

డా.కెలక్ష్మణ్ః మేడమ్ స్పీకర్, మంత్రిగారే స్వయంగా 91.5 శాతం మంది హాజరయ్యారని చెబుతున్నారు. అంటే పది శాతం మంది స్టూడెంట్సు సకాలంలో హాల్ టికెట్సు అందక పోవడం వల్ల, శని వారం రోజు హాల్ టికెట్సు అందని వారు ఆదివారం ఉ.10.30 గంటలకు బ్యాంకులు ఓపెన్ అవుతాయి కాబట్టి మరల డిడి కట్టి వ్రాయవచ్చని ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. అదెలా సాధ్యమౌతుంది? బ్యాంకులు ఆదివారం క్లోజ్ ఉంటాయి. జిల్లాలో ఒకటో, రెండో బ్యాంకులు ఉ.10.30గంటలకు తెరిస్తే, ఉ.11.00గంటలకు ఎగ్జామ్‌కు ఎలా అప్పియర్ అవుతారని అడుగుతున్నాను. అటువంటి ఇబ్బందుల వల్ల హాజరు కాని వారికి మరల ఎగ్జామ్ వ్రాసే అవకాశం కల్పిస్తారా? దానికి సంబంధించి విచారణ చేశామంటున్నారు. దాని గురించి స్పష్టంగా చెప్పాలి. ఎడ్‌సెట్ ఛైర్మన్ గారు పరీక్ష వ్రాయలేకపోయిన వారు, వచ్చే సంవత్సరం వ్రాయవచ్చని అంటున్నారు.

శ్రీ కడియం శ్రీహరిః ఎడ్‌సెట్ కన్వీనర్‌ను పదవీ బాధ్యతల నుండి తప్పించడం జరిగింది. ఎపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని ఏర్పాటు చేశాము. దానిలో అనుభవం కలిగిన ప్రొఫెసర్ ఆధ్వర్యంలో , ఆ కమిటీ ద్వారా రిజల్ట్సు డిక్లేర్ చేసి క్యాండిడేట్సును కాలేజీలకు అలాట్ చేసే బాధ్యతను వారికి అప్పచెప్పడం జరిగింది. విచారణకు సంబంధించి శాఖాపరంగా ఏ రకమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలో వర్క్అవుట్ చేయడం జరుగుతుంది. జనరల్‌గా అటెండెన్సు ప్రతి సంవత్సరం 1991, 1992, 1993 సంవత్సరాలలో ఆ రేంజి వారీ అవుతుంది. ఈ సంవత్సరం 91.57 శాతం అటెండెన్సు వచ్చింది. లాస్ట్‌ఇయర్ 93 శాతం మాత్రమే ఉంది. హాల్ టికెట్సు లేకపోవడం వల్ల పరీక్ష వ్రాయలేకపోయామని ఎవరూ రిపోర్టు చేయలేదు. స్పెసిఫిక్‌గా ఉంటే పరిశీలించడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లా, సర్వ మండలంలోని కలువల చెరువును మరమ్మత్తు చేయుట

ప్రశ్న నెం . 50-ఎ (5206-హెచ్)

శ్రీ కె.దయాకర్ రెడ్డి (అమరచింత), శ్రీ జి. జైపాల్‌యాదవ్ (కల్వకుర్తి) - గౌరవనీయులైన చిన్న తరహా సాగునీటి శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ. గత పది సంవత్సరాలుగా, మహబూబ్‌నగర్ జిల్లా సర్వ మండలంలోని కలువల చెరువుకు మరమ్మత్తులు చేయని విషయం వాస్తవమేనా?
ఆ. అయితే అందుకు గల కారణాలు ఏమిటి?
ఇ.ఆయకట్టు భూమిని సాగుచేయని విషయం వాస్తవమేనా?
ఈ . ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**చిన్న తరహా సాగునీరు, భూగర్భ జల శాఖా మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్)**

అ. లేదండీ.
ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ. లేదండీ.
ఈ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ.10.00

## ప్రమాదాలలోనూ, ప్రకృతి వైపరీత్యాలవల్ల మరణించిన వ్యక్తుల సమీప బంధువులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించుట, ఉద్యోగం సమకూర్చుట

**S.N.Q.No.50-B (5206-K)**

**SRI ASADUDDIN OWAISI(Charminar) , SRI SYED SAJJAD(Karwan), SRI AKBERUDDIN OWAISI(Chandrayangutta) AND SRI MUMTAZ AHMED KHAN** (Yakuthpura) Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the Government is paying exgratia and providing job to the kith and kin of those persons who die in accidents, natural calamities etc.;
(b) the number of such cases occurred and government given assurance during the last three years;
(c) the number of cases where assurances are fulfilled and still pending;
(d) the time by which they will be implemented;
(e) whether it is also a fact that the promise made by the Chief Minister and Minister for Home in case of Sayed Shafiuddin of Shah-Ali-Bnda during December, 1997 is still pending; and
(f) if so, the action taken in this regard.

MINISTER FOR REVENUE(SRI P.ASHOK GAJAPATHI RAJU):

(a) Yes. Government have formulated an Insurance Scheme under which Ex-gratia of Rs.50,000/- to the next kin of the deceased under 'Apathbandhu Scheme' to the accidental deaths for below poverty line families is paid. No jobs are provided to the kin and kith of the deceased.

| | | |
|---|---|---|
| (b) | 1998-1999 | 2000 death cases |
| | 1999-2000 | 2000 death cases |
| | 2000-2001 | 2000 death cases |
| | TOTAL | 6000 death cases |

(c) Nil.

(d) Does not arise.

(e)& (f) Yes. Late former Minister (Home) promised employment to the dependents of the deceased Sri Syed Shafiuddin. However it was brought to the notice of the Government that Syed Shafiuddin was allegedly assassinated by unknown miscreants and the Employment Act and Rules do not permit for providing employment in Government service. The Government have, therefore, taken a decision to examine the case for providing self-employment in the concerned District on sympathetic grounds. Accordingly, the matter has been referred to the Collector, Hyderabad District and is under process in consultation with the A.P.State Minorities Finance Corporation.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I would like to seek some clarifications from the Hon'ble Minister for Revenue. Just now, he has read over an answer wherein it was stated that 'however it was brought to the notice of the Government that Syed Shafiuddin was allegedly assassinated by unknown miscreants'. Does the Hon'ble Minister believe that the miscreants and assasins have to be known for providing employment to the kith and kin of the deceased. Secondly, a crime in Crime No.112/97 under Section 302 of IPC has been registered in Moghulpura Police Station or not. Thirdly, file No.14174/98 pertaining to Home Department has been still pending.

A letter from District Collector Mr.Bhanwarlal bearing No.C4/8416/97 dated 23-2-1998 has also been forwarded to GAD to provide employment. Moreover, the Government is in continuance. Madam Speaker, the Hon'ble Minister for Home had also visited the house of the deceased who was assassinated on 6-12-1997 and spoken to the family members of the deceased and he also assured employment for the kith of the deceased . I would like to know the reasons as to why the case is still pending. I would reqeust the Hon'ble Minister to speed up the case. I would request the Hon'ble Minister for Revenue to provide employment to the kith of the deceased and fulfil the assurance made by the Hon'ble Minister for Home. There is no need of approaching the Collector or A.P.Minorities Finance Corporation. Why is that whenever a person belonging Minority community has been assassinated, we have to approach the Minorities Finance Corporation. I fail to understand the logic behind it. There are various agencies. More than five years have elapsed and for God's sake let the words 'unknown miscreants and unknown assassins ' need not be used. Assassins are always unknown. If they are known, the police could have apprehended them.

SRI P.ASHOK GAJAPATHI RAJU: According to the Government policy, Government employment is being provided to the kith and kin of those persons who are killed by the extremists. No other person is being given employment. From the file, it is known that employment was promised to them. It was examined. But it was not possible. Therefore, self employment was suggested and the District Collector was accordingly informed. If the family members of the vicitims decide to go the Disrict Collector as soon as it is possible, we would try to provide self employment.

## జీరో అవర్

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ ః అధ్యక్షా, వరంగల్ జిల్లా, నా నియోజకవర్గంలోని కొరివి మండలంలోగల స్టేషన్ గుండ్రాతిమడుగు గ్రామ పరిధిలో రూ. 26 లక్షలతో చెక్‌డ్యామ్ మంజూరు అయింది. చెక్ డ్యామ్ మంజూరు అయిన తరువాత ఆ భూమిని సర్వే చేయడానికి అధికారులు వచ్చారు. భూమిని సర్వే చేసి చెక్‌డ్యామ్‌ను అక్కడే నిర్మించాలని ఖాయం చేసారు. కాని ఆ తరువాత ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రిగారి చొరవో లేక అక్కడి అధికారుల చొరవతోనో ఆ చెక్ డ్యామ్‌ను అధికారులు నిర్ణయించిన స్థలంలో కట్టకుండా కిలోమీటరు దూరంలోగల స్థలానికి మార్చడంవల్ల 1992 లో స్టేషన్ గుండ్రాతిమడుగులో సాంక్షన్ అయిన లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఒక్క చుక్క నీరు కూడా రాకుండా బంద్ అయ్యే అవకాశం వుంది. అంతేకాకుండా మున్నేరు వాగుపైన గొల్లచర్ల వద్ద కూడా లిఫ్ట్ ఇరిగేషన్ ఉంది. ఆ లిఫ్ట్ ఇపరిగేషన్‌కు కూడా నీరు పోని పరిస్థితి ఉంది. దీనివల్ల సుమారు 500 ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి ఉంది. వెయ్యి మంది రైతులకు పూర్తిగా నష్టం జరిగే ప్రమాదం ఉంది. మీరు చెక్‌డ్యామ్ ప్లేస్‌ను మార్చడంవల్ల బయ్యారం గ్రామంలో ఉన్న 15 మంది రైతులకు మాత్రం లాభం జరుగుతుంది. అది కూడా రెండవ పంటకు పనికివచ్చే విధంగా ఆ చెక్ డ్యామ్‌ను కడుతున్నారు. అక్కడ కడితే దానివల్ల ఎలాంటి ఉపయోగం లేదు. అందువల్ల మొదట ఏ ప్లేస్‌లో దీనిని నిర్ణయం చేసారో ఆ ప్లేస్‌లోనే చెక్ డ్యామ్‌ను కట్టాలని డిమాండ్ చేస్తున్నాను. ఆంధ్ర ప్రాంతంనుంచి వలస వచ్చిన వారి ప్రయోజనం కోసం మాత్రమే చెక్‌డ్యామ్‌ను కట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ చెక్ డ్యామ్‌ను క్రింది వైపు కట్టినట్లయితే లిఫ్ట్ ఇరిగేషన్‌కు ఉపయోగపడడమే కాక భూగర్భ జలాలు పెరగడానికి అవకాశం ఉంది. కొత్తగా నిర్ణయించిన ప్లేస్‌లో చాలా స్పీడ్‌గా చెక్‌డ్యామ్‌ను కడుతున్నారు, దీనివల్ల స్టేషన్ గుండ్రాతిమడుగు రైతులకు నష్టం జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మార్చుకొని మొదట అధికారులు ఏ స్థలాన్ని నిర్ణయం చేసారో అక్కడే కడితే బాగుంటుందని మీద్వా రా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. దయచేసి వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి ః అధ్యక్షా, ఈ పనిని ప్రస్తుతానికి ఆపివేయమని వరంగల్‌లోని ఎస్.సి., ఇరిగేషన్‌కు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాం . తరువాత ఎగ్జామిన్ చేసి వర్క్ టేకప్ చేస్తామని చెప్పాము.

డా. ఎం .ఎస్. పార్థసారధి (కదిరి) ః అధ్యక్షా, ఇది విద్యుత్ శాఖా మంత్రిగారికి సంబంధించిన విషయం . కదిరి ఈస్ట్ అండ్ వెస్ట్ రెస్కోలకు సంబంధించింది. వాటిని ట్రాన్స్‌కోలో మర్జ్ చేయవలసిందిగా గత రెండు సంవత్సరాలుగా అనేకసార్లు అడిగాం . ముఖ్యంగా మెట్ట ప్రాంతాలైన కదిరి, నల్లమడ నియోజకవర్గాలలో బోర్ల క్రిందే ఎక్కువ వ్యవసాయం చేసే అవకాశం వుంది. కాని చట్టాలలో వున్న లొసుగుల కారణంగా అక్కడ రెస్కోలో అవినీతి వుండడం, ఎప్పుడూ కూడా లో వోల్టేజ్ వుండడం, 9 గంటలు విద్యుత్ సరఫరా చేసినా ఆ 9 గంటలూ లో వోల్టేజ్ వుండడం, రెస్కోలో వున్నటువంటి అవినీతివల్ల మరియు వాటిలో డబ్బు లేనటువంటి కారణంగా చాలినన్ని ట్రాన్స్‌ఫార్మర్లు లేకపోవడం, వున్నటువంటి వాటిని సక్రమంగా ఉపయోగించకపోవడం కారణంగా రైతాంగం చాలా నష్టపోతున్నారు. అందువల్ల అక్కడి ఈస్ట్ అండ్ వెస్ట్ రెస్కోలను వెంటనే ట్రాన్స్‌కోకు మార్చి రైతులకు ఖచ్చితంగా ఉపయోగపడేటట్లు చూడాలి. లేకపోతే అనావృష్టికి తోడు అక్కడి రైతాంగం పూర్తిగా దెబ్బతినే పరిస్థితి వుంది. దయచేసి కదిరి ఈస్ట్ అండ్ వెస్ట్ రెస్కోలను ట్రాన్స్‌కోలో మర్జ్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తగు చర్య తీసుకొంటాము.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, the issue pertains to the Hon'ble Minister for Home. But he is not available in the House. Even in this short Session, Ministers are giving appointments. Please ensure their presence. Coming to the subject, the issue is with regard to closure of hotels by 12 a.m. in the night. Recently, the Hon'ble Chief Minister alongwith the Minister for Tourism had held a review meeting wherein it was decided that the hotels that do not sell liquor will be allowed to keep open till 2'0 clock in the morning. Immediately, after 10 days, City Police Commissioner has issued another order stating that the hotels should be closed by 12 a.m. midnight.

ఉ.10.10

I would like to know from the Hon'ble Minister what is their policy? Because of your wrong policies day before yesterday Miraz Hotel owner was assaulted. Yesterday before 12 0 clock one DCP (Traffic) assaulted the hotel owner at Mehidipatnam crossroads. The Commissioner of Police is saying one thing and the Hon'ble Home Minister is saying another thing. I request the Hon'ble Minister to state what are the guidelines that are being followed. My request is you give permission to the hotels to sell liquor upto 12 0 clock. Software companies are working till mid-night. The whole City is dead by 12 0 clock. You are not following your own rules and regulations. Hotel owners are being assaulted. Mr. Arif of Miraz hotel is assaulted. All the Police people are getting Biryani. Despite this, they are assaulting the hotel owners. What kind of attitude this is?

శ్రీ టి . దేవేందర్ గౌడ్ – అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నేను నోటు చేసుకున్నాను . But, he made a very uncharitable remark. You also eat Biryani and I also eat Biryani. The context in which you have used is not good.

SRI ASADUDDIN OWAISI: Not you.

శ్రీ టి .దేవేందర్ గౌడ్ – అది చూస్తాము అధ్యక్షా ..

శ్రీ అసదుద్దీన్ ఒవైసి – ఏక్‌బజెతక్ కుల్లా రకో ..

శ్రీ సున్నం రాజయ్య – రాష్ట్రంలో 109 మునిసిపాలిటిలలో 2193 గ్రామ పంచాయతీలలో 25 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు . ఎన్ఎంఆర్లుగా, కాంట్రాక్టు బేసిస్లో డేలి వెజెస్లపై, డ్వాక్రా గ్రూప్ సొసైటిలలో పని చేసే కార్మికులు ఉన్నారు . పంచాయతి మునిసిపాలిటీలలో సగానికి పైగా 9 నెలల నుంచి వారికి సాలరిస్ సరిగా చెల్లించని పరిస్థితి వుంది . చాలా ఇబ్బంధికి గురి అవుతున్నారు . వారికి వెంటనే సాలరీస్ చెల్లించాలని డిమాండు చేస్తున్నాను . కార్మికులలో దళితులు, బలహీనవర్గాల వారు వున్నారు . ప్రభుత్వం కూ డా పూర్తిగా నిర్లక్ష్యం చెస్తున్నది . వెంటనె జీతాలు ఇవ్వాలు . మునిసిపల్ పంచాయతీలలో ప్రతి నెల 1వ తేదీన ప్రభుత్వమే ట్రెజరి ద్వారా జీతాలు ఇవ్వాలి . పంచాయతిలలో పని చేస్తున్న కారొబార్ బిల్ కలక్టర్లను గ్రామ కార్యదర్శులుగా నియమించాలి . వారిలొ రిటైర్ అయిన ఉద్యోగులకు పెన్షన్, డిఎ వెంటనే మంజురు చే యాలి .

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి – గౌరవసభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను . పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాను .

శ్రీ కె . చంద్రశేఖరరావు – ఇది మేజర్ ఇరిగేషన్ మినిష్టరుగారికి సంబంధించింది . తెలంగాణా ప్రాంతంలో నిర్మించిన శ్రీరామ్సాగర్, సింగూరు, లోవర్ మానేరుడామ్, శ్రీశైలం ప్రాజెక్టు, రెండు రకాలుగా ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది . వారికి ఇచ్చే కాంపెన్సేషన్ లో ఆలసత్వం జరుగుతున్నది . ఈ నెల 15న నిజామాబాదు కలక్టరు కార్యాలయాన్ని జప్తు చేయాలని కోర్టు ఆదేశాలు జారి చెసింది . జప్తు కూడా చేశారు . శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించి 95 జీవో ఇష్యూ చేశారు . 25 సంవత్సరాలు గడచినా, 100 మందికి ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు . శ్రీరామ్సాగర్ ప్రాజెక్టు కు సంబంధించి పెండింగు కాంపెన్సేషన్ రైతులకు చెల్లించాలని కోరుతున్నాను .

కడియం శ్రీ హరి – నోటు చెసుకున్నాను . తప్పకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది .

శ్రీ టి. వెంకటేశ్వర్లు (బూర్గుంపాడు)– బూర్గుంపాడు నియోజకవర్గంలో వున్న మణుగూరు పట్టణం వుంది . అది చాలా పెద్ద పట్టణం . అక్కడ తీవ్రమైన నీటి ఎద్దడి వుంది . గతంలో పైలట్ ప్రాజెక్టు కింద సుమారు రూ. 6 కోట్లు తో సర్వే చేశారు . ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది . తప్పనిసరిగా ఆ ప్రాజెక్టును ప్రభుత్వం మంజూరు చేయగలిగితే, మణుగూరులో వున్న ప్రజలకు మంచి నీటి సాకర్యం ఏర్పడుతుంది . ప్రభుత్వం తప్పనిసరిగా మంజూరు చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను .

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి– గౌరవసభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను . తగిన చర్య తీసుకుంటాము .

శ్రీమతి హైమవతి దేవి, శోభ (శృంగవరపుకోట) – అధ్యక్షా, ఇది సోషల్ వెల్ఫేర్ మినిష్టరుగారికి సంబంధించింది . నా నియోజకవర్గములో ఎస్ . కోటలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించిన హాస్టల్ కలదు . రెండు నియోజకవర్గాలకు సంబంధించి 5 మండలాలు కవర్ అవుతుంది . ఈ మధ్య ఆ హాస్టల్ను తీసివెసి, వేరే చోటకు షిఫ్టు చేస్తున్నట్లుగా తెలియవచ్చింది . న్యూస్పేపరులో వచ్చింది . దయచేసి, అది ట్రైబల్స్కు సంబందించింది . అక్కడ ఎస్టి పాపులేషన్ ఎక్కువగా వుంది . అది 5 మండలాలకు సంబంధించిన హాస్టలుగా వుంది . అక్కడే వుండేటట్లుగా చర్య తీసుకోవాల్సిందిగా మీద్వారా మినిష్టరుగారిని కోరుతున్నాను .

శ్రీ జె.ఆర్ . పుష్పరాజ్ – గౌరవసభ్యురాలు చెప్పిన విషయాన్ని నోటు చేసుకున్నాను . తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది .

# అర్జీల సమర్పణ

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు)- గుంటూరు రూరల్ మండలాలలో ది . 8.1.2001లో ఫైర్ ఎక్సిడెంటు అయింది . దాంట్లో చాలా మంది రైతులు పిటిషన్ పెట్టుకునానరు .

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీమతి గల్లా అరుణ కుమారి (చంద్రగిరి) – ఇది డ్రైవర్సుకు సంబంధించిన పిటిషన్ వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు . రెండవది – సెక్యూరిటీసిబ్బంది, విజిలెన్సుకు సంబంధించింది .

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

డా . ఎంవి . మైసూరారెడ్డి (కమలాపురం)- ఎస్ వి . ఎస్సి, ఎస్టి, బిసి, వుమెన్‌కు సంబంధించిన రిక్రూట్‌మెంటుకు సంబంధించింది . 1999లో రిక్రూట్‌మెంటు జరిగింది . ఇప్పటివరకు రిదల్ట్సు రాలేదు .

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

డా . జి. కుతూహలమ్మ – ఇది మహిళలకు సంబంధించిన విషయం .

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీమతి కొండా సురేఖ (శాయంపేట)- ఏడు సంవత్సరాలు గడచిన ఖైదీలను విడుదల చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది . దీని మీద చర్య తీసుకోవాలని హోం మినిష్టరుగారిని కోరుతున్నాను .

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

డా . జి .చిన్నారెడ్డి – మహబూబ్‌నగర్ జిల్లాలో నీరు – మీరుకు సంబంధించినది . ఆ కార్యక్రమం కింద 22,519 ఫండ్సు కాంటూర్స్‌కు ఇవ్వడం జరిగింది ..

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

ఒక గౌరవసభ్యుడు – ఇది మార్కెట్ కమిటికి సంబంధించింది . అక్కడ ప్రహరి గోడ నిర్మించడం వల్ల రహదారి క్లోజు అయింది .

(పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)
(శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి పిటిషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: The Papers are deemed to be laid on the Table of the House.

"A copy in each of the following Commission of Inquiry Reports, together with memorandum of action taken thereon, as required under Section 3 (4) of the Commissions of Inquiry Act, 1952."

i) On the incident of Police firing at Kaldari Village, Undrajavaram Mandal, West Godavari District on 3.9.1996.

ii) On the circumstances leading to the murder of Sri Edanna, Husband of Smt. Hussain Bee.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2002, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త మరియు ఉప లోకాయుక్త (రెండవ సవరణ) బిల్లు

SRI P. ASHOK GAJAPATHI RAJU: (D eputising the Chief Minister)

Madam I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Second Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta (Second Amendment) Bill, 2002."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

### 2. 2002, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ విద్యుచ్ఛక్తి సహకార సంఘాల (తాత్కాలిక నిబంధనలు)(సవరణ) బిల్లు

SRI CHIKKALA RAMACHANDRA RAO: Madam I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Rural Electric Co-operative Societies (Temporary Provisions) (Amendment) Bill, 2002."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## 3. 2002, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (సవరణ) బిల్లు

SRI P. SRINIVASA REDDY: Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2002."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Panchayat Raj (Amendment) Bill, 2002."

(Pause)

The motion was adopted and the Bill was introduced.

ఉ.10.20

## ప్రకటన

## ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

MADAM SPEAKER: I am to announce to the House that amendments to the following Government Bills will be received upto 1.00 P.M today, the 22nd July, 2002.

1. The Andhra Pradesh Industrial Single Window Clearance Bill, 2002 (L.A. Bill No.9 of 2002)

2. The Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2002 (L.A. Bill No.10 of 2002)

3. The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 2002 (L.A. Billl No.11 of 2002)

MADAM SPEAKER: Now, Tea break for 10 minutes.

(The House then adjourned at 10.21 A.M for Tea break)

(టీ విరామం అనంతరం సభ తిరిగి ఉదయం 10.44 గంటలకు సమావేశమైనది)

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

---

శ్రీ జె.సి.దివాకర రెడ్డి:- అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ ఉంది. స్పీకర్ గారు ఇంతకు ముందు పర్మిషన్ ఇచ్చారు.

మిస్టర్ డెప్యుటి స్పీకర్:- లేదు. స్పెషల్ మెన్షన్‌కు స్పీకర్ గారు పర్మిషన్ ఇవ్వలేదు. ఇప్పుడు 304 తీసుకుంటున్నాము.

## 304 నియమం క్రింద ప్రస్తావించబడిన అంశము

## రాష్ట్రంలో పనికి ఆహార కార్యక్రమం అమలులోని అవకతవకల గురించి.

---

శ్రీ ధర్మాన ప్రసాదరావు(నర్సన్నపేట):- అధ్యక్షా, రాష్ట్రంలో పది నెలల కాలం నుంచీ అమలు జరుగుతున్నటువంటి ఒక భారీ పథకం, ఆ పథకం అమలు జరుగుతున్నటువంటి అక్రమాలు, అవినీతిని గురించి మాట్లాడే సందర్భంలో నాకు అవకాశం లభించింది. దురదృష్టవశాత్తు ఈ అవినీతిని గురించి మాట్లాడడం చాలా బరువెక్కిన హృదయంతో మాట్లాడే పరిస్థితి ఏర్పడింది. శనివారం నాడు మన పత్రికలలో ప్రముఖంగా ఒక వార్త వచ్చింది. మీరు చూసి ఉంటారు. వెస్ట్ గోదావరిలో ఒక గ్రామ పంచాయతీ అధ్యక్షులు ఆత్మహత్య చేసుకున్నటువంటి పరిస్థితి మీరు కూడా పత్రికలలో చూసి ఉంటారు. ఈ సర్పంచ్ యునానిమస్‌గా ఆ గ్రామ పంచాయతీకి ఎన్నిక కాబడ్డారు. వారు నాగిరెడ్డి శ్రీరామమూర్తి, దొండపండి గ్రామం. పాపం ఇతను ఆత్మహత్య చేసుకున్న కారణాలను ఒకసారి చూస్తే 'food for work ' . ఈ పథకం అసలు కారణం అయింది. యునానిమస్‌గా ఎన్నికైన పంచాయతీ అధ్యక్షులు నిన్నా, మొన్నా జరిగిన ఎన్నికలలో గ్రామం అంతా కలిసికట్టుగా ఉన్నారు. పాపం ఈ పథకం ప్రవేశ పెట్టిన తరువాత రెండు వర్గాలు ఏర్పడ్డాయి. ఎమ్.ఆర్.ఒ సమక్షంలోనే తన భార్యను ఒక వర్గం వారు కొట్టారు. అతను చేసినటువంటి పథకం మీద ఎంక్వయిరీ వేశారు. ఆ దర్యాప్తు జరుగుతున్న సందర్భంలోనే హెరాస్‌మెంట్ జరిగినందువల్ల అతను ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. భార్యా, పిల్లలను, మొత్తం ఈ లోకాన్నే విడిచి పోవడానికి కారణం ఏమిటి అని ఒకసారి ఆలోచిస్తే పనికి ఆహార పథకం ఇందులోని అక్రమాలు ఇవన్నీ ప్రధాన కారణం అయ్యాయి. అతను ఏ పార్టీ వారు ఈ గ్రామ పంచాయతీ అధ్యక్షులు అన్న దాని మీద నేను పోవడం లేదు. కాని ఈ పథకం – ఇది ఎందుకు ఉదాహరణ చెబుతున్నానంటే ---

(అంతరాయం)

గ్రామంలో అతి ఘోరమైన ముఠా రాజకీయాలకు, స్వార్థానికి, కక్షలకు దారి తీసింది.

శ్రీ కె. విద్యాధర రావు:- పాయింటాఫ్ ఆర్డర్.

SRI S. VIJAYARAMA RAJU: What is the point of order?

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మనం ఒక పద్ధతి అనుకున్నాము. ఇప్పుడు దానికి విరుద్ధంగా జరుగుతున్నది.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- వారు పాయింటాఫ్ ఆర్డర్ అంటున్నారు. చెప్పనివ్వండి.

శ్రీ కె. విధ్యాధర రావు:- అధ్యక్షా, ఇప్పుడు ధర్మాన ప్రసాద రావు గారు మాట్లాడుతూ...I am coming to the point of order. I have also been a member of this august House for the last 18 years. I know the rules of the House. I am not trying to misquote the facts like you are trying to do. ఆయనతోబాటు లేకపోయినా, 18 సంవత్సరాల నుంచి నేను కూడా ఉన్నాను. నేను చెబుతాను.

(అంతరాయం)

మిత్రులు ప్రసాదరావు గారు ఇచ్చిన నోటీసు 'రాష్ట్రంలో పనికి ఆహార కార్యక్రమం' - ఇప్పుడు మిస్‌యూజ్ అయింది అని, మిస్-అప్రొప్రియేషన్ అయిందని ఆరోపణ చేయడానికి 304 క్రింద తీసుకు వచ్చి చెప్పాలని ప్రయత్నం చేస్తున్నారు. కాని వారు ప్రస్తావిస్తున్నది యునానిమస్‌గా ఎన్నికైన సర్పంచ్ ఈ నాడు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పడం జరిగింది. వాస్తవానికి ఈ ఆరోపణకు ఆ రకంగా సంబంధం ఉన్నదా అన్నది ఆలోచించకుండా ఒక మంచి వ్యక్తి యునానిమస్‌గా ఎన్నిక కాబడి బ్యాక్‌వర్డ్ క్లాస్ లీడర్ ఆత్మహత్య చేసుకున్నారు అంటే ఈ పనికి ఆహార పథకాన్ని ఇవ్వాళ వారు చేసే ఆరోపణ ఆ విషయాన్ని ప్రస్తావించడం ఎంతవరకు సమంజసం? I appeal to him to consider. ఎందుకంటే విలేజర్స్ ఒక ఆరోపణ చేశారు. అది ఈ ప్రభుత్వం ఈనాడు అతను తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అయినా కూడా మండల ఉపాధ్యక్షుడు అయినా ఎంక్వయిరీ చేయాలని చెప్పి ఎంక్వయిరీ జరుగుతున్న సందర్భంలో కొంతమంది దురుసుగా వ్యవహరించి అతని ఇంటిలోకి జొరబడి అతని భార్యను అవమానపరిచారు. అతను తట్టుకోలేక పోలీసు కేసు పెట్టడమే కాక, హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాక భార్యా భర్తలు ఇద్దరూ ఇన్సల్ట్ తట్టుకోలేక అతను ఆత్మహత్య చేసుకుంటే వేలెత్తి చూపాలని చూస్తున్నారు. ఈ ప్రభుత్వం చేసిన తప్పేమిటి? ప్రభుత్వం ఏమి తప్పు చేసింది? ఒక వ్యక్తిని అవమాన పరచే విధానం ఇప్పటికే ఆ కుటుంబం అన్యాయం జరిగి బాధపడుతుంటే వాస్తవాన్ని వక్రీకరించి చెప్పడం లేకపోతే దానిని రాజకీయం చేయడం కరక్టు కాదు.

ఉ. 10.50

ధర్మాన ప్రసాదరావుగారు మరియు విజయరామరాజుగారు గుర్తు వుంచుకోవాలి. పనికి ఆహారం పథకం ద్వారా శ్రీరామమూర్తిగారు ఆత్మహత్య చేసుకునే స్థితికి ఈ ప్రభుత్వం తీసుకువచ్చిందని చెబుతున్నారు.

(ప్రధాన ప్రతిపక్షం నుంచి అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- 304 నోటీసు మీద చర్చ ప్రారంభించినప్పుడు అధికార పార్టీకి చెందిన కొంత మంది మంత్రులు ఇంతగా గాబరా పడుతున్నారంటే సహజంగానే బైట చూసే ప్రజానీకం ఈ పథకం అమలు చేసిన తీరును విశ్లేషణ చేసుకోగలరని నేను అర్థం చేసుకోగలను.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- ఒక సబ్‌మిషన్ సర్. మంత్రులు గాబరాపడుతున్నారని మా మిత్రులు ధర్మాన ప్రసాదరావుగారు అన్నారు. మంత్రులు గాబరాపడుతున్నారన్న దానికి వారి అధికార ప్రతినిధి అయిన కాంగ్రెస్ పార్టీ వారు ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖే చెబుతున్నది.

( అధికార పక్షం నుంచి షేమ్, షేమ్ అనే మాటలు)

చదివి వినిపించమంటే వినిపిస్తాము. ఎవరు గాబరా పడుతున్నారనేది ప్రసాదరావుగారికి తెలియకపోతే వారికి ఈ ఉత్తరం పంపిస్తాము. చదివితే హౌస్‌కు, బైట ప్రజానీకానికి తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ గాబరా పడుతున్నదో, మంత్రులు గాబరా పడుతున్నారో ఈ పనికి ఆహారం పథకం గురించి అనేది వారే తెలుసుకుంటారు.

(ప్రధాన ప్రతిపక్షం నుంచి అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధికార పార్టీ ఎలాంటి రాజకీయాలతో ఈ పథకాలను ప్రవేశ పెట్టింది, ఏ స్థితికి దారి తీసిందనేది చెప్పడానికి ఒక ఉదాహరణ మాత్రమే మీ ముందు వుంచడం కోసం ఈ ప్రయత్నం చేశాను. గ్రామాలు ప్రశాంతంగా కలిసి కట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుని సాంప్రదాయకంగా గత 40, 50 సంవత్సరాల నుంచీ నడుస్తూ నిన్న, మొన్నటి గ్రామ పంచాయతీ ఎన్నికల వరకు యునానిమస్‌గా అందరి అభివృద్ధి చూసుకుందామనే ఆలోచన వున్నప్పుడు ఈనాడు ఈ పథకాన్ని ఒక వర్గానికి అని ఇతర రాజకీయ పార్టీలకు అభిమానం వేసి కులాలకు అందుతున్నప్పుడు వారిని వేధించాలన్న ఒక సంకేతం ఇక్కడి నుంచి రాష్ట్రం కేంద్రం నుంచి అందించిన సంకేతం మూలాన ఈనాడు ఆత్మహత్యలు చేసుకునే స్థితికి దారి తీసిందన్న ఉదాహరణను ఈ సభ దృష్టికి తీసుకురావడానికి ఈ విషయాన్ని మీ ముందు మనవిచేశాను. ఇది ఒక పరాకాష్ట. ఎక్కువగా దీని జోలికి పోను. ఈ పథకం ఎవరిదని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. దేశంలో చాలా ప్రాంతాలు కరువుతో అల్లాడుతుంటే నిరుపేదలైన కూలీలు కనీసం ఒక పూట తిండికి కూడా నోచుకోలేని పరిస్థితి దేశంలో వుంటే వారికి తిండి పెట్టండని, భారత దేశపు ఆహార నిల్వలన్నీ భారీ ఎత్తున వున్నాయని, ఆ నిల్వల నుంచి కొన్ని గింజలు ఈ పేదలకు ఇవ్వండని సుప్రీం కోర్టు ఒక డైరక్షన్ ఇచ్చింది. సుప్రీం కోర్టు చెప్పేంతవరకు ఇటు కేంద్ర ప్రభుత్వానికి కానీ, అటు రాష్ట్ర ప్రభుత్వానికి కానీ ఆ ఆలోచన రాలేదని మనవి చేస్తున్నాను. అదృష్టవశాత్తు సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడం వలన ఈ గింజలను కొన్ని ప్రాంతాలకు పంపిణీ చేయాలనే ప్రక్రియలో కేంద్రంలో గద్దెను అంటిపెట్టుకుని అయిదు సంవత్సరాలు కాలక్షేపం చేయాలన్నా వారి యొక్క అధికార కాంక్షను అడ్డం పెట్టుకుని ఇక్కడున్న ............

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- కేంద్ర ప్రభుత్వం గురించి ఈ హౌస్‌లో వారు ఏమి మాట్లాడుతున్నారు?

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- నేను మాట్లాడిన తరువాత బి.జె.పి. వారికి అవకాశం వస్తుంది. ప్రభుత్వం రిప్లయ్ ఇస్తుంది. రెండు రోజులు మాట్లాడేంత మెటీరియల్ వున్నది.

శ్రీఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్యక్షా, ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దీనిని అంటిపెట్టుకుని అని యూజ్ చేయకూడనటువంటి వర్డ్స్ యూజ్ చేసి వారు మాట్లాడం సరైనది కాదు . కేంద్ర ప్రభుత్వ విషయం చర్చించడానికి మనం ఈ రోజు ఇక్కడ కూర్చున్నామా? కాంగ్రెస్ ప్రభుత్వం 50 సంవత్సరాలు అధికారంలో వుండి గ్రామాలకు ఏమి చేయలేదు.

(అధికార పక్షం నుంచి షేమ్, షేమ్ అనే మాటలు)

మొట్టమొదటి సారి మూడు వేల కోట్ల రూపాయలు ఈ గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తూ వుంటే దాని మంచి మిత్ర పక్షాలకు ఎక్కడ పోతుందో అనే దుర్బుద్ధితో మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అధికారంలో వున్న చోట కూడా మాకు కావాలని ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లి చిప్పలు పట్టుకుని ఎందుకు అడుగుతున్నారు? వాళ్ల ప్రభుత్వాలు వున్నటువంటి ప్లేసెస్‌లో మాకు కావాలి, మాకు కావాలని అడుక్కుంటున్నారు. దీనికి సమాధానం చెప్పమనండి. మాట్లాడే ముందు కొంత ఆలోచన చేసి మాట్లాడమనండి.

( ప్రధాన ప్రతి పక్షం నుంచి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల):- అధ్యక్షా, పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ధర్మాన ప్రసాదరావుగారు మాట్లాడిన దానిలో ఏదైనా అన్ పార్లమెంటరీ వుంటే దానిని తొలగించండి. ఎక్స్‌ప్లంజ్ చేయ్యండి. ఆయన మాట్లాడుతున్నప్పుడు ఈల్డ్ గానప్పుడు మీరు బి.జె.పి. ఫ్లోర్ లీడర్‌కు అవకాశం ఇవ్వడం ఈజ్ నాట్ ప్రాపర్. మీరు మెంబర్‌ను అడగాల్సినది ఈజ్ హి ఈల్డింగ్ ఆర్ నాట్ అని ఆ విధంగా మెంబర్‌ను అడగకుండా ఆయనకు అవకాశం ఇవ్వడం ఈజ్ నాట్ ప్రాపర్. ఇంకో విషయం ఇంద్రసేనారెడ్డిగారికి మాట్లాడడాకి అవకాశం వచ్చినప్పుడు ఆయన ఏమి కావాలంటే అది మాట్లాడమనండి. మాకు అభ్యంతరం లేదు. ఆయన చిప్ప అంటారో, డబుల్ చిప్ప అంటారో, త్రిబుల్ చిప్ప అంటారో ఆయన ఇష్టం వచ్చినట్లు మాట్లాడమనండి. పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌కు కొన్ని నార్మ్స్ వుంటాయి. When a Member is speaking with the permission of the Chair and he is not yielding, the Chair should not allow any other Member to disturb him. He should be allowed to speak and that is the Parliamentary Practice. I therefore, request the Chair to keep the House in order so that the Hon'ble Member can continue his speech.

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లో రెండు కోట్ల మంది కూలీల ప్రయోజనం కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బియ్యం పథకం ఈనాడు ఎన్ని అవహేళనలకు, ఎన్ని విధాల దోపిడీకి గురైనదనేది చెప్పిన తరువాత ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడాలని కోరుతున్నాను.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:- హౌస్ ఆర్డర్‌లో వున్నదా? చెప్పండి. ఉన్నదని మీరు అనుకుంటున్నారా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- అధ్యక్షా, ప్రాథమిక లక్ష్యమైన ఈ పథకం లక్ష్యం ఏమిటంటే కడుపు కాలుతూ నిస్సహాయులుగా వున్న పేద వారికి పని కల్పించాలనే సదుద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా ప్రారంభించిన పథకం. ఈనాడు నేను ఒక విషయాన్ని మంత్రిగారిని స్పష్టంగా అడగదలచుకున్నాను.

ఉ.11.00

రు. 5.60 పైసలకు కిలో బియ్యం ధరను నిర్ణయించి, కడుపు కాలుతున్న కూలి, నాలికి తిండిపెట్టాలనే లక్ష్యంతో కేంద్రం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ ఆ లక్ష్యం ఈ రాష్ట్రంలో నెరవేరిందా అని నేను అడుగుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

ఇంతకంటే ఈ పథకం గురించి చ ర్చించడానికి ఏమి వుందని అడుగుతున్నాను. ఏ ప్రాంతంలో కూడా రు. 5.60 పైసలకు ఏకూలీకి కూడా ఈ పథకం ద్వారా అనుకున్న క్వాంటిటీ బియ్యం అందలేదు. పేద వారికి ఆ రకంగా బియ్యం అందించాలనే లక్ష్యం నెరవేరలేదు. ఈ పథకంలో కాంట్రాక్టర్స్ సృష్టించబడ్డారు. రాష్ట్రం అంతటా విచ్చలవిడిగా కాంట్రాక్టర్స్ వచ్చారు. మంత్రిగారిని జవాబు చెప్పమనండి. ఈ పథకం రాష్ట్రంలో యిప్పటివరకు జరిగిన రకరకాల కుంభకోణాల వంటిది కాదు. ఎందుకు చెబుతున్నానంటే పవర్ పర్చేజ్ ఎగ్రీమెంట్స్ ద్వారా దోపిడీ చేశారంటే , దానికి సంబంధించి కొంతమంది ఇంటిలిజెంట్ పీపుల్ డిబేట్ చేయగలుగుతున్నారు. కానీ ఈ పథకాన్ని రాష్ట్రం అంతటా గ్రామగ్రామంలో అమలుచేయడానికి కొన్ని ప్రయత్నాలు చేశారు. నిస్సహాయులైన ప్రజలు చూశారు. ఇప్పుడు మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు సమాధానం చెబితే , అబద్ధపు సమాచారం యిక్కడ అందజేస్తే , ప్రజలు మిమ్మల్ని అవహేళన చేస్తారు. ఈ పథకాన్ని వుద్దేశపూర్వకంగా ఈరకంగా చేసినట్లుగా మరొకసారి రుజువు చేసినట్లుగా అవుతుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అన్ని గ్రామాలలోని కూలీలు గమనిస్తున్నారు. లారీలకు లారీల బియ్యాన్ని మోసుకుపోతూ వుంటే నిస్సహాయులైన కడుపు కాలిన కూలీలు , కడుపులోకి కాళ్లు ముడుచుకొని బిక్కుబిక్కుమంటూ చూశారు. 200 మంది శాసనసభ్యులు కలిగిన అధికార పార్టీ , 40 మంది మంత్రులు కలిగిన అధికార పార్టీలోని ఏ ఒక్కరూ ఏక్కడా ఎందుకు ప్రశ్నించలేదని అడుగుతున్నాను. ఏ అక్రమాలు జరగలేదని మీరు అనుకుంటున్నారా? మంత్రిగారు ఇచ్చిన నోట్ చూశాను. ఆయన యిచ్చిన నోట్‌లోనే సుమారుగా 2,961కి మించిన అక్రమాలు జరిగినట్లుగా యిచ్చారు. ఇర్రెగ్యులారిటీస్ జరిగినట్లుగా మంత్రిగారు అంగీకరించారు. ఇన్ని యిర్రెగ్యులారిటీస్ జరిగినప్పుడు అధికారపార్టీ ప్రతినిధులు, మంత్రులు జిల్లాలలో ఎందుకు ప్రశ్నించరు అని అడుగుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఈ విషయం ఒకందుకు అద్దం పడుతోంది. ఈ పథకాన్ని ఏవిధంగా క్యాప్చర్ చేశారో, చేస్తారో మనవి చేస్తున్నాను. ఏవిధంగా అయితే కాంట్రాక్టర్ల సృష్టి జరిగిందో, అదే విధంగా నేరుగా కూలీలకు బియ్యం యివ్వకుండా వారిని ఆదుకుంటున్నట్లుగా చూపించారు. ఈ పథకం నూటికి నూరు పాళ్లు విఫలం అయిందని ఈ సందర్భంగా తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయదలచుకున్నాను. పది నెలల క్రితం ఈ పథకం ప్రారంభమైంది.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఈ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇప్పటివరకు లిఫ్ట్ చేసిన రైస్ 26 లక్షల 72 వేల మెట్రిక్ టన్స్. యుటిలైజ్ కాబడిన రైస్ 23.80 లక్షల మెట్రిక్ టన్నులు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో పంటలు పండాయి. ఒక కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ గ్రెయిన్స్ మన రాష్ట్రంలో పండినట్లుగా మనం శాసనసభలో చర్చించుకున్నాము. ఈ రాష్ట్రంలో వుండే ప్రజానీకం ఒక కోటి 20 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాల నుండి 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాన్ని లెవీగా యఫ్‌సిఐకి చెల్లించడం జరిగింది. మరొక 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను రాష్ట్రం

వెలుపల అమ్మడానికి పర్మిట్స్ యిచ్చాము. ఇంకా 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు మిగిలివున్నాయి. పిడియస్ క్రింద మనం తెచ్చింది 19 లక్షల టన్నులు. పనికి ఆహార పథకం క్రింద 23 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలను పంపిణీ చేశామని అంటున్నారు. ఇతర రాష్ట్రాలకు పంపినవి, లెవీ ధాన్యం పోను రైతుల దగ్గర మిగిలినవి 50 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు వున్నాయి. 92 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఈ రకంగా పంపిణీ చేయడం జరిగింది. అన్ని ధాన్యం గింజలు తినడానికి అవకాశం వుందా అని అడుగుతున్నాను. దయచేసి ఒక విషయం ఆలోచించండి. ఎందుకు యిదంతా చెబుతున్నానంటే, యిప్పటికైనా మీలో పరివర్తన వస్తుందేమోనని. ఈ పథకం తెలిసి అక్రమాలకు, దోపిడీలకు గురి అయింది అనే విషయం యిప్పటికైనా గమనించండి.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ గద్దె బాబూరావు: అధ్యక్షా, ఒక క్లారిఫికేషన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ముందు వారిని మాట్లాడనీయండి. 304లో క్లారిఫికేషన్స్ ఏమిటి? కూర్చోండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఈ పథకానికి సంబంధించి కేంద్రం స్పష్టమైన మార్గదర్శక సూత్రాలను యిచ్చింది.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మనం ఈ స్కీమ్ గురించి యిక్కడ డిబేట్ చేస్తున్నాము. అధ్యక్షా, మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 9 నెలల కాలంలో రు. 3000 కోట్ల వరకు ఖర్చు పెట్టింది ఈ పథకానికేనని, రాష్ట్ర చరిత్రలో ఇంతవరకు ఈ రకంగా ఖర్చు చేసింది లేనేలేదని తెలియజేస్తున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఈ పథకానికి సంబంధించి మొదటి నుండి కూడా కాంగ్రెస్ పార్టీ దీన్ని రాష్ట్రంలో భ్రష్టు పట్టించాలని చేస్తున్న ప్రయత్నాలను ఒకసారి మనం ఆలోచన చేయాలి. ఫస్ట్ ఆఫ్ ఆల్ డిబేట్‌కు పోయేముందు మీ వుద్దేశం, యిన్‌టెన్షన్ ఏమిటి? ఏవిధంగా రోశయ్యగారు లెటర్ వ్రాశారు? ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులను రెచ్చగొట్టే విధంగా ఈ రాష్ట్ర పథకం యొక్క వివరాలను యితర రాష్ట్రాలకు యిచ్చుకుంటూ లెటర్ వ్రాశారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇంత పెద్ద ఎత్తున రైస్ యిస్తూ వుంటే మీరు చేసేది ఏమిటి అంటూ వారిని రెచ్చగొట్టారు. ఈ రాష్ట్రానికి యింత పెద్ద ఎత్తున బియ్యం రావడంవల్ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. దీన్ని రాజకీయం చేయడం కోసం ఈ రకంగా ఉపన్యాసం యిస్తున్నారు అధ్యక్షా. ఇది నిజంగా రాష్ట్రానికి ఉపయోగపడుతోంది. ఈ డిబేట్ మూలంగా రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంది. ఈ విషయం మీద మీరు ఆలోచన చేయండి అని చెబితే ఈ రకంగా చెబుతున్నారు. ఇది మంచి స్కీమ్. కొన్ని లక్షల వర్క్స్ జరిగాయి. లక్షలాది వర్క్స్ జరిగినప్పుడు ఎక్కడయినా పొరబాటు జరిగితే మా దృష్టికి తీసుకురావచ్చు. 2900 పైన పొరబాట్లు జరిగినట్లు మేము చెప్పాము. వాటిపై చర్యలు తీసుకున్నాము. ఏవయినా పొరబాట్లు వుంటే వాటిపైన యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది. అంతే తప్ప ఇలాంటి స్కీమ్స్ తీసుకోవడం పొరబాటని, ఇంత బియ్యం అవసరమా అని అడగడం సరికాదు. ఈ రకంగా ఒక వైపు రోశయ్యగారు, మరొకవైపు ఇక్కడ నాయకులు మాట్లాడడం చాలా దురదృష్టకరమైన విషయం . ఇంతకంటే దుర్మార్గం మరొకటి లేదని, ఇది చాలా దుర్మార్గమైన

ఆలోచన అని తెలియజేస్తున్నాను. మా పార్టీకి ఇందువల్ల మంచి పేరు రావడమే కాకుండా ప్రజలకు మౌలికంగా న్యాయం జరుగుతోంది. ఇది మంచి పథకం . ఈ రోజు రాష్ట్రంలో ఇంత మంచి పథకం స్వాతంత్ర్యానంతరం యింతవరకు రాలేదు. ఇటువంటి పథకంలో ఏవయినా పొరబాట్లు జరిగితే మీరు ఎత్తిచూపండి. మేము సరిచేసుకుంటాము. ఈ విధంగా మాట్లాడడం పొరబాటు. ఏదయినా దుర్వినియోగం వుంటే, స్పెసిఫిక్‌గా మెన్షన్ చేయవలసిందిగా కోరుతున్నాను. రోశయ్యగారు కూడా లేఖ వ్రాశారు. తమరు అవకాశం యిస్తే చదివి వినిపిస్తాను. వారు రెచ్చగొట్టే విధంగా వ్రాశారు. పత్రికల్లో కూడా వచ్చింది. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఎక్కడి మంచి పేరు వస్తుందో అనే దురుద్దేశంతో మొదటినుండి రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నది. ఇక్కడా అదే ప్రయత్నం చేస్తున్నారని తమ ద్వారా తెలియజేస్తున్నాను. వారిని స్కీమ్‌కు, అందులో జరిగిన యిర్రెగ్యులారిటీస్‌కు కన్‌ఫైన్ కావలసిందిగా కోరుతున్నాను. ఇర్రెగ్యులారిటీస్ వుంటే సరిచేస్తాము. అంతేతప్ప స్వీపింగ్ రిమార్క్స్ చేసి, కన్‌ఫ్యూజ్ చేసే విధంగా వుండకూదని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, హౌస్ నడపడానికి కొన్ని పద్ధతులు వున్నాయో లేదో దయచేసి తెలియజేయండి.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

ఈ హౌస్‌లో మేము ఏమి మాట్లాడాలనేది వాళ్లను స్క్రిప్ట్ వ్రాసి యివ్వమనండి. వారు వ్రాసి యిచ్చిన స్క్రిప్ట్ యథాతథంగా చదువుతాము. అధ్యక్షా, తమరు హౌస్ నడుపుతున్న పద్ధతి కరెక్టుగా వుందో, లేదో దయచేసి ఆలోచన చేయండని కోరుతున్నాను. బిజినెస్ ఏడ్వయిజరీ కమిటీలో 304 నిబంధనల విషయంలో మాట్లాడినప్పుడు చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. సబ్జెక్ట్‌ను రెయిజ్ చేసిన వారు ముందు మాట్లాడతారు. వారు మాట్లాడినప్పుడు ఏదయినా అన్‌పార్లమెంటరీగా మాట్లాడితే ఎక్స్‌పంజ్ చేయమండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్స్ వుంటే వారిని మాట్లాడమనండి, మాకు అభ్యంతరం లేదు. మా శాసనసభ్యుడిని మాట్లాడనీయకుండా, వారికి యిష్టంవచ్చినట్లుగా యింటర్‌వెన్షన్స్ చేయడానికి ఎందుకు అవకాశం కల్పిస్తారు? సభ సక్రమంగా జరపబడడం లేదని చెప్పడానికి చింతిస్తున్నాను అధ్యక్షా. అధ్యక్షా ఇది తప్పు. విద్యాధరరావుగారు, ఇంద్రసేనారెడ్డిగారు, హోం శాఖ మంత్రిగారు, వీరంతా యిప్పటికే మూడుసార్లు యింటర్‌వీన్ అయినారు. మా మెంబర్ ఈల్డ్ కాకపోయినా , ఈమూడు యింటర్‌వెన్షన్స్ పాయింట్ ఆఫ్ ఆర్డర్స్ కాకపోయినా, తమరు మా మెంబర్ మైక్ కట్ చేసి వారికి యివ్వడం, అన్యాయం, దుర్మార్గం అధ్యక్షా. అధ్యక్షా, తమరు దీనికి సంబంధించి రూలింగ్ యివ్వండి. తమరు రూలింగ్ యిస్తేనే హౌస్ కంట్రోల్ అవుతుంది. దీని మీద రూలింగ్ యివ్వండి. తరువాతనే ఈ హౌస్‌లో ప్రసాదరావుగారు మాట్లాడతారు. తమరు రూలింగ్ యిచ్చేంతవరకు మేము మాట్లాడదలచుకోలేదు.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ప్రసాదరావుగారూ, మాట్లాడండి.

( కాంగ్రెస్ పార్టీ నుండి '' రూలింగ్ యివ్వండి'' అని నినాదాలు )

ఉ.11.10

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. I appeal to the Leader of the Opposition that they have given notice on the irregularities in the implementation of Food for Work Programme in the State. మీరు రెయిజ్ చేయండి. ఎక్కడ అవకతవకలు జరిగాయో వాటిని వేలెత్తి చూపండి. వాటిపై మేము చర్యలు తీసుకుంటాము. అధ్యక్షా, యిప్పుడు వారే చెప్పారు. వారు ఏమి చెప్పారంటే,'' ఈ రాష్ట్రంలో 92 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి

అవుతున్నాయి. అవన్నీ తినడానికి అంతమంది జనం వున్నారా '' అని అడిగారు. కాంగ్రెస్ పార్టీ వుద్దేశం ఏమిటి? ఈ రాష్ట్రంలో కరువు రాలేదా అని అడుగుతున్నాను. కరువు గురించి చర్చించారా, లేదా అని అడుగుతున్నాను. 955 మండలాల్లో కరువు వచ్చిందని మీరు మాట్లాడలేదా? '' ఈ రాష్ట్రంలో కరువు లేదు. ఇన్ని ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినందున ఈ రాష్ట్రానికి బియ్యం అవసరం లేదు. కేంద్ర ప్రభుత్వ సహాయం అవసరం లేదు'' అని కాంగ్రెస్ పార్టీ వారు చిత్రీకరించడం సమంజసమా? ఇది రాష్ట్రానికి ద్రోహం చేయడం కాదా అని అడుగుతున్నాను. ఈవిధమైన స్వీపింగ్ రిమార్క్స్ మానుకోవలసిందిగా కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుందనే భయంతో, నామరూపాలు లేకుండా రాష్ట్రంలో మాయం అవుతుందనే భయంతో ఈ రకంగా స్వీపింగ్ రిమార్క్స్ చేయడం న్యాయం కాదు. 14 రాష్ట్రాల ముఖ్యమంత్రులు మీ పార్టీ వారే వున్నారు. వారు చాలా తక్కువ తెచ్చుకోగా '' ఆంధ్రప్రదేశ్ 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం తెచ్చుకుంది. '' మీరు నిద్రపోతున్నారు. మీరు స్కీమ్ తెచ్చుకొని ప్రజలకు తోడ్పడే ప్రయత్నాలు చేయండి'' అని ఒక రకంగా వారిని రెచ్చగొడుతూ, మరొక రకంగా రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తూ రోశయ్య గారు లేఖ వ్రాయడం జరిగింది. వారు ఈ రాష్ట్రంలో 92 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు పండాయని అన్నారు. ఆ రకంగా అనడంలో మీ వుద్దేశం ఏమిటి? కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్స్ ఆహారధాన్యాలు ముఖ్యమంత్రిగారు ఎంతో కృషి చేసి తీసుకువచ్చిన విషయం ఈ రాష్ట్ర ప్రజలకు తెలుసు. పనికి ఆహార పథకం ద్వారా పేద కూలీలకు పని కల్పించడం, ఉపాధి కల్పించడం తప్పా అని అడుగుతున్నాను. రాష్ట్రానికి మీరు ద్రోహం చేయడం లేదా అని అడుగుతున్నాను.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

శ్రీ జి . బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా,

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఇది యింపార్టెంట్ యిస్యూ. అందరికీ అవకాశం వస్తుంది. మీరు డిబేట్‌లో యింటర్‌వీన్ కాకండి. వారు మాట్లాడిన తరువాత అన్ని పార్టీలకు అవకాశం యిస్తాను. ధర్మాన ప్రసాదరావుగారూ, మాట్లాడండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. హౌస్ ఆర్డర్‌లో జరపబడుతోందో లేదో ముందు మీరు చెప్పండి. ఈజ్ ఇట్ ది వే? హౌస్ ఆర్డర్‌లో లేదనే విషయం నేను తమతో మనవి చేస్తున్నాను. 304 నిబంధన క్రింద ముందు సభ్యుడు మాట్లాడాలి. తరువాత మంత్రిగారు జవాబు చెప్పాలి. కానీ ఎందుకు అధ్యక్షా, ఈ విధంగా అడ్డుపెడుతున్నారు? అందరు మంత్రులు లేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఘనకీర్తి తమకు తెలియంది కాదు. తొమ్మిది నెలల కాలంలో 3 వేల కోట్ల రూపాయల బియ్యాన్ని ఆరగించారు. మాకు అభ్యంతరం లేదు. తొమ్మిది నెలలు అక్కర లేదు, తొమ్మిది రోజుల్లో కూడా ఆరగించగలరు. వీరికి వున్న ఆరగించుకునే కెపాసిటీకి తొమ్మిది నెలలు అక్కరలేదు. తొమ్మిది రోజుల్లో ఆరగించుకుంటారు, నాకు తెలుసు. ఒక శాసనసభ్యురాలి భర్త ఒకరి నుండి కోటి రూపాయల విలువగల బియ్యం రికవరీ చేశారు అధ్యక్షా. రికవరీ చేశారు.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు )

అధ్యకా, ఇప్పుడే తమరు సీట్‌లోకి వచ్చారు. మీరు లేనప్పుడు హౌస్ ఆర్డర్‌లో జరగలేదని చెప్పడానికి చింతిస్తున్నాము.

మేడమ్ స్పీకర్: కూర్చోండి. నేను చెబుతాను.

డా. వై.యస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, మీరు చెప్పండి. అధ్యక్షా, ఈ హౌస్‌ను రూల్స్ ప్రకారం నడిపించండి. రూల్స్ ప్రకారం కాకుండా , తెలుగుదేశం పార్టీ చెప్పిన ప్రకారం జరగాలనుకుంటే, మమ్ములను బయటకు పంపండి, మేము బయటకు పోతాము.

మేడమ్ స్పీకర్: దయచేసి మీ మీ సీట్లలో కూర్చోండి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, తమకు గుర్తు చేస్తున్నాను.

( మైక్ కట్ చేయడం జరిగింది)

అధ్యక్షా, మేము పాయింట్ ఆఫ్ ఆర్డర్ అడగకముందే మైక్ కట్ అవుతుంది.

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి. నేను చెప్పేది వినండి. తరువాత మీకు అవకాశం యిస్తాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, యిది మర్యాదా అని అడుగుతున్నాను. నేను చెప్పకుండానే మైకులు ఆగుతున్నాయి.

మేడమ్ స్పీకర్: స్పీకర్ పైన మోటివ్ ఎట్రిబ్యూట్ చేయడం మీ పని.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా,

( మైక్ యివ్వబడింది)

వారు నాలుగుసార్లు యింటరప్ట్ చేశారు. ఐ యాం ఆన్ పాయింట్ ఆఫ్ ఆర్డర్. వారు నలుగురు మాట్లాడిన దానిలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదు. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ గురించి మాట్లాడడానికి అభ్యంతరం చెప్పడం అన్యాయం అధ్యక్షా. అడిషనల్‌గా బియ్యం అడగడం కోసం మనం ఈ హౌస్‌లోనే యునానిమస్‌గా రిజొల్యూషన్ పాస్ చేసుకున్నాము. మేము అడిగేదల్లా వచ్చిన బియ్యం, వచ్చే అడిషనల్ బియ్యం అన్యాక్రాంతం కాకూడదనే. పేద వర్గాల వారికి పని దినాలు కల్పించడం కోసం , అడిషనల్‌గా యిచ్చిన బియ్యం అన్యాయం అవుతూ వుంటే ఎత్తి చూపించవద్దని, మాట్లాడవద్దని అనడం చాలా తప్పు అధ్యక్షా. మేము అందుకే చెబుతున్నాము. తొమ్మిది నెలల కాలంలో 3000 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఘనకీర్తి మాది అని వారు అంటున్నారు. 9 నెలలు అక్కరలేదు, తొమ్మిది రోజుల్లో మీరు ఆరగించగలరు. ఇది కూడా మాకు తెలుసు అధ్యక్షా. దయచేసి గమనించండి.

బిఏసిలో మీముందు జరిగిన చర్చల ప్రకారం మొదట మెంబర్ మాట్లాడితే, తరువాత మంత్రిగారు సమాధానం యిస్తారు. మెంబర్ మాట్లాడుతున్నప్పుడు మెంబర్ ఈల్డ్ అవుతే యింటర్‌వీన్ కావాలి తప్ప లేనట్లయితే యివ్వకూడదు. కన్‌సెర్న్డ్ కాని మంత్రులు లేచినా సభ్యుడికి మైక్ కట్ అవుతోంది. వారికి అడిగినప్పుడల్లా మైక్ యిస్తారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాకపోయినా ఎందుకు యిస్తారు అధ్యక్షా. ఇది చాలా తప్పు. హౌస్ ఆర్డర్‌లో పెట్టండి. లేదా వారిని మాకు స్క్రిప్ట్ వ్రాసి యివ్వమనండి. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల వారు రూలింగ్ పార్టీ వ్రాసి యిచ్చిన స్క్రిప్ట్ మాత్రమే చదవాలని మీరు రూలింగ్ యివ్వండి. మేము అదే చదువుతాము. హౌస్‌లో వారికే తప్ప మీకు స్థానం లేదు. మీరు బయటకు వెళ్లండి అని చెబితే బయటకు పోతాము. అదైనా చెప్పండి.

ఉ. 11.20

మేడమ్ స్పీకర్ :- రాజశేఖరరెడ్డి గారూ, టైము నిర్ణయించుకున్న మాట వాస్తవమే. ఏ పార్టీకి అవకాశం వచ్చినపుడు ఆ పార్టీ మాట్లాడాలి. తర్వాత మినిస్టర్ రిప్లయి. తర్వాత క్లారిఫికేషన్సు ప్రతి పార్టీకి ఒకరికి అని అనుకున్నాం. కాని సభలో మాట్లాడేటప్పుడు ప్రోవొకేషన్సు లేకుండా మీరు మాట్లాడి, వారివ్వాల్సిన రిప్లయి వారు ఇస్తే బాగుంటుంది. పైగా మీరు మాట్లాడవలసింది మాట్లాడి, ఎవరైతే ఛైర్‌లో ఉంటారో వారిపైన మోటివ్సు ఎట్రిబ్యూట్ చేయడం మంచి పద్ధతి కాదు. అక్కడ కూర్చున్నది స్పీకరు కానివ్వండి, డెప్యూటీ స్పీకరు కానివ్వండి, ప్యానల్ స్పీకరు కానివ్వండి. ఎవరైనా సరే వారి మీద మోటివ్సు ఎట్రిబ్యూట్ చేయడం మంచిది కాదు. ఎవరికీ ఎవరిపైనా ఇంట్రెస్టు లేదు. స్పీకరు స్థానంలో ఉన్న వారు ఆ విధంగా యాక్టు చేయడం జరుగుతుంది. మీరు కోఆపరేట్ చేయాల్సిన బాధ్యత మీ మీద ఉంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ప్రతిపక్షనాయకులు ప్రొసీజరు గురించి మాట్లాడేరు. ప్రతిరోజూ ఈ అసెంబ్లీలో చూస్తే తెలుస్తుంది. రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, కర్ణాటకతో మాట్లాడమని చెప్పారు. చాలా సంతోషం.

ఈ పనికి ఆహార పథకం గురించి మిత్రులు మాట్లాడుతూ ఒక మాట వాడేరు. 90 లక్షలు ఉత్పత్తయ్యాయి. ఇక్కడ సర్‌ప్లస్ రైస్ ఉంది. ఇంకా పనికి ఆహార పథకం వస్తే ఏ విధంగా ఉపయోగపడుతుందని మాట్లాడేరు.

( శ్రీ ధర్మాన ప్రసాదరావు నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- వారు చెప్పేది వినండి. వారిని చెప్పనివ్వండి. అదే ప్రాబ్లెం మీతో.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- మొదటి నుంచీ కాంగ్రెసు పార్టీ పనికి ఆహార పథకానికి వ్యతిరేకంగా ఉన్నారు. ఎందుకంటే, ఒక విషయం చెబుతాను. అన్ని ఎగ్జాంపుల్సూ అవసరం లేదు. చాలాసార్లు చెప్పారు. ఒక లెటర్ చదివి వినిపిస్తాను. కాంగ్రెసు పార్టీ దీనికి సమాధానం ఏం చెబుతారో ఆలోచించుకోవాలి. రోశయ్య గారు అందరి ముఖ్యమంత్రులకు జులై 10, 2002న లెటర్సు రాశారు.

" You are aware that the Government of India has introduced a new scheme viz., supply of rice at free of cost to the State Governments under Food for Work Programme with a time limit upto March, 2001. The Andhra Pradesh State Government headed by Sri N. Chandrababu Naidu has drawn 28 lakh tonnes of rice free of cost from the Government of India costing about Rs.3000 crores under the scheme. The time limit of the scheme is being extended time and again till now at the request of TDP Government. In Andhra Pradesh, the scheme has been converted into Food for TDP Workers' Scheme.

**(INTERRUPTIONS)**

I do not know how far you have utilized the scheme to the advantage of the people of your State. I firmly hope that you will examine and also take maximum advantage of this scheme. Awaiting a line in reply, With regards, ROSAIAH. "

దీనికి అజిత్ జోగీ గారు రిప్లయి రాశారు.

"The Chief Ministers of congress ruled states are planning to take up the issue of raw deal meted out to them in the allotment of rice under the Food for Work Programme with the NDA Government.

Upset over the rice politics the PCC Chief Spokesman, Rosaiah has dashed off separate letters to Chief Ministers of all congress-ruled states before he left for United States a fortnight ago. Two Chief Ministers of congress ruled states viz., Sri Ashok Gehlot of Rajasthan and Sri Ajit Jogi of Chattisgarh have sent letters expressing their resentment over the meagre allotment of rice to their states under the Food for Work Programme.

On his return from United States, Sri Rosaiah on Thursday received letter from Sri Jogi saying as to how NDA Government has been ignoring his repeated pleas for supply of adequate quantity of rice to arrest migration of labour from rural areas in search of employment. Sri Jogi in his letter stated that the centre had allotted 6.2 lakh tonnes of rice as against the sanction of 31.5 lakh tonnnes of rice for Andhra Pradesh. He said repeated pleas had fallen on deaf ears and sought the help of APCC in getting justice for the people of Chattisgarh. The APCC, which accused the State Government of converting Food for Work Programme into Food for Workers Programme on several occasions is of the opinion that the centre has allotted rice liberally to the state because of the Chief Minister, Sri N. Chandrababu Naidu's clout in the NDA Government. The TDP's support is crucial to the survival of Sri Vajpay's Government as it has 29 Members in Lok Sabha. "

అధ్యక్షా, నేను అడుగుతున్నాను. ఒక్క లెటరు కాదు మీరు పంపించింది. అదే మాదిరిగా రోశయ్య గారు ప్రధానమంత్రికి లెటర్ రాశారు. ఆబ్జర్వర్సు వస్తే వారికిచ్చారు.

ఈ రాష్ట్రంలో కరువు వచ్చింది. పోయిన సంవత్సరం అగ్రికల్చర్ చూస్తే 10 శాతం మైనస్ ఉంది. 800 మండలాల్లో కరువు భయంకరంగా ఉంది. కేంద్రం కూడా డబ్బు ఇవ్వలేకపోయారు. ఏ రాష్ట్రం కూడా కరవు డిక్లేర్ చేయలేదు. డిక్లేర్ చేసింది రెండు రాష్ట్రాలే. అవి ఆంధ్ర, కర్ణాటక. ఈ రెండు రాష్ట్రాలే డిక్లేర్ చేశాయి. అయితే కర్ణాటక దీనిని ఉపయోగించుకోలేకపోయారు. ఆంధ్రప్రదేశ్ కరెక్టుగా ప్లాను చేసి, 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు ఉపయోగిస్తే కాంగ్రెసు పార్టీ నాయకులకు కడుపు మండిపోయి, ఈ పథకం కనక అమలు అయితే తమకు పుట్టగతులుండవని కేంద్రంపై వత్తిడి తెచ్చారు.

నేను అడుగుతున్నాను, ఈ రోజు మీరు ఈ రాష్ట్రానికి పనిచేస్తున్నారా? వేరే రాష్ట్రాలకు పని చేస్తున్నారా మీరే నిర్ణయించుకోండి. మేము గర్వంగా చెబుతున్నాం, ఈ రాష్ట్ర శ్రేయస్సు కోసం, ప్రజానీకం కోసం 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నులు రూ.3 వేల కోట్ల విలువ గల బియ్యం తీసుకు వస్తే, చూసి ఓర్వ లేనితనం ఈ కాంగ్రెసు పార్టీకి ఉంది. ఇది చాలా బాధాకరం, దౌర్భాగ్యం.

మీరందరూ పని చేశారు. కాంగ్రెసు పార్టీ వారు గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి, మీ ఎమ్మెల్యేలు కూడా పని చేశారు. ఈరోజు మాట్లాడుతున్నారు. దీని మీద శ్రీకాకుళంలో 6 పొలిటికల్ మీటింగ్సు పెట్టాం జిల్లా లెవెల్లో. విజయనగరంలో 5

పెట్టాం. విశాఖపట్నంలో 5, తూర్పుగోదావరిలో 6, పశ్చిమ గోదావరిలో 4, కృష్ణాలో 3, గుంటూరులో 5, ప్రకాశంలో 1, నెల్లూరులో 3, చిత్తూరులో 6, కడపలో 4, అనంతపురంలో 4, కర్నూలులో 7, మహబూబునగరులో 4, రంగారెడ్డి జిల్లాలో 8, మెదక్‌లో 4, నిజామాబాదులో 6, ఆదిలాబాదులో 2, కరీంనగరులో 6, వరంగల్లులో 9, ఖమ్మంలో 4, నల్గొండలో 7 మీటింగ్సు పెట్టడం జరిగింది. ఇవి కాకుండా 16-10, 27-11, 29-1, 15-4, 31-5, 12-7 ఇన్ని మీటింగ్సు జిల్లా లెవెల్లో పెట్టాం. ఈ విధంగా మీటింగ్సు పెడితే మీ పార్టీ వాళ్లందరూ వచ్చారు. మీరు కావాలని వేరే రాష్ట్ర ముఖ్యమంత్రులను రెచ్చగొట్టి 'ఆంధ్రరాష్ట్రానికి బియ్యం ఇచ్చారు, దీనిని ఆపుజేయాలి, ఒకవేళ ఎవరూ తీసుకోకపోతే ఈ రాష్ట్రానికి ఎక్కువ వస్తుంది, దీని వల్ల పనులు అవుతాయి, పనులైతే పేదవారు బాగుపడతారు, బాగుపడితే తెలుగు దేశం పార్టీకి సహకరిస్తారు' అనే ఏకైక దురుద్దేశంతో మీ పార్టీ వారు కావాలని చేసిన పని. ఇది న్యాయమా? ఎంతో బాధ వేస్తోంది. వేరే పార్టీ అయితే పూర్తిగా సహకరించేవారు. వాళ్లు కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రానికి తీవ్రమైన ద్రోహం చేశారన్నది వాస్తవం.

కేంద్రంలో ప్రభుత్వం ఉంది. 36మందిని రాష్ట్రంలో ప్రజలు గెలిపించారు. 36 మందిని గెలిపిస్తే కేంద్రానికి సపోర్టు చేస్తున్నాం. 8 మంది బీజేపీ ఉన్నారు. మిగిలినవారు తెలుగుదేశం పార్టీవారు. ఆ విధంగా గెలిపిస్తే, నేను కూడా కేంద్రంతో మాట్లాడి ఆంధ్రరాష్ట్రంలో విపరీతమైన కరువు వచ్చింది, వేరే రాష్ట్రంలో ఎక్కడా లేదు అని, పోయిన సంవత్సరం రెండు రాష్ట్రాలే కరువు డిక్లేర్ చేశాయి. అవి కర్ణాటక, ఆంధ్ర. ఆ విధంగా నేను అమెరికాలో ఉన్నపుడు కూడా ఏ విధంగానైనా రాష్ట్రాన్ని ఆదుకోవాలని, పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలని, రైస్‌ను తెప్పిస్తే, కాంగ్రెసు పార్టీకి నిద్ర రావడం లేదు.

కర్ణాటక వారు టీంను పంపించారు. మీరు ఏ విధంగా ఉపయోగిస్తున్నారని తెలుసుకోడానికి ప్రయత్నించారు. అయినా సరిగా చేసుకోలేకపోయారు. మనం ఈ స్కీమును జయప్రదం చేసుకున్నాం.

ఉ 11 . 30

నేను ఒకటే చెబుతున్నాను . మీరు, మేము గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలతో డిస్కస్ చేద్దాము . మీరు, మీపార్టీ చేసిన ద్వంద వైఖరికి వ్యతిరేకంగా రాబోయేరోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారు తప్ప తెలుగుదేశం పార్టీ భయపడదని గట్టిగా చెబుతున్నాను . ఇంకా కావాలంటే ఇలాంటి స్కీములు రావడం కోసం సహకరిచండి . రాష్ట్రప్రజలను కాపాడండి . కర్ణాటక విషయంలో మొన్ననే చెప్పారు . ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి లెటరు రాశాను . మళ్లీ మాట్లాడాలి అన్నారు . మీ వైఖరి చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో ఏ పని జరగవద్దు అని తప్ప ఇంకొకటి కాదు . రాజశేఖర రెడ్డిగారూ, మీరు కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మీరు ఆలోచించుకోండి . అధర్మంతో ముందుకు పోవద్దు . ఈ రోజు రాష్ట్రంలో మళ్లీ కరువు వచ్చింది . మీరు ఎప్పుడూ కూడా రాష్ట్రానికి మంచి చేయడంలేదు . మీరు రేపు కూడా చేస్తారని నమ్మకం లేదు . అందుకనే ప్రజలు మిమ్ములను అక్కడ కూర్చోబెట్టారు . మమ్ములను ఇక్కడ కూర్చోబెట్టారు . ఈ విషయం మర్చిపోవద్దు . కనీసం ఒకటే కోరుతున్నాను . మీరు మంచి చేయకపోయినా, రాష్ట్రానికి చెడు చేయవద్దు . మీ మనస్సాక్షిగా పనిచేయండి . రాష్ట్రానికి అన్యాయం చేయవద్దు . రాష్ట్రానికి అన్యాయం చేస్తే మీపార్టీ సంగతి ఏమోగానీ, మీ ఎంఎల్ఏలు తిరిగి గెలిచే పరిస్థితి లేదు . అది గుర్తుపెట్టుకుని, ఆలోచించాలని కోరుతున్నాను .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, శాపనార్థాలు అనేమాట విన్నారా ? శాపనార్థాలు అని చెబుతారు, పాపం ముఖ్యమంత్రిగారి శాపనార్థాలు విన్నాము . అధ్యక్షా, రాష్ట్రంలో పనికి ఆహారం పథకానికి సంబంధించి ఇంకా ఎక్కువగా కావాలని అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం ఏర్పాటుచేసిన విషయంలో మాపాత్ర ముఖ్యమంత్రిగారు ......

( ఇంటరప్షన్స్ )

మీరు మాట్లాడేప్పుడు విన్నాము . మీము మాట్లాడేప్పుడు వినే సహనం మీకు ఉందా లేదా తేల్చుకోండి . ... కూర్చోమంటే కూర్చుంటాను .

మేడమ్ స్పీకర్ ః ప్లీజ్ ... కూర్చోండి .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, రాష్ట్రం చాలా రకాలుగా అభివృద్ధి చెందుతుంది, చెందుతుంది అంటున్నారు . ప్లానింగ్‌కమీషన్ లేటెస్ట్‌గా తయారుచేసిన డాక్యుమెంట్స్ 72 అంశాల ఆధారంగా సగటు మానవుని జీవనం, స్థితిగతులు, వారికి వైద్య సదుపాయాలు, ఇంట్లో సదుపాయాలు, విద్యా సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయి ? రోడ్స్ అప్రోచబుల్‌గా ఉన్నాయా ? ఇంట్లో శానిటేషన్ సదుపాయాలు, లెట్రిన్ ఫెసిలిటీలు ఉన్నాయా లేదా అనే విషయాలను బట్టి ప్యారామీటర్స్ పెడితే 10 సంవత్సరాలలో ఈ రాష్ట్రం 9వ స్థానం నుండి 10వ స్థానానికి దిగజారి పోయింది అనే రిపోర్టు మేము ఇచ్చామా ? ప్లానింగ్ కమీషన్ ఇచ్చింది . సెంట్రల్ గవర్నమెంట్ మాది కాదు, స్టేట్ గవర్నమెంట్ మాది కాదు . మీ ఆధ్వర్యంలో ప్లానింగ్ కమీషన్ ఇచ్చిన రిపోర్టు . ఈ రాష్ట్రానికి సంబంధించి ఎంప్లాయిమెంట్ ఆపర్చ్యునిటీస్ ఎంత గొప్పగా ఉన్నాయంటే మనం 24వ స్థానంలో వున్నాము . 0 .23 శాతం మాత్రమే మనకు ఎంప్లాయిమెంట్ ఆపర్చ్యునిటీస్ ఉన్నాయి . ఇది కూడా మేము ఇచ్చిన రిపోర్టు కాదు . సెంట్రల్ గవర్నమెంట్ వారు ఇచ్చిన డాక్యుమెంటు .

శ్రీ వై. రామకృష్ణుడు ః పాయింటాఫ్ ఆర్డర్ మేడమ్ .

( ఇంటరప్షన్స్ )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు మేము ఓపికగా విన్నాము .

మేడమ్ స్పీకర్ ః నేను వారికి మైక్ ఇవ్వలేదు .

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మేడమ్, ముందు హౌస్ ఆర్డరులోకి తెండి . I am not yielding. I am not yielding.

SRI Y RAMAKRISHNUDU: I am not going into the aspect of 304. I am raising a point of order. సబ్జక్టుకు సంబంధించి మాట్లాడేప్పుడు ఏ విధంగా మాట్లాడాలి, 304 కు కన్‌ఫైన్ అయి మాట్లాడితే we have no objection. ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు కూడా ఫుడ్ ఫర్ వర్క్‌కు సంబంధించి మాట్లాడారు . రాజశేఖర రెడ్డిగారు మాట్లాడుతూ, ప్లానింగ్ కమీషన్ రిపోర్టు ఈ స్టేట్‌కు సంబంధించి ఏ విధంగా డెవలప్ అయింది అని మాట్లాడడం in what way it is concerned with 304? అందుచేత పాయింటాఫ్ ఆర్డర్ రైజ్ చేస్తున్నాను . రాజశేఖర రెడ్డిగారికి, కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న 1956 నుండి ఈరోజు వరకు, వారి ప్రభుత్వం ఉన్న హయాంలో ఏ విధంగా ఉంది, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏ విధంగా ఉంది అనేది మాట్లాడడానికి we have no objection and let us discuss in detail. మీ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఏ విధంగా అన్యాయం జరిగింది, ఏ విధంగా పేదరికం పెరిగింది, భృతి ఏ విధంగా పడిపోయింది, పర్ క్యాపిటా ఏ విధంగా పడిపోయింది ఈ విధమైన కంపేరిటివ్ డిస్కషన్ కావాలంటే చేద్దాము . మాకు అభ్యంతరం లేదు

. ఏదో ఒక రిపోర్టు పట్టుకుని రాజశేఖర రెడ్డిగారు మాట్లాడడం సబబు కాదు . ముఖ్యమంత్రిగారు ఈ ఫుడ్ ఫర్ వర్క్ పై మీ ఇంటెన్షన్ ఏమిటి, అభిప్రాయం ఏమిటి అని అడిగారు . దానికి కన్ఫైన్ అయి వుంటే బాగుంటుంది . ఎవరు రాష్ట్రానికి అన్యాయం చేశారు అనే డిస్కషన్ పెట్టండి . We are prepared to discuss.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మాకు ఏదైనా అభ్యంతరం లేదు . టైం ఫిక్స్‌చేయండి . కావాలంటే ఈ నెల 27న సమావేశాలు పూర్తి అవుతాయని అన్నారు . మరొక 4 రోజులు ఎక్స్‌టెండ్ చేయండి . తప్పకుండా డిస్కస్ చేద్దాము . ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారి ఉత్తరం గురించి మాట్లాడారు . రోశయ్యగారు ఏమి రాశారు ? The scheme has been converted into Food for TDP Workers programme. కాదని చెప్పండి అధ్యక్షా . సంపరకు సంబంధించి తెలుగుదేశం శాసనసభ్యురాలి భర్త దగ్గర ఒక కోటి రూపాయల విలువ కలిగిన బియ్యం ప్రభుత్వం రికవరీ చేసిందా ? నేను అడుగుతున్నాను కనీసం అరెస్ట్ చేశారా ? ఈ పనులు బాగా జరిగితే కాంగ్రెస్‌పార్టీ ఉనికి లేదనే భయం పట్టుకుంది . కరక్టే . మాకు భయం ఉంది . చాలా భయం ఉంది . విపరీతమైన భయం ఉంది . తెరమరుగు అవుతాము, కనిపించకుండా పోతామనే భయం ఉంది . మూడు వేల కోట్లు ఇందులో ఉంటే, కొన్ని లెక్కల ప్రకారం 50 శాతం, మిస్ అప్రాప్రియేషన్, కొన్ని లెక్కల ప్రకారం 70 శాతం మిస్ అప్రాప్రియేషన్ జరిగింది . ఏది ఏమైనా 15 వందల 2 వేల కోట్ల రూపాయలు తెలుగుదేశం పార్టీకి సంబంధించిన పచ్చచొక్కాల జేబుల్లోకి చేరింది . ఇందులో ఏ మాత్రం తేడా లేదు .
ఉ.11.40

## (అంతరాయం)

అధ్యక్షా, నాకు తెలిసి ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీకి సంబంధించిన 100, 200 కుటుంబాలు వుంటే, అందులో 5, 10 కుటుంబాలను ఈ విధంగా దోపిడీ చేసే కార్యక్రమంలో భాగస్వాములను చేసి, వారు బాగా డబ్బు దండుకున్న తరువాత వారిలో ఒక 'వెస్టెడ్ ఇంటరెస్ట్స్'ను క్రియేట్ చేయించి, ఏదో ఒక రకంగా మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్ప మా జేబులు నిండే కార్యక్రమం కొనసాగదనే ఆలోచన వారిలో కలుగజేసి, వారి ద్వారా ఎన్నికలలో లబ్ది పొందే ప్రయత్నం చేస్తోంది తెలుగుదేశం పార్టీ – సారీ, తెలుగుదేశం ప్రభుత్వం – నాకేమీ తేడా కనిపించడం లేదనుకోండి. ఇవన్నీ రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు ఏ విధంగా ఈ దోపిడీ కార్యక్రమంలో పాలు పంచుకుంటున్నారనేది గమనిస్తున్నారు.

నేను అడుగుతున్నాను, కేంద్ర ప్రభుత్వానికి నిజంగా ఈ పనులు సక్రమంగా జరుగుతున్నాయనే ఫీలింగ్ వుండి వుంటే, ఫిబ్రవరి 6వ తారీఖు నాడు కొత్త గైడ్‌లైన్స్ ఇవ్వవలసిన అవసరం ఏమొచ్చింది ? అంతకు ముందు శాంక్షనింగ్ అథరిటీలుగా డైరక్ట్‌గా మంత్రులనే పెట్టే ప్రయత్నం చేసింది రాష్ట్ర ప్రభుత్వం. మంత్రులే శాంక్షన్ చేస్తారు, మంత్రులే ఎక్కడ ఎవరు ఏ పనులు చేయాలనేది చెబుతారు. లేకపోతే ఆ కాన్స్టిట్యుఎన్సీకి సంబంధించిన, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన మనిషే చెబుతాడు. వారు చెప్పిన మనుషులకే పనులు అప్పగిస్తారు. ఈ విధంగా కార్యక్రమం జరుగుతోంది కాబట్టి, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన బియ్యం అన్యాక్రాంతం అవుతున్నాయి కాబట్టి ఎక్కడా కూడా బియ్యం సరిగా వాడబడడం లేదు కాబట్టి, కార్మికులు చేయవలసిన పనులను యంత్రాలతో చేయిస్తున్నారని పేపర్లలో ఫొటోలు వస్తే, ప్రొక్లెయినర్లతో పనులను చేయిస్తున్నారని ఫోటోలు వస్తే, కేంద్ర ప్రభుత్వం కొత్తగా గైడ్‌లైన్స్ ఇచ్చింది.

కేంద్రం నుంచి వచ్చిన ఆ గైడ్ లైన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు పంపించింది కాని జిల్లాలలో ఆ గైడ్ లైన్స్‌ను ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయనివ్వలేదు. కలెక్టర్లు ఇంప్లిమెంట్ చేసే ప్రయత్నాలు చేస్తే, హైదరాబాదుకు సంబంధించిన పెద్ద

అధికారులు, సీనియర్ అధికారులు, 'ఆ గైడ్ లైన్స్‌ను పంపించాము కాని, వాటిని ఇంప్లిమెంట్ చేసే కార్యక్రమంలో మీరు చొరవ తీసుకోకండి, ఇంతకు ముందు ఏ విధంగా పనులు జరిగాయో అదే విధంగా జరపండి' అని చెప్పిన విషయాన్న నేను ఋజువు చేయించగలను, నాకు ఏ రకమైన అభ్యంతరమూ లేదని మనవి చేస్తున్నాను. నేను ప్రూవ్ చేయగలను.

మొన్న ఈ మధ్యనే భారతీయ జనతా పార్టీ కూడా ధర్నా చేసింది. పనికి ఆహార పథకం బియ్యం విపరీతంగా అన్యాక్రాంతమవుతున్నాయి, చాలా అవకతవకలు జరుగుతున్నాయనే విషయాన్ని బయట పెట్టడానికి, ప్రపంచం దృష్టికి తీసుకురావడానికి కేంద్రంలో అధికారంలో వున్న భారతీయ జనతా పార్టీ ఇక్కడ ధర్నా చేసింది.

**( ట్రెజరీ బెంచెస్ చే అంతరాయం )**

రోశయ్య గారి ఉత్తరం గురించి చాలా సార్లు మాట్లాడుతున్నారు. రోశయ్య గారి ఉత్తరంలో అభ్యంతర పెట్టవలసిన విషయం ఏమిటో నాకు అర్థం కావడం లేదు. రోశయ్య గారి ఉత్తరంలో ఏముంది ? ఈ రాష్ట్రానికి సంబంధించి పూర్తిగా అన్యాక్రాంతమవుతున్నాయి, ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ స్కీమ్ 'ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్' గా కాకుండా, 'ఫుడ్ ఫర్ టి.డి.పి. వర్కర్స్ ప్రోగ్రామ్' గా తయారైపోయింది కాని మీ రాష్ట్రాలలో ఆ రకంగా కాకుండా మీరు ఏ మేరకు వాడుకోగలుగుతారో, మీ రాష్ట్రానికి సంబంధించిన ప్రజల యొక్క మేలుకు వాడుకోమని రోశయ్యగారు ఉత్తరం వ్రాస్తే, మీకు అభ్యంతరం ఏమిటి? రోశయ్య గారు ఇక్కడ ఏ విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భోజనం చేసే కార్యక్రమాలకు వాడుతున్నారో, అక్కడా అదే రకంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భోజనం చేసే కార్యక్రమాలకు వాడుకోమని వ్రాయలేదని మీ అభ్యంతరమా ? నాకు అర్థం కావడం లేదు.

మీ రాష్ట్రానికి సంబంధించిన ప్రజలకు మేలు జరిగే విధంగా ఉపయోగించుకోమని చెబితే, మీకు ఏ విధంగానూ అభ్యంతరం వుండవలసిన అవసరం లేదు. నేను అందుకే మనవి చేస్తున్నాను. ఈవాళ 304 మీద డిస్కషన్ జరుగుతోంది. ధర్మాన ప్రసాదరావు గారు మొదలు పెట్టారు. ఆ డిస్కషన్‌ను ఆయనను పూర్తి చేయనివ్వండి, మంత్రిగారిని జవాబు చెప్పమని చెప్పండి. మిగిలిన పార్టీలకు సంబంధించిన సిగ్నేటరీలకు ఒక్కొక్కరిగా క్లారిఫికేషన్స్ ఇచ్చే ప్రయత్నం చేయండి. అంతే కాని, ధర్మాన ప్రసాదరావు గారు మాట్లాడుతుంటే 'మీరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని' అంటే, అది కరెక్ట్ కానే కాదు.

మేము ఏదో రకంగా బీద ప్రజలకు ప్రయోజనం కలగాలనే ఉద్దేశ్యంతో మాట్లాడుతున్నాము తప్ప ఈ రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకూ ఇంకా ఎక్కువ ప్రయోజనాలు కలగాలనే ప్రయత్నం చెస్తున్నాము తప్ప మాకు ఏ విధంగానూ తెలుగుదేశం పార్టీకి వచ్చే ఘన కీర్తి అంటేను, తెలుగుదేశం పార్టీ అంటేనూ భయపడవలసిన అవసరం లేదు. వారి కీర్తి ఏ మేరకు వుందో రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు, ఇంకా గమనించే ప్రయత్నం చేస్తున్నారు, మీ దోపిడీని కూడా గమనిస్తున్నారు.

మాకల్లా కావలసింది, అన్యాయాలు జరగకూడదు, అన్యాయాలను అరికట్టే ప్రయత్నాలు చేయాలని మనవి చేస్తూ, ధర్మాన ప్రసాదరావు గారిని మాట్లాడించే కార్యక్రమాన్ని కొనసాగించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, ఇప్పుడు ఈ స్కీమ్ గురించి రాజశేఖర రెడ్డి గారు మాట్లాడినపుడు చాలా డిటెయిల్డ్‌గా చెప్పారు.

శ్రీ పి. వేణు గోపాల్ రెడ్డి (రాయదుర్గ్)ః అవి ఫాక్ట్స్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః అవి ఫాక్ట్స్ కాదు. కాంగ్రెస్ పార్టీ వారు ఫాక్ట్స్ చెప్పరు. అధర్మానికి ఎవరైనా ప్రతీకగా వుంటారంటే అందుకు రాజశేఖర రెడ్డి గారే ముందర వుంటారు. ఆయన నోటి నుంచి 'ధర్మం' అనే మాట రాదు. అదే సమస్య ఇక్కడ.

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)**

అధ్యక్షా, ఈ విషయంలో ఒకటే మీర్తు గుర్తు పెట్టుకోవలసింది. మనమందరమూ కలసి రాష్ట్ర ప్రజల సమస్యల గురించి మాట్లాడుతున్నాము. ఈ రాష్ట్రానికి అన్యాయం జరిపే విధంగా ఈ శాసన సభలో ఎవరు మాట్లాడినా వారికి పుట్టగతులు కూడా వుండవు. ఎందుకంటే, ప్రజలు మనకు ఓట్లు వేసి పంపించింది, వారి సమస్యల గురించి మాట్లాడమని, ప్రజలను ఆదుకోమని చెప్పారు తప్ప, వారికి వ్యతిరేక ప్రయోజనాలు కలిగించే విధంగా ఎవరు మాట్లాడినా ప్రజలు సహించరు.

ఇప్పుడు అపోజిషన్ పార్టీ లీడర్ గారు మాట్లాడుతూ అన్యాయం జరిగిందని, అక్రమాలు జరిగాయని మాట్లాడారు. ఈ ప్రోగ్రామ్‌ను మీరు చూస్తే, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టలేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ వుండి, ఈ రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి ప్రధాన మంత్రిగా వున్నారు, ముఖ్యమంత్రులూ మీరే వున్నారు. ఎప్పుడైనా ఒక వెయ్యి కోట్ల రూపాయల లాభం వచ్చే పరిస్థితి ఎప్పుడైనా ఈ రాష్ట్రంలో మీరు చూసారా అని అడుగుతున్నాను. ఆ విధంగా చేయకపోగా, ఈ రోజున ఈ కార్యక్రమం చేస్తే, మీరు అడ్డుపడే ప్రయత్నం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 5,79,674 పనులను చేపట్టాము. 4,81,266 పనులను గ్రౌండ్ చేయగా, 3,97,366 పనులను కంప్లీట్ చేసాము.

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )**

శ్రీ పి.వేణుగోపాల రెడ్డి ః మీరు ఇంతకు ముందరే చెప్పారు, మళ్లీ రిపిటీషన్ ఎందుకు?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః మీరు మాత్రం అన్నీ మాట్లాడవచ్చు, ఇక్కడ సమాధానం మాత్రం మీరు వినే పరిస్థితులలో లేరు. అయ్యా వేణుగోపాల రెడ్డిగారూ, వాస్తవాలను వినే పరిస్థితికి రండి. ఇరిగేషన్ ఛానెల్స్‌కు పూడిక తీసే కార్యక్రమం క్రింద 14,822 పనులను చేసాము. 15,423 డ్రింకింగ్ వాటర్ ట్యాంక్‌లకు పూడిక తీసాము. నీరు మీరు కార్యక్రమం క్రింద 15,000 చేసాము. ఈ విధంగా అన్ని కార్యక్రమాలూ చేసాము. ఇదే కాకుండా మీరు చూస్తే, ఈ రాష్ట్రంలోనే కాదు ఏక్కడా కూడా ఈ మాదిరిగా చేయలేదు. 10 % వర్క్స్‌ను వెరిఫై చేసాము.

ఒక ఇండిపెండెంట్ ఏజన్సీ అయిన ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాకు ఇచ్చి, 33,134 వర్క్స్‌ను ఇప్పటికే వెరిఫై చేయించాము. అందులో 31,720 పనులు సక్రమంగా వున్నాయని ఇచ్చారు. ఇర్రెగ్యులారిటీస్ 2,393 పనులలో జరిగాయని అన్నారు. అందులో కూడా 1832 పనులలో మేజర్ ఇర్రెగ్యులారిటీస్, రికార్డ్స్ మెయిన్‌టె యిన్ చేయనివి 270, ఎక్సెస్ మెజర్‌మెంట్స్ 134, ఎక్సెస్ పేమెంట్స్ 627, మెషినరీ ఉపయోగించినవి 757. ఇదే కాకుండా ఈ పనులన్నింటిలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను పెట్టాము. అందులో చూస్తే, 1307 పనులను ఇన్‌స్పెక్ట్ చేసాము. ఇంత స్ట్రిక్ట్‌గా చేస్తే, ......

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి (బాల్కొండ)ః మీరు చెప్పే ఫిగర్స్ అన్నీ మాకిచ్చిన కాపీలలో వున్నాయి. అవన్నీ మళ్లీ రిపీట్ చేయనక్కరలేదు.

ఉ.11.50

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు :- సురేష్‌రెడ్డి గారు వినండి. అన్యాయం జరిగిపోతోందని మీ నాయకుడే చెప్పారు. పనులు జరగడం లేదని, ఎవరో తినేశారని ఆయన అన్నారు. ఇది వాస్తవం కాదని, వాటి గురించే నేను చెపుతున్నాను. ఒక కార్యక్ర మం అమలు నిమిత్తం 205 మంది ఎంప్లాయిస్‌ని బుక్‌సిన సంఘటన చరిత్రలోనే మొదటిదని చెపుతున్నాను. 93 మందిని సస్పెండ్ చేశాము. ఏడుగురిపై యాక్షన్ తీసుకొంటున్నాము. 73 మంది మీద యింక్వయిరీ జరుగుతోంది. ఈ విధంగా 25 మంది పైన యాక్షన్ తీసుకొంటున్నాము. ఎమ్.పి.డి.ఓ.లు19 మంది, ఎమ్.ఎల్.ఎస్. పాయింట్లు8, ఎమ్.ఆర్.ఐ/ఆర్.డి.ఓ.లు ఆరుగురు, ఏ.ఇ.లు/ ఫారెస్ట్ ఎంప్లాయిస్‌లు 52 మంది., ఏ.ఇ.ఇ.లు/డెప్యూటీ ఇ.ఇ.లు 18మంది, మొత్తం 103 మంది ఉద్యోగులపైన ఇప్పటికే యాక్షన్ తీసుకొన్నాము. పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల డీటేల్స్ అన్ని ఇచ్చాము. 227 ఫేర్ ప్రైస్ షాప్స్‌కి గాను 226ని క్యాన్సిల్ చేశాము. 197 లైసెన్సులు క్యాన్సిల్ చేశాము. ఒకతపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ నిమిత్తం చర్యలు

తీసుకొన్నాము. ఫుడ్ గ్రెయిన్స్ లెసెన్సులను 14 సస్పెండ్ చేశాము. ఫుడ్ గ్రెయిన్స్ లైసెన్సులు 47 మందిని క్యాన్సిల్ చేశాము. కన్ఫిస్కేషన్ ఆర్డర్స్ 48, మిల్స్ బ్లాక్‌లెస్టెడ్ 76, షోకాజ్ నోటీస్ 34 ఇష్యూ చేశాము. క్రిమినల్ యాక్షన్ 55 కేసుల్లో ఇనీషియేట్ చేశాము. టోటల్‌గా 84 మంది పైన యాక్షన్ తీసుకొన్నాము. 33 మంది సర్పంచ్‌లపై యాక్షన్ పెట్టాము. ఇద్దరు ఎమ్.పి.టి.సి. అలాగే ఎమ్.పి.పి.లు, జడ్.పి.టి.సి.లు అందరిపైన యాక్షన్ తీసుకొంటున్నాము. నేను పదిహేను రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నాను. జిల్లా లెవల్లో ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టుకొని తీసుకోవాల్సిన చర్యలన్ని తీసుకొంటున్నాము. మీకు ప్రజలపైన మంచి విశ్వాసం, అభిప్రాయం ఉంటే, ఏమైనా అవకతవకలు మీ దృష్టికి వస్తే, వాటిని ఆల్ పార్టీ మీటింగ్‌లో చెప్పవచ్చుకదా. మీరు చెప్పడం లేదు. ఆ సమస్యలను అక్కడే చెప్పి పరిష్కరింపజేయాలి. కానీ మీరు అక్కడ చెప్పడం లేదు. కావాలని, ఈ కార్యక్రమం రాష్ట్రానికి రాకుండా చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. మళ్లీ ఈ సంవత్సరం కరువు వస్తోంది. కరువు వస్తే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఏమాత్రం సహాయం అందించరాదనే దురుద్దేశ్యంతో ఈ రోజు ఇబ్బంది పెడుతూ, అడ్డం పడుతున్నారే తప్ప మరొకటి కాదు. వేణుగోపాలరెడ్డి గారు మీరు కాదని చెయ్యి ఊపుతున్నా, మీ ఉద్దేశ్యం అదే.

రోశయ్య గారు లెటర్ వ్రాస్తే తప్పేమని వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా రాష్ట్ర ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాసి, మన రాష్ట్రానికి ఎక్కువగా లభం వస్తోందని, మీరు కూడా కేంద్ర ప్రభుత్వం పై తిరగబడి గట్టిగా అడగండని చెప్పి, ఈ రాష్ట్రానికి వచ్చే వాటా రాకుండా చేయాలనే ఏకైక ధ్యేయంతో చేశారే తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. ఒకవేళ రాష్ట్రములో అనేక అవకతవకలు జరిగి ఉంటే, ఆల్ పార్టీ మీటింగ్‌లో మాట్లాడకుండా, వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు వ్రాస్తే ఏ విధంగా లాభం పొందుతారని అడుగుతున్నాను. దీంట్లో మీ ఉద్దేశ్యం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రాష్ట్రానికి మంచి జరుగుతోందన్న నెపంతో ఓర్వలేక ఇలా చేస్తున్నారు. రాజశేఖరరెడ్డి గారు, వారి పార్టీ ఈ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉంది. అది తప్ప మీకు వేరే మార్గం లేదు. రాష్ట్రాన్ని మీరు మోసం చేయలేరు. మీ ఆలోచనల్లో, ఇప్పటికైనా మార్పుని తెచ్చుకోండి. రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా పనిచేయవద్దని మరోమారు రాజశేఖరరెడ్డి గార్ని, వారి పార్టీని కోరుతున్నాను. మీరు మాట్లాడితే మాకు నష్టం లేదు. మీరు మాట్లాడి రాష్ట్రానికి నష్టం వచ్చే పనిచేస్తే ప్రజలు మిమ్మల్ని క్షమించరని కాంగ్రెస్ పార్టీని మరోసారి హెచ్చరిస్తున్నాను.

డా.కె.లక్ష్మణ్ :- అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ, పనికి ఆహార పథకం విషయంలో బి.జె.పి. వారు ధర్నా చేశారని చెప్పారు. అది వాస్తవం. అక్షర సత్యం. రెండు రోజుల క్రితం, మహబూబ్‌నగర్‌లో జరిగిన అవకతవకల విషయంలో ప్రభుత్వ దృష్టి ఆకర్షించే రీతిలో, ప్రజాస్వామ్య పంథాలో ధర్నా నిర్వహించాము. ఈ పథకం అమలులో అధికారులు ఎక్కడ అక్రమాలు చేసినా వాటిని ప్రభ్యుత్వం దృష్టికి ఎప్పటికప్పుడు బి.జె.పి. తీసుకువస్తుంది. కేంద్ర ప్రభుత్వం మంచి ఉద్దేశ్యముతో రాష్ట్ర ప్రయోజనాల నిమిత్తం, రాష్ట్ర ప్రభుత్వం అడిగిన వెంటనే 31.5లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఉచితంగా, గతంలో ఎన్నడూ లేని విధంగా, స్వాతంత్ర్యం వచ్చిన 55 సంవత్సరాలకు గాను కేంద్రములో ఉన్న ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా, వాజ్‌పేయి గారి నాయకత్వంలో ఉన్న ఈ ఎన్.డి.ఏ ప్రభుత్వం రాష్ట్రానికి సహాయం అందించింది. ఈ ఘనత ఎన్.డి.ఏ. ప్రభుత్వానికే దక్కింది. కేంద్ర వ్యవసాయ మంత్రిగా అప్పుడున్న వెంకయ్యానాయుడు గారు రాష్ట్ర పౌరుడిగా, ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి, అడిగిన వెంటనే ఈ పథకాన్ని అమలు చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మాదిరిగా రెండు నాల్కల ధోరణితో బి.జె.పి. వ్యవహరించడం లేదు. ఈ శాసనసభలో మనం ఏకగ్రీవంగా తీర్మానం చేశాము. శాసనసభ బయట కాంగ్రెస్ నాయకులు ఏ విధంగా మాట్లాడుతున్నారో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి. రోశయ్య గారు లేఖలు వ్రాశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న సహాయ విషయమై, నిన్న హనుమంతరావు గారు మాట్లాడుతూ, కేవలం ఆంధ్ర రాష్ట్రానికి ఈ పథకం ఎక్కువగా వర్తింపజేస్తున్నారని, మిగతా రాష్ట్రాలయెడ పక్షపాత ధోరణితో ఎన్.డి.ఏ. ప్రభుత్వం వ్యవహరిస్తోందని, దీని విషయమై విచారణ జరిపించాలని కోరారు. అవకతవకలు, అవినీతి జరిగితే తప్పక విచారణ జరిపించాల్సిందే. కానీ విచారణ జరిగి పూర్తయ్యే వరకు ఈ పథకాన్ని ఆపేయాలని కోరడం ఎంతవరకు సమంజసం అని

అడుగుతున్నాను. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జవాబు చెప్పాలి. ఈ పథకాన్ని ఆపుచేయమని చెప్పడానికి వీరికి ఎవరు అధికారం ఇచ్చారని అడుగుతున్నాను. భారతీయ జనతాపార్టీ ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అవినీతి అక్రమాలు జరిగితే ఎప్పటికప్పుడు బి.జె.పి. వెలుగులోకి తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. అక్రమాలను బయట మాట్లాడకుండా రెండు నాల్కల ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు క్షమించరని మీ ద్వారా కాంగ్రెస్ పార్టీ వారికి తెలియజేస్తున్నాను.

శ్రీమతి పిల్లి అనంత లక్ష్మి (సంపర):- అధ్యక్షా, నా సంపర నియోజకవర్గంలో ప్రతిపక్ష నాయకులు అన్నట్లు ఎటువంటి అవకతవకలు జరగలేదు. పనికి ఆహార పథకం క్రింద పనులు బాగా చేశాము. వారి(కాంగ్రెస్) కమిటీ వచ్చి చూశారు. మా పార్టీ వారు( కాంగ్రెస్ ) ఎలాగూ చేయలేరు, మీ పార్టీవారు ( తెలుగుదేశం) పనులు చేస్తుంటే, ఈర్ష్య తో అట్లాగే అంటారని మీ పార్టీ వారే నా దగ్గర అన్నారు. కలక్టర్, జాయింట్ కలక్టర్, ఆర్.డి.ఓ. కూడా వచ్చి జరిగిన పనులను చూశారు. పనికి ఆహార పథకం ద్వారా రోడ్లు తదితర కార్యక్రమాలు చేశాము. నేను బలహీన వర్గాలకు చెందిన స్త్రీని, కాబట్టే, నాపై ఇటువంటి అభాండాలను రాజశేఖరరెడ్డి గారు వేస్తున్నారు. మా ఇస్ట్ గోదావరి జిల్లాలోఅన్ని చోట్లా పనులు జరిగాయి. కావాలంటే వారు కమిటిగా వచ్చి జరిగిన పనులను చూసి చెపితే బాగుంటుంది. మా నిజాయితీ తెలుస్తుంది. నా సంపర నియోజకవర్గంలో వారన్నట్లుగా ఏ రకమైన అవకతవకలు జరగలేదు. ఏవైనా జరిగాయని వారు నిరూపిస్తే నేను ఇక్కడే రాజీనామా చేసి వెళ్లిపోతాను. అటువంటివి ఏమీ జరగలేదు. నేను బలహీన వార్గాలకు చెందిన స్త్రీ అవడం వల్ల నా పై నిందవేశారు. దీనికి వారు క్షమాపణ చెప్పాలని కోరుతున్నాను.

మ. 12.00

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, క్షమాపణ తప్పనిసరిగా చెప్పవలసిందే. సంపర శాసన సభ్యురాలి భర్త విషయంలో, ఆమె భర్త చేసిన ఇర్రెగ్యులారిటీస్ గురించి టిడిపి స్పందించి కోటి రూపాయలు రికవరీ చేయడమే కాదు టిడిపి పార్టీ నుంచి ఆయనను సస్పెండ్ చేసినట్లుగా కూడా వార్తా పత్రికలలో వచ్చింది. అది నిజం అవునా కాదా మీరు చెప్పండి. మరి అటువంటప్పుడు క్షమాపణ ఆమె చెప్పాలో మేము చెప్పాలో మాకైతే తెలియడం లేదు. ఆ విషయం ముఖ్యమంత్రి గారే చెప్పాలి. వారిని ఈ విషయం చెప్పమనండి.

అధ్యక్షా, ఆమె భర్త పైన 420 కేసు పెట్టారో లేదో చెప్పమనండి? ఆ విధంగా 420 కేసు పెట్టి అప్పటికప్పుడు అరెస్ట్ చేశారు. ఆ పార్టీ వాళ్లు దానిని సీరియస్‌గా తీసుకో లేదు. అందువల్ల అరెస్టు చేసినట్లు చేసి ఆయనను వెంటనే బయటకు పంపే ఏర్పాట్లు చేశారు. ఇది నిజం అవునా కాదా తెలియజేయమనండి . వారి నుండి కోటి రూపాయల విలవైన బియ్యాన్ని రికవరీ చేశారో లేదో చెప్పమనండి? ఇది వార్తా ప్రత్రికలలో వచ్చిన విషయం అవునో కాదో ముఖ్యమంత్రి గారిని చెప్పమని చెప్పండి.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ గానీ, టిడిపి గానీ, కమ్యూనిస్ట్ పార్టీ గానీ ఎవరైనా సరే నేను చాలా క్లియర్ కట్‌గా యాక్షన్ తీసుకుంటాను. అందరిపైనా యాక్షన్ తీసుకుంటున్నాము. ఇక్కడ కూడా ఎంక్వయిరీ చేయిస్తున్నాము. అదే విధంగా అడ్వాన్స్ తీసుకుంటే వాటన్నిటినీ రికవరీ చేశాము. ఎక్కడా పొరపాటు చేయలేదు. మీరు ఒకటి గుర్తు పెట్టుకోవాలి . ఒక వేళ సంపర ఎమ్ఎల్ఏ గారి భర్త గానీ, ఇంక ఎవరైనా గానీ ఎక్కడ తప్పు చేసినా మేము ఎక్కడా కూడా ఎవరినీ వదలి పెట్టలేదు. అడ్వాన్స్ తీసుకున్నదానిని రికవరీ చేశాము. మా వారు అడిగేది మీరంటున్న దానికోసం కాదు. మీ రోశయ్య గారు ఈ రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లెటర్స్ రాస్తున్నారని,

రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసే  పరిస్థితికి తెస్తున్నారని అంటున్నారు.  అందువల్ల ఆ విధంగా ఆయన చేసిన దానికి మీరు క్షమాపణ చెప్పాలని అడుగుతున్నారు తప్ప ఇంకొకటి కాదు.

రాజశేఖర రెడ్డి గారూ మీరు ఎంత మాట్లాడినా, ఎంతో ఆనందంగా నవ్వినా ఈ రాష్ట్రానికి అన్యాయం చేసే పరిస్థితి వస్తే మాత్రం నేను సహించను. నేను ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెసు పార్టీ వారు అలాంటి పని చేస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారు. దాని మీద అడుగుతున్నాం తప్ప ఇంకొకటి కాదు. ఇంతకు ముందే చెప్పాను. ముప్పైముగ్గురు సర్పంచులను, నేను ఏ పార్టీ అని చెప్పడం లేదు. ఎంపిటిసిలు,జడ్పిటిసిలు ఎవరు ఈ పథకాన్ని దుర్వినియోగం చేసినా కూడా వారిని వదలి పెట్టే సమస్యే లేదు. వారిపై కఠిన చర్యలు తీసుకుని తీరతామని మరొకసారి హామీ ఇస్తున్నాను. అందువల్లనే మీరు ఈ రోజు మాట్లాడుతున్నారు. నేను 15 రోజులకు ఒకసారి వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి ప్రతి కేసునూ రెవ్యూ చేస్తున్నాను. ఎవరినీ వదిలి పెట్టడం లేదు. ఆ విధంగా యాక్షన్ తీసుకుంటున్నాము. అవసరమైతే ఎంప్లాయీస్ గానీ, నాన్ అఫిషియల్స్ గానీ, ఫేర్ ప్రైస్ షాప్స్ గానీ, మిల్లర్స్ పైన గానీ ఎవరైనా సరే చర్య తీసుకుంటామని నేను మీకుహామీస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు ః- అధ్యక్షా, ఈ పథకం గురించి గతంలో జరిగిన శాసన సభలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆవేశ పూరితమైన ప్రసంగాన్ని చేయడం విన్నాము. ఆ నమ్మకంతోనే జిల్లాలకు వెళ్లడం జరిగింది. జిల్లాలలో జరిగిన పని తీరును చూసిన తర్వాత నేను నోటీసు ఇచ్చిన తర్వాతనే ఇక్కడ ప్రస్తావించేందుకు ప్రయత్నం చేశాను. ప్రతిపక్షాల నుండి ఈ విషయమై మూడునిమిషాలు నేను మాట్లాడటం జరిగింది. నేను మాట్లాడటం మూడు నిమిషాలు కాకుండానే అధికార పార్టీ వారు మమ్ములను కన్విన్స్ చేసే విధంగా మాట్లాడటం చేస్తున్నారు. దయచేసి ముఖ్య మంత్రి గారిని నేను కోరేదేమంటే , 23 లక్షల టన్నుల బియ్యాన్ని లిఫ్ట్ చేశారు. అవి వెళ్లి పోవడం జరిగింది. వెళ్లిపోయాయి.ఈ నోట్ ఇచ్చిన సమయానికి మిగిలినవి 8 లక్షల టన్నులు. ఈ 5 రోజులలో ఇంకో 6 లేక 7 లక్షల టన్నులు వెళ్లిపోయి ఉంటాయి. దయచేసి మిగిలిన గింజలకు అయినా మా సజెషన్స్ వింటే జరిగినటువంటి ఇర్రెగ్యులారిటీస్‌ను మీరు గుర్తించ గలిగి ఉంటే కనీసం దీనికి అయినా మీరు తగు చర్యలు తీసుకుంటారని మేము మాట్లాడుతున్నాము. ఈ పథకం ఆల్‌మోస్ట్ పూర్తి ఐపోయింది. మీ వైఫల్యాన్ని చూపించడానికి , ఇంకొకసారి ఇలా జరుగకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో మేము దీనిని గురించి మాట్లాడుతున్నామని మీరు అర్థం చేసుకోవలసి ఉంది. అర్థం చేసుకున్న తర్వాత మీరు రిప్లై ఇవ్వడానికి అవకాశం ఉంది. మేము చెప్పింది అసత్యాలు ఐతే మీరు ఖండించడానికి అవకాశం ఉంది. సావధానంగా విని తర్వాత దీని మీద రిప్లై ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు ః- అధ్యక్షా, ఈ పథకం గురించి గతంలో జరిగిన శాసన సభలో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ఆవేశ పూరితమైన ప్రసంగాన్ని చేయడం విన్నాము. ఆ నమ్మకంతోనే జిల్లాలకు వెళ్లడం జరిగింది. జిల్లాలలో జరిగిన పని తీరును చూసిన తర్వాత నేను నోటీసు ఇచ్చిన తర్వాతనే ఇక్కడ ప్రస్తావించేందుకు ప్రయత్నం చేశాను. ప్రతిపక్షాల నుండి ఈ విషయమై మూడునిమిషాలు నేను మాట్లాడటం జరిగింది. నేను మాట్లాడటం మూడు నిమిషాలు కాకుండానే అధికార పార్టీ వారు మమ్ములను కన్విన్స్ చేసే విధంగా మాట్లాడటం చేస్తున్నారు. దయచేసి ముఖ్య మంత్రి గారిని నేను కోరేదేమంటే , 23 లక్షల టన్నుల బియ్యాన్ని లిఫ్ట్ చేశారు. అవి వెళ్లి పోవడం జరిగింది. వెళ్లిపోయాయి.ఈ నోట్ ఇచ్చిన సమయానికి మిగిలినవి 8 లక్షల టన్నులు. ఈ 5 రోజులలో ఇంకో 6 లేక 7 లక్షల టన్నులు వెళ్లిపోయి ఉంటాయి. దయచేసి మిగిలిన గింజలకు అయినా మా సజెషన్స్ వింటే జరిగినటువంటి ఇర్రెగ్యులారిటీస్‌ను మీరు గుర్తించ గలిగి ఉంటే కనీసం దీనికి అయినా మీరు తగు చర్యలు తీసుకుంటారని మేము మాట్లాడుతున్నాము. ఈ పథకం ఆల్‌మోస్ట్ పూర్తి ఐపోయింది. మీ వైఫల్యాన్ని చూపించడానికి , ఇంకొకసారి ఇలా జరుగకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో మేము దీనిని గురించి మాట్లాడుతున్నామని మీరు అర్థం చేసుకోవలసి

ఉంది. అర్థం చేసుకున్న తర్వాత మీరు రిప్లై ఇవ్వడానికి అవకాశం ఉంది. మేము చెప్పింది అసత్యాలు ఐతే మీరు ఖండించడానికి అవకాశం ఉంది. సావధానంగా విని తర్వాత దీని మీద రిప్లై ఇవ్వాలని కోరుతున్నాను.

ఈ పథకానికి సంబంధించి మీరు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను మార్చారని స్పష్టంగా చెప్పవలసిందిగా అడుగుతున్నాను. జిల్లా కలెక్టర్స్‌కి శాంక్షనింగు అధికారం ఇవ్వండి. జిల్లా పరిషత్స్‌కు 25 శాతం ఇవ్వండి. గ్రామ పంచాయితీలకు 25 శాతం ఇవ్వండి. ఈ పథకాన్ని మంత్రుల గుప్పిట్లో ఎందుకు పెట్టుకోవలసి వచ్చింది? దానికి మీరు ఎప్పటికీ సమాధానం చెప్పలేరని నేను మనవి చేస్తున్నాను. ఎందుచేత నంటే జిల్లాలలో ఇద్దరు, ముగ్గురు మంత్రులు ఉంటే, ఆ మంత్రులకు ఎవరికి శాంక్షన్ అధికారం ఇవ్వాలనే సమస్య మీకు వచ్చింది. అప్పుడు ఆగస్ట్ 15 న జెండా ఎవరు ఎగురవేస్తారో ఆ మంత్రికే శాంక్షన్ అధికారం ఇచ్చినట్లుగా తెలిసింది. జిల్లాలో ఆ విధంగా ప్రచారం జరిగింది. ఆ మంత్రులకు ఇచ్చిన పద్ధతిని మీరు ఒకసారి పరిశీలన చేస్తే ,గ్రామాలలో పంచాయతీలున్నాయి, మండల పరిషత్‌లు ఉన్నాయి. జిల్లా పరిషత్‌లు, శాసనసభ్యులు, పార్లమెంటరీ సభ్యులు అందరూ ఉన్నారు. అనేక సమస్యల పట్ల అవగాహన కలిగిన వారూ ఉన్నారు. వారు మండల పరిషత్‌ల నుంచి ప్రపోజల్స్ పంపించారు. మరి ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలతో సంప్రదించి ప్రపోజల్స్ పంపించడం జరిగింది. నిజంగా ఈ పథకాలకు అర్హత కలిగిన పనులకు సంబంధించి విషయాలు మీ దృష్టికి వచ్చాయి. ఐతే అవన్నీ ప్రక్కన పడేశారు. వచ్చిన ప్రతిపాదనలన్నీ చించి చెత్త బుట్టలో వేశారు. కార్యకర్తలు ఇచ్చిన ప్రతిపాదనలు చివరకు పీల్చి పారేసిన సిగరెట్ పెట్టెల మీద రాసిన ఇచ్చిన వాటికి కూడా చాలా సందర్భాలలో శాంక్షన్ ఇచ్చారు.

నా నియోజక వర్గంలో ఇచ్చిన శాంక్షనును చూసినట్లయితే అది ఎంత అధ్వాన్నంగా ఉందో తెలుస్తుంది. దీనిని బట్టి మీరు యంత్రాంగాన్ని సెట్టి వేస్తున్నారని తెలుస్తున్నది. ఒకే ప్రొసిడింగ్‌కు రెండు రోడ్లు ఉన్న సందర్భం ఉంది. ఒక కార్యక్రమానికి అసెంబ్లీ నుంచి సెక్రటేరియట్‌కు ఒక రోడ్డు, సెక్రటేరియట్ నుంచి మరొక రోడ్ ఉంది. అదే విధంగా ఒక కార్యకర్త కొన్ని చోట్ల చెరువు తవ్వడానికి ,అదే చెరువును త్రవ్వక ముందే కప్పివేయడానికి మరొక కోటి రూపాయల నిధులు కోరడము, దానికి ప్రభుత్వం శాంక్షను ఇవ్వడం జరిగింది. నిజానికి అక్కడ చెరువు తవ్వాలేదు, దానిని కప్పడమూ జరగలేదు. ఈ రెండు జరుగని పనులకూ రూ. 4 లక్షలు శాంక్షను అయింది. అది గోవిందా అయిపోయింది.

నేను ముఖ్యమంత్రి గారిని ఒక విషయం అడుగుతున్నాను. మీరు పథకం మీద ఇంత ఆవేశంగా మాట్లాడుతున్నారు. కానీ నేను చెప్పిన ఈ పథకం గుట్టు చప్పుడు కాకుండా రాష్ట్ర హెడ్ క్వార్టర్‌లో అయిన కార్యక్రమం . ఇది నలుగురైదుగురు ఇండస్ట్రియలిస్ట్‌లతో జరిగిన ఒప్పందం కాదే. అయినప్పటికీ ఈ విధంగా జరిగింది. గ్రామ గ్రామాన ఉన్న పథకం అమలు కోసం స్పష్టంగా కొన్ని పథకాలు జరిగాయి. ఈ జరుగుతున్న అవినీతిని మీరు నిర్ద్వంద్వంగా చూస్తున్నారు. మీరు ఎన్ని విధాలుగా చెప్పినా ఎవరు మోసపోయినా, ప్రజలు మోసపోరు. మీ మాటలలో అసత్యాలు అన్నీ వారు గుర్తించరా? కాబట్టి దీనిని మీరు ఇదేదో ఇతర విషయాలుగా ఖండించడానికి వీలులేదని తెలియజేస్తున్నాను. నేను మిమ్మల్ని మీరు ఈ పథకాన్ని గురించి డైవర్ట్ చేయడానికి ప్రయత్నించవద్దని కోరుతున్నాను. మీరు ఆ ఎత్తుగడతో ప్లాన్ చేస్తున్నట్లుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఇచ్చిన గైడ్‌లైన్స్ ను ఈ రాష్ట్రంలో మీరు మార్చి, దీనిని మీ గుప్పిట్లో పెట్టుకున్నారు. అప్పుడే యంత్రాంగాన్ని మీ సిగ్నల్స్‌లోకి తీసుకున్నారని నేను తెలియజేస్తున్నాను. నేడు రాష్ట్ర యంత్రాంగం అంతా నీరుగారి పోయింది. మీరు మీ కార్యకర్తలు చేస్తున్న అరాచకాలు గమనించండి. వారు పబ్లిక్‌ని దోపిడీ చేసి లారీలతో తీసుకుపోతున్నారు. దీనిని నిరోధించే పరిస్థితి ఈ రాష్ట్రంలో ఎవరికీ లేదని ముఖ్యమంత్రికి గారికి మనవి చేస్తున్నాను.

ఈ విషయంలో ఇక్కడే మార్పు రావాలి. కార్యకర్తలలో మార్పు రావడం కాదు. కనుక నేను దీనిని గురించి మిమ్మల్ని అడుగుతున్నాను. అందుకు మీరు సమాధానం చెబుతారా? ఈ గింజలు పెళ్లి పోయిన తర్వాత , కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 31 లక్షల టన్నులు కూడా నిజమైన పేద వానికి చేరకపోవడం అన్నది ఒక సమర్థవంతమైన ప్రభుత్వానికి నిదర్శనమా? ఇది మీ

సమర్థత అని చెప్పుకోవడానికి అవకాశం ఉందా? ఈ విధానం మీ పథకాన్ని నీరుగార్చడానికి అని మీకు కనిపించలేదా? కలెక్టర్ ఆఫీసు చుట్టూ, ఇతర అధికారుల చుట్టూ పచ్చ చొక్కాల కార్యకర్తలు కో కొల్లలుగా అంటి పెట్టుకొని లారీలలో లోడ్ల మీద లోడ్స్ తీసుకు పోతూ ఉంటే, బీద ప్రజానీకం రాష్ట్రంలో నోరు మూసుకుని కళ్లారా చూస్తూ ఊరుకుంటుందా? రాష్ట్రానికి 31 లక్షల టన్నులు బియ్యం కేంద్రం నుండి వచ్చిన తర్వాత కూడా ఈ నాడు మాకు గింజలు అంద లేదని పేద ప్రజలు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. మేము ఆ విషయం గురించి మాట్లాడుతున్నాము. అందుకే మీరు దబాయిస్తున్నారు. ఈ విషయమై ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకుంటారో ఆలోచన చేయండి . ఊరికే ప్రతి విషయాన్ని గురించి మీరు ప్రస్తావించడం కాదు.

( శ్రీ ఎమ్.వి. కృష్ణా రావు గారు అధ్యక్ష స్థానంలోఉన్నారు. )

ఈ 304 నోటీసు మీద సమాధానం చెప్పవలసిందగా నేను మంత్రి గారిని అడుగుతున్నాను. బూరంగి మండలం లో మూడు కిలో మీటర్ల రోడ్‌ను వేయడానికి రూ. 10 లక్షలుగా అంచనా వేసి ఆమోదించడం జరిగింది. ఆ ఆమోదించిన పని ప్రారంభించిన తర్వాత అక్కడ ఉన్నటువంటి మా శాసన సభ్యులు, ఇతర కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు దీనిని కలెక్టరు దృష్టికి తీసుకు వచ్చారు.

మ.12.10

ఇచ్చిన 100టన్నుల బియ్యం పట్టుకుపోయి అమ్మివేశారు. ప్రధాన ప్రతిపక్షానికి చెందిన శాసన సభ్యుడు జిల్లా యంత్రాగం దృష్టికి తీసుకొనివచ్చినా ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకున్నది. కనీసం ఒక మెమో అయినా ఇచ్చారా? మా సలహాలు ఇవ్వమని అడుగుతున్నారు. ఈపథకం అమలు జరగాలని మేము కోరుకుంటున్నాము. స్వయానా రెవెన్యూ మంత్రిగారి జిల్లాలో ప్రధాన ప్రతిపక్షానికిచెందిన శాసన సభ్యుడు మీ దృష్టి కి తీసుకొనివస్తే ఏమి యాక్షన్ తీసుకున్నారని నేను అడుగుతున్నాను. ఈ నాడు కాంట్రాక్టు సిస్టమ్ ఉండకూడదని కోరుకుంటున్నాము. ఈ రాష్ట్రంలో దండిగా కాంట్రాక్టు సిస్టమ్ తప్ప కూలీలకు వెళ్లే పరిస్థితి లేదు. నేను ఆవేదనతో చెబుతున్నాను. ఇది మీరు తెలిసి దబాయిస్తున్నారో తెలుసుకోడానికి ప్రయత్నం చేస్తారో వారినే ఆలోచన చేయమనండి. మనం పనులు ఎక్కడ చేయించాము, పని చేసిన కూలీలకు ఆ రోజు సాయంత్రమే బియ్యం గింజలు పంపిణీ చేశామా? లారీలతో కర్నాటక, ఒరిస్సా భారీ ఎత్తున బియ్యం పోతున్నటువంటి విషయం వాస్తవం కాదా? గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు ఇచ్చిన నోటునే చదివి వినిపించారు. 2,900 మేజర్ ఎర్రెగ్యులారిటీస్ పట్టుకున్నామని అన్నారు. మేజర్ ఎర్రెగ్యులారిటీస్‌లో ఎంత మొత్తం సీజ్ చేశారు? ఎంతమంది మీద చర్య తీసుకున్నారు? గ్రామాల్లో ఎలుకతోక వాటం అంటారు. ఎలుక తోక మొదట బలంగా దృఢంగా వుంటుంది చివరికి వచ్చేటప్పటికి సన్నగా అయిపోతుంది. ప్రభుత్వ చర్య ఒకసారి చూస్తే 200 మంది అధికారుల మీద చర్య తీసుకోనున్నామన్నారు, అందులో కొంత గుర్తించి మళ్లీ చూస్తే 180 మందికి వచ్చింది, దాని తరువాత మళ్లీ గుర్తిస్తే 60కి వచ్చింది దాని తరువాత మళ్లీ గుర్తిస్తే 15 మంది, 9 మంది మీద యాక్షన్ తీసుకోడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు, ఇద్దరును సస్పెండు చేశామన్నారు. 30లక్షల టన్నులు బియ్యం 30 వేల పనులు అని చెప్పి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా అలా ఆనే చేస్తే చాలు అక్కడ దోపిడి ఇక్కడ దోపిడి బియ్యం భారీ ఎత్తున తరిలిపోతున్నాయి, బీదల కడుపు కొడుతున్నారని పత్రికలు అన్నీ ఘోషిస్తున్నాయి. ఇద్దరు అధికారుల మీద చర్య తీసుకున్నాము ఇది సమర్థవంతంగా అమలు చేస్తున్నామని ప్రభుత్వం వారు చెబుతావున్నారు. మరొక 30 లక్షల టన్నుల బియ్యం తెచ్చుకోండి, మంచి పేరు తెచ్చుకోండి ఈ రాష్ట్రాన్ని అన్ని రాష్ట్రాల కంటే అభివృద్ధి చే సే ప్రయత్నం చేస్తావుంటే మేము హర్షిస్తాము. సుప్రీమ్ కోర్టు డైరక్షన్ మీద కేంద్ర ప్రభుత్వం స్పందించి ఈ దేశంలో అన్నీ రాష్ట్రాలకు ఇచ్చిన దాని కంటే ప్రభుత్వం ప్రయత్నంవల్లే ఇచ్చిన మాట కాదనలేము. ఏ లక్ష్యం కోసం రాష్ట్రానికి బియ్యం వచ్చయో ఆ బియ్యం వారికి చేరలేదని ఆవేదన తప్పా, అటుకొట్టి, ఇటుకొట్టి ఎలక్ట్రానిక్ మీడియా ముందు ప్రజలను మభ్యపెట్టడానికి మళ్లీ ప్రయత్నం చేయడం తప్పు అని నేను మనవిచేస్తున్నాను. ఇప్పటికైనా అంగీకరించండి. ఈ పథకం అమలు కోసం నిర్వీర్యం అయిపోకుండా చూడడానికి

ప్రయత్నం చేయండి. ఈపథకాన్ని ఇతర పథకాల మాదిరి ఎంతో జరిగింది ప్రజలు అంతా చూస్తున్నారు. ఈ పథకాన్ని ప్రజలు అంతా దీనిని కనిపెడతావున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జండాలు పట్టుకొని లారీల నుంచి బియ్యాన్ని భారీ ఎత్తున పట్టుకుపోయారు. చిత్తూరు జిల్లాలో అన్నీ జిల్లాల కంటే వేగంగా ఇంప్లిమెంటు అయినది. ఎందుకంటే ఆ జిల్లాకు జియోగ్రాఫికల్‌గా రెండు రాష్ట్రాలు ఆనుకొని ఉన్నాయి. అటు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలకు అర్జెంటుగా బియ్యాన్ని తరిలించివేశారు. చిత్తూరు జిల్లా అందరి కంటే మేమే ముందు ఉన్నాము, మేమే ముందు ఉన్నాము అని ముఖ్యమంత్రిగారు చిత్తూరు జిల్లా గురించి ప్రస్తావన చేశారు.

(అంతరాయం)

CHAIRMAN: What is this? You cannot raise your voice like this. You are accusing the Chief Minister. What do you mean by this?

శ్రీ తమ్మినేని సీతారామ్: అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రసాదరావు మాట్లాడుతూ అసెంబ్లీ నుంచి సెక్రటేరియట్‌కు, సెక్రటేరియట్ నుంచి అసెంబ్లీకి, చెరువులు త్రవ్వినట్లుగా, తవ్వనట్లుగా చెప్పడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలో ఎక్కువగా నరసన్నపేట నియోజకవర్గానికి ఎక్కువ ఫుడ్ ఫర్ వర్కకు శాంక్షన్సు మేము ఇచ్చాము. యాజ్ జిల్లా మంత్రిగా నేను రెవ్యూ చేస్తున్నాను. ఎక్కడైన కాని అవకతవకలు జరిగింది ఆయన చెబితే వారు, నేను కలసి వెళతాము స్పెసిఫిక్‌గా చెప్పండి, We will take action. 6 పొల్టికల్ మీటింగ్‌లు పెట్టాము, ఆ మీటింగ్‌లో అక్కడ అవకతవకలు జరిగాయని మీరు రైజ్ చేశారా? చర్య తీసుకోమని చెప్పారా? ఎలక్ట్రానిక మీడియా ముందు కూర్చొని వాస్తవాలను అవస్తవాలుగా మాట్లాడతున్నారు. వారు సభను తప్పు దోవ పట్టిస్తున్నారు. ఈపథకం ద్వారా జరుగుతున్నటువంటి నఅభివృద్ధిని అడ్డుకోవాలని ఒక కాన్‌స్పిరసీ కాంగ్రెస్ పార్టీ చేస్తావుంది. దానికి మిమ్ములను బలిపశువు చేశారు చెప్పి నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తావున్నాను. స్పెసిఫిక్ క్వొశ్చన్ చెప్పితే నేను, మీరు,జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం మొత్తం పోయి చూద్దాము. వి విల్ టేక్ యాక్షన్ అందుకు మీరు సిద్దంగా ఉన్నారా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, ఇప్పటికైనా రెక్టిఫై చేసుకోమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని ఆవేదనతో చెబుతున్నాను. ఈ 304 మీద ఇంత ఉత్సాహంగా ఎదుర్కొడానికి వచ్చారు, ప్రజలకు ఇది అర్థం అయిపోతుంది. రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ప్రొక్యూర్‌మెంటు జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారిని ఒక విషయం ఆలోచించమని కోరుతున్నాను. ఖరీఫ్‌లో వచ్చిన ప్యాడిని ప్రొక్యూర్ చేయడానికి మిల్లర్ల ఇచ్చేది సహజంగా ఏప్రియల్ నెలలో రైతులకు చేరితే వారు తరువాత నెల రబీ క్రాపు ప్రొక్యురుమెంటు ఈ రాష్టంలో జరుగుతుంది. ఈ రాష్ట్రంలో కంప్యూటర్లో పండిస్తున్నారో, హైటెక్‌లతో పండిస్తున్నారో తెలియదు. రైతులు పంట పొలాలను కోసి కళ్లాలకు తీసుకొని రాకముందే నూర్పులు జరపకముందే రబీ ప్రొక్యూర్‌మెంటు అంతా పూర్తి అయిపోతుంది. మూడు లక్షల 78 వేల టన్నులు ఏప్రియల్ నెలలో బియ్యం సేకరణ చేశామన్నారు. క్లియర్ ఇండికేషన్. పనుల పేరుతో బీద వానికి చేరాలని గ్రామాలకు తరలించామో ఆ పథకంలోని బియ్యం అంతా చుట్టూతిరిగి గోనే సంచులు మార్చకుండా ఎఫ్‌సిఐ గొడౌన్సుకు చేరినాయి. ఇది ప్రబల నిదర్శనం . మీకు తెలుసు ఈ పథకం ఫైల్యూరు అయినది.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, కాంగ్రేస్ పార్టీ వారు ఎంత ఇరెస్పాన్సుబుల్‌గా మాట్లాడుతున్నారు. ఇది మీకు మంచిది కాదు. వారు ఇదే మాదిరి మాట్లాడితే రైతులే నిర్ణయించుకుంటారు. రాష్ట్రంలో ఖరీఫ్ కాని రబీ కాని చూస్తే గవర్నమెంటు ఆఫ్ ఇండియాను 35 లక్షల మెట్రిక్ టన్నులు బియాన్ని అడిగితే వాళ్లు 22 లక్షల టన్నులు ఇచ్చారు. అలాంటిదే ఇప్పటికి కూడా 27 లక్షల మెట్రిక్ టన్నులు మనం క్రాస్ చేయలేదు. 27 లక్షల మెట్రిక్ టన్నులు క్రాస్ చేస్తే ప్రసాదరావుగారు ఇంత అన్యాయంగా మాట్లాడుతున్నారు. అంటే క్రాపు రాకముందే ఈ యొక్క పనికి ఆహారం పథకం అంతా అయిపోయింది

అనే విధంగా మాట్లాడుతున్నారు. అంటే వారు ఎంత భాధాకరంగా తయారు అయింది అంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయోజనాలు ప్రజలను కాపాడతారో లేదా అదోగతికి తీసుకుపోతారో మీరే ఆలోచించాలి.
ను.12.20

ఇది ఒక పెద్ద కార్యక్రమం. ఈనాడు 3,97,366 పనులు జరిగాయి. ఇంత పెద్ద కార్యక్రమంలో 1, 2 అవకతవకలు జరుగుతాయి. 1, 2 కేసులు మీరు చెబుతున్నారు. మీ జిల్లాలో కేసు చెప్పటంలేదు. ఎక్కడో జరిగింది, పేపర్లో చూసింది చెబుతున్నారు. మేము 270 కేసులు వెరిఫై చేశాము. ఆ 270 కేసులపైన యాక్షన్ తీసుకోమని చెప్పాము. జరిగిన పనుల్లో జిల్లాలవారీగా 10% పనులను విజిలెన్స్ వెరిఫై చేయగా రాష్ట్రం మొత్తంలో 2,917 కేసులు పట్టుకున్నాము. వాటన్నింటిపై కేసులు పెట్టమన్నాము, యాక్షన్ తీసుకోమన్నాము. ఇంత పకడ్బందీగా యాక్షన్ తీసుకుంటున్నప్పటికీ మీరు ఇంత బాధ్యతారహితంగా మాట్లాడుతున్నందుకు బాధపడుతున్నాను. ఈ రాష్ట్రంలో రబీలోగాని, ఖరీఫ్‌లోగాని మనం ప్రొక్యూర్ చేసిన రైస్ అంతా పనికి ఆహార పథకం రైస్ అని మాట్లాడుతున్నారంటే ఏమనాలో నాకైతే అర్థంకావటంలేదు. ఈ సంవత్సరం మొత్తం 55 లక్షలనుండి 60 లక్షల వరకు రైస్ ప్రొక్యూర్ చేశాము. 85 లక్షల మెట్రిక్ టన్నులు కావాలని ఆనాడు కేంద్రాన్ని అడిగాము. ఈనాడు ఖరీఫ్, రబీలలో కలిపి మనం 61 లక్షల టన్నుల బియ్యం ప్రొక్యూర్ చేసినప్పటికీ ఇంకా 19 లక్షల టన్నులు తక్కువగా ఉన్నది. రాష్ట్రంలో ఒక ప్రక్క కరువువచ్చి మెట్ట ప్రాంతాలన్నీ ఎండిపోయాయి. అనంతపూర్‌గురించి మీరే చెప్పారు. పంటలు ఎండిపోయాయని, అనంతపూర్‌కు అన్యాయం జరిగిందని, డబ్బులు ఇవ్వాలని చెబితే రూ.60 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడి క్రింద ప్రభుత్వం ఇచ్చిన విషయాన్ని మీరు మరచిపోకూడదు. ఆయిల్ సీడ్స్, మెట్ట పైర్లు ఎండిపోయి పనిలేకుండాపోయింది. ఖరీఫ్‌లో వరిపంట పూర్తిగా పోయింది. ఎక్కడైనా వరి పంట పండిందంటే డెల్టా ప్రాంతాల్లోనే పండింది. రూ.850 కోట్లు అదనంగా డబ్బులు కేటాయించి కరెంట్ కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకున్నాము. ఎక్కడైనా మెట్ట ప్రాంతాల్లో పంటలు పండాయంటే అవి బోరు బావుల క్రింద తప్ప మరొక చోట కాదు. వాస్తవాలు ఈవిధంగా ఉంటే వాస్తవాలను వక్రీకరించి మీరు మాట్లాడటం మంచిది కాదు. ఈ చర్చ చూస్తే నాకు ఒకటి అనిపిస్తోంది. పనులేవీ జరగనట్లు ప్రజల మనస్సులలో ఏదోఒకవిధంగా క్రియేట్‌చేసి కావాలని కేంద్రప్రభుత్వానికి కంప్లైంట్ చేసి ఈ పథకంద్వారా వచ్చే సహాయాన్ని రాష్ట్రానికి రానీయకుండా చేయాలనే ఏకైక ప్రయత్నం తప్ప మరొకటేది నాకు కన్పించటంలేదు. రాజస్తాన్, చత్తీస్‌ఘడ్‌లు కూడా పనికి ఆహార పథకం తీసుకున్నాయి. మన రాష్ట్రం ఇచ్చినంత పకడ్బందీగా ఏ రాష్ట్రం ఇన్ఫర్మేషన్ అందించలేదని కేంద్రప్రభుత్వం అప్రీషియేట్ చేసింది. మేము చేసిన పనులన్నీ కంప్యూటర్‌లో పెట్టాము, ఇంటర్‌నెట్‌లో పెట్టాము. ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇ.ఎస్.ఐ.) వారు, విజిలెన్స్‌వారు వెరిఫై చేస్తున్నారు. ఇవన్నీ చెబితే వారు చాలా సంతోషపడ్డారు. దేశం మొత్తానికి మేము చెప్పగలుగుతున్నాము, ఒక్క కాంగ్రెస్ పార్టీవారికి చెప్పలేకపోతున్నాము. వారు దురుద్దేశ్యంతో ముందుకుపోతున్నారు, వారిని శాటిస్‌ఫై చేయాలంటే దేవుడికి కూడా సాధ్యంకాదు. ఇంత పెద్ద కార్యక్రమంలో అవకతవకలు జరగలేదని నేను చెప్పటంలేదు. 3,97,366 పనులు జరిగాయి. అందులో 10% అనగా 34,000 పనులు వెరిఫై చేస్తే 2,917 పనులలో అవకతవకలు జరిగినట్లు తెలిసింది. 7% నుండి 8% పనులలో అవకతవకలు జరిగాయి. కొన్ని మైనర్ డీవియేషన్స్, కొన్ని మేజర్ డీవియేషన్స్ వచ్చాయి. నేను ఒకటే విజ్ఞప్తిచేస్తున్నాను, ఎవరినీ వదిలిపెట్టము. నేను ప్రతి 10 రోజులకొకసారి డైరెక్ట్‌గా మానిటర్ చేస్తున్నాను, మినిస్టర్స్ మానిటర్ చేస్తున్నారు, సర్‌ప్రైజ్ ఇన్‌స్పెక్షన్స్ చేస్తున్నాము. మీకు మీ పార్టీ తరపునుండి కంప్లైంట్స్ ఉంటే ఇన్ఫర్మేషన్ ఇవ్వండి, వెరిఫై చేస్తాము, యాక్షన్ తీసుకుంటాము. స్వీపింగ్ రిమార్క్స్ చేసి ఈ కార్యక్రమాన్ని ఆపుచేసే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఎఫ్.సి.ఐ. పరిస్థితి చూస్తే రైతు కళ్లనుండి నీరు వస్తుంది. వచ్చిన ప్రమాదం ఏమంటే............

ఛైర్మన్: ప్రసాదరావుగారూ, త్వరగా కన్‌క్లూడ్ చేయండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, మీరు కన్‌క్లూడ్ చేయండి, కన్‌క్లూడ్ చేయండని ప్రసాదరావుగారిని అడుగుతున్నాను, ఆయన కన్‌క్లూడ్ చేస్తారు, తన వద్ద ఉన్న మెటీరియల్ అయిపోతూనే ఆయన కన్‌క్లూడ్ చేస్తారు. ఆయనకు మీరు ఎంత సమయం ఇచ్చారు? ఎంత సమయం ఇచ్చారనేది నిమిషాలతో సహా మనవద్ద లెక్క ఉంటుంది కదా? ఆయన ఎంతసేపు మాట్లాడారు? ఇంటరప్షన్స్‌కు మీరు ఎంత సమయం ఇచ్చారు? ఈరెండు చూసి ఆయన ఎంతసేపు మాట్లాడారో డిసైడ్ చేయండి.

ఛైర్మన్: ఇంటరప్షన్స్ న్యాయంగా, సాధారణంగా షార్ట్‌గా ఉండాలి. ఇంటరప్షన్స్ సమయంలో ఏ సభ్యుడైతే మాట్లాడుతున్నాడో ఆ సభ్యుని సమయంలోనే లెక్కపెడతాము. రూల్ అదే చెబుతున్నది. కాని ఇప్పుడు ఇంటరప్షన్స్ ఎక్కువ ఉన్నప్పటికీ సభ్యుడు కూడా అరగంట మాట్లాడారు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అది కరెక్ట్ కాదండి.

CHAIRMAN: If you want, I will show you the rule.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఫుడ్ ఫర్ వర్క్‌పై 304లో చర్చ జరుగుతోంది. గౌరవసభ్యుడు లేవనెత్తిన విషయాలు ఇరిటేటింగ్ ఉన్నాయి కాబట్టి ఇంటరప్షన్స్ వచ్చాయని అంటున్నారు. గౌరవసభ్యుడికి 15 నిమిషాలు సమయం ఇచ్చినప్పుడు ఆ 15 నిమిషాలు మాట్లాడనీయండి. ఇంటరప్షన్స్‌గురించి, ఇరిటేషన్‌గురించి మంత్రిగారిని రిప్లైలో సమాధానం చెప్పమనండి. మంత్రిగారికి రిప్లైలో సమాధానం చెప్పే స్తోమత లేదా? ఈ ఫ్లోర్ లీడర్‌గా ఉన్న ముఖ్యమంత్రిగారు కూడా ఆ విధంగా ఇంటరప్ట్ చేయటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

CHAIRMAN: Let us see what is going to come from the concerned minister.

]

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఎఫ్.సి.ఐ.వారు బియ్యం గింజలను తిరిగి పాలిష్‌చేసి మిల్లర్స్‌కు పంపే సైకిల్ సిస్టమ్ రాష్ట్రంలో నిరాఘాటంగా అమలవుతున్నది. రైతుల ప్రయోజనం కోసం ప్రొక్యూర్ చేయాలనే లక్ష్యం నిజంగా నెరవేరలేదు. దాని మూలంగా రాష్ట్రంలో రబీపంట పండించిన రైతులంతా చాలా ఇబ్బందులుపడుతున్నారు. పండించిన పంటకు సరైన ధర రాలేదు. ఇప్పటికి కళ్లాలలో ఉన్న పంట నూర్పులకు నోచుకోలేదు. చాలా గ్రామాల్లో ఈ పరిస్థితి నెలకొని ఉన్నది. దీనిని సాకుగా తీసుకుని ఈ రాష్ట్రంలోని వ్యాపారులంతా రైతులకు సరైన ధర రానీయకుండా అడ్డుపడుతున్నారు. దీనివల్ల రైతాంగానికి అదనంగా ఇబ్బందులు ఎదురౌతున్నాయి.

శ్రీ ఇ. దయాకరరావు(వందన్నపేట): అధ్యక్షా, ...............

(అంతరాయం)

ఛైర్మన్: దయాకరరావుగారూ, మీరు కూర్చోండి. Please take your seat.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: నేను మాట్లాడినప్పుడు శ్రీకాకుళం జిల్లాకు చెందిన గౌరవ మంత్రివర్యులు తమ్మినేని సీతారాంగారు ఒక విషయాన్ని ప్రస్తావించారు. ఏ విషయాన్నైనా తన దృష్టికి తీసుకువచ్చారా అని అడిగారు. నేను ఒక్క విషయం అడుగుతున్నాను. గత శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి నియోజకవర్గానికి జన్మభూమి పనుల క్రింద కోటి రూపాయలు ఇస్తున్నామని ప్రకటించారు. మా జిల్లాలో 12 మంది శాసనసభ్యులం ఉన్నాము. తమరు (గౌరవ ఛైర్మన్) కూడా మా

జిల్లాకు చెందిన శాసనసభ్యులే. 12 మందిలో 11 మంది టి.డి.పి.కి చెందిన శాసనసభ్యులు కాగా నేను ఒక్కడినే కాంగ్రెస్ పార్టీకి చెందినవాడిని. మాజీ మంత్రిగా, సీనియర్ లీడర్‌గా వారందరికీ తెలుసు. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి నియోజకవర్గానికి జన్మభూమి పనుల క్రింద కోటి రూపాయలు ఇస్తున్నామని ప్రకటించారు. నా కాన్‌స్టిట్యుయెన్సీలో నాలుగు మండలాలు ఉన్నాయి. నాలుగు మండలాలనుండి కోటి రూపాయలకు సంబంధించిన ప్రతిపాదనలు గ్రామ పంచాయితీ సర్పంచ్‌లనుండి, ఎమ్.పి.టి.సి.లు, ఎమ్.పి.పి.లు, జడ్.పి.టి.సి.లనుండి లిస్ట్ తయారుచేయించి పంపించాము. జిల్లాకు ఆనాడు ఇన్‌ఛార్జ్ మంత్రిగా వచ్చిన దేవయ్యగారు డి.డి.ఆర్.సి. మీటింగ్ పెట్టారు. తమరు కూడా ఆనాడు ఉన్నారు. వర్క్స్ ఐడెంటిఫై చేసే అధికారం శాసనసభ్యులకే ఇస్తామని వారు ఆనాడు ప్రకటించారు. నేను ఒక శాసనసభ్యునిగా కోటి రూపాయలకు ప్రతిపాదనలు పంపితే శాంక్షన్ వేటికి ఇచ్చారు? ఆవిధంగా ఎందుకు చేశారని సీతారాంగారిని అడుగుతున్నాను. నేను ఇచ్చిన లిస్ట్ ప్రక్కనపెట్టి, మండల అధ్యక్షులు ఇచ్చిన లిస్ట్ ప్రక్కనపెట్టి, నోడల్ ఆఫీసర్ ప్రయారిటి బేసిస్ మీద ఐడెంటిఫై చేసి ఇచ్చిన లిస్ట్‌ను ప్రక్కనపెట్టి టి.డి.పి. కార్యకర్తలు ఇచ్చిన లిస్ట్‌ను కోటి రూపాయల వర్క్స్ కొరకు మీరు పంపించారు. ముఖ్యమంత్రిగారూ, మీరు దీనిమీద చెప్పండి. మీ శాసనసభ్యులను ఒక మాదిరిగా, మా శాసనసభ్యులను ఒక మాదిరిగా చేసే పద్ధతివల్ల ఎంత అపఖ్యాతి పాలవుతారో ఆలోచన చేశారా?

CHAIRMAN: Please come back to the subject.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: ఈ సభలో ఉండే సభ్యుల గౌరవాన్ని, వారివారి ప్రాంతాల్లో రిప్రజెంట్ చేసిన సమస్యలను పరిష్కరించటానికి మీరు కూడా తగిన బాధ్యత వహించాలి. ఆనాడు ఏమి చేశారో అడగండి. ఇది ప్రబల సాక్ష్యం కాదా అని అడుగుతున్నాను. ఈవిధంగా మీరు సిగ్నల్స్ ఇస్తూ ఉంటే ఇంకా క్రొత్తక్రొత్త కార్యక్రమాలు మీవారు తెచ్చుకోకుండా ఉంటారా అని అడుగుతున్నాను. మీవారు ఈ కార్యక్రమాన్ని ఆపుతారా అని అడుగుతున్నాను. ఈ ఒక్క ఉదాహరణ మీకు చాలని మనవిచేస్తున్నాను. మీరు దీని మీద జవాబు చెప్పండి. ఇది వాస్తవం కాదని చెప్పండి. ఈవిధమైన కార్యక్రమాలకు ఎక్కడో ఒకచోట అడ్డుకట్ట వేయాలి. దానికి ఇక్కడనుండే మీరు శ్రీకారం చుట్టాలని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు చాలాకాలం క్రితం ఈ పథకంపైన ఒక బ్రహ్మాండమైన పిలుపు ఇచ్చారు. మేము సంతోషించాము. బ్రహ్మాండమైన కార్యక్రమాన్ని ఈ రాష్ట్రంలో ప్రారంభిస్తున్నామని, టి.డి.పి. కార్యకర్తలుగాని, టి.డి.పి. నాయకులుగాని ఈ పథకాన్ని జాగ్రత్తగా వినియోగించుకుని ప్రజల మధ్యకు వెళ్లాలని ఆనాడు చెప్పారు. ఆవిధంగా చెప్పినప్పుడు మేము ఒకటి అనుకున్నాము.

మ.12.30

శ్రీ టి.సీతారామ్ః అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్, ఫుడ్ పార్ వర్క్ నుంచి సబ్జెక్ట్ డీవియేట్ అవుతోంది. సభ్యులు జన్మ భూమి ప్రోగ్రామ్ గురించి మాట్లాడుతున్నారు. గతంలో హౌసింగ్ తదితరప్రోగ్రామ్స్ క్రింద 50 శాతం వర్క్స్‌ను శాసనసభా సభ్యునికి మిగతా వర్క్స్‌ను డి.డి.ఆర్.సి.ఛైర్మన్‌కు మంజూరు చేసే అధికారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో నే స్వర్గీయ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జి.ఓ.ఇచ్చారు. గౌరవ సభ్యులు ప్రసాద రావు గారు ఆ విషయాన్ని పరిగణలోకి తీసుకోవడం మరచిపోయారు. జన్మభూమి గురించి చర్చ జరిగినప్పుడు ఆ విషయాలు మాట్లాడవచ్చు కాని. ఇది ఫుడ్ ఫార్ వర్క్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన చర్చ అని గౌ.సభ్యులు గమనించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, ఈ ఫుడ్ ఫార్ వర్క్ ప్రోగ్రామ్‌కు కూడామ్యాచింగ్‌గా బియ్యంను పెట్టారు కదా. దీనిలో కూడా బియ్యాన్ని యాడ్ చెయ్యడం జరిగినందున మేము ఈ పథకంలో బియ్యం సరఫరా కార్యక్రమం లో జరుగుతున్న అక్రమాల గురించి ప్రస్తావించడం జరిగింది. దానిలో జరుగుతున్న అవకతవకల గురించి మేము చెప్పడం జరిగింది. ఈ పథకం క్రింద శాసనసభ్యులు ప్రతిపాదించిన పనులు చేపట్టాలని చెప్పినప్పటికి మా జిల్లాలో ఆవిధంగా అమలు జరగలేదని మా జిల్లా మంత్రి గారు జిల్లాలో పక్షపాతంతో పనులు శాంక్షన్ చేశారని తెలుపుతున్నాను. ముఖ్యమంత్రి గారు ఈ పథకం ప్రవేశపెట్టినప్పుడు ఒక సందేశమిచ్చారు. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఈ పథకం క్రింద పనులు చేపట్టడానికి అవసరమైన బియ్యాన్ని తెప్పించడం

జరుగుతుందని పార్టీలకతీతంగా శాసనసభ్యులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల్లోకి వెళ్లాలని, ఈ అవకాశాన్ని వినియోగించుకోడానికి శాసనసభ్యులకు ఇది ఒక గొప్ప అవకాశమని చెబితే మేమెంతో సంతోషించడం జరిగింది. కాంట్రాక్టర్లే లేరన్న వ్యవస్థలోకి కాంట్రాక్టర్లను తీసుకువచ్చి ఎప్పుడో చేసిన పనులకు రెండు మూడు నెలల తరువాత కూలీలకు బియ్యం సరఫరా చేసినట్లు చూపించడం జరిగింది. కూలీల బలహీనతలను ఆధారం చేసుకుని వాళ్ల బియ్యం తీసుకుపోలేని అవకాశాన్ని ఆసరాగా చేసుకొని వాళ్లకునామమాత్రంగా ఏదో కొద్దిపాటి బియ్యం మాత్రమే ఇచ్చి మిగతాదంతా కాంట్రాక్టర్లు తెలుగుదేశం కార్యకర్తలు మింగేసిన తరువాత తెలిసింది ఈ కార్యక్రమాన్ని అమలుచేయడంలో ముఖ్యమంత్రి గారి ఆంతర్యం. దానికి కేంద్రబిందువు హైదరాబాదులోనే వుందని. ఈ పథకం పూర్తిగా వైఫల్యం చెందిందని అందరూ ఎన్నో మీటింగుల్లో కూడా చెప్పారు. పత్రికలలో కూడా ఎన్నోసార్లు వచ్చింది. కొన్ని సందర్భాలలో తమ నోటిని ఆపుకోలేక బి.జె.పి. వాళ్లే చెప్పారు. కేంద్రమంత్రి శ్రీ దత్తాత్రేయ గారు కూడా కేంద్రప్రభుత్వం ఈ పథకం క్రింద మంజూరు చేసున్న బియ్యాన్ని తెలుగుదేశం కార్యకర్తలు మింగేశారని ఆరోపణ చేయడం జరిగింది. నిన్న కూడా మహబూబ్ నగర్‌లో ఈ పథకం లో జరుగుతున్న అవకతవకల గురించి ఆరోపణలు చేసి సలహా కూడా ఇచ్చారు. ఈ పథకం క్రింద కేంద్రప్రభుత్వం మంజూరు చేసున్న బియ్యాన్ని మింగేస్తున్నారని తెలిసినప్పటికీ కేంద్రం వూరుకోడానికి కారణం వారికిప్రభుత్వంలో సరియైన స్ట్రెంగ్త్ లేకపోవడమేనని తెలియజేస్తున్నాను. ఇవన్నీ చూస్తుంటే ఇక్కడఒక సామెత గుర్తు వస్తున్నది. అదేమంటే బి.జె.పి. వారికి కంటిచూపు తప్ప నోటి మాట లేకుండాపోయింది. కాబట్టి నేను వారిని కోరేది ఏమంటె ఈ కార్యక్రమం క్రింద జరుగుతున్న అక్రమాల గురించి అవకతవకల గురించి ఇప్పటికైనా నోరు విప్పమని కోరుతున్నాను. మా పార్టీ కూడా కేంద్ర బృందానికి ఈ పథకం క్రింద ఇంకా ఎక్కువ బియ్యాన్ని మంజూరు చెయ్యాలనే కోరింది. దానివల్ల కరువు వల్ల తీవ్రంగా బాధపడుతున్న ప్రజానీకానికి ముఖ్యంగా రోజూ పొట్టపోసుకుని బ్రతికే వ్యవసాయకూలీలకు నిరుపేదలకు ఉపాధి దొరుకుతుందన్న ఉద్దేశంతో ఆవిధంగా కోరడం జరిగింది. ఇటువంటి మంచి పనులు చేయడానికి కేంద్రం సహకరించాలని వారిని కోరడం జరిగింది. అయితే ఈ సంవత్సరం కూడా వాతావరణ శాఖ వారు రాష్ట్రంలో గాని దేశంలో కానిప్రస్తుతమున్న వాతావరణ ప్రతికూలత వల్ల కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్నాయని పేర్కొనడంతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెడుతూ ఒకప్రక్క వారి గుండెలు జారిపోతుంటే తెలుగుదేశం కార్యకర్తలకు మాత్రం ఆనందంగా వుంది. ఎందుకంటే ఈ కరువు వల్ల వాళ్ల కడుపులు నింపుకోవచ్చని బాగా సంపాదించుకోవచ్చని సంబరపడుతున్నారు. అ ధ్యక్షా, ఈమధ్య నేనొక పెళ్లికి వెళ్లాను. ఆయన ప్రస్తుతం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సర్పంచ్‌గా వున్నప్పటికీ నాకు సన్నిహితుడు. వాళ్ల కూతురు పెళ్లికి వెళితే ఆయనఏమి చెప్పారంటే గత సంవత్సరం ఏర్పడిన కరువు పరిస్థితుల వల్ల ఈ ఫుడ్ ఫార్ వర్క్ క్రింద వచ్చిన బియ్యం కారణంగా మొదటి కూతురు పెళ్లి చెయ్యగలిగాను. ఈ సంవత్సరం రాష్ట్రంలోనే కాదు మొత్తం దేశమంతటా మళ్లీ కరువు పరిస్థితులు ఏర్పడనున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. కాబట్టి ఈ సంవత్సరం కూడా కరువు ఏర్పడితే నా రెండవ కూతురు పెళ్లి కూడా చెయ్యాలన్నది నా కోరిక అన్నాడు.

(అధికార పక్షం వైపు నుండి తీవ్రమైన అభ్యంతరాలు)

అధ్యక్షా మన రాష్ట్రంలోని రెండు కోట్ల మంది పేద ప్రజానీకానికి కనీసం ఒక పూటైనా తిండి పెట్టడం కోసం కేంద్రం ఇచ్చినమూడు వేల కోట్ల రూపాయల విలువైన బియ్యాన్ని కేవలం పది మాసాల్లోనే మింగేసిన ఘనత ఈ దేశంలో ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి, వాళ్ల కార్యకర్తలకు మాత్రమే దక్కింది. ఇంతటి ఘోరమైన పథకాన్ని రాష్ట్రంలో అన్యాయానికి గురి చేసి పైగా దబాయించడానికి ప్రయత్నం చేస్తారా?

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా,.......

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, ఈ గౌ. స్పీకర్ గారు ఏమన్నారంటే ఈ అంశానికి సంబంధించి మొదటి స్పీకర్ మాట్లాడిన తరువాత మినిస్టర్ గారి రిప్లై వుంటుంది. రిప్లై తరువాత మిగతా ఫ్లోర్ లీడర్స్ కాని ప్రతి పార్టీ నుండి ఒకరొకరికి చొప్పున మాట్లాడడానికి అవకాశం ఇస్తామని చెప్పడం జరిగింది. తమరే మో....?

ఛైర్మన్‌: ఇంతకుముందు మాట్లాడిన సభ్యులు సెంట్రల్ మినిస్టర్ గారి పేరు ప్రస్తావించడం జరిగినందున దాని గురించి వివరణ ఇవ్వడానికి వారు (శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి గారు)అవకాశం ఇవ్వవలసిందిగా అడుగుతున్నారేమోనని.....?

ఇంద్రసేనా రెడ్డి గారూ మీరు రెవిన్యూ మినిస్టర్ గారి రిప్లై అయిన తరువాత ఆ విషయం మాట్లాడండి.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మా పార్టీ తర పునరామకృష్ణా రెడ్డి గారుఈ అంశం పై మాట్లాడడానికి అవకాశమివ్వాలని ఈ సందర్భంగా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. అధ్యక్షా, ఇంతకుముందు మాట్లాడిన గౌ.సభ్యులు శ్రీ ప్రసాద రావు గారు ఘోరమైన పథకం అనే పదం వాడారు. అంటే వారికి అంతే అర్థమైందనుకుంటాను. దానికి నేనేమీ చేయలేను. అయితే ఈ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమమని జరుగుతున్న కార్యక్రమాలను సక్రమంగా అమలు జరుపవలసిన అవసరముందని అన్ని పార్టీల వారు చెప్పారు. ఆవిధంగా చెప్పినటువంటి వారు ఫలానా చోట పథకాన్ని అమలు చేయడంలో తప్పుడు పద్ధతులను అవలంబించారని, డైవర్ట్ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ఉదాహరణకు నల్గొండ జిల్లా చలకుర్తిలో 237 పనులు చేయకుండానే చేసినట్లు చూపించారని, ఎమ్.పి.టీ.సీ.లు, జడ్.పి.టీసీ.లే ఎత్తుకెళ్లారని ఎమ్.పి. శ్రీ సుఖేందర్ రెడ్డి గారు చెప్పడం జరిగింది.అంటే వాళ్లు దానిని వ్యతిరేకించినట్లా?

మ 12.40

దాని అర్థం వాళ్లు స్కీమును వ్యతిరేకించినట్లా? ఎవరైతే ఇండివిడ్యువల్స్ వున్నారో ఆ ఇష్యూల గురించి చెప్పిన విషయం వాస్తవం . చాలా మంది చెప్పారు. అక్కడ జరుగుతున్న అవకతవకల గురించి మాట్లాడదాం . రెవెన్యూ మినిస్టర్ గారి దగ్గర ఆల్ పార్టీ మీటింగ్స్ అయ్యాయి. ఇవన్నీ అక్కడ రెయిజ్ చేసి వుండవచ్చు కదా. చాలా సందర్భాలు మీరు(కాంగ్రెస్) ఆబ్సెంట్ అయ్యారు, ఎందుకని? పబ్లిక్‌గా అబద్ధాలు చెప్పాలనే ఉద్దేశ్యం తప్ప స్కీము సక్రమంగా అమలు కావడానికి మీరు చేసే ప్రయత్నం ఏమీ లేదా? కమిటీ వేయాలని ఇంతకుముందు జరిగిన శాసనసభలో మనమే అడిగాము. రెగ్యులర్‌గా ఆల్ పార్టీ మీటింగులు పెట్టమని మనమే అడిగాము. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మీటింగులకు ఆబ్సెంట్ అవుతూ వచ్చింది, కాని ఇప్పుడు ఇక్కడకు వచ్చి మొత్తుకుంటోంది. ఇంతకుముందు ధర్మాన ప్రసాదరావు గారు ఈ పథకం గురించి మాట్లాడుతూ, ఘోరమైన పథకమని అన్నారు, ఘోరమైన పథకమని వారు ఏవిధంగా అంటారు? అనవసరంగా బిజెపి అనీ, దత్తాత్రేయగారి పేరును తీసుకుని విషయాన్ని డైవర్ట్ చేయడమన్నది సరైనది కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, పథకం అమలు ఘోరంగా వుందని నేను అన్నాను.

ఛైర్మన్‌: ప్రసాదరావుగారూ, మీ స్పీచ్ అయిపోయింది. ఎప్పటివరకు పూర్తి చేస్తారు? రేపా, ఎల్లుండా? ఎంతసేపు మాట్లాడదలుచుకున్నారు, అదే విషయాన్ని మీరు రిపీట్ చేస్తున్నారు. ఒక ఐదు నిముషాలు టైము ఇస్తున్నాను, పూర్తి చేయండి. లేకపోతే మైకు కట్ చేయవలసి వుంటుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ, ఆల్ పార్టీ మీటింగులో రెవెన్యూ మినిస్టర్ దృష్టికి ఎందుకు తీసుకరాలేదన్నారు. ఇక్కడ శాసన సభ జరుగుతోంది. శనివారం నాడు ఖమ్మం జిల్లా, కల్లూరు మండలంలో ఎ.పి.16యు 6168 నంబర్ గల లారీ ఒకటి, ఒకటిన్నర గంటల ప్రాంతంలో 11 టన్నుల బియ్యంతో తూర్పు గోదావరి జిల్లాలోకి వెళుతోంది. రెండవ లారీ కూడా తూర్పు గోదావరి జిల్లాలోకి బయలుదేరుతున్న సందర్భంలో అక్కడి కాంగ్రెస్ కార్యకర్తలు దాన్ని ఆపి రెవెన్యూ యంత్రాంగాన్ని చెబితే వాళ్లు నిలువరించడం జరిగింది. ఆ జిల్లాకు చెందిన పెద్దలు ఇక్కడి నుంచి ఏమని చెప్పారో తెలియదు కాని, ప్రజలందరూ చూస్తుండగానే బియ్యంతో తరలిపోతున్న లారీని పట్టుకోవడం జరిగింది. ఇక ఏమి చెప్పమంటారో చెప్పండి. అందుకని ప్రతి ఒక్క ఇన్సిడెంట్‌ను చెప్పి, దాని మీద చర్యలు తీసుకోమని చెప్పి మిమ్ములను ఒప్పించడం

నాకు సాధ్యం కాదు. మీ పద్ధతులు, ఆలోచన తీరు మార్చుకోకుంటే ఈ పథకమే కాదు, ఏ పథకమైనా విఫలమవుతుందని నేను ఈ సందర్భంగా చెప్పదలుచుకున్నాను. వాస్తవంగా ఈనాడు ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనలు ఇలా వుంటున్నాయి. ఈనాడున్న ప్రభుత్వ పద్ధతి తన కార్యకర్తలకు తినిపించే విధంగా వుంది. ఎంపిలాడ్స్‌ను కూడా దీంతో మ్యాచ్ చేశారు. రకరకాల గ్రూపులను గ్రామాలలో ఏర్పాటు చేసి, వాటిని మీ కార్యకర్తలతో నింపుకునే ఏర్పాటు చేశారు. మీకు సంబంధించిన వాళ్లతో రైతు క్లబ్బులను, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వాళ్లకు మాత్రమే పనులు ఇచ్చి, ప్రజలందరికీ ఇస్తున్నామని చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. నేను చెప్పేదేమంటే, పనులు గాని ప్రయోజనాలుగాని ఒక వర్గం వారికే వెళుతున్నాయి. గ్రామాలలో వుండే మీ పార్టీకి చెందిన నలుగురైదుగురికే ఇవన్నీ పోతున్నాయి. ఒక విష వలయంలో ముఖ్యమంత్రిగారు చిక్కుకున్నారని నా అభిప్రాయం . 1995 లో ఎప్పుడైతే వీరు ముఖ్యమంత్రిగా అయ్యారో అప్పటి నుంచే ప్రభుత్వం ఒక పద్ధతి అలవరుచుకున్నది. గ్రామాలలో ఇద్దరు, ముగ్గురు బలమైన తెలుగుదేశం కార్యకర్తలను ఐడెంటిఫై చేసి వారికి ఆర్థిక పరిపుష్టి కల్పించాలనుకున్నారు, కల్పించారు. వాళ్లు ఆర్థికంగా బలపడ్డారు. వాళ్లు ఆర్థికంగా అభివృద్ధి చెందారు. కాని ప్రజలు మాత్రం ఈ పద్ధతిని వ్యతిరేకిస్తున్నారని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. 95శాతం ప్రజలు ఈ పద్ధతిని వ్యతిరేకిస్తున్నారు. దీని వల్ల ముఖ్యమంత్రిగారికి నష్టం, ప్రమాదం కలుగుతుందని చెప్పదలుచుకున్నాను. కేవలం ముగ్గురు, నలుగురు నాయకులు డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలందరి ఓట్లు వేయిస్తారని, తమను అధికారంలోకి తీసుకొస్తారని ముఖ్యమంత్రి గారు అనుకుంటున్నట్లుంది, ఇది తప్పని నేను మనవి చేస్తున్నాను. ఇది మీకు చెడును కొనితెస్తుంది. ఏ ఆంతర్యంతో ఈ పథకాలను చేస్తున్నారో ఆ ఆంతర్యం నెరవేరదు. ప్రజలు తిరుగుబాటు చేస్తారు . నిస్సహాయులుగా వున్న ప్రజలు సందర్భం వచ్చినపుడు, ఒక్కరొక్కరు ఒక వీరుడిగా మారి ఈ ప్రభుత్వం మీద పోరాటం చేయక తప్పదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఫైనల్‌గా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే కోరుతోంది. 31.50 లక్షల టన్నుల గింజలు కేంద్ర ప్రభుత్వం వారు ప్రొక్యూర్ చేసిన రేటు కిలోకు రూ. 9.45 పైస ల లెక్కన రూ. 3001కోటి ఖరీదు చేస్తాయి. ఇంత పెద్ద పథకాన్ని కేవలం పది మాసాల్లోనే అమలు చేశామని ప్రభుత్వం చెబుతోంది. అమలు చేశారని మేము చెబుతూనే, ఆ అమలులో లోపాలు తీవ్ర స్థాయిలో చోటుచేసుకున్నాయని అంటున్నాం . మాతోబాటు ఇతర ప్రతిపక్షాలు ఇదే విషయాన్ని పత్రికలలో ప్రస్తావించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా మేజర్ ఇర్రెగ్యులారిటీస్ ఒక మూడు వేలు జరిగాయని మంత్రిగారు ఇచ్చిన స్టేటుమెంటులోనే అంగీకరించారు. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని మేము ఒకే ఒక విషయం అడుగుతున్నాం . కేంద్రం ఇచ్చిన ఈ పథకం అమలుకు సంబంధించి జరుగుతున్న అవకతవకలపై మా వాదనలు, మీ వాదనలలో నిజం ఏమిటో ప్రజలకు తెలియాలంటే , వాస్తవాలేమిటో నిగ్గు తేలాలంటే, దీనిపై ఈ శాసనసభ ఏకగ్రీవంగా అంగీకరించి సిబిఐ ప్రోబ్‌ను ఆర్డర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం . దీనిపై సిబిఐ ప్రోబ్‌ను ఆర్డర్ చేస్తే ప్రజలు మీ ధైర్యాన్ని, మీ చిత్తశుద్ధిని మెచ్చుకుంటారు. ముఖ్యమంత్రిగారు దీనికి అంగీకరించినట్లయితే వారికి మంచి పేరు వస్తుంది. వారు ఎంతో ఆవేశంగా ఎన్నో వాదనలు చేశారు ఈ హౌస్‌లో . అంతే ఆవేశంతో సిబిఐ ప్రోబ్‌కు అంగీకరిస్తే వాస్తవాలు వెల్లడి అవుతాయి, ప్రజలు మిమ్ములను మెచ్చుకుంటారు కాబట్టి ప్రభుత్వం నిర్భయంగా ముందుకు రావాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, చాలా బాధాకరమైన డిబేట్. ఇంతవరకు...............

CHAIRMAN: After the Minister is give reply the rest will be given clarifications. One from each party will be given clarification. Today, a lot of time is taken. Let us not deviate.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఇంతకుముందు 304లో అన్ని పార్టీల వారిని మాట్లాడించే వారు. ఇప్పుడేమో ఒక్కరే మాట్లాడాలని అంటున్నారు.

CHAIRMAN: We stick to this rule.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మేము డీవియేట్ చేయడం లేదు. 304లో మూడు, నాలుగు రోజుల నుంచి అన్ని పార్టీల వారు మాట్లాడిన తర్వాత మినిష్టర్‌గారు సమాధానం చెప్పేవారు. కాని ఈరోజు ముందు కాంగ్రెస్ పార్టీ వాళ్లు మాట్లాడిన తర్వాత, మినిష్టర్‌గారు సమాధానం చెప్పిన తర్వాత, మమ్ములను క్లారిఫికేషన్స్ అడగమని అంటున్నారు. మిగతా విషయాలలో కూడా ఇదే రూల్ అప్లై చేస్తారా? లేకపోతే ఏరోజుకు ఆరోజు రూల్స్ మార్చేసి, మమ్ములను మాత్రమే ఈవిధంగా చేస్తారా?

ఛైర్మన్ః ఇప్పటి నుంచి ఇదే రూల్. ..... వుయ్ విల్ స్టిక్ టు దిస్ రూల్.

శ్రీ కె. హరిబాబు(విశాఖపట్నం)ః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. 304 మీద ప్రధాన పార్టీ ఎవరైతే నోటీసు ఇస్తారో వాళ్లు మాట్లాడిన తర్వాత, మంత్రిగారు సమాధానం చెప్పిన తర్వాత , మిగతా పార్టీ వాళ్లకు క్లారిఫికేషన్స్ అడగాలని అంటే, ఈ 304 నోటీసు మీద మేము సిగ్నేచర్ చేసి, ఈ విషయాన్ని మేము కూడా ప్రస్తావిస్తామని చెప్పినపుడు మాట్లాడడానికి వీలు లేకుంటే ఎలా? సభ్యుడి హక్కు ఏమవుతుంది?

CHAIRMAN: That is what has been agreed upon by the Floor Leaders in the presence of the Hon'ble Speaker.

శ్రీ కె. హరిబాబుః నోటీసు ఇచ్చి సమస్యను సభా దృష్టికి తీసుకువచ్చే హక్కును సభ్యునికి మీరు కల్పించకపోతే ఎలా అధ్యక్షా?

CHAIRMAN: It is not possible.

SRI ASADUDDIN OWAISI: Sir, my Point of Order is that it is a known parliamentary practice and accepted principle that in respect of a person who is not here to defend himself against any allegation that has been made his name should not be mentioned. Throughout this debate of 304 the Hon'ble Chief Minister and the Hon'ble Members from the Treasury Benches have used the name of the Congress Spokesman. My request is that the Congress Spokesman is not here to defend himself. This is not an act of bravery but an act of cowardice. I request you to expunge the name of the Congress Spokesman in the light of good parliamentary practice.

(Interruptions)

CHAIRMAN: Point of Order against Point of Order. Why are you so angry?

మ. 12.50

ASADUDDIN OWAISI : Let me complete. I know your excitement. You are getting excited.

SRI K.VIDYADHARA RAO: You are misleading the House.

SRI ASADUDDIN OWAISI: My request to the Chair and the Hon'ble Chief Minister is that the Chief Minister should be brave. The person is not here to defend himself. If that is the case, let us arrange a debate. No problem. We can call the Congress spokesperson.

CHAIRMAN: You have made out your point of order.

SRI ASADUDDIN OWAISI: Sir, my request is that you please expunge the name. He is not here to defend himself. It is unparliamentary and it is uncalled for. Sir, I would like to know what is the view of the Hon'ble Minister for Revenue. He is a living example of Kaul and Shakdher. I request you to expunge the name of the person because he is not here to defend himself.

CHAIRMAN: His name need not be expunged because it is on record. I can only ask all those statements to be placed on the Table of the House.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, ఇవాళ. . . .

SRI ASADUDDIN OWAISI: English please..

SRI P. ASHOK GAJAPATHI RAJU: I use both the languages because I know both of them. ప్రసాదరావుగారు కొన్ని విషయాలు సభ దృష్టికి తెచ్చేటప్పుడు చాలా బాధాకరమైన విషయం చెప్పారు. తరువాత.....

CHAIRMAN: Where is Mr. Prasada Rao? He is not here. That is very bad.

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, there is something called Parliamentary courtesy..

CHAIRMAN: He has gone away.

_డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి: ఆయన ఇంటికి వెళ్లడు. విషయం తెలుసుకోకుండా స్వీపింగ్ రిమార్క్స్ పాస్ చేయడం మంచిది కాదు.

CHAIRMAN: That is a bad practice. The person who spoke must be here.

DR. Y.S.RAJASEKHARA REDDY: He is here. He will be here.

CHAIRMAN: He is not here. That is what I said. He is coming back. It is all right. Please take your seat. Anyway, I am sorry.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి: హి ఈజ్ కమింగ్ బాక్. ఇంకా కనపడలేదా? స్వీపింగ్ రిమార్క్స్ చేయడం మంచిది కాదు. గడచిన రెండున్నర గంటలుగా ఆయన హౌస్‌లోనే ఉన్నాడు. ఆయన రెండు గంటలు మాట్లాడారు. నోట్సు చెక్ చేసుకోవడానికి లాబీలోకి వెళ్లాడు. క్లారిఫికేషన్సు కొరకు ఐదు నిమిషాలు బయటకు వెళ్లాడు. మరల వచ్చాడు. అప్పుడే ఆయన వెళ్లిపోయినట్లుగా మాట్లాడడం టూ బాడ్. ఆ విధంగా స్వీపింగ్ రిమార్క్స్ పాస్ చేశారు. ఇటీజ్ టూ బాడ్. వెనుకకు తీసుకోండి. Please take it back.

CHAIRMAN: It is all right.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, శాసనసభలోనే ప్రభుత్వానికి అవసరమైన ఇన్ఫర్మేషన్ ఇచ్చే అవకాశం ఉంది. మాకు పార్టీ ఆఫీసు ఉంది. క్లారిఫికేషన్ గురించి ఇన్ఫర్మేషన్ తెచ్చుకోవలసిన అవసరం ఉంది. ఇదేమైనా కొత్త విషయమా? దీనికి అవమానం చేయడం బాగలేదు.ఈ విషయం మీద సాయంత్రం వరకు మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నాము. ........

(అంతరాయం)

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: అధ్యక్షా, ఈనాడు మన రాష్ట్రంలో 999 మండలాలు తీవ్ర కరువుకు గురి అయ్యాయి. కేంద్ర ప్రభుత్వం పెట్టిన పనికి ఆహార పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అడిగిన విధంగానే 31.50 మెట్రిక్ టన్నులు .......

(అంతరాయం)

కొందరు తెలుగు అంటారు, కొందరు ఇంగ్లీషు అంటారు.

CHAIRMAN: You are better understood in English.

శ్రీ పి.అశోక్ గజపతి రాజు: కొందరు వాడిన భాష వింటూ ఉంటే, rules also allow a member to talk in whichever language he feels comfortable.

CHAIRMAN: But you are feeling comfortable in Telugu.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Please allow me to speak in the language which I know. If I feel comfortable with Telugu, I will speak in Telugu. If I feel comfortable with English I will speak in English. ఈ సభలో జరగవలసిన సీరియస్‌నెస్ మనకందరకు కనిపిస్తుంది. ప్రసాదరావుగారు ఒక పెద్ద అభాండం వేశారు. ఆరోపణ చేశారు. అంటే నాకు అర్థమైనంత వరకు there are certain sections of human beings who are inviting drought అని అర్థం వచ్చే విధంగా ఆయన చెప్పడం చాలా భాధాకరమైన విషయం . మానవ జాతికి చెందిన ప్రతి ఒక్కరూ కరవు కాలం గురించి బాధ పడాలి. కాని అంతటి రాక్షసత్వం ఉన్న వ్యక్తిని నేను అయితే నా జీవితంలో చూడలేదు. కాని అలాంటి దుర్మార్గులు ఆయనకు తరచుగా కలుసుకొని మాట్లాడుతూ ఉంటే what type of company the Hon'ble member keeps అని కొన్ని విషయాలు ఆయన లేవనెత్తారు. స్టాటిస్టిక్స్ చూస్తే చాలా ఇంప్రెసివ్ రికార్డ్. ఆయన మనకు ఇచ్చే నోట్‌కు ఎన్ని యుటిలైజ్డ్, ఎన్ని బియ్యం పెరిగాయో లక్షలాది టన్నుల బియ్యం గురించి మాట్లాడుతుంటే నేను ఆశ్చర్యపోయాను. In the note we have clearly mentioned about 23.80 lakh mt of rice. The latest position is 23.92 lakh mt. లక్షలాది టన్నులు మాయం అయిపోతున్నట్లు ఇంప్రెషన్ ఇవ్వడానికి గౌరవసభ్యులు ప్రయత్నించారు. అంటే మా జిల్లాలో ఏదో దుర్మార్గులను నేను ప్రోత్సహిస్తున్నట్లు Those cases and the action taken details are given in today's paper, Sir. It is not as if the Hon'ble member does not know. తెలిసి ఉండి మిస్‌లీడ్ చేసేటప్పుడు ఇలాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. The guidelines for food for work were given to the august House. On 27.10.2002 they were issued. Guideline Nos. .9 and .10 talk about sanction of work and sanction of rice. కావాలంటే చదివి వినిపించుతాను. ఈ ఇన్‌స్ట్రక్షన్ కాపీస్ గౌరవ సభ్యుల అందరికీ ఇచ్చాము. ఇన్ని పొలిటికల్ పార్టీస్ జిల్లా లెవెల్‌లో, రాష్ట్ర లెవెల్‌లో అయిన తరువాత ఇక్కడ శాంక్షనింగ్ అథారిటీ గురించి మాట్లాడితే ఏమి చెప్పాలి? You have not taken interest in this programme.
మ. 1.00

మీరు ఇంట్రెస్ట్ తీసుకొనివుంటే బహుషా ఈ ప్రశ్నలు వచ్చేవికావని నా నమ్మకం . ఇంకా కొందరు పార్లమెంటరీ ప్రాక్టీసెస్ గురించి మాట్లాడారు. ఏమనాలి? రన్నింగ్ కామెంటరీ చేయకూడదని రూల్స్‌లో ఉంది. Don't leave the House immediately after making a speech అనేది కూడా రూల్స్‌లో ఉంది ......

శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి (మునుగోడు): ఎవరైనా మాట్లాడితే అడ్డుకోకూడదని కూడా రూల్స్‌లో ఉంది.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : తెలియకుండా తప్పు చేసేవాడికి చెప్పడం చాలా ఈజీ, కాని తెలిసీ తప్పు చేసే వాడిని ఏమంటాం అధ్యక్షా? ఇంకో పెద్దమనిషి నాకు చెపుతారు, మేమేదో వారిపైన ఆరోపణ చేసినట్టు, ఆయన పేరు మేమేదో సభలో -- In a derogatory way we are trying to put his name in this august House – ఆ రకంగా మాకు అర్థమయ్యేట్టుగా ప్రవరిస్తుంటే – What is that we can say? We have not castigated Mr. Rosaiah at all. We have not said that Rosaiah Garu is incapable of writing a letter. అది చెప్పివుంటే తప్పు. ఆయన వ్రాసింది ... To the best of his knowledge and belief and to the best of his own policy or his party's policies, he has written a letter. ఆ లెటర్‌వల్ల ఏమి అర్థమౌతుంది అధ్యక్షా? If you take the letter as a positive thing that Andhra Pradesh has got rice other Chief Ministers, please emulate the example of A.P. నెగెటివ్‌గా చూస్తే ఏమి అర్థం అవుతుందంటే కాంగ్రెస్‌వారు అభాండాలు వేసారు, మా అలవాటు తినివేయడం గనుక తెలుగుదేశం వారు తినివుంటారు కనుక, మీరు కూడా భారీ ఎత్తున తినండి అని – ఏమి అర్థం చేసుకొంటారు? I am thankful to the local bodies, I am thankful to the self-help groups, I am thankful to the marketing committees and I am thankful to all the Government Departments and various agencies who have come forward and implemented the scheme in right earnest. దేశానికి ఒక మార్గం చూపించారు అన్నారు. ఈ సైడ్ కామెంటరీ ఏమిటి? ఇది పార్లమెంటరీ ప్రాక్టీసా? అక్కడినుంచి, ఇక్కడినుంచి అన్ని చోట్లనుంచి ....మీపై మేము అభాండం మోపవలసిన అవసరం లేదు, మీకు మీరే మీపైన అభాండం వేసుకొంటున్నారు, గమ్మత్తుగా వుంది నాకు. అధ్యక్షా, Our observation has been extremely good. The Chief Minister has already mentioned the rice released, the rice lifted, the rice utilized and works sanctioned, works grounded and works completed and the man-days generated. I am happy to report to this House through you Sir that migration in the traditional migration areas came down very drastically and it is almost nil. That itself speaks volumes. In every session we have seen. Just now we have seen Sri Dharmana Prasada Rao speaking. He never talked about migration ecause there is no migration of labour. That is one achievement in this programme. His silence itself speaks volumes on that, Sir. It is not as if anybody is encouraging dishonesty. The latest figures are very very clear. 205 Government employees are involved in this and 93 were suspended.

(Interruptions)

CHAIRMAN: Please let him complete.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The enquiries referred to the Commission of Enquiries-103. 227 fair-price shop dealers were involved and 226 were suspended. 197 licenses were cancelled. 83 rice millers are involved. It is not as if there are no cases. Foodgrain licenses cancelled-47. Rice mills were also blacklisted. ఇంతకుముందు ఎన్నో ప్రభుత్వాల క్రింద చాలా అవకతవకలు జరిగాయి, కుంభకోణాల గురించి కూడా విన్నాం, కాని బ్లాక్ లిస్టింగ్ గురించి మాత్రం వినలేదు అధ్యక్షా . ఇంతకు ముందర వినలేదు. Confiscation orders passed-48 and criminal action initiated-55. It is not only confined to officials. మన దేశంలో ఆనెస్టీ ఉంది, దురదృష్టవశాత్తూ డిజానెస్టీ కూడా ఉంది. ప్రజా ప్రతినిధులలో కూడా ఆనెస్టీ ఉంది, డిజానెస్టీ ఉంది. కొందరు డిజానెస్ట్ మనుషులు వున్నారు, వారిపై చర్య తీసుకొంటున్నారు. 33 మంది సర్పంచులపై యాక్షన్ తీసుకొంటున్నారు. ఇద్దరిని రిమువ్ చేయడం కూడా జరిగింది. ఇలాంటి యాక్షన్ గతంలో ఎప్పుడైనా జరిగిందా? ఎన్నో కుంభకోణాలగురించి ఈ హౌజ్‌లో విన్నాం, కాని యాక్షన్ గురించి వినడం అంటే ఈ ప్రభుత్వంలోనే కొంత యాక్షన్ వినిపిస్తున్నది, ఇంతకు ముందు ఎప్పుడైనా వినిపించిందా అని గౌరవ సభను అడుగుతున్నాను. అభూత కల్పనలు విన్నాం, ఈరోజు రాజశేఖర్‌రెడ్డిగారు – He talks of pump sets by

some Japanese firms. ఈ సభ అంతా మారుమ్రోగిపోయింది, తీరా చూస్తే కొన్నది లేదు, ఏదీ లేదు, అంతా శూన్యం . He talked about it. There was judicial enquiry ordered also. He did not find time to go to judicial commission and testify there. ఇలాంటి ఇమాజినరీ విషయం కూడా చాలా మటుకు చూసాం ఈ ఒసభలో. కాని I want to assure the members through you Sir that action will be taken in every case that comes to our notice. గతంలో ఎప్పుడైనా ఇండిపెండెంట్ అథారిటీ చేత సాంప్లింగ్ చేయించారా? Engineering Staff College has been asked to sample 10% of works at random in all categories and in all districts. Their reports have come. Based on the information, Vigilance Department has also done its enquiry.

**మ.1.10**

Their reports have come. Sir, based on such information, Vigilance Department had also conducted some inquiries. A number of cases have also brought to the notice of this House. We are not hiding any thing from this House. In fact, we want to be very very transparent. The whole thing is on the internet. The Website is HTTP.WWW.AP.GOV.IN.FFW. That is the address. We want that people should know all these things. The aim is that not a single rupee of the public money should be wasted.

SRI P. GOVARDHAN REDDY : Sir, but the people living in villages are not having computers with them to check these things.

SRI P. ASHOKA GAJAPATHI RAJU : Sir, it might be a fact that all people living in villages do not know about computers. But there are a sizable number of people who can operate computers throughout the State. It is wrong to insult a villager just because he does not know about the computers.

Sir, the thing is to develop a system which does not lend itself to dishonesty. It is in that direction that we are coming forward with new ideas. I am sure that this Government would work the whole thing in that direction. Sir, we will not encourage dishonesty anywhere. We will provide gainful employment in all rural areas at a time when employment was most required. Sir, I am sure that this House does not want politics, a word which understood to be brought into this programme.

Sir, good work done by the Government obviously gets a good name to the Government. Sir Prasada Rao Garu asked as to who evolved this programme. I am to inform that this programme was designed by the Government of India and implemented by the concerned State Governments. It is also a fact that the Supreme Court of India had also took note that a large number of foodgrains are lying in the godowns of this country and they need to be disposed.

Sir, the Member turned down the scheme as a total failure. All I can say is that he is wrong in his comments. Sir, I had just made a mention with regard to sanction of rice and I would like to again read out the same for his benefit.

Sanctioned Works : " The administrative sanction for the works shall be given by the competent authority under respective programmes, depending on the sanction of funds for various schemes. While sanctioning works, the competent authority shall inform the workers about the options available and the manner in which payments will be made as submitted in Para No.13 of guidelines. The Sarpanch of Gram Panchayat, in addition to the sanctioning powers vested with him by the Panchayat Act sanction works to be taken up under the Food for Work Programme. Where there is no cash contribution, the Sarpanch shall submit an indent to the Collector, through the MPDO/BPO for the allocation of rice. The local Minister of the District shall also be competent to sanction works proposed to be taken up under the Food for Work Programme. "

Sir, Ministers are also responsible representatives and they have a responsibility in their own district. Through you, I am pointing out to this House. Sir, District Collectors will scrutinize and make available rice for all the programes on the basis of indents raised from various departments, agencies and local bodies. Preference shall be given for sanctioned works where the local bodies are coming forward for utilising rice along with cash mobilisation to provide immediate relief as per the felt needs of the local people. The highest priority should be given with regard to works being taken up in dark, grey and over stressed areas and in areas where adverse seasonal conditions are most acute. The works should be ordered on priority basis, with reference Neeru-Meeru type of works, constructions of small link roads, farm ponds in private lands etc. ప్రయారిటైజేషన్ ఎలా ఇవ్వాలో కూడా చెప్పడం జరిగింది . We have involved everybody. Wherever funds from Government of India, State Government and Local Bodies were available, we have dumped in all such funds, and works were being done. ఇంత భారీ ఎత్తున వర్క్స్ చేయగలిగామని ఒక సంతృప్తి అయితే వుందని తమద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . స్పెసిఫిక్‌గా చెప్పండి? అందరూ నీతి నిజాయితీ పాటిస్తున్నారా అంటె, 100 పర్సెంటు పాటిస్తున్నారని నేను అనుకోను . అందుకోసం, స్పెసిఫిక్‌గా ఏదైనా వుంటె, మా దృష్టికి తేవచ్చు . డెఫినైట్‌లీ విలిల్ టేక్ ఏక్షన్ యాజ్ పర్ లా . ఎవరు దుర్మార్గానికి పాల్పడినా ఆయనను క్షమించేది లేదని తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను .

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి – చిన్న క్లారిఫికేషన్ – నూటికి 10 శాతం పనులను ఇంజనీరింగు స్టాఫ్ కాలెజి ద్వారా విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు ద్వారా చెక్ చేయించాము . 2,393 పనులలో ఇర్రెగ్యులారిటిస్ కనిపించాయి అన్నారు . 10 పర్సెంటు తోనే 2392 కనపడితే 100 శాతంలో 23930 కనపడతాయి అని అనుకోవడంలో తప్పులేదు కదా? ఒకవేళ 23900 కనపడవచ్చు లేదా 21 వేలు కనిపించవచ్చు . 3 లక్షల పనులలో దాదాపు 25 వేలు పనులలో ఇర్రెగ్యులారిటిస్ ఉన్నాయని ప్రభుత్వమే ఒప్పుకుంటుంటె, 10 శాత ం కాకుండా, మిగిలిన 100 శాతాన్ని ఎంక్వయిరి చేయించడంలో మీకు ఏమైనా అభ్యంతరం వుండకూడదు కదా. ఆ విషయంలో 100 పర్సెంటు పనులు ఎంక్వయిరి చేయడానికి ప్రత్యేకంగా సిబిఐ తో ఎంక్వయిరి మెషినరి వేయడానికి మీకు ఎందుకు అభ్యంతరం వుండాలి? ఇది మూడు వేల కోట్లకు సంబంధించిన ది . సిబిఐతో ఎంక్వయిరితో ఒక ప్రత్యేకమైన ఇన్‌వెస్టిగేషన్ మెషినరిని ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను . కాంగ్రెస్ పార్టీకి సంబంధించి నేను ఇంతకు ముందు పోయిన సంవత్సరం 10వ నెలలో మాట్లాడాను . ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో మళ్లీ ఒకసారి మాట్లాడాను . ఈ గైడ్‌లైన్సు ఫిబ్రవరిలో ఇచ్చిన ప్రకారం జిల్లా కలక్టర్లు 50 శాతం, జిల్లాపరిషత్తులు 25 శాతం, పంచాయతి సర్పంచులు 25 శాతం పనులు శాంక్షన్ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు . నేను అడుగుతున్నాను . పనికి ఆహారం పథకం పనులకు జిల్లా మంత్రి అనుమతి ఇవ్వాలని కడియం శ్రీహరిగారిపై కోడెల శివప్రసాదుగారు వ్యాఖ్య చేశారు . జిల్లాలో తనకు అనుమతి ఇవ్వలేదని, పైగా తాను సూచించిన అనేక పనులన్ని గ్రావెల్ పనులు అంటె కలక్టరుగారు తిరస్కరించారని చెప్పారు . కలక్టరు వ్యాఖ్యలతో కోడెల ఆగ్రహం – కోడెల మండిపాటు – కలక్టరు రుసరుసలు అని పేపర్లో చాలా ప్రముఖంగా వచ్చాయి . ఇవి ఏమిటంటె, వీటన్నిటికి సంబంధించిన గైడ్‌లైన్సు చేసే విషయంలో వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరించారు . I stand by my word which I said earlier also.

మ.1.20

మీరు నవంబరు నెలలో సెంట్రల్ గవర్నమెంట్ నుంచి వచ్చిన గైడ్‌లైన్స్‌ను ఏ కొంచెం కూడా ఇంప్లిమెంట్ చెయ్యని విధంగా, జిల్లాలలో కొందరు మీ మాటలు వినే కలెక్టర్స్ మీద హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా మాట్లాడి, ఇన్‌ఫ్లుయెన్స్ చేయించిన విషయం నేనయితే రుజువు చెయ్యగలను. మీరు దాని మీద ఎంక్వయిరీకి సిద్ధంగా ఉన్నారా? గుంటూరు జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా

డి.డి.ఆర్.సి మీటింగ్‌లో మంత్రితో స్వయంగా '' మీరు కరప్ట్ ఆఫీసర్స్‌ను సపోర్ట్ చేసే కార్యక్రమాలు చేస్తున్నారు, ఇది చెయ్యకూడదు'' అని ఓపెన్‌గా అన్న విషయం, కోడెల శివప్రసాదరావుగారిని ఉద్దేశించి అన్న విషయం అవాస్తవమా? మరొక మంత్రి వారికి సంబంధించిన పనులు శాంక్షన్ చేసే అథారిటీ ఉందో, లేదో అనే విషయం తెలుసుకోకుండా వ్యవహరించారా, లేదా? వారికి తెలియకపోతే కడియం శ్రీహరిగారు '' మనకు అధికారం ఉంది '' అంటే '' లేదు'' అని అనడం అవాస్తవమయిన విషయం అవునా, కాదా? రాష్ట్రానికి సంబంధించిన మంత్రులకే తమకు శాంక్షన్ చేసే అధికారం, ఉందో లేదో తెలియదు. అంతకు ముందు మంత్రులు శాంక్షన్ చేసిన విషయం 'చేశారు' అని సెంట్రల్ గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం శాంక్షన్ ఈ విధంగా చెయ్యాలని అని నవంబరులో గైడ్‌లైన్స్ వస్తే, కొందరు కలెక్టర్స్ ఆ రకంగా ఇంప్లిమెంట్ చేశారు. అయితే కొందరు ఇంప్లిమెంట్ చెయ్యని విధంగా వత్తిడి తీసుకువచ్చారు. ఎందుకు ఆ రకంగా జరిగింది? చాలా ఇర్రెగ్యులారిటీస్ జరిగాయి కనుక 3 వేల కోట్ల టన్నులకు పైగా బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తే దానికి సంబంధించి 10 శాతం పనులు – 2400 పనులలో అవకతవకలు జరిగాయి. మిగతా పనుల విషయంలో కూడా చూడవలసిన అవసరం ఉందిని 10 శాతం పనులలోని అవకతవకలను చూస్తే తెలుస్తోంది. అన్ని పనుల మీద సిబిఐ ఎంక్వయిరీ వేసే కార్యక్రమానికి మీరు ఎందుకు వెనుకాడుతున్నారు?

డా. కోడెల శివప్రసాద రావుః అధ్యక్షా, వారు నా పేరు మెన్షన్ చేశారు. నాకు అవకాశం ఇవ్వండి.

SRI P. ASHOKGAJAPATHI RAJU@ Sir, I only want to get a clarification from the Chair. Sir, the normal procedure is, after the Minister's speech, representatives from various political parties ask clarifications. Now , what happened is that the Leader of the Opposition get back to give another speech. The point is shall I take his second speech as sort of continuation to the first speech. On which speech, am I supposed to give my clarifications ?

CHAIRMAN : He raised three specific questions. While you answer, kindly answer those questions.

డా. కోడెల శివప్రసాద రావుః అధ్యక్షా, పనికి ఆహారం పథకం ఈ రాష్ట్రానికి ఎంత మేలు చేసిందో రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో, ప్రతి ప్రాంతంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో నాకే కాదు ప్రతిపక్ష నాయకులందరికీ కూడా తెలుసు. ప్రజలు కూడా దాని మేలును పొందుతున్నారు. అయితే శాంక్షన్ ఆఫ్ వర్క్స్‌లో 50 శాతం పనులు మంత్రుల ద్వారా మంజూరు చేసే అవకాశం ఉందనేది గైడ్‌లైన్స్ ప్రకారం ఉంది. ఆ రకంగానే జరిగింది. మాకు ఉన్నటువంటి యంత్రాంగంలో మంత్రులకు కానీ, ముఖ్యమంత్రికి కానీ అధికార యంత్రాంగానికి కానీ ఎక్కడా బేధాభిప్రాయం లేకపోవడం వల్ల, మా దృష్టికి వచ్చినవి మేము, కలెక్టర్స్ దృష్టికి వచ్చినవి వారు చేశారు. అందుకే మేము చెయ్యడానికి అవకాశం ఉన్నా, చెయ్యడానికి గైడ్‌లైన్స్ ఉన్నా, మేము ఎండార్స్ చేసి ఇచ్చాము. కలెక్టర్స్‌కు పూర్తిగా ఫ్రీ హ్యాండ్ ఇచ్చాము. మా జిల్లాలో జరిగిన అవకతవకలు, ఆరోపణలు చాలా తక్కువగా ఉన్న విషయం స్టాటస్టిక్స్ ద్వారా తెలుస్తోంది. పనికి ఆహారం పథకం గురించి ప్రతిపక్షనాయకులతో అయిదారు సార్లు సమావేశాలు ఏర్పాటు చేశాము. అన్ని పార్టీల వారూ వచ్చారు. అందులో కాంగ్రెస్ పార్టీ వారు కూడా ఉన్నారు. మినిట్స్ చూడండి. ''చూసీ చూడనట్లు పోవాలి'' అని కాంగ్రెస్ వారే చెప్పారు. బ్రహ్మాండంగా పని జరుగుతోంది అన్నారు.ఆ మాట అంటే ''చూసీ చూడనట్లు పోవడం జరగదు, గైడ్‌లైన్స్ ప్రకారం జరగాలి, అయితే ఎక్కువ పనులు జరగాలని మీరు కూడా ప్రెస్ చెయ్యండి, చేస్తాము'' అని మేము చెప్పాము. కలెక్టర్ ఆగ్రహం గురించి చెప్పారు. కేవలం పత్రికా ప్రకటనలను ఆధారం చేసుకుని మాట్లాడడం కాదు. వాస్తవాలు చూడాలి. మా జిల్లా కలెక్టర్‌గారు చాలా నిజాయితీపరులు. కష్టపడి పని చేస్తారు. డి.డి.ఆర్.సి మీటింగ్‌లో వారు నన్ను కరప్ట్ ఆఫీసర్స్‌ను సపోర్ట్ చేస్తాను అనే మాట అనలేదు. పనులు వేగంగా జరగాలి, మిగతా జిల్లాల కంటే తక్కువగా జరుగుతున్నాయి, ఇంకా వేగంగా చేస్తే, ఎక్కువ పనులు జరుగుతాయి, కొంచెం నమ్మకంతో ఆఫీసర్స్‌ను డ్రైవ్ చెయ్యాలి అన్నాము. వారు ఆఫీసర్స్ చెప్పిన మాటలు నమ్ముతున్నారు. ఫీల్డ్ లెవెల్‌లో ఆఫీసర్స్‌ను దొంగలుగా చూడవద్దు, తప్పు జరిగి పట్టుకుంటే

వదిలిపెట్టకూడదు అని అన్నాను. దానిపై వారు తరువాత బాధపడ్డారు. నేను సర్దుబాటు చేసుకుని, చేస్తున్నాము. చిన్న చిన్న అభిప్రాయ బేధాలు రావడం సహజం. ఇది కాన్‌ఫ్రంటేషన్ కాదు, కేవలం అభిప్రాయ బేధం మాత్రమే. గుంటూరు జిల్లాలో గైడ్‌లైన్స్ ఉన్నాయి. ఫుడ్ ఫర్ వర్క్ పనుల గురించి చెప్పాలంటే, గ్రావెల్ రోడ్స్, మెటల్ రోడ్స్, ఫా ర్మేషన్ ఆఫ్ రోడ్స్ దేనికి ప్రొవిజన్ ఉంటే దానిని ఇంప్లిమెంట్ చేసే విధంగా కలెక్టర్‌కు చెప్పాము. ముందు గ్రవెల్ అయినా, మెటల్ అయితే ముందు ఫార్మేషన్ ఆఫ్ రోడ్ కావాలి. దాని మీద గ్రావెల్, దాని మీద మెటల్, దాని మీద తారు వెయ్యాలి. గైడ్‌లైన్స్ ఫాలోకావాలని చెప్పాము. చర్చల ప్రకారమే చేస్తున్నాము. దానిని వక్రీకరించే ప్రయత్నం రాజశేఖర రెడ్డిగారు చెయ్యడం దురదృష్టం.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో పనికి ఆహార పథకం ద్వారా గ్రామ గ్రామాలలో బ్రహ్మాండమైన పనులు చేపట్టారు. అందులో సందేహం లేదు. కానీ మన రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వచ్చినప్పుడు ప్రభుత్వం కొన్ని గైడ్‌లైన్స్ పెట్టడం జరిగింది. దాని ప్రకారం మా జిల్లాలో అప్పటి మా మంత్రిగారు పెద్దిరెడ్డిగారు ప్రతి గ్రామంలో సర్పంచ్‌కు రు. 1 లక్ష విలువ వరకూ పనులకు శాంక్షన్ ఇచ్చే అధికారం ఇచ్చారు. తరువాత అప్పటి నుంచీ ఇప్పటి వరకూ 31 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం మంజూరు వచ్చినా, ఎవరు ఎంత, ఎక్కడ శాంక్షన్ ఇచ్చారు అనేది చూస్తే, కొన్ని జిల్లాలలో మంత్రులు శాంక్షన్ చేశారు. మా ప్రక్క జిల్లాలో మంత్రులు శాంక్షన్ చేశారు. మా జిల్లాలో పర్సనల్‌గా ఎం.ఎల్.ఎ కొన్ని పనులకు అత్యవసరంగా చెయ్యవలసి ఉన్న వాటికి లెటర్ వ్రాశాము. కానీ ఒక కిలో బియ్యం పని కూడా శాంక్షన్ కాని పరిస్థితి ఉంది. ఈ వ్యత్యాసం ఎందుకు జరిగిందో మంత్రిగారిని అడుగుతున్నాను. రు. 3 వేల కోట్లకు పైగా విలువ చేసే బియ్యం కేంద్రం ఇచ్చింది. దాని ప్రకారం ఈ రాష్ట్రంలో ఒక నియోజక వర్గానికి రు. 10 నుండి రు. 12 కోట్ల మేరకు అభివృద్ధి పనులు చేపట్టవలసిన అవకాశం ఉంది. అన్ని నియోజక వర్గాలకు ఈ మేరకు శాంక్షన్ ఇచ్చారా, లేదా? ఇచ్చే దానిలో వ్యత్యాసం చూపారా? ఇచ్చే దానిలో వ్యత్యాసం చూపారా? లెక్కలు చెబుతారా? అన్ని విషయాలు మంత్రిగారు స్పష్టం చెయ్యాలని కోరుతున్నాను. కొన్ని చోట్ల శాంక్షన్స్ తక్కువ చేసి, వ్యత్యాసం చూపారు. కరీంనగర్ జిల్లాలో జరిగిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా కూడా జరిగింది. నిన్న మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన వ్యత్యాసానికి, భారతీయ జనతా పార్టీ వారు కలెక్టరేట్ ముందు ధర్నా చేసి, ప్రభుత్వ దృష్టికి తెచ్చే ప్రయత్నం చేసిన మాట వాస్తవం.

మ 1.30

పోతే అధ్యక్షా, ఇప్పుడు పనికి ఆహార పథకంలో మనం హండ్రెడ్ పర్సెంట్ దాని ద్వారా పనులు చేయించాలని ప్రభుత్వం ఇచ్చారు. ఇచ్చిన దానిలో సదుద్దేశం ఉంది. ఈ రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితుల దృష్ట్యా తప్పకుండా కూలీలు వలస పోకుండా ఆ కార్యక్రమాలను చేపట్టవలసిన అవసరం ఉంది. కాని పని చేసిన వెంటనే బియ్యం సరఫరా చేయకుండా రెండు, మూడు నెలల తరువాత సప్లయ్ చేస్తున్నారు. దాని వల్ల కొన్ని అవకతవకలు జరిగాయి. దీనిలో అధికారుల అసమర్థత, అవినీతి చోటు చేసుకున్న మాట వాస్తవం. వారి మీద ఏమీ చర్య తీసుకోలేదు. ఇప్పుడు మన ప్రభుత్వం 83 రైస్ మిల్లర్స్ పైన కేసులు పెట్టినట్లు ఇక్కడ రిపోర్టులో చెప్పారు. తప్పకుండా వాటిని తిరిగ తెరవకుండా వాటిని శాశ్వతంగా సీజ్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

పోతే 100 పర్సెంట్ ఫుడ్ ఫర్ వర్క్‌లో ఇచ్చిన దానిలో మట్టి రోడ్లను వేయడం వల్ల నాణ్యత లేకుండా పోయి వర్షాలు పడగానే రోడ్లు చెడిపోయే పరిస్థితి ఉంది. దానితో బాటు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి పకడ్‌బందీగా పనులు చేస్తే చాలా సంతోషంగా ఉండేది. ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇచ్చి మొర వేస్తే రోడ్లు శాశ్వతంగా ఉంటాయి అని ప్రభుత్వానికి మీ ద్వారా సలహా ఇస్తున్నాను. ఇక్కడ 16 పనులకు బియ్యాన్ని మ్యాచింగ్ ఇచ్చి పనులు చేస్తున్నట్లు మన ప్రభుత్వం లెక్కలు చూపిస్తున్నది. దానిలో గ్రామీణ సడక్ యోజన రోడ్ల లేబర్ కాంపొనెంట్‌ను కూడా ఈ రైస్‌కు జత చేసినట్లయితే ఎన్నో రోడ్లు ఇంకా ఎక్కువ భాగం అన్ని గ్రామాలకు కూడా అవకాశం కల్పించే పరిస్థితులు ఉన్నాయి. దానిని కూడా చేరిస్తే బాగుంటుంది. అక్కడ చేర్చలేకపోయారు.

ఈ పరిస్థితులను మనం కొంత ఆలోచించవలసి ఉంది. ఎక్కడ అవినీతి జరిగిందో, ఎక్కడ అక్రమాలు జరిగాయో తప్పకుండా వారి మీద చర్యలు తీసుకోవాలి. అవినీతి పూర్తిగా జరగలేదు అనడం లేదు. కొంత జరిగింది. అధికారుల అసమర్థత వల్ల అవినీతి కార్యక్రమాలు, అక్రమాలు కొన్ని జాగాలలో జరిగిన మాట వాస్తవం. దాని మీద చర్యలు తీసుకోవాలి. ఇది మంచి కార్యక్రమం. పోయిన సంవత్సరం కన్నా ఈ సంవత్సరం కరవు ఎక్కువగా ఉంది. ఈ సంవత్సరం ఎక్కడ చూసినా కరవే. మేము చైనా పర్యటన నుంచి తిగిరి వచ్చి నెల రోజుల తరువాత నిన్నా, మొన్నా మా నియోజక వర్గాలకు వెళ్లి చూస్తే తీవ్రమైన కరవు పరిస్థితులు ఉన్నాయి. పనికి ఆహార పథకం ఈ సంవత్సరం అంతా పొడిగించడానికి ప్రయత్నం చేయాలి. ఈ హౌస్ అంతా ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలి అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఎక్కడ చూసినా నీళ్లు లేవు. కరెంటు లేదు. తీవ్రమైన కరవుతో ఉంది. వేసిన పంటలు ఎండిపోయాయి. దుర్భరమైన పరిస్థితులు కనపడుతున్నాయి. కాబట్టి పనికి ఆహార పథకం కొనసాగించడానికి ప్రయత్నం చేయాలి. మంచి వాతావరణంలో చర్చలు చేసి ఎక్కడ అవినీతి జరిగినా, అక్రమాలు జరిగినా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమం సక్రమమైన పద్ధతిలో తీసుకు పోవడానికి వాటిని జరిపించడానికి పనులు చేయాలి. పనులు శాంక్షన్ చేసి వాటికి ఎంత కేటాయించారో ఆ కేటాయించిన దానికి సరిపడా పనులు జరగలేదు. ఏ లెవల్లో ఏ విధంగా కమిటీస్ వేస్తారో వేయండి. ఏ విధంగా విచారణ జరపాలో చూడండి. ఉదా.

నా నియోజక వర్గంలో మేము ఒక రెవ్యూకి వెళితే అక్కడ రు. 2.58 కోట్లకు శాంక్షన్స్ ఉన్నాయి. కాని కలక్టర్ గారు ఇచ్చిన నోట్‌లో రు.9.76 కోట్లకు శాంక్షన్ ఇచ్చినట్లు ఉంది. ఇంత వ్యత్యాసం ఉన్నదానిలో ఎక్కడో ఒక చోట తప్పకుండా అక్రమాలు, అవినీతి చోటు చేసుకున్నాయి. దానిని పరిశీలించండి. కాన్స్టిట్యుయన్సీవైజ్ కమిటీలు వేయండి. ఎమ్ఎల్ఏల అధ్యక్షతన కమిటీలు వేయండి. ప్రతి విషయం పరిశీలించి తగు చర్యలు తీసుకుని ఈ కార్యక్రమం ముందుకు తీసుకు పోవడానికి ప్రయత్నం చేసి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారికి ఈ సభ మొత్తం ధన్యవాదాలు తెలుపవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Chairman Sir, I would like to seek few clarifications from the Hon'ble Minister for Revenue. The State of Andhra Pradesh received 31.50 lakh MTs of rice, works sanctioned 5.79 lakh and provided employment for about 225 days to 11-00 lakh agricultural workers.

If we can assume that a husband and wife are working then the couple will get 20 kg per day. In such a case six lakh families have got 500 kgs of rice in a month. I would like to know from the Revenue Minister as to whether the rice intake through Public Distribution has come down because these six-lakh families should not have bought rice through PDS. It is rational to think that these families should not have purhcased 25 kgs of rice in a month that is being supplied through PDS as they will not eat all of that 500 kgs. It means that all this is ending up in black-market.

Secondly, enquiry has been ordered through the Engineering Staff College and Vigilence Department. The Government has sanctioned 5.79 lakh works and 34000 enquiries have been ordered which comes to 10% of the total works. I can say with full responsibility that there is fraud in 10% of the total works sanctioned. The cost of total rice is coming to Rs.3000 crores and 10% fraud in the total value comes to nearly Rs.300 to Rs.500 crores. There is a clear-cut fraud in the implementation of the scheme and we demand for constitution of a House Committee to probe into it.

The State of Andhra Pradesh has received 30.50 lakh MTs of rice and our party gives 50% credit to the Hon'ble Chief Minister since the Hon'ble Chief Minister has ** ★★

(INTERRUPTIONS)

Let me complete my demand.

** Expunged as ordered by the Chair.

CHAIRMAN: It is effecting the sentiments of the Members, please withdraw your remarks, other wise I will expunge it from the records.

SRI ASADUDDIN OWAISI: Let the Hon'ble Chief Minister ★★

(INTERRUPTIONS FROM TREASURY BENCHES)

SRI N. INDRASENA REDDY: Point of order.

CHAIRMAN: (addressing Sri Asaduddin Owaisi) you must ask for clarifications. Who are you to direct the Chief Minister to campaign in some other State? It is not good. You have made some irritating comments and they are all expunged from the records.

SRI ASADUDDIN OWAISI: Eight thousand people have been butchered in Gujarat. How can we keep quiet? They have kept quiet on it.

CHAIRMAN: It is effecting the sentiments of the Members and that is just not good.

మ. 1.40

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మనం చర్చ మొదలు పెట్టిన దగ్గర నుంచీ ఏదో పద్ధతులలో పెడబొబ్బలతో మాట్లాడడం మనం చూస్తున్నాము. మంత్రిగారిని నేను స్పష్టంగా కొన్ని క్లారిఫికేషన్స్ అడుగుతున్నాను. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలనే నేను చెబుతున్నాను. 2917 బియ్యం మళ్లింపు కేసులు మనం గుర్తిస్తే జిల్లా కలెక్టర్ దగ్గర నుంచి అందిన సమాచారం 1723 కేసులు మాత్రమే అని. 1194 కేసులకు సంబంధించి పూర్తి వివరాలు రాలేదని కొన్ని పేపర్లలో ఈ రోజు వచ్చింది. మరి ఇది వాస్తవమా? అయితే ఇది ఎప్పటిలోగా వస్తుంది?

అలాగే ఇప్పటి వరకు అందరికంటే ఎక్కువగానే పనులు చేశాము. పనుల దగ్గరకు వచ్చేసరికి ఎంతో నాణ్యత వున్నదని అంటున్నాము. యంత్రాలతో పనుల చేసేటప్పుడు ఘనపుటడుగుకు రూ. 16లు ఇస్తాము. అదే మ్యాన్ పవర్‌కైతే రూ. 26లు ఇస్తాము. మరి ఈ ప్రభుత్వం మిషనరీతో చేసి రూ. 16లు, మ్యాన్ పవర్‌తో చేసి రూ. 26లు యిచ్చినవి ఎన్ని వున్నాయనేది విచారణలో తేలిందా? తేలితే జిల్లాల వారీగా వివరాలు ఇవ్వండి.

ఇప్పుడున్న పరిస్థితిని మనం ఒక్కసారి ఆలోచిస్తే ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ వారు రెవిన్యూ మంత్రిగారి ఇంటర్నెట్‌లో ఈ పనులకు సంబంధించిన సమాచారం పొందుపరచారు. 3,56,217 పనులు పూర్తి చేశామని ఇంటర్నెట్‌లో పెడితే 1,75,600 మాత్రమే ఇంటర్నెట్‌లో అగుపడుతున్నాయని ఇ.ఎన్.సి. నాగభూషణరావుగారు ముఖ్యమంత్రిగారితో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడినట్లుగా పత్రికలలో వచ్చింది. మరి మిగతా పనుల విషయం ఆ ఇంటర్నెట్‌లో ఎందుకు రాలేదు?

ఇంకొక క్లారిఫికేషన్ ఏమిటంటే మే నెల వరకు రెండు, మూడు జిల్లాల వివరణ ఇస్తున్నాను. కృష్ణా జిల్లాలో 70,035 టన్నుల బియ్యాన్ని ఖర్చు చేస్తే 7,215 రోజులు మాత్రమే పని దినాలు కల్పించబడ్డాయి. మరి మిగిలిన పని దినాలు ఎవరికి వెళ్లాయి? అలాగే చిత్తూరు జిల్లాకు సంబంధించి 1,75,045 టన్నుల బియ్యం ఖర్చు చేస్తే వారు ఇచ్చిన పని దినాలు 8,622 మాత్రమే. ఇదేమో లక్షలలో వచ్చింది. అది ఏమో వేలలో వచ్చింది. ఈ పని దినాలు ఎక్కడకు వెళ్లాయి? ముఖ్యమంత్రిగారు ఒక విషయాన్ని గమనించవలసిన అవసరం వున్నది. 10 శాతం పనుల విషయంలో స్పెసిఫిక్‌గా అధికారులతో యిన్వెస్టిగేట్ చేస్తే ఇంత

అవకతవకలు తేలితే మరి 35 లక్షల మెట్రిక్ టన్నులకు సంబంధించిన ఎకౌంట్స్‌ను మనమే చూస్తే ఇంకా ఎన్ని బయటపడతాయో. మొత్తం లెక్కలను క్లారిఫై చేయిస్తే బాగుంటుంది.

ప్రభుత్వానికి మనవిచేసేదేమిటంటే – సమాచార మంత్రిగారు ఇటు చూస్తున్నారు. పేపరు పేరు (పేపరు చేతిలో పట్టుకుని చూపిస్తూ) కూడా చూడండి, నేను అంటున్నది కాదు. ''ప్రత్యేకించి బుక్కిన వారికి బుక్కినంత'' ఏ పేపరు అన్నదో ఒకసారి చూడండి. '' పనికి ఆహారం అడ్డు, అదుపు లేని అక్రమాలు. చిత్తూరు జిల్లాలో అక్రమాలు అధిక మొత్తాలలో వున్నాయని'' ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ పరిశీలన బృందం నిగ్గు తేల్చి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. మొత్తం మీద 10 శాతం పనులు తనిఖీ చేయించాలనేది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం. అయితే 30 వేల పనులు గాక ఇప్పటికి కేవలం 10 వేల పనులు తనఖీ చేశారు. ఇప్పటి వరకు అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారణ అయిన కేసులలో శిక్షలు విధించాలని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు చెప్పిందే కానీ ఆదేశాలు కాగితాల మీదనే మిగిలిపోయాయి. కాంగ్రెస్ వాళ్లు ఈ రాష్ట్రానికి అభివృద్ధి లేకుండా చూడాలనో, లేకపోతే మరొక రకంగానో, మరొక రకంగానో చెబుతున్నారని హౌస్‌లో అధికార పక్షం అంటున్నది. వుయ్ ఆర్ ద కస్టోడియన్స్. వారు ఏదో తిన్నారంటే, వారు తిన్నారని అనడం లేదు. వారు తిన్నారా, ఎవరు తిన్నారనేది తేల్చి చెప్పవలసిన బాధ్యత మన పైన వున్నది. ప్రత్యేకించి లారీల కొద్దీ బియ్యం మారుతున్నట్లుగా రోజు పేపర్లలో చూస్తున్నాము. అది ఏ ఒక్క ప్రతిపక్ష పార్టీలు చేప్పే మాటలు కావు. అందుకని ఈ విషయంలో వాస్తవాలను వాస్తవాలుగా పరిశీలించడం కోసం మనం చర్చిస్తూ వుంటే ఎందుకండీ లేనిపోని అరుపులు, కేకలు. దేని కోసం తనిఖీ చేశారు? ఎవరో ప్రత్యేకమైన మంత్రో, లేకపోతే మరొకరో, తిన్నారని చెప్పడం లేదు గదా. తిన్న వాళ్లు ఎవరో తేల్చండి. మేము ఇంతకు ముందే హౌస్‌లోనే చెప్పాము. వీటన్నిటికి రెవిన్యూ మంత్రిగారు రూల్స్ ఛదివి చెప్పారు. ఇంతకు ముందు మనం చర్చ చేసేటప్పుడు నేను చెప్పాను. సభ దృష్టికి తీసుకువచ్చాను. రూల్స్ ఫ్రేమ్ చేసిన మాదిరిగా పనులు మంజూరై వుంటే ఏ ఒక్క అవకతవకలు జరిగేవి కావు. మండల్ స్థాయిలో, జిల్లా స్థాయిలో, గ్రామ స్థాయిలో మనం అనుకున్న వాళ్లతో జరగలేదు. ఏ సర్పంచ్‌ని కానీ, ఎం.పి.టి.సి.ని కానీ గ్రామ స్థాయిలో అడగలేదు. ఎం.పి.పి.ని అక్కడున్న జడ్.పి.టి.సి.ని అడగలేదు. ఎం.ఎల్.ఏ.లను జిల్లా స్థాయిలో అడగలేదు. వారికి వచ్చింది వారు వ్రాసి ఇచ్చారు. వారి ఇష్టం వచ్చినట్లు వాళ్లు తీసుకుపోయారు. నేను ఇప్పటికైనా అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారూ ఇది మొత్తానికి మొత్తంగా వచ్చిన డబ్బులు రాష్ట్రంలోనే వున్నాయి. బియ్యం మాత్రం బైట రాష్ట్రాలకు వెళ్లాయి. ఇది వారు కూడా ఒప్పుకోవలసిందే. ఎందుకంటే మద్రాస్ రైస్ మిల్లర్స్ అసోషియేషన్ వారు ఫోన్ చేశారు. మేము బ్రతకలేక పోతున్నాము సార్. మా రైస్ అంతా ఏమి చేయవలయునో మాకు తెలియడం లేదు. మీ రైస్ మద్రాసుకు వస్తున్నాయి. మీ రైస్ మొత్తం నిండిపోయిందని చెప్పారు. కావాలంటే టెలిఫోన్ నెంబర్లతో సహా చూపిస్తాను. అందుచేత మన బియ్యం తరలి పోలేదనడానికి వీలు లేదు. డబ్బు మాత్రం వచ్చింది. నేను కోరేది ఏమిటంటే మంజూరు ఇచ్చిన పనులు మంత్రులు ఇచ్చారు. వారితో వచ్చిన వాళ్లకు, ఎవరు వస్తే వాళ్లకు వ్రాసి ఇచ్చారు. కావాలంటే నేను ఇప్పుడు కూడా ఆ మాట మీద నిలబడతాను. తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జీలు వ్రాసిన లెటర్ పాడ్స్ మీద మంజూరు ఇస్తే అవి మండలాల్లో అమలు అవుతున్నాయి. అవి ప్రజా ప్రయోజనాలకు పనికి వచ్చే పనులు కావు. కొన్ని ఆల్‌రడీ వర్క్ డన్. దానికి బిల్లులు ఇవ్వము అని చెబుతున్నారు. పని పూర్తి చేసే నాటికి ఫుడ్ ఫర్ వర్క్ క్రింద బియ్యం ఇప్పించిన తరువాత ఇవి పూర్తి కావండీ. మీరు ఎందుకు ఇవ్వలేదని చెప్పి మీరు వ్రాసిన రాతలు చూపించమంటే ఒక గంట సమయం ఇస్తే మొత్తం వ్రాతలు తీసుకువచ్చి చూపిస్తాను. నేననేది ఏమింటరే ఇది ఏ ఒక్కరు అనుకునేది కాదు. జరిగినది మంచి ప్రోగ్రామే. రాష్ట్రానికి రావలసిన డబ్బు కానీ, ధాన్యం కానీ ఇంతకు ముందు చంద్రబాబునాయుడుగారు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా వున్నప్పుడు తీసుకురావాలని అన్నాము. తీసుకువచ్చారు. ఎంత తీసుకువచ్చారో వారికి తెలుసు. ఈ రాష్ట్రంలో ఏమి చేశారో వారికి తెలుసు. ఇప్పుడు బియ్య ం తెస్తున్నారు. బియ్యం తెచ్చిన దానిలో ఏ ఒక్కరు కూడా వారిని వద్దు అనలేదు. కానీ వచ్చిన బియ్యం సక్రమంగా ఖర్చు కాలేదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఖర్చు అయ్యాయి. అదే రకంగా పనులకు సంబంధించి అనేక రకాల అవకతవకలు అనేక రకాల మంజూరులు ఇవ్వడంలో కూడా అవకతవకలు జరిగాయి. ఇన్‌ఫ్లూయెన్స్ వున్న వారు తమ బావి

దగ్గరికి కూడా రోడ్డు వేయించుకున్నారు. పబ్లిక్ ఇంపార్టెన్స్‌ను గుర్తు పెట్టుకోకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు రోడ్డు తీసుకునే పరిస్థితి వున్నది. ఈ విషయం గమనించవలసిన అవసరం వున్నది.

మ.1.50

అధ్యక్షా, నేను తమ ద్వారా కోరేది ఏమంటే , సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలికి తీసుకువస్తే బాగుంటుంది. మేము చర్యలు తీసుకుంటాము అని గట్టిగా అంటున్నారు. నేను కాదనడంలేదు. గట్టిగా అనడం వల్ల లాభం ఏమిటి? అనేవాడు అంటూ వుంటే తినేవాడు తింటూ వుంటాడు. ఎంత ఎక్కువ తింటే అంత ఎక్కువ అరిచాము అంటే బాగుండదు. మా దగ్గర ఒక మాట అంటూ వుంటారు. " హనుమంతూ, హనుమంతూ అంటే నా పేరు నీకెట్లా ఎరుక అన్నాట్ట ఒకడు. నీ చేతల వల్లే తెలియడం వల్ల హనుమంతూ అని పిలిచాము" అన్నాట్ట పిలిచిన వ్యక్తి. ఉన్న మాటంటే ఉలుకు ఎక్కువైనట్లు వారు భుజాలు తడుముకోవడం ఎందుకు? మాట్లాడుతూ వుంటే మధ్యలో లేచి అరవడం ఎందుకు? సమగ్ర విచారణ జరిపించండి. రావలసినన్ని పని దినాలు రాలేదు. రెవిన్యూ మంత్రిగారిని స్పెసిఫిక్‌గా కొన్ని క్లారిఫికేషన్స్ అడిగాము. వాటి గురించి చెప్పండి. మీ నిర్దోషిత్వాన్ని రుజువు చేసుకోండి. దోషులము కాదు, నిర్దోషులం అని చెప్పండి. నిన్నగాక మొన్న చిత్తూరు నుండి ఒక రైతు సంఘం నాయకుడైన ఒక రెడ్డిగారు వచ్చారు. కుప్పంలో జరిగిన అవకతవకల గురించి వారు చెప్పారు. కుప్పంలో ఎవరెవరు ఎంత తిన్నారో ముఖ్యమంత్రిగారికి వివరాలు రేపు పంపుతాను. అనివార్యంగా తప్పు జరిగింది. మీ యిలాకాలో ఎక్కువ జరిగింది. గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, పనికి ఆహారపథకానికి సంబంధించిన 304 క్రింద మాట్లాడడానికి అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు.

ఆకలితో వున్న వారికి అన్నం పెట్టడం కోసం తీసుకువచ్చిన ఈ పథకం చాలా మంచిది. దీని వుద్దేశం బాగానే వుంది. ఇందులో జరిగిన మంచి, చెడులను మనం గమనించవలసి వుంది. కరువును ఎదుర్కోవడం కోసం చేపట్టిన ఈ పథకానికి కేంద్రం కూడా చక్కని చేయూతనిచ్చింది. వెనుకబడిన ప్రాంతాలలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా శాశ్వతంగా మనం కరువును నివారించలేము. కరువు నివారణ కోసం ప్రభుత్వం ఏమి చర్యలను చేపట్టబోతున్నది? ప్రభుత్వం గోదావరి జలాల అథారిటీని తెచ్చింది. ఆ అథారిటీ కాగితాలవరకే పరిమితం అయింది. గోదావరి జలాలను వినియోగించుకొని, కరువుకు గురియై అన్నమో రామచంద్రా అని ఆకలితో అలమటించే వారికి ఏపూటకు ఆపూట అన్నం పెట్టడం కాకుండా , శాశ్వతంగా కరువు నివారణ చేయడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో మంత్రిగారు చెప్పాలి. కరువు నివారణ కోసం ఈ పథకాన్ని అమలు చేస్తూ , దీనికి కావలసిన బియ్యాన్ని సమకూర్చుకుంటూ , కేంద్రం నుండి బియ్యాన్ని తెస్తున్న ఈ సమయంలో, మన రాష్ట్రంలో యింకా వలసలు పోతున్న పరిస్థితి వుంది. వలసలు ఆగాలన్నా, కరువు తీరాలన్నా, మన జల వనరులను పూర్తిగా వినియోగించుకోవడం కోసం మనం కృషి చేయాలి. పనికి ఆహార పథకంలో జరిగిన అవకతవకలు, దుర్వినియోగం, దీనికి సంబంధించి ప్రభుత్వం కొంచెం నిర్లక్ష్యంగానే వుంది. ఇటువంటి అవకతవకలు జరగకుండా వుండడం కోసం ప్రభుత్వం సరిగా ప్లాన్ చేయలేదు. ఇటువంటి అవకతవకలు యికముందు జరగకుండా చూడాలి. ఇంకా ఎక్కువ బియ్యం తెచ్చి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసే ప్రయత్నం చేయాలి. కరువు మన దరికి రాకుండా శాశ్వత కరువు నివారణ చర్యలు చేపట్టవలసిందిగా త మ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI Y.RAMAKRISHNUDU: Since 304 is very important, we have taken long time. But, any way, we are going to sit again at 4.30 P.M. Already it is 2'o clock. We cannot continue the House like this. ఇప్పుడు ఆల్‌రెడీ రెండు గంటలయింది రిప్లయ్ యిచ్చి క్లోజ్ చేస్తే బాగుంటుంది.

ఛైర్మ న్: ఇద్దరు సభ్యులు క్లారిఫికేషన్స్ అడగవలసి వుంది. ఐదు నిముషాలు టైమ్ యిస్తున్నాను. క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, రాష్ట్రంలో అమలవుతున్నటువంటి పనికి ఆహార పథకంపై యింత సుదీర్ఘంగా చర్చ జరుగుతున్నందుకు నాకు బాధగా వుంది. ఈ రాష్ట్ర శాసనసభ్యులందరిలో ఎక్కువ మొత్తంలో పనులు మంజూరు చేయించుకొని, తమ సర్పంచ్‌ల ద్వారా పనులు చేయించుకున్న ధర్మాన ప్రసాదరావుగారు చర్చ మొదలుపెట్టడం బాధగా వుందనే విషయం సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఛైర్మన్: స్పీచ్ వద్దు, క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మనకు స్వాతంత్ర్యం వచ్చి 55 సంవత్సరాలైనా చిన్న చిన్న గ్రామాలకు రహదార్లు లేక ప్రజలు ఎన్నో యిబ్బందులుపడుతున్నారు. ప్రజలు మౌలిక వసుపాయాలు లేక ఎన్నో యిబ్బందులు పడ్డారు. ఈ పథకం అమలులో అవకతవకలు జరిగాయిని చెబుతున్నారు. జరగలేదని మేము గాని, ముఖ్యమంత్రిగారు కాని అనలేదు. ఇంత భారీ ఎత్తున ఈ రాష్ట్రంలో 5 లక్షల 50 వేల పనులు జరుగుతున్నప్పుడు చిన్న చిన్న అవకతవకలు జరుగుతే , ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే సరిచేయడం జరుగుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా విజిలెన్స్ పెట్టడమే కాకుండా ఇంజనీరింగ్ కళాశాలలతో ర్యాండం చెక్ చేయించి, ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగింది.

ఛైర్మన్: స్పీచ్‌లోకి పోకుండా క్లారిఫికేషన్ మాత్రం అడగండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: ఇంత మంచి కార్యక్రమం పైన యింత ఎక్కువ సమయం తీసుకొని ఎందుకు చర్చిస్తున్నారు? భవిష్యత్తులో కూడా మన రాష్ట్రం పరిస్థితిని గురించి మనమందరం ఆలోచించవలసి వుంటుంది. ఈ సంవత్సరం కూడా వర్షాలు లేక మన రాష్ట్రం కరువు పరిస్థితులను ఎదుర్కొంటోంది. భారత ప్రభుత్వం ఈ సంవత్సరం కూడా మనలను అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం వుంది. భారత ప్రభుత్వం మనలను ఆదుకోకుండా వుండడం కోసం ఒక తప్పుడు మార్గంలో ఈ చర్చను తీసుకువచ్చారు. నేను తమ ద్వారా కాంగ్రెస్ పార్టీని ఒక విషయం అడుగుతున్నాను. భారత దేశం లోని 14 రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో వుందని మీరు గొప్పలు చెబుతున్నారు. 14 రాష్ట్రాలలో 6 లక్షల టన్నుల చొప్పున బియ్యం వస్తే ఆంధ్ర రాష్ట్రంలో 31 లక్షల టన్నుల బియ్యం తెచ్చి 5 లక్షల పైచిలుకు పనులు చేపట్టి చేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీన్ని హర్షించవలసింది పోయి భవిష్యత్తులో కేంద్రం నుండి వచ్చే సహాయాన్ని అడ్డుకోవాలనే వుద్దేశంతో మీరు ఈ అంశం లేవనెత్తినట్లుగా నేను భావిస్తున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

కాంగ్రెస్ పార్టీ వారు ప్రతి విషయంలో పార్టీ బ్యాలెట్ నిర్వహిస్తూ వుంటారు. కాంగ్రెస్ పార్టీ వారిని అడుగుతున్నాను. మీ కార్యకర్తల ద్వారా ప్రజల వద్దకు వెళ్లండి. మీ కార్యకర్తలే అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం ద్వారా చక్కగా పనులు జరుగుతున్నందున మిమ్ములను వ్యతిరేకించే పరిస్థితి వున్నది. ఎక్కడయినా తప్పులు జరుగుతే ఎత్తిచూపండి.
మ.2.00

శ్రీ ఆర్.పాపారావు (సిరిసిల్ల):-అధ్యక్షా, పనికి ఆహార పథకం చాల మంచి పథకం . ఇది ఇప్పుడు కొత్తగా వచ్చింది కాదు. నేను 1964 నుండి 81 వరకు సర్పంచ్‌గానూ, 1981 నుండి 1989 వరకు సమితి అధ్యక్షునిగా పనిచేశాను. అప్పుడు 1972

మరియు 1978 సంవత్సరాల్లో కరవు వచ్చినపుడు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉంది. అప్పుడే ఈ పథకాన్ని తీసుకొని రావడం జరిగింది. అప్పుడు గ్రామల్లో పక్కా రోడ్లు, మెటల్ రోడ్లు, డ్రైనేజ్ వంటి డ్యూరబుల్ అస్సెట్స్ క్రియేట్ చేయబడ్డాయి. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కరవు జిల్లాల్లో పనులు చేపట్టి, దానికి గాను కేంద్రం నుండి బియ్యాన్ని తీసుకొని వచ్చినందుకు చాల అభినందనీయం . అయితే కొన్ని జిల్లాల్లో జరిగిన కొన్ని పనుల్లో అవకతవకలు జరిగి ఉండవచ్చు. అంతమాత్రాన, ఎలుకల చప్పుడుకి ఇల్లు తగులబెట్టుకొంటామా? సోదరుడు రామకృష్ణారెడ్డి చెప్పినట్లుగా తిరిగి రాష్ట్రంలో కరవు తాండవిస్తున్నది. కాబట్టి ఇంకా కొత్త పనులు తప్పకుండా చేపట్టాలి. అయితే ఈ పథకంలో ఉన్న లొసుగుల్ని తొలగించి, ఎక్కడయితే అవకతవకలు జరిగాయో దానికి సంబంధించిన వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. పనుల నాణ్యత విషయమై మీరు ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వారితో ర్యాండమ్‌గా 10 శాతం పనులు తనిఖీ చేయించారు. మిగతా 90 శాతం పనుల్ని కూడ తనిఖీ చేయించి, బాధ్యులపై చర్య తీసుకోవాలి.

అట్లాగే పోయిన సెషన్‌లో నేను ముఖ్యమంత్రిగారిని స్వయంగా కలిసి చెప్పాను. కరీంనగర్ జిల్లాలో కేవలం 11 వేల పనులు శాంక్షన్ అయితే, మిగతా జిల్లాల్లో 70 వేల పనుల వరకు శాంక్షన్ అయ్యాయి. మాకు కొత్త వర్క్స్ రావాలని చెప్పితే, ముఖ్యమంత్రిగారు కూడ దానికి అంగీకరించారు. అయితే కరీంనగర్ జిల్లాలో ఒక్క కొత్త ప్రతిపాదన కూడ మంజూరుకు నోచుకోలేదు. రామకృష్ణారెడ్డిగారు చెప్పింది వాస్తవం . ఎందుకు ఈ వివక్షతో చెప్పవలసిందిగా కోరుతున్నాను. వేములవాడ పుణ్యక్షేత్రములో యాత్రీకుల సౌకర్యార్థం, 76 లక్షల రూ.ల విలువ గల సిమెంట్ రోడ్డు పనుల కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగింది. దేవస్థానం వారు కూడ 20 లక్షల రూ.ల కంట్రిబ్యూషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. అధికారపక్షానికి చెందిన శాసనసభ్యుల నియోజకవర్గాల్లో 7, 10 కోట్ల రూ.లు విలువగల వర్క్స్ జరిగితే, మా నియోజకవర్గంలో ఒక్క కోటి రూపాయాల పని కూడ జరగలేదు. ప్రభుత్వం ఎందుకు వివక్షత చూపిస్తున్నది? దీనిపై పూర్తిగా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని మీ ద్వారా కోరుకొంటున్నాను.

చాల చోట్ల మెషినరీతో పనులు జరిగాయని కొంతమంది చెపుతున్నారు. వాస్తవానికి అన్ని జిల్లాల్లోనూ మెషినరీల ద్వారానే పనులు జరిగాయి. కేవలం, 10, 20 శాతం పనులు మాత్రమే లేబర్‌తో జరిగాయి. కాబట్టి మెషినరీ ద్వారా జరిగిన వాటికి అప్పుడు మంత్రులు కాని, కలెక్టర్లు కాని చూసి చూడనట్లుగా వ్యవహరించి డబ్బులు చెల్లించడం, బియ్యం పంపిణీ చేయడం జరిగింది. కాని తరువాత పేమెంట్స్ ఆగిపోయాయి. వాటికి కావలసిన మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా కూలీలుకు 10 కిలోల బియ్యం ఇస్తున్నారు. కాని వాళ్లు తమకు కావలసిన కూరగాయలు, ఉప్పు, నూనె, బట్టలు కొనుక్కోవాలి కదా ! కాబట్టి దానికి వీలుగా మీరు ఇచ్చే బియ్యంలో కొంత అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వాలి కాబట్టి వీటి విషయంలో కొంత చూసి చూడనట్లుగా వ్యవహరిస్తే ఈ పనులు జరుగుతాయి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం దూరదృష్టితో వ్యవహరించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేసుకొంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి :- సార్, చిన్న సజేషన్. గత సంవత్సరం కరవు వచ్చినపుడు, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ గురించి డిస్కషన్ వచ్చినపుడు, ఈ పథకం టైమ్ అయిపోతున్నందువల్ల దానిని ఎక్స్‌టెండ్ చేయాలని కేంద్రాన్ని కోరుతూ , తీర్మానం పాస్ చేసుకున్నాం . ఈ సంవత్సరం కూడ కరవు వచ్చినందున ఈ పథకాన్ని తిరిగి ఎక్స్‌టెండ్ చేయాలని కేంద్రాన్ని కోరుతూ గవర్నమెంట్ తరఫున ఒక రిజల్యూషన్ మూవ్ చేసేందుకు ప్రయత్నం చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం .

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ క్రింద అనేక జిల్లాల్లో రోడ్లు, కాలువల రిపేర్లు, చెరువుల నుండి పూడికతీత పనులు, సిమెంట్ రోడ్లు, డ్రైయిన్ నిర్మించుకోవడం వంటి చాల బేసిక్ పనులు చేసుకున్నారు. చాల మంది రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్సు వేసుకోవడం జరిగింది. ఒక్క మాటలో చెప్పాలంటే, గత 50 సంవత్సరాలుగా

జరగని పనులు ఈ పథకం క్రింద 3 వేల కోట్ల రూ.లు విలువైన పనులు చేసుకున్నారు. చాల గ్రామాల్లో చాల వరకు సమస్యలి పరిష్కరించుకోవడం జరిగింది. అదే మాదిరిగా కొంత మంది మాట్లాడుతూ, గైడ్‌లైన్స్ అన్నీ మార్చేశారని అన్నారు. ఎక్కడా మార్చలేదు. ఇప్పటివరకు ఏవైతే గైడ్‌లైన్స్ ఉన్నాయో వాటినే అమలుచేస్తున్నాం . కొంతమంది మాట్లాడుతూ, ఎక్కడో చెదురుమదురుగా జరిగిన ఇన్సిడెంట్స్ గురించి చెపుతూ, మొత్తం అంతా ఇట్లాగే జరిగిందని చెపుతున్నారు. మొత్తం వివరాలు తెలుసుకొంటే,

| Nature of Irregularites | ESCI | Vigilance & Enforcement | Total |
|---|---|---|---|
| Works inspected | 33134 | 1307 | 34441 |
| No irregularities | 30741 | 783 | 31524 |
| Irregularities noticed | 2393 | 524 | 2917 |
| Major irregularities noticed | 1832 | 460 | 2292 |
| Non-maintenance of Muster Rolss | 270 | 208 | 478 |
| Excess Measurements | 134 | - --- | 134 |
| works of Excess Payments | 621 | -- - -- | 621 |
| Usage of Machinery | 757 | 151 | 908 |
| Substandard Works | 50 | 54 | 104 |

అదే విధంగా డైవర్షన్ ఆఫ్ రైస్ ఉంది. ఈ విధంగా ఎక్కడికక్కడ వెరిఫై చేసుకొంటూ, జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది. అందుకుగాను జిల్లా కలెక్టర్లను, జిల్లాల యంత్రాంగాన్ని యాక్టివ్ చేశాం . రాజకీయపార్టీలు ఎవరయినాసరే ,అదే మాదిరిగా ఇంకా ఎవరైన పిటీషన్లు పెట్టినా, ఆ పిటీషన్లంటిన్ని ఎంక్వయిరీ చేయించాం . నేనుఇంతకు మునుపే చెప్పాను. జిల్లాల్లో ఆల్ పార్టీస్ మీటింగ్స్ జరిగాయి. అలాగే రాష్ట్ర స్థాయిలో ఆల్ పార్టీస్ మీటింగ్స్ జరిగాయి. ఆల్ పార్టీస్ మీటింగ్స్‌ల్లో ఎవరు రిప్రజెంటేషన్ ఇచ్చినా , ఇఎస్‌సిఐ ద్వారా కాని, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా గాని వెరిఫై చేయించమన్నాం . జిల్లాల్లోని మొత్తం వర్క్స్ వెరిఫై చేయించాం . నోముల నర్సింహయ్యగారు మాట్లాడుతూ, కలెక్టర్ల నుండి 2917 రిపోర్టులకు గాను ఇంకా 1194 రిపోర్టులకు జిల్లా కలెక్టర్ల దగ్గర నుండి కామెంట్స్‌రావాలి, ఏమి చేశారన్నారు. వివిధ జిల్లా కలెక్టర్లకు 2917 రిపోర్టులు పంపితే, అందులో 1723 కి రిప్లయ్స్ వచ్చాయి, ఇంకా 1194 కి రిప్లయ్స్ రావలసి ఉంది. వాటికి వెంటనే రిప్లయ్స్ పంపించమని ఆదేశించడం జరిగింది. అక్కడ నుండి వచ్చాక, మళ్లీ ఏమి యాక్షన్ తీసుకోవాలో చర్చించి, చర్యలు తీసుకొనేందుకు కమీషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్‌కు వాటిని పంపిస్తాం .

మ. 2.10

ఆ విధంగా ముందుకు పోతున్నాం. ఏదైనా పెద్దలందరూ ఆలోచించుకోవాలి. ఈ స్కీము వల్ల చాలా లాభాలు వచ్చాయి. మనం ఒకటి ఆలోచించుకోవాలి. చరిత్రలో చూస్తే, కరువు వచ్చినపుడు కరువు పనులు చేసుకుంటూ, దానికి శాంక్షన్సు చేసుకుంటూ పోవాలి గానీ, కరువు పోయేక ఆ పనులు చేస్తే ఫలితాలుండవు. కరువు వచ్చేక ఇమీడియెట్‌గా కేంద్రాన్ని డబ్బు అడిగితే, డబ్బు ఇవ్వలేం అన్నారు. అప్పుడు సుప్రీం కోర్టు ఒక అబ్జర్వేషను చేయడం జరిగింది. రాష్ట్రంలో కరువుంది. అవస్థ

పడుతున్నారు. గోడౌన్సులో బియ్యం ఉంది. దీనిని అందుకు ఎందుకు ఉపయోగించుకోకూడదని. అలా ఇచ్చిన అబ్జర్వేనును ఆసరాగా తీసుకుని, అంతకు ముందు ఈ స్కీము ఉంది కనుక, మన రాష్ట్రానికి బియ్యం ఇవ్వమని కేంద్రాన్ని కోరాం.

అయితే చాలామంది అధికారులు ఇంత బియ్యం రావని అన్నారు. మనం 5 లక్షల టన్నులు అడిగితే, 5 లక్షల టన్నులూ ఇవ్వడం, అప్పుడు మన రాష్ట్రంలో తీవ్రంగా కరువు ఉండటం జరిగింది. ఆ కరువును తట్టుకోవాలంటే అన్ని గ్రామాలలోనూ కూడా పనులు జరిగితే గానీ సాధ్యం కాదని, ప్రతి హేబిటేషనులోనూ ఒకటి రెండు పనులు చేసుకోవాలని, పెద్ద ఎత్తున పనులు తీసుకున్నాం. ఎప్పటికప్పుడు మార్పులు తెస్తున్నాం. అవసరమైతే డ్యూరబుల్ ఎసెట్స్ క్రియేట్ చేయాలని, రోడ్సు మురుగు కాల్వలు కట్టే కార్యక్రమాలు పెద్ద ఎత్తున తీసుకున్నాం. నాకెంతో సంతోషంగా ఉంది. ఈరోజు రాష్ట్రంలో చాలా గ్రామాలున్నాయి. చాలా గ్రామాలలో సిమెంటు రోడ్సు వచ్చాయి. 10 శాతం గ్రామాలలో మురుగు కాల్వలు వచ్చాయి. దీనికి 'ఫుడ్ ఫర్ వర్కు' కారణమని తెలియజేసుకుంటున్నాను. దీని వల్ల పెద్ద ఎత్తున పనులు చేసుకోగలుగుతున్నాము. ఈ విషయాన్ని మరచిపోవద్దు.

అంతేకానీ, అపవాదులు వేసి, కావాలని బురద చల్లడం కరెక్టు కాదు. అందరికీ తెలుసు, కాంగ్రెసు ఎమ్మెల్యేలు కూడా పనులు చేయించుకున్నవాళ్లే. చేయించుకోని ఎమ్మెల్యేలు ఎవరూ లేరు, రాజశేఖరరెడ్డి గారితో సహా. ఆయన పెరిఫై చేసుకోవాలి. వారి పొలం వద్దకు ఫుడ్ ఫర్ వర్కులో రోడ్డు వేసుకున్నారు. దానిలో తప్పేం లేదు. వేసుకున్నారా? చాలా సంతోషం.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- ఒక్క నిముషం అధ్యక్షా. పొలం వద్దకు రోడ్డు కాదు, వాటర్ కన్‌సర్వేషను వర్కేదో జరిగింది. నేనింతకు ముందే చెప్పాను. జన్మభూమి పనుల్లో మేము చేసుకున్న పనులు ఎక్కడైనా బాగా జరిగాయి.

కాని ముఖ్యమంత్రి గారూ**!** మేము మా ప్రాంతాలలో గాని, మాకు సంబంధించిన , కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వాళ్ల గాని చేసుకున్న చోట బాగా జరిగాయి జనరల్‌గా. నేను చెప్పాను, మా ఊరిలో జన్మభూమి పనులు బాగా జరిగాయి. కాదనడం లేదు. ఎక్కడైనా మా వాళ్లకు సంబంధించిన పనులవి. సమస్యల్లా తెలుగుదేశం పార్టీ వాళ్లు చేసిన పనులే దోపిడీకి గురయ్యాయి. వారు దోచుకు తిన్నారు. మా వాళ్లు చేసుకున్న పనులు బాగా జరిగాయి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, అందుకని ఈరోజు ఒకటే ఆలోచించుకోవాలి. ప్రభుత్వానికి ఎప్పుడూ ఇది ఒక ఛాలెంజిగా ఉంటుంది. అపోజిషను వారు పనులన్నీ చేసి, మావి మాత్రం బ్రహ్మాండంగా జరిగాయి, మీ పనులు మాత్రం వేరే విధంగా జరిగాయని అంటున్నారు. న్యూస్‌పేపర్లలో వచ్చిన ఆర్టికల్స్ చూస్తే ఈ పథకం అక్రమార్కులకు రాచమార్గంగా మారింది, ఉత్పత్తి అంచనాలు, తప్పుడు లెక్కలు, దొంగ పనులతో అధికారులు, కాంట్రాక్టర్లు ఊళ్లు పంచుకుంటున్నారు, రూపాయి పనికి రెండు రూపాయలు దండుకుంటున్నారు, మిగిలిన సొమ్మును పంచుకోడానికి బేరసారాలు పోటాపోటీలు, నాకింత వ్వాలంటే, నాకింత ఇవ్వాలని, అధికార, ప్రతిపక్ష పార్టీలు ఇదే తంతని కొన్ని జిల్లా పేపర్లలో రాశారు. కొన్ని జిల్లాలలో ఫలానా అని కాకుండా దాదాపు అన్ని పార్టీల నాయకులపై ఈ పనికి ఆహార పథకంలో అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. మీరంత బాగా పని చేస్తే, మొన్న పంచాయతీ ఎలక్షన్లలో మీ ఎమ్మెల్యేలున్న చోట్ల చాలా మైనస్ వచ్చింది. దీనిని కూడా మరిచిపోవద్దు. మీకంటే తెలుగుదేశం పార్టీపై నూటికి నూరు శాతం ప్రజలు నమ్మకం పెట్టుకున్నారు. మీరు అధికారంలో ఉన్నపుడు ఎన్ని ఆరోపణలు వచ్చాయో, ఎన్ని కుంభకోణాలు సాక్షాత్తూ ముఖ్యమంత్రులు, మంత్రులు ఇన్‌వాల్వు అయినవి ఉన్నాయో , మీరెన్నిసార్లు మాట్లాడేరో, మీ పార్టీలోనే మీరెన్ని ఆరోపణలు చేశారో ఎవరూ మరిచిపోలేరు రాజశేఖరరెడ్డి గారూ! అందుకని, కొంతవరకైనా మేము చేస్తున్నామని, నీతీ నిజాయితీ ఉందని మమ్మల్ని ఇక్కడ కూర్చోబెట్టారు. అందుకని నేనొకటే చెబుతున్నాను. ఎప్పుడు పేపర్లలో ఆర్టికల్సు వచ్చినా, నాకు కంప్లయింట్సు వచ్చినా, 'ఏస్కీ' (ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) నుంచి వచ్చినా, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు ద్వారా వచ్చినా ఎంక్వయిరీ చేయిస్తున్నాను. ఈ హౌసులో నేను కోరుతున్నాను. ఫలానా చోట అవినీతి జరిగింది అని ఇవ్వగలిగితే

తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదు. ఎన్నోసార్లు మీరు వీడియో కాన్ఫరెన్సులు చూశారు. నేనెంతో ఆవేదనతో చెప్పాను. ఈరోజు ఈ స్కీము కరువు కోసం, పేద ప్రజల కోసం తెచ్చాం. గ్రామీణ ప్రాంతాల కోసం తెచ్చాం. దీనిని సద్వినియోగం చేసుకోవాలి. నేను కడకు, జిల్లాలో ఉండే అధికారులను కూడా వదిలిపెట్టడం లేదు. ఎప్పటికప్పుడు ఈ స్కీమును స్ట్రీంలైన్ చేస్తున్నాం. నేను పదిహేను రోజుల కొకసారి వీడియో కాన్ఫరెన్సు తీసుకుంటున్నాను. ఎప్పటికప్పుడు న్యూస్ పేపర్లలో వచ్చిన ఆరోపణలు, 'ఏస్కీ' రిపోర్ట్సు అన్నీ కూడా చూస్తున్నాం. ఈరోజు కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీస్ లో ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ ఎలాంటి అవకతవకలూ జరగకుండా స్ట్రీం లైన్ చేస్తున్నాం.

ఈరోజు రామకృష్ణారెడ్డి గారు, ఇంకా కొందరు చెప్పారు. పోయిన సంవత్సరం రాష్ట్రంలో కరువు లేదనే విధంగా, ఉత్పత్తి వచ్చినదన్న విధంగా, ఖరీఫ్‌లో రబీలో బియ్యం తీసుకున్న విధంగా మాట్లాడేరు. వాటి ప్రకారం చూస్తే రబీలో 46.6 లక్షల టన్నులు తీసుకున్నాం. ఖరీఫ్‌లో మొత్తం 50 లక్షల టన్నులు మనం తీసుకున్నాం. రెండూ కలుపుకుంటే బియ్యం వరకూ 61.6 లక్షల టన్నుల బియ్యం తీసుకున్నాం.

ఈరోజు రాష్ట్రంలో రైతు అవస్థ పడుతున్నాడు. ఏ రైస్ ఉన్నప్పటికీ తీసుకుంటున్నాం. ప్రొక్యూర్‌మెంటు లోపం లేదు. 100 శాతం ప్రొక్యూర్‌మెంటు చేశాం. ఎక్కడా ఇబ్బంది లేకుండా రైతును ఆదుకున్నాం. ఆ విధంగా ముందుకు పోయాం.

ఒవైసీ గారన్నారు. పిడిఎస్‌కి నార్మల్ ప్రొక్యూర్‌మెంటు తగ్గిందా అని. నార్మల్‌గా అయితే నెలకు 1లక్షా 60 వేల టన్నులుండేది. ఈరోజు 1.45 లక్షల టన్నులు అయింది. 90 శాతం పిడిఎస్ సీజ్ అయింది. అయితే 10 శాతం తగ్గింది. పిడిఎస్‌లో 20 కేజీలు ఒక కుటుంబానికి ఇస్తున్నాం. మిగిలిన రైస్ బయట కొనుక్కునేవారు. అలా కొనుక్కోకుండా ఫుడ్ ఫర్ వర్క్ కొంతవరకూ ఉపయోగపడింది. ఇదే కాకుండా ఈరోజు కరీంనగరు విషయం చెప్పారు. కొంతవరకూ రైస్ లేట్‌గా ఇచ్చారన్నారు. దానికోసం చూస్తే మనకి రెగ్యులర్ మెకానిజం ఆఫీసర్సు ఉన్నారు. ఒకేసారి 3 వేల కోట్ల విలువ గల బియ్యం తెచ్చి, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ఇంకో డిపార్టుమెంటు ఈ డిపార్టుమెంటులో పని చేయమన్నాం. ఆ విధంగా ఎస్టిమేట్సు తయారుచేయమన్నాం. డిస్ట్రిబ్యూషను పెట్టాం. కొంతవరకూ దాని వల్ల లేట్ అయింది. అయితే పే చేశాం. ఈరోజు 'ఏస్కీ' నుంచి గానీ, వేరే కంప్లయింట్సు గానీ వస్తే 100 శాతం కరెక్టు చేసుకుని ముందుకు పోతున్నాం.

చాలామంది సజెషన్సు ఇచ్చారు. రామకృష్ణారెడ్డి గారు అన్నారు రోడ్సు వేశాం కొత్తగా, వాటికి కన్సాలిడేషను లేకపోతే ప్రమాదం వస్తుందని. జిల్లాలలో పంచాయతీరాజ్ చేసినవి గాని, మిగిలిన ఎంఎన్‌డి గాని, డబ్బు ఖర్చు చేసినవి, గ్రావెల్ వెయ్యడం వంటివి అన్నీ మొత్తం పెట్టించాం. అదే మాదిరిగా ' గ్రామీణ సడక్ యోజన' లో కూడా రైస్ ఉంది. ఆ రైస్‌ని యాడ్ చేయలేం. టోటల్‌గా ఆలోచిస్తే ఈ స్కీం ఎవాల్వు చేసుకున్నది కేంద్రప్రభుత్వ నిధులతో గాని, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గాని, స్థానిక సంస్థల డబ్బు గానీ ఈ మూడింటినీ కలిపి మెటీరియల్ కాంపొనెంటు డబ్బు ఖర్చు చేసి, లేబరు కాంపొనెంటు రైస్ ఇవ్వమన్నాం. అన్నింటినీ కలుపుకున్నప్పటికీ పూర్తిగా ఖర్చు పెట్టలేమని మళ్లీ కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 5 కేజీ రూ.30 గాని, 8 కేజీలు రూ.10 గానీ, అలాగే 10 కేజీలు 100 శాతం ఫుడ్ ఫర్ వర్క్ కింద తెచ్చాం. ఈ విధంగా చాలా పనులు పూర్తి అయ్యాయి.
మ . 2 . 20

ఒక పక్క ఆస్థులను క్రియేట్ చేసుకుంటూ, మరొకవైపు చాలామందికి ఉపాధి కల్పిస్తున్నాము . మైగ్రేషన్ పూర్తిగా ఆపాము . అన్ని గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి . చాలా మంది పనులు చేసుకున్నారు . కరువు వచ్చి మెట్ట ప్రాంతాలలో పూర్తిగా నష్టపోయాము . పోయిన సంవత్సరం కంటే అగ్రికల్చర్ మైనస్ 10 శాతం గ్రోత్‌లో వున్నాము . 30 లక్షల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు తక్కువ ఉత్పత్తి కావడం జరిగింది . ఖరీఫ్ మెట్టప్రాంతాలలో పూర్తిగా పోయింది .

రబీకి కొంతవరకు కరంటు ఇచ్చి కాపాడుకున్నాము . వరి కూడా రివర్స్ ఉన్నచోట, ప్రాజెక్టు ఏరియాలలో, చెరువులలో కూడా నీళ్లు రాలేదు . బావుల ఏరియాలలో వచ్చింది . మెట్టపైరు పూర్తిగా పోయాయి కాబట్టి ఉపాధి కోల్పోయాము . ఈ సంవత్సరం కూడా ఇదే పరిస్థితిలో వున్నాము . ఇప్పటికి కూడా సీజన్ స్టార్ట్ కాలేదు . మెట్టపంటలు వేసుకోలేకపోయాము . రాష్ట్రం మొత్తం అన్ని మండలాల్లో మాత్రమే కాకుండా, దేశం మొత్తం మీద కరువు తీవ్రంగా ఉంది .

ఒవైసీగారు గుజరాత్ గురించి చెప్పారు . గుజరాత్ విషయంలో తెలుగుదేశం పార్టీ స్పందించింది . ఈ విధంగా బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలి . మేము ఈరోజు, ఏరోజు ఆ విధంగానే వున్నాము . సెక్యులరిజం కాపాడడానికి ముందుకు పోతున్నాము. ఆయన మంచి వ్యక్తి . భారతదేశ రాష్ట్రపతిగా అబ్దుల్ కలాంగారిని సమర్థించని పరిస్థితి ఉంటే మీరు సెక్యులరిజం గురించి మాట్లాడుతారు . ఆయన మంచి ఎమినెంట్ సైంటిస్ట్‌ను నిలబెడితే ఆయనకు మర్యాద ఇవ్వకుండా ఆయనను సమర్థించని మీరు సెక్యులరిజం గురించి మాట్లాడుతున్నారంటే మీ గురించి ప్రజలే ఆలోచించాలి . తెలుగుదేశం పార్టీ ఆయనను ప్రతిపాదించింది . ప్రధానమంత్రి ఒప్పుకున్నారు . రాష్ట్రపతి ఆమోదించారు . పెద్దలు కలాంగారు కావాలని మేము అంటే, ఎన్ డి ఏ ఒప్పుకుంది . మైనారిటీ పార్టీగా వున్న మీరు హృదయపూర్వకంగా సహకరించని పరిస్థితి ఉంటే ఎవరు ఏమిటనేది ప్రజలే నిర్ణయిస్తారు . మీ ఇష్టప్రకారం మాట్లాడుతూ, మేము చెప్పిందే జరగాలి అనేది కరక్టు కాదు .

SRI ASADUDDIN OWAISI: What about Narendra Modi? You forgot secularism. Why do you say about Abdul Kalam?

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఈ రోజు నోముల నర్సింహయ్య గారు అందరినీ ఇన్‌వాల్వ్ చేశారు గానీ , ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్‌ను ఇన్‌వాల్వ్ చేయలేదు . ప్రతిరోజూ ఇన్‌వాల్వ్ చేస్తున్నారు . తప్పులు చేస్తే యాక్షన్ తీసుకుంటున్నాము . ఎం ఎల్ ఏ కావచ్చు, జడ్‌పిటిసి ,ఎం పిటిసి ఛైర్మన్లు కావచ్చు, సర్పంచి కావచ్చు అందరినీ ఇన్‌వాల్వ్ చేసి ఈ పనులు చేస్తున్నాము . ఆ రోజు డబ్బులు తెచ్చాము . మళ్లీ ఇప్పుడు ఎన్‌డిఏ గవర్నమెంట్ దగ్గర నుండి డబ్బులు తెస్తున్నాము . అభివృద్ధి చేస్తున్నాము . రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, వారు అధికారంలో ఉండగా ఈ విధంగా పనిచేసి ఉంటే భారతదేశంలో ఆంధ్రరాష్ట్రం మొదటిస్థానంలో ఉండేది . ఏ రోజు కూడా రాజకీయాల కోసం ఢిల్లీ ఏమిచెబితే అది చేశారు తప్ప , రాష్ట్ర ప్రయోజనాలు గుర్తుంచుకోలేదు, రాష్ట్రానికి న్యాయం చేయలేదు . రాష్ట్రం రెండుసార్లు ప్రధానమంత్రిని రిప్రజెంట్ చేసినా, రాష్ట్రానికి చెందినవ్యక్తి ప్రధానమంత్రిగా వున్నా కాంగ్రెస్ ఒరగబెట్టింది ఏమీలేదు . కుప్పం నియోజకవర్గం గురించి చెప్పారు . నర్సింహయ్యగారూ, అక్కడ పనులు ఎట్లా జరుగుతున్నాయో ఒకసారి చూడండి . తరువాత మాట్లాడుతాము . ఎవరో చెప్పింది కాదు . ఏమేమి పనులు ఎంత పకడ్బందిగా జరుగుతున్నాయో ఒకసారి చూడండి . రాజశేఖర రెడ్డిగారి మాదిరిగా నేను మాత్రమే బాగా పని చేస్తున్నాను . ఇంకొకరు ఏమీ చేయడంలేదు అని చెప్పడంలేదు . కుప్పంలో కూడా మంచి పనులు జరిగాయని తెలియజేస్తున్నాను .

పాపారావుగారు చెప్పింది, ఎడిషనల్‌గా రైస్ కావాలని అన్నారు . ఇంకా ఫుడ్ ఫర్ వర్క్ మీద ఇస్తే ఎడిషనల్ రైస్ వస్తుంది తప్ప అప్పటివరకు సాధ్యం కాదు . మీరు చెప్పినట్లుగా కొంత రైస్ ఎక్కడయినా దుర్వినియోగం జరిగితే, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము . మొట్టమొదట ఒకటి రెండుచోట్ల జరిగింది . అది రిపోర్టు వస్తూనే దుర్వినియోగం చేసినమేరకు కట్ చేయమని చెప్పాము . ఆ విధంగా ఫరంగా యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది . ఈ రోజు ఒకటి గుర్తుంచుకోవాలి . అనేకసార్లు చెప్పాను . ఇంటో ఎలుక ఉందని ఇల్లు తగులబెట్టుకోవడం అంత అవివేకం ఈ ప్రపంచంలో ఇంకొకటి ఉండదు . ఇంట్లో ఎలుక ఉంటే ఎలుకను పట్టుకోవాలి గాని తగులబెట్టే పరిస్థితి ఈరోజు కాంగ్రెస్‌పార్టీదని తెలియజేస్తున్నాను . సమాజంలో మంచి, చెడు ఉంటాయి . ఈ రోజు మీరు చెప్పినవారంతా దేవతలు కాదు . ఇంకొకరు చెడ్డవారు కాదు . అక్కడక్కడా డెప్యూటేషన్ ఉంది . కొంతమంది కావాలని చేసిన మాట వాస్తవం . కొంతమంది

లాలూచీతో, ఎక్కువ ఆశతో చేసి ఉంటే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు . మనం ఆలోచించాల్సింది ఒకటి ఉంది . స్వార్థపరులు అధికార యంత్రాంగంలో వున్నారు, రైస్ మిల్లర్లలో వున్నారు . ఫేర్ ప్రైస్ షాపులలో వున్నారు, ప్రజా ప్రతినిధులలో వున్నారు, పార్టీ కార్యకర్తలలో ఉన్నారు . వారిపై యాక్షన్ తీసుకోవలసిన అవసరం ఉంది . ఆ విధంగా రాజకీయాలకు అతీతంగా యాక్షన్ తీసుకుంటున్నాము . వేరే రాష్ట్రప్రభుత్వాలు ఈవిధంగా యాక్షన్ తీసుకోవడంలేదు . నేను ఈ హౌస్‌లో ఉండే మీకు విజ్ఞప్తి చేస్తున్నాను . దీనికి సంబంధించి సమాచారం ఇంటర్నెట్‌లో ఉంది . మీరు కూడా తీసుకోండి . కావాలంటే ఫ్లాపీలు పంపుతాము . మీ నియోజక వర్గాలలో సమాచారం కూడా అందులో ఉంది . మీ నియోజకవర్గాలలో ఎక్కడ అన్యాయం జరిగినా, లిస్ట్ ఇవ్వండి, తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను, వారిని వదిలిపెట్టే పరిస్థితి లేదు . ఇప్పటికి 7, 8 నెలలుగా వెరిఫై చేస్తున్నది, కొంతమంది సిబి ఐ అంటున్నారు, ఇంకొకవైపు హౌస్‌కమిటీ వేయమంటునానరు . ఏమి చేస్తారు . కమిటీ వేసి లేనిపోని అపవాదు క్రియేట్ చేయడం తప్ప జరిగేది ఏమీ లేదు . మీ నియోజకవర్గాలలో ఎక్కడ అవినీతి జరిగిందో లిస్ట్ ఇస్తే తప్పకుండా చర్య తీసుకుంటానని హామీ ఇస్తున్నాము . తీసుకోకపోతే మళ్లీ ఈ హౌస్‌లో అడగండి . ఆ విధంగా ముందుకు పోదాము గానీ లేనిపోని సమస్యలు లేవదీస్తే రాబోయేరోజుల్లో ఆంధ్రరాష్ట్రంలో ఏదో జరిగిందనే ఇంప్రెషన్ క్రియేట్ చేయాలని కాంగ్రెస్‌పార్టీ ఆలోచిస్తే మీకే నష్టం, రాష్ట్రానికి నష్టం . రాష్ట్రానికి నష్టం వస్తే తెలుగుదేశం ప్రభుత్వం చూస్తూ వూరుకోదు . బిజెపి సభ్యులు చెప్పారు . మళ్లీ తీర్మానం పెట్టించి, మళ్లీ మాట్లాడుకుని రైస్ తెచ్చుకుందామని, కనీసం అలాంటి ఆలోచన కాంగ్రెస్‌వారికి లేకుండా వారే రాష్ట్రప్రభుత్వాలను రెచ్చగొట్టే పరిస్థితికి వస్తున్నారంటే నేనేమి చెప్పాలి ? అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను . రోశయ్యగారు ఈ హౌస్‌లో లేని వ్యక్తి . ఆయనను అవమానించారని ఒవైసీగారు మాట్లాడడం జరిగింది . రాష్ట్రప్రయోజనాలు దెబ్బతీసే పరిస్థితిలో ఒక వ్యక్తి వేరే రాష్ట్రాలకు లెటరురాసి రెచ్చగొట్టే పరిస్థితి తెచ్చి, మనకు అన్యాయం చేసే పరిస్థితి వచ్చినప్పుడు కనీసం ఆలోచించే పరిస్థితి లేకుండా ... లెటరు పెట్టాము, లెటరు గురించే మాట్లాడుతున్నాము . కనీసం కాంగ్రెస్ పార్టీ ఆలోచించుకోవాలి . అలాంటివ్యక్తిని అధికార ప్రతినిధిగా పెట్టుకోవాలో, వద్దో కాంగ్రెస్‌పార్టీ నిర్ణయించుకోవలసిన అవసరం ఉంది . అలాంటి వ్యక్తి అధికార ప్రతినిధిగా ఉంటే ప్రజలు ఏమిచేయాలో వారే నిర్ణయించుకుంటారు . అది కాంగ్రెస్‌పార్టీవారికే వదిలిపెడుతున్నాను . ఇప్పటికైనా సరే సిబి ఐ ఎంక్వయిరీ గానీ, హౌస్‌కమిటీ వలనగాన లాభం లేదు . మీరు సమాచారం ఇవ్వండి . మళ్లీ రిప్లయి ఇస్తాను . ఎక్కడ అన్యాయం జరిగినా దానిపై చర్య తీసుకుంటాను . ఇందులో ఎంత పెద్దవారిసైనా సరే వదిలిపెట్టే సమస్య లేదని ఈ హౌస్ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను . రాష్ట్ర ప్రజలయినా సరే, ఈ కార్యక్రమం మీద అవినీతి జరిగిందని ప్రభుత్వదృష్టికి తెస్తే తప్పకుండా చర్య తీసుకుంటామని హామీ ఇస్తున్నాను .

దీనిపై రాష్ట్రప్రజలు ఆలోచించవలసిన అవసరం ఉంది . ఇది ఒక అవకాశం . కరువు ఉంది . కరువు అవకాశం తీసుకుని చాలా పనులు పరిష్కరించుకుందాము . ఉపాధి కల్పించుకుందాము . కనీసం తినడానికి తిండి ఇవ్వగలుగుతాము . ఈ విషయం గుర్తు పెట్టుకుని పూర్తిగా అప్రమత్తంగా ఉండి, ప్రజలు చైతన్యవంతులై ఈ కార్యక్రమం కాపాడుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను . ఆ విధంగా ముందుకు పోవాలని కోరుకుంటున్నాను.

## ప్రభుత్వ తీర్మానము

### పనికి ఆహార కార్యక్రమాన్ని రాష్ట్రంలో యింకా కొనసాగించాలని కేంద్రాన్ని కోరుతూ

శ్రీ చంద్రబాబునాయుడుః ఈ హౌస్‌లో అందరూ ఆలోచించి, ఈ తీర్మానం యునానిమస్‌గా పాస్ చేయాలని కోరుకుంటూ,

I beg to move:

"That this House unanimously resolves while thanking the Government of India for the allocation of 31.50 lakh tonnes of rice under Food for Work Programme to request the Government of India to continue further Food for Work Programme in the State in view of the prevailing drought conditions in the State."

CHAIRMAN: Motion moved.

మ. 2.30

(అంతరాయం )

CHAIRMAN: Those who are for the motion,.............

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఆయన తీర్మానం ప్రవేశ పెట్టారు. మేము దాని గురించి ఏమీ మాట్లాడ లేదు. ఇంతలోనే మీరు 'హౌజ్ ఈజ్ ఎడ్జర్న్డ్ ' అని అంటారా, ఇదెక్కడి పద్ధతి ? 'పనికి ఆహార పథకం' కార్యక్రమానికి సంబంధించి ఇది కొనసాగించాలని ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

CHAIRMAN: Why do you want to go back to the discussion?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ఉండండి అధ్యక్షా, నన్ను పూర్తి చెయ్యనివ్వండి. మీకెందుకు అంత అసహనం ? నేను చెప్పేది పూర్తిగా వినండి. ఆయన గారు చెప్పేది పూర్తిగా విన్నారు. అందులో సగమైనా మీరు వినండి. మీకెందుకు అంత అసహనం అంటున్నాను.

CHAIRMAN: We have to meet again at 4.30 p.m.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాము. ఇది మొదటిసారి కూడా కాదు. ఇంతకు ముందు 'పనికి ఆహార పథకం' కార్యక్రమానికి సంబంధించి, కొనసాగించమని ప్రభుత్వం ఎప్పుడు ముందుకు వచ్చినా బలపరిచాము. తప్పనిసరిగా ఈ కార్యక్రమాన్ని కన్‌స్ట్రక్టివ్‌గా బలపరచడంలో ఎప్పుడూ వెనుకకు పోలేదు. ఇంతకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగా, శ్రీమతి ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రిగా వున్నపుడు ప్రవేశపెట్టిన పథకం ఇది. మేము ఏ ఒక్క రోజూ కూడా వెనుకకు పోలేదు. ఆ రోజూ బలపరిచాము, ఈ రోజూ బలపరుస్తున్నాము.

బీద ప్రజలకు మేలు జరిగే ఇటువంటి కార్యక్రమాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అధ్యక్షా. ఈవాళ ఏ కార్యక్రమాన్నైనా చేస్తున్నారంటే, అది కాంగ్రెస్ పార్టీని కాపీ కొట్టినదే తప్ప వేరే కొత్తగా చేసింది ఏమీ లేదు. చంద్రబాబు నాయుడు గారు 'పనికి ఆహార పథకం' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా వుండేవారు కూడా. కాదా ? చెప్పమనండి ఆయన్ని. మరచిపోయారేమో మరి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 33 శాతం రక్తం మీలో లేదా? వుందండీ. అప్పుడప్పుడు మరచిపోతూ వుంటారు. ఆ రక్తం వుంది కాబట్టే మీరు ఎంతో కొంత పని చేయగలుగుతున్నారు. పూర్తిగా తెలుగు దేశం పార్టీకి సంబంధించిందే అయి వుంటే, ఈ పాటికి పూర్తిగా కుళ్లిపోయి వుండేది.

నేను అందుకనే మనవి చేస్తున్నాను. పథకానికి సంబంధించి ఈ రాష్ట్రానికి ఇంకా ఎక్కువగా రావాలి. మాటిమాటికీ రోశయ్య గారు వ్రాసిన ఉత్తరం గురించి మాట్లాడుతున్నారు. రోశయ్య గారు చాలా స్పెసిఫిక్‌గా చెప్పారు. పేద ప్రజలకు మేలు జరిగే విధంగా ఈ కార్యక్రమం జరగాలని అన్నారు. ఇది ''ఫుడ్ ఫర్ తెలుగుదేశం పార్టీ వర్కర్స్'' కార్యక్రమంగా కాకూడదని అన్నారు తప్ప మరొకటి కాదు. ఆయన మా పార్టీకి సంబంధించిన అఫిషియల్ స్పోక్స్‌మన్ కాబట్టి ఇటువంటి మంచి కార్యక్రమాన్ని మీ రాష్ట్ర ప్రజలకు మేలు జరిగేటట్లు చేసుకోమని అన్నారు. ఈ రాష్ట్రంలో మటుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మేలు జరిగేటట్లు వుందని అన్నారు తప్ప మరొక ఉద్దేశ్యంతో అనలేదు. మరొకసారి I want to make the records straight. ముఖ్యమంత్రి గారు అన్నారు, మా పార్టీ అధికారంలో వున్నపుడు, మా పార్టీకి సంబంధించిన మంత్రులనూ, ముఖ్యమంత్రులనూ నేను విమర్శించానని అన్నారు. అధ్యక్షా, నేను ఆ రోజూ, ఈ రోజూ, మరొక రోజూ కూడా ఖచ్చితంగా చెబుతాను. అవినీతి ఎక్కడ వున్నా మా పార్టీలో వున్నా, మీ పార్టీలో వున్నా, విమర్శించడంలో నా కంటే ముందు ఎవరూ వుండరని మనవి చేస్తున్నాను. ఈవాళ

మీ పార్టీలో అవినీతి జరుగుతోందని మీరే ఒప్పుకుంటున్నారు. 100 పనులను ర్యాండమ్ శాంపుల్‌లో వెరిఫై చేస్తే అందులో 10 పనులలో అవకతవకలు వున్నాయని మీరే ఒప్పుకున్నారు.

CHAIRMAN: Rajasekhar Reddy Garu, let us not go back to the discussion.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇది ప్రొటెస్ట్. మొత్తం మీద దాదాపు 3 లక్షల పై చిలుకు పనులను తీసుకుంటే, అందులో కేవలం 10 శాతం అంటే దాదాపు 30,000 పనులు మటుకు ర్యాండమ్‌లో వెరిఫై చేయిస్తే, అందులో 3,000 పై చిలుకు పనులలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారు కాబట్టి ఇది మొత్తం రు.3,000 కోట్లకు సంబంధించిన విషయం. ఇందులో పెద్దఎత్తున అవినీతి జరిగింది. ఇంత పెద్ద ఎత్తున అవినీతి జరిగినపుడు దీనికి సంబంధించి ఎంక్వైరీ సి.బి.ఐ. లాంటి ఏజన్సీతో చేయించేందుకు ఒక మంచి మెషినరీని ఏర్పాటు చేసి, మొత్తం మీద ఎంత అవినీతి జరిగింది, అందుకు ఎవరెవరు బాధ్యులు అనే విషయాన్ని తేల్చేందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం లేదు.

మాటిమాటికీ పారదర్శకత, పారదర్శకత అని మాటలు చెబుతూ, కేవలం తెలుగుదేశం పార్టీ వారికి దోచిపెట్టే కార్యక్రమానికి నిరసనగా, సెవెంత్ ఫిబ్రవరి నాడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను కూడా లెక్క చెయ్యకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, వాటికి సంబంధించిన అధికారాలను కాలరాసే కార్యక్రమాలు – నీరు–మీరు కాని, జన్మభూమి కార్యక్రమాలు కాని, పనికి ఆహార పథకం కార్యక్రమం కాని, ఇలా ప్రతి పథకంలోనూ, ఏదో ఒక విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దోచుకు తినే విధంగా మీరు చేస్తున్న వ్యవహారానికి నిరసనగా, కాంగ్రెస్ శాసన సభా పక్షం వాకౌట్ చేస్తోంది.

( కాంగ్రెస్ సభ్యులు వాకౌట్ చేసారు )

SRI ASADUDDIN OWAISI: Speaker Sir, during my clarification, I had asked a very specific question. Out of 5.79 lakh works sanctioned, 10% inspections were carried out. Even in the 10% inspection of works, it was found that there was a fraud of 10%. Rs. 3,000 crores worth works have been sanctioned for 31 lakh metric tonnes. If 10% fraud is there, it comes to between Rs.300 - 500 crores. It is a huge amount.

CHAIRMAN:Let us not go into calculations. It has already been mentioned.

SRI ASADUDDIN OWAISI: I am registering my protest. Let me put forward as to why our party is registering protest.

Speaker Sir, we have asked for a House Committee. Unfortunately, the Government has not agreed for it. Secondly, the Hon'ble Chief Minister has made some remarks on our party. My only suggestion is that let them take credit for Abdul Kalam. Let them also take credit for removing Narendra Modi. Who is stopping them? Why are they afraid of it? It is easy for Abdul Kalam to become the President. But it is very hard for a widow in Gujarat to get justice. Where is the humanitarian ground?

As the Government has not come forward to our demand for the constitution of a House Committee, out party is staging a walk-out. I would request the Hon'ble Chief Minister to go to Gujarat. They might get 30 lakh metric tonnes of rice.

( Members belonging to MIM Party staged a walk-out.)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏ పార్టీ వారూ ఫిర్యాదు చేయలేదని చెప్పారు. జనవరి 29 నాడు రాష్ట్ర స్థాయిలో అఖిల పక్ష పార్టీలను పిలిచిన రోజున 17 జిల్లాలలో, 180 కేంద్రాలలో జరిగిన వాటికి సంబంధించి అన్ని వివరాలతో సహా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఈ జరిగిన అవకతవకలకు సంబంధంచి కనీసం సమాచారం వచ్చినట్లుగా కూడా లేదు.

రోజూ అన్ని సారా మీటర్లు మొత్తం రెవ్యూ చేసే ముఖ్యమంత్రిగారి ప్రభుత్వంలో ఇంకా 1000 పైచిలుకు అవకతవకలకు సంబంధించి సమాచారం రాలేదు. పథకం కొనసాగించడానికి మేము అభ్యంతర పెట్టడం లేదు. దానిని హర్షిస్తున్నాము కూడా. కాని అవకతవకలను సరిచేసి తగిన విధంగా కార్యక్రమాన్ని అమలు చేయడం లేదు. మేము నిన్న చూసాము. మా దగ్గర శాలిగౌరారం మండలం, వల్లూరులో కూలీలు పనిచేస్తామంటే, కూలీ రు.50 ఇవ్వమంటే, ఇవ్వనని చెప్పి యంత్రంతో పనిచేయించుకున్న పరిస్థితి వుంది. కూలీలందరూ అన్నమో రామచంద్రా అని అంటున్నారు. ఈ విధానాలకు నిరసనగా, ముఖ్యమంత్రిగారు మాటలు చెబుతున్నారు కాని, తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదు కాబట్టి అందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

CHAIRMAN: Wait, wait, Narsimhaiah Garu, do not walk out. మీరు ఈ రిజల్యూషన్‌ను సపోర్ట్ చేస్తున్నారా, వ్యతిరేకిస్తున్నారా?

శ్రీ నోముల నర్సింహయ్య : తీర్మానాన్ని కొనసాగించవలసిందేనని నేను చెప్పాను. కాని ఇప్పుడు వున్న పరిస్థితులలో దొంగలకు మేత పెట్టకుండా తగిన విధంగా పటిష్టమైన చర్యలు తీసుకోనందుకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

**( సి.పి.ఐ.- ఎం. పార్టీ సభ్యులు వాకౌట్ చేసారు )**

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భారతీయ జనతా పార్టీ లెజిస్లేచర్ పార్టీ బలపరుస్తోంది. అదే సందర్భంలో ఈ రోజు జరిగిన చర్చలో, సభ్యులు అనేక మంది వ్యక్తపరచిన విధంగా ఎటువంటి అవకతవకలు జరగకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మ.2.40

ఆల్ పార్టీ మీటింగ్‌ని కండక్ట్ చేసినప్పుడు, ఆ సమావేశానికి ఏ ఏ పార్టీలు వచ్చి, ఏ ఏ సజెషన్స్ చేస్తాయో వాటిని పేపర్ వారికి తెలియజేస్తే, అప్పుడు ఆయా విషయాలు బయటకు రావడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

SRI Y.RAMKRISHNUDU: Sir, I need a technical clarification in this regard. రాజశేఖరరెడ్డి గారి రోల్ చూస్తూ ఉంటే, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన తీర్మానానికి అభ్యంతరం లేదని, సపోర్టు చేస్తున్నామని చెప్పి వాకౌట్ చేశారు. అప్పటికే తీర్మానము ప్రవేశపెట్టడం జరిగింది. కానీ ఓటింగ్ ఇంకా జరగలేదు. ఇప్పుడు బి.జె.పి. పార్టీ వారు తప్ప మిగిలిన ప్రతిపక్ష పార్టీల నాయకులు సభ నుండి వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు ఓటింగ్ జరిగినప్పుడు, వారు ఓటింగ్‌లో పాల్గొంటారో లేదో తెలియదు. ఓటింగ్‌లో పాల్గొనకపోతే వారి పరిస్థితి ఏమిటి ? వారు ఎక్కడున్నట్లో తెలియజేయాలి.

CHAIRMAN: Now, the question is:

" That this House unanimously resolves while thanking the Government of India for the allocation of 31.50 lakh tonnes of rice under food for work programme, to request the Government of India to continue further food for work programme in the State in view of the prevailing drought conditions in the State."

(PAUSE)

The Resolution was adopted.

CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 p.m. today.

(Then the House adjourned at 2.42 p.m. to meet again at 4.30 p.m. on the same day)

(The House reassembled at 4.30 P.M with the Hon'ble Deputy Speaker in the Chair.)

## చట్టబద్ధ తీర్మానము

### 1.2002, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్స్ ఆర్డినెన్స్‌ను నిరాకరిస్తూ

SRI K.R. SURESH REDDY: Sir, I beg to move:

> "That this House disapproves the Andhra Pradesh Industrial Single Window Clearance Ordinance, 2002 (A.P. Ordinance No. 6 of 2002) promulgated by the Governor on the 21st June, 2002."

MR. DEPUTY SPEAKER: Statutory Resolution moved.

## ప్రభుత్వ బిల్లు

### 1.2002, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సింగిల్ విండో క్లియరెన్సు బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 9/2002)

SRI K. VIDYADHAR RAO: Sir, I beg to move:

> "That the Andhra Pradesh Industrial Single Window Clearance Bill, 2002 be taken into consideration."

MR. DEPUTY SPEAKER: Motion moved. Discussion on consideration of the Bill and Statutory Resolution together.

(Interruptions)

SRI K. VIDYADHAR RAO: We can take both together. Yes. I will give the salient features. You are talking on the Ordinance. I will tell the salient features. There is a suggestion from the Hon'ble Minister for Legislative Affairs. If they want I will give the salient features. If they are well versed with it I have no objection.

SRI K.R. SURESH REDDY: Sir, let the Hon'ble Minister explain the salient features.

SRI K. VIDYADHAR RAO: Sir, this Single Window was introduced first by means of an ordinance because the House was not in Session. Now, it has been replaced by a Bill. The reason for introducing the Single Window Bill is that initially we had a CDCC wherein the industrialists who wanted to register they could register with CDCC and then get clearances. But, unfortunately, when I took over as the Minister for Industries and made a study through a professional group about it, it was found that 10% of the industries are only registered in the State going through the Single Window Cell. We analysed the reasons why they are not going through the Single Window Cell. We found it difficult to monitor also the clearances that are being given through so many channels. Delay was occurring. There was a hindrance to the investment that was coming to the State and the industrialists who wanted to establish industries in the State were being harassed. Therefore, we felt it necessary to give the clearances at one level. In consultation with both the FAPCI and other industrial organizations and after inter-action with a number of industrialists we thought that if this Single Window registration is made a compulsory thing by way of a legislation we can plug a lot of loop-holes and proper monitoring could be done and clearances could, also, be given at an early date so that the industrialists need not go to a number of departments for getting eir clearances. In fact, there is a saying. From this single window if you get we can see 95 other windows. This is a popular saying going around. It was decided to replace with Single Window Clearance Cell.

In this Single Window it is decided to appoint a nodal agency which would form Secretariat for taking applications. The intention of the Single Window Clearance Cell is that all industrialists - whoever wants to establish industries in the State of Andhra Pradesh will register with Single Window Clearance Cell. At a particular level, by notification we have notified upto one crore rupees investment there will be a District Industries Centre - a single window at the district level, which would be known as District level committee. Any investment above one crore rupees would be registered at the State Industries Centre, which would be known as the State level committee. These two committees are formed by notification viz., one at the district level headed by the District Collector with eight other members and the other at the State level headed by the Commissioner of Industries with ten other members. When an application is registered with the nodal agency the communication is sent to various departments. Here, it has to be clearly seen that application of mind by various departments is not deprived. All the applications will be referred to the respective departments. But, time limit is prescribed. The time limit is again notified through Government notification that within specified time limit the concerned departments are supposed to give clearances. In case there are objections they can raise objections also. Such objections can be raised only once. Then, the nodal agency will monitor to see that the applications received are sent to the departments and the sanction given is communicated to the industrialists. There is also deemed approval clause involved in it for certain departments where the safety of the industries is concerned. Where the safety of the industrial worker is there those departments are not invoking deemed approval clause. But, definite time frame is fixed. Now, this time frame is fixed or deemed approval clause is invoked in cases, which are bound by the State level acts and not Central acts. But, even in the case of Central acts after an understanding with the concerned departments we have fixed a time-limit and the nodal agency has been vested with the authority to monitor to see that the clearances are given within the time specified. As far as the clause of allowing deemed approval is concerned those register are to give self-certification also. Whenever self-certification is given they are bound by the respective acts in case of deemed approval. Whatever self-certification is given they are bound by that. So protective caution is taken. Even in the case of deemed approval they are bound by the concerned laws of the State.

In order to hasten the clearances this Single Window Cell has been brought in. In case of revision or appeals if a District level committee feels after going through the objections raised by the concerned departments there is a reason that sanction could be given they refer to the State level committee. Now, the State level committee takes a decision and pass on to the Empowered Committee. This Empowered Committee is, also, to be activated. Additional powers are given to the existing State Investment Promotion Council headed by the Chief Secretary. Now that Council has been giving additional power to the Empowered Committee. If any decision taken by the Government has to be waived or relaxed it has to be referred to the State Investment Promotion Board headed by the Chief Minister. Similarly, if the State level committee feels that the departments are unreasonable in

giving permissions they can be referred to the Empowered Committee. From the Empowered Committee it goes to the State Investment Promotion Board. The appellate authority for the District level committees is the Empowered Committee. For the State level committees it is the State Investment Promotion Board. With this facility we have enabled the industrialists who have been running hitherto from office to office to register with one Cell and that Cell monitors and see that the clearances are given to the concned industrialists within a stipulated time. This is also monitored by the Escort Officer who is attached to the investor by the Commissioner of Industries. With the supervision of the Escort Officer and the nodal agency the procedure of giving clearances is hastened and it will be a hastle-free registration.

వెం.4.40

That is the intention of the Single Window Cell. I humbly request all the Hon'ble Members to please consider to withdraw the Statutory Resolution and pass the Bill unanimously because it is in the interest of the State to get additional investment. We have been talking about the hustles created by various departments or hastles created by the bureaucracy in investing in Andhra Pradesh. To remove these hustles mentioned above and help the industrialists to set up industries in the State I request the Opposition to co-operate to pass the Bill unanimously.

SRI BOMMA VENKATESHWAR (Indurthi): Sir, the name of the Bill is Single Window Clearance Bill. But, by naming like this, the Government is confusing the public and getting themselves confused because in single window there are admittedly seven windows or seven stages. One is competent authority. I think it is the concerned officer. District and State level committees are there. There is another Empowered committee. Government intervention is already there. Nodal agency is there. Special committee and State Investment Promotion Board are there. So, one has to pass through all these windows to get clearances or licences. I do not doubt the sincerity or the intention of the Government to clear the permissions or licences in a quick manner and in a judicious way. But, I think there is priority to single window. One has to apply to the General Manager of Industries at the district level. Every application has to be processed through district only. That particular General Manager used to refer in the sanitation point of view to the DMHO and in so far as electricity is concerned to the Electrical Inspector. The concerned Gram Panchayat or the Municipality is also referred. Factories Inspector is also referred. If it is a big industry the Boiler Inspector is referred. Then the concerned MRO or RDO is referred. Then certificate has to be issued from the concerned bank for finance. This entire system is already there. Now, it is aimed at only changing the name. I do not think that it will ...

SRI K. VIDYADHAR RAO: I just clarify. I already mentioned that there is a Central Documentation Clearance Centre known as CDCC, which goes by the name of the Single Window. Unfortunately, since there is no legislation we found that only 10% of the industries that are registered with the State are coming to the Central Documentation Clearance Centre because of a lot of hastles. The concerned departments are harassing the industrialists saying subsequently 'you have to come to us'. If you initially register with CDCC. 'May be application will not come to us; subsequently you have to come to us'. Under the fear that they will harass subsequently they are not registering with the Central Documentation Clearance Centre. They are going to various departments. CDCC is set up by an executive order. If the single window clearance centre will come in the form of act it will be made compulsory that they will have to come through registration. They have no opportunity to go subsequently to various departments and the departments cannot claim 'why did not come to us and why did you go to the single window'. That is the reason why we have brought in this legislation.

You have mentioned about seven windows. This is a procedural thing and legal thing that upto one crore rupees they have to register with district industries centre and above one crore rupees they have to register with the State level committee. Here we have specified the thing, which will be communicated to you. There are 29 such clearances and not 7. Out of 29 clearances 9 are governed by the Central act and 20 are governed by the State act and we have merged and brought them down to 17. Now, all these 17 clearances have been fixed time-limit and within the time-limit they have to clear. In case they have not accepted the reasons given by the investor who register or the departments are not satisfied there has been appellate authority and that appellant authority is the

Empowered Committee. In case the Government order has to be relaxed the Empowered Committee cannot do it. The authority equivalent to Government can only do it and that is the State Investment Promotion Board, which has the powers. That is why, four other bodies are there. It is not that they are separate windows. They are all governed by one. Within a stipulated time they have to give. This notification will be placed on the Table of the House by tomorrow or within the next two or three days and you can see the time-limit also.

SRI BOMMA VENKATESHWAR: Thank you, Sir. I appreciate the Hon'ble Minister's courage to admit that all these days some irregularity or the other was going on and the licence was not cleared. Corruption was there. May be your Government or some other Government. The system is like that. You cannot help it.

While opposing the Bill I want to offer some suggestions which I have got section-wise. The district level committee is headed by the District Collector, but, he is already over-burdened. The District Collector is the Chairman of several committees. I think there is no committee without the Collector as Chairman. I do not think that by making the Collector as Chairman some justice will be done to the industrial development. For that the Hon'ble Minister may think of an alternative arrangement because the Collector is already over-burdened and may not be able to spare time. In the subsequent portions you want to replace the Chief Secretary because he is over-burdened. So also the District Collector. My suggestion is that in stead of Collector you can have General Manager, Industries or Joint Collector or DRO who are less burdened because the Collector is over-burdened. I am not criticising. If you want to dispose off speedily and if you want to help the industries come out you have to take the ground realities into consideration. Often meetings with the Collector is just impossible because Ministers visit or the Chief Minister visit. Floods may come or famines may come or any other silly reason may be there. So, my sincere suggestion is that you think that also. There is 4th paragraph in Chapter 2.

సా.4.50

Sir, in Chapter-II, the deemed provision is there. When it is deemed to have been sanctioned, how is the Government not considering? When deemed provision is there, how are they giving free hand to the same corrupt officials and industrialists? Mostly industrialists are not poor people. They are not unemployed youth. They are moneyed people and rich people. They can purchase anybody and everybody. Without any remarks to anybody, a person who is interested to get the job done can stoop down to any level. So, that deemed provision must be scrutinised properly and if deemed provision is there, there may be possibility of keeping that application pending till that period is over. In collusion with the proposed industrialist the officers or staff, even inward and outward clerk can stop it for fifteen days. I need not tell so emphatically. What is the responsibility of that officer who is erring? What is the liability or punishment to be given to that officer who is causing loss to the Government and public exchequer and who is facilitating the industrialist to stoop down to any level? In that aspect I sincerely request to state whether that deemed provision is worthwhile to give a blanket cheque to the industrialist or the officer unless you put some checks on that deemed provision or concerned officer to know why it is delayed and who is responsible. If it is delayed means there must be joint responsibility fixed on the industrialist-applicant and the concerned officer. Otherwise it may send wrong signals to the officers concerned and the industrialist concerned also. Again you give so much power through the deemed provision. You are making the application to be considered and you want that officer to represent to the higher authorities and issue a certificate to the industrialist concerned. First thing is that you have failed to consider the application within the time. Then what made you to ignore the facts? Why have you not intimated the applicant that he has not submitted any required letters or certificates? If that is the case you must fix up some responsibility on that fellow and he should not have the power to write. Once it is allowed under deemed provision, the same officer need not write letters to the higher authorities.

Sir, there is another thing with regard to the deputation of senior officer. In such a case where the industry is to be permitted and encouraged a senior officer is not present means-- he must be present first-- for his absence the applicant need not be put to inconvenience. Any senior officer cannot

represent. At the most he can represent or make a present mark. A No.1 person present and No.2 person who cannot take decisions making present mark makes lot of difference. Any person other than No.1 cannot take decisions.

Sir, on page 6 paragraph (vi) says: "to invite competent authorities or experts who are not members of the Committee, as special invitees for any meeting as desired by the Chairman of the State Committee". Here a wrong direction is going for interpretation. "To invite competent authorities or experts who are not the members". It gives a meaning that those who are members are the experts. It is not the case. "Concerned subject experts." It is not clear. There is some ambiguity. Please go through it. It says, "who are not members are not experts. Who are experts? Those experts are to be experts in the subject. One may be an eminent lawyer. But if he is invited to a conference on health subject, he is a failure. My request to the Hon'ble Minister is to add it as experts in the concerned subject. That is to be added.

In the clauses 4(vii) and (viii), sweeping powers or blanket cheques are given to the State Committee. They read as follows:

(vii) the Member of the State Committee shall attend the meeting convened under clause (1) personally and in case he is unable to attend the meeting, he may depute a senior level officer with a written authorisation to take appropriate decision in the meeting, and

(viii) such other powers and functions as may be prescribed.

Sir, that means the whole purpose of introduction of the Bill is lost. Entire powers are taken by the Government. Again on page-7, clause 5(1) says that the Government may, by notification, constitute Special Single Window Clearance Committees for any specified purpose, specified area or specified sector and delegate to them such powers and functions as the Government may deem fit. I think this is for clearing some special cases. Some cases is O.K. But for what purpose? This gives ample powers to the Government by defeating the very purpose of this Bill. Again the whole Single Window will be closed and the single window at the Government will be opened and that is not I think in the interest of the industrialists. Please consider that also. The Bill also says that the Special Committee shall consist of such number of members of whom one shall be nominated by notification as Chairman by the Government. Who is that person? Is he an expert or a senior Government officer or political person? That is to be clarified. Whom are you going to nominate as the Chairman among the members? Is there any qualification for this? Tomorrow morning if one is not given berth in the Ministry he is given there though he does not know A, B, C or D. That sort of possibility or scope should not be given. That ambiguity is to be removed. I request the Government to think over that point also.

Sir, according to clause 6(4), the decisions of the Empowered Committee shall be binding on the State Committee, District Committees and the Competent Authorities. The decision of the Empowered Committee is binding. This name itself shows that this is a Committee which has all the powers and the other Committees have no powers. That is to be thought over because this clause regarding Empowered Committee supersedes all other district level Committees, Special Committees and other Committees. Straightaway it can be referred to the Empowered Committee instead of asking them to go to district level Committee, State level Committee, Special Committee and then Empowered Committee. May be appellate authority is Empowered Committee. But that has to be considered.

Sir, then about nodal system. We are worried about nodal system. The entire democratic system is castigated. At the Mandal level, district level and at every level nodal system is working.

Government is there to monitor it. When Government is incapable or Government cannot do it, you fix up the so-called agency. I don't think it is definitely an obstacle for an industrialist. Going through all these procedures and formalities will create further more obstacles.

Sir, coming to clause 9(2) on page 9, it says that under the superintendence, direction and control of the respective committees, the nodal agency shall acknowledge all applications filed before the Committee and shall forward the applications to the concerned competent authority within three working days. The Nodal Agency shall pursue the clearance of the applications with the competent authorities. Here the word 'pursue' is not correct. Government will not pursue. Government has to direct the parties. They are all working for the Government and the welfare of the Government in a democratic system. Nodal agency which is over and above district Committee, Special Committees and Empowered Committee has to supervise all these things.

SRI K. VIDYADHARA RAO: Pursue means monitor.

SRI BOMMA VENKATESWAR: You can use a better word. Nodal agency can direct the other agencies to do it. What persuasion? You are not at the mercy of the nodal agency. The Government is superior to all these people.

సా. 5.00

Sir, clause 11(2) on page 11 says that Government may prescribe time limits for processing and disposal of applications by the competent authorities. If the applicant fails to produce some certificates, how is it going to work out? That procedure is to be laid clearly and if the additional information or additional documentation is needed that is to be processed and if necessary the officers concerned and competent authority must pursue with the applicant. Recently, we happened to go to some foreign countries at the behest of the Government. In China, they are giving land on about 70 years lease. They are inviting non-residents' investment also. They are rather dumping the native country with money because Government is giving lot of facilities. Here market is exploited. There is some scope for inviting non-residents' investment. For giving more facilities may be the Government will face criticism. It has to face. If you want to do some good, you have to face. If you are sincere about it simply you face it.

Sir, then about clause 15(1) on page 11. It says that while prescribing time limits under section 14, the State government may notify the clearances in respect of which failure of the competent authority to pass final orders on the application within the stipulated time shall result in deemed approval. You mean to say the deemed provision will make the nodal authority and other agency of the Government to send an apology letter to the industrialist saying that he is very sorry and that he is not able to clear his application and requesting him not to drag him to Court. Like that you want some fellow to write to the industrialist. This is something undesirable. Whether it is right or wrong or he has failed to do his duty or is in collusion with the industrialist-- he has refused the application. You make the same man to write a letter that his application is considered or not considered. This is not going to respect the system.

Sir, I request the Hon'ble Minister to consider the failure to grant license or permission or whatever you call it and see that there is some joint responsibility. If it is a failure by the applicant we need not do anything because he is the loser. But if it is because of some lapse or failure or some

malpractice or fraud by the concerned officer, please fix up responsibility on him if you really want to help the industrialist to come and set up industry in our area thereby helping the State to progress.

Again according to clause 19(3) the decision taken by the Empowered Committee shall be binding on the State Committee, District Committees and the competent authorities. The same Empowered Committee is to intimate or issue a deemed provision certificate. This is self-contradictory. Kindly go through it.

Sir, there is exemption provision under clause 22, which says that the State Government may, by notification, exempt any clearances from any of the provisions of the Act. This also is giving sweeping power to Government.

According to clause 23, any entrepreneur who fails to comply with the conditions or undertaking in the self certification given to the Nodal Agency or other department or authorities shall on conviction be punishable with fine which may extend to five thousand rupees for the first offence and for the second or subsequent offences with fine which may extend to ten thousand rupees. Sir, this fine is very meagre because the person who gives wrong statement or wrong affidavit is to be responsible and person who is going to set up an industry and likely to take lot of subsidies and concessions and all that from the Government must be very cautious and confident also. Rs.5000/- or Rs.10000/- is just nothing for him. He will pay and get his job done. Here I request the Hon'ble Minister to impose a penalty on the concerned officer also. One who corroborates or colludes or intentionally involves in guilty practices must also be penalised and punishment must be joint and several for the person concerned and the officer concerned.

SRI K.R.SURESH REDDY: May be even the Minister.

SRI BOMMA VENKATESWAR: It implies anybody. Sir, under clause 24(1) it is provided that nothing contained in this sub-section shall render any such person liable to any punishment if he proves that the offence was committed without his knowledge or that he exercised all due diligence to prevent the commission of such offence. This is regarding companies. If it is a partnership. Or whoever signs cheque must be made responsible. Other sleeping partners who are innocent or made silently supporting-- that we cannot say, but you are roping other ordinary people. Mostly in our system housewives and innocent ladies or some persons who are not concerned and whose name will be taken advantage are there. Here my request is to include only the C.M.D. or the Managing Director or Managing Partner. The person who is a joint signatory must be made responsible. Other innocent sleeping partners need not be made responsible. Otherwise you are going to impose all criminal laws on these industrialists and punishing them. That is too harsh to them because an industrialist who is coming for setting up an industry is not a criminal. First you must change your concept and your mind set to say that they are not criminals. If you want to really give that kind of help, please think of him from that point of view.

Sir, coming to clause 24(2), it says that notwithstanding anything contained in sub-section (1), where an offence under this Act has been committed with the consent or connivance of or that commission of the offence is attributable to any neglect on the part of any Director, Manager, Secretary or other officer, such Director, Manager, Secretary or other officer shall also be deemed to be guilty. Here some ambiguity is there. Please look into it. There are Directors in the Government; Managers in the Government and Secretaries in the Government. But which Secretary? Which Manager? Which Director? Who is going to be punished according to you? Please remove that ambiguity and write it clearly stating that the Manager or Director or Secretary of that particular company is to be prosecuted, not the other innocent person. That ambiguity is to be removed.

Sir, clause 27 on page 15 again gives lot of sweeping powers. According to it the State Government may, from time to time, issue to the State Committee or the district committees such general or special directions of policy as they may deem necessary or expedient for the purpose of carrying out the objects of this Act and the said State Committee or the District Committees, as the case may be, shall be bound to follow and act upon such directions.

**సా. 5.10**

Sir, it is sufficient to nullify the entire thing. This provision will make the applicant to ignore all stages of approach to the Government. So, this is not fair, hence, should be looked into carefully.

Sir, another point which I want to bring to the notice of the House is, I am not mistaken, already single window system is existing in the State. MLAs, Secretaries and for even Ministers, only one window is left with and that is CMs window. Therefore, there is no reason why, we should have another single window system.

(Laughter in the House)

Sir, lastly, through you, I would like to request the Government to kindly look into the points mentioned by me. I would also like to tell that we have no objections for the amendments proposed by the Government.

Sir, I would like to conclude my speech by offering my thanks to the Chair for giving me this opportunity.

శ్రీ కె. విద్యాధర్‌రావుః అధ్యక్షా, వెంకటేశ్వర్‌గారు అడిగిన విషయాలకు సంబంధించి నేను క్లారిఫికేషన్ ఇచ్చినట్లయితే తర్వాత మాట్లాడే సభ్యులకు అది అనువుగా వుంటుంది. కాబట్టి ఐ మే బీ ఎలౌడ్ టు క్లారిఫై.

శ్రీ కె. హరిబాబుః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామిక రాష్ట్రంగా మార్చాలనే కుతూహలంతో, ఇప్పుడున్న విధానాల వల్ల అనేక మంది పారిశ్రామికవేత్తలు ఈ రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు రాలేకపోతున్నారనే ఆవేదనతో, నిబంధనలను సరళతరం చేసి మరింతగా పారిశ్రామిక వేత్తలను ఆకర్షించడానికి అత్యంత ఉత్సాహంతో ఈరోజు గౌరవ పరిశ్రమల మంత్రిగారు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామకి ఏక గవాక్ష అనుమతుల చట్టాన్ని శాసనసభ ముందుకు తీసుకొచ్చినందుకు ఒక ప్రక్క, నేను హర్షాన్ని వెలిబుచ్చుతూనే మరొక ప్రక్క ఈ చట్టం అమలు వల్ల ఏమేరకు లక్ష్యం నెరవేరగలుగుతుంది, ఏ మేరకు దీని వల్ల ఆశించినంత ఫలితాలు సాధించగలమన్నది కూడా మరొక సారి ఆలోచన చేయవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

ఈరోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయక రాష్ట్రం . వ్యవసాయం పైనే ఆధారపడి వున్నట్లయితే మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లలేమని, పరిశ్రమలను ప్రోత్సాహించాలని, ఎక్కువ పరిశ్రమలకు అనుమతులు ఇచ్చి ముందుకు వెళ్లాలని ఎంతో కాలంగా మనం ప్రయత్నం చేస్తున్నాం . అయితే ఎందుకు మనం ముందుకు వెళ్లలేకపోతున్నామో, ఎందుకు ఇబ్బందులు వస్తున్నాయో ఒకసారి మనం వెనక్కి తిరిగి ఆలోచించవలసిన అవసరం వుంది. గత పది సంవత్సరాలకు సంబంధించి మనం ఒకసారి పరిశీలన చేస్తే , రూ. 1,25,290 కోట్ల విలువ గల పారిశ్రామిక పెట్టుబడుల ప్రతిపాదనలు మన రాష్ట్రంలో వస్తే, ఈ పది సంవత్సరాల కాలంలో వాస్తవ రూపం దాల్చింది రూ. 27వేల కోట్ల ప్రతిపాదనలు మాత్రమేననే విషయం మనకందరికీ తెలుసు . అలాగే మన రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆహ్వానించాలని, ఎక్కువ ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంటును తీసుకరావాలని ఎంత ప్రయత్నం చేసినా మనకు రూ. 12484కోట్ల విలువ గల ప్రతిపాదనలు వచ్చాయి. కాని ఈ పది సంవత్సరాల కాలంలో వాస్తవ రూపం దాల్చిన ప్రాజెక్టుల విలువ, పెట్టుబడుల విలువ కేవలం రూ. 2704కోట్లు మాత్రమే . ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ఇక్కడ

పారిశ్రామిక అనుకూల వాతావరణం లేకపోవడం వల్లా? లేక నిబంధనల ఇబ్బందుల మూలానా? ఇవన్నీ కూడా మనం ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. ఒక విషయం ఈ సందర్భంగా చెప్పక తప్పదు. ఈరోజు నిబంధనల పద్మవ్యూహంలో ఇరుక్కుని అనేక ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ఆ పద్మవ్యూహం నుంచి బయటకు రాలేక అనేక అభిమన్యులైన విషయాన్ని ఇక్కడ మనవి చేస్తున్నాను. ఎంతోమంది ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టాలని వచ్చి పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించి, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ప్రోత్సాహకాలను బ్రహ్మాండంగా భావించి, ఇన్వెస్ట్‌మెంటు సబ్సిడీలు లభిస్తాయని ఆశిస్తే, ఆ ఇన్వెస్ట్‌మెంటు సబ్సిడీని మనం రిలీజ్ చేయక, అన్‌సెక్యూర్డ్ లోన్లను తీసుకోమని సలహా ఇవ్వడం, వాటికి వడ్డీలు కట్టలేక మరుగున పడిన పరిశ్రమలు మన రాష్ట్రంలోనే కాదు దేశంలో అనేకం వున్నాయి. ఎందుకు ఈ విషయాన్ని మనవి చేస్తున్నానంటే, మనం ఏదైతే చెప్పి పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామో, మీరు రండి, మాదగ్గర పరిశ్రమలను పెట్టండి, సహాయం చేస్తున్నామని చెబుతున్నామో అది కేవలం కాగితాల వరకే పరిమితమై అమలుకు నోచుకోవడం లేదు. వారికి కావలిసిన, అందించవలసిన సహాయాన్ని మనం అందించలేకపోతున్నాం . ఇది నగ్న సత్యం . అనేకమంది పారిశ్రామికవేత్తల అనుభవం ఇది. గతించిన, మనుగడ సాధిస్తున్న వారి అనుభవం ఇది. ఈవిషయాలన్నింటినీ పరిగణ లోకి తీసుకోవాలి. ఈ రోజు ఏ చట్టమైతే తెస్తున్నారో దాని లక్ష్యం చాలా మంచిది. చట్టం తెచ్చి దాన్ని సక్రమంగా అమలుచేసినట్లయితే మంచి జరుగుతుందని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, ఇటీవల మేము విదేశాలలో పర్యటించడం జరిగింది. మీరు కూడా మాతోబాటు పర్యటించారు, మనం అనేక దేశాలను చూశాం . ఆ దేశాలలో కూడా చట్టాలు చేస్తున్నారు, వాటిని ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అక్కడి పౌరులు కూడా సదరు చట్టాలను గౌరవిస్తూ వాటి అమలుకు సహాయపడుతున్నారు. చట్టాల లక్ష్యం అక్కడ నెరవేరుతోంది. కాని ఇక్కడ మన చట్టాలు బ్రహ్మాండంగా వున్నాయి, లక్ష్యాలు కూడా బ్రహ్మాండంగా వున్నాయి, కాని అమలు విధానంలో అనేక లోపాలున్నాయనే విషయం మనకందరికీ తెలుసు . ఉదాహరణకు పొగ త్రాగడం నిషేధం . కాని ఈ నిషేధ చట్టాన్ని క్రియాత్మకంగా అమలు చేయగలమా, ఏవిధంగా పౌరులను ఈ చట్టానికి బద్ధులనుచేస్తామో చూస్తే, అది ప్రాక్టికల్‌గా ఎంతవరకు సాధ్యమో మనం అర్థం చేసుకోవచ్చు .

అధ్యక్షా, నేను ఒక విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తాను. నేను ఈ సింగిల్ విండో గురించి వింటున్నది ఈనాటిది కాదు. అనేక సంవత్సరాలుగా దీని గురించి ఆలోచిస్తున్నాం . కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అనేక సంవత్సరాల క్రితం సింగిల్ విండో విధానాన్ని ప్రారంభించిన విషయం మనకు తెలుసు . ఆ సింగిల్ విండో లక్ష్యం పది శాతం మించి నెరవేరలేదని కూడా మనకందరికీ తెలుసు . గౌరవ మంత్రిగారు ఒక మాట అనవచ్చు. గతంలో పెట్టుకున్న సింగిల్‌విండోకు చట్టబద్ధత లేదు, ఎవరైనా రావచ్చు, పని జరగవచ్చు, జరగకపోవచ్చు. కాని ఈరోజ దీనికి చట్టబద్ధత తీసుకొస్తున్నామని, అమలు జరిగితే మంచి ఫలితాలు వస్తాయని చెప్పవచ్చు. చట్టాలను అమలు చేసే విధానం ఏవిధంగా వుంటుందో మనకు తెలుసు . మనం ఏవిధంగా చట్టాల పట్ల గౌరవం చూపెడుతున్నామో తెలుసు . దీని వల్ల ప్రత్యేకమైన ప్రయోజనాలు సిద్ధిస్తాయని మాత్రం నేను వ్యక్తిగతంగా ఆశించడం లేదు.

ఈరోజు మన ప్రభుత్వ కార్యాలయాలలో వ్యవస్థ ఏవిధంగా పని చేస్తోంది, ఏఏ కార్యాలయాలలో లక్షలాది ఫైళ్లు ఏవిధంగా పెండింగులో వున్నాయో, అవి ఏవిధంగా పేరుకపోతున్నాయో మనకందరికీ తెలుసు . ఫైళ్ల క్లియరెన్స్‌కు కొన్ని కార్యక్రమాలు పెట్టుకున్న తరుణంలో ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని ఈ అనుమతి ఫలానా రోజుకు ఇవ్వాలంటే, ఆ పేపర్ , ఫైళు అనుకున్న సమయానికి కదలుతుందని ఆశించిడం పేరాశే అవుతుంది. చేయగలిగితే చాలా సంతోషం . కాని కార్యాత్మకంగా సాధ్యం అవుతుందని, దాన్ని అమలుచేయగలమా? లేదా? అలోచించవలసిన అవసరం వుంది. అత్యంత ఉత్సాహంగా చట్టాలు చేస్తూ పోతూ, అత్యంత ఆకర్షణీయమైన విధానాలు చెప్పుకుంటూ పోతూ, కార్యాత్మకంగా ప్రాక్టికల్‌గా అమలు చేసే సమయంలో విఫలం అయితే మనం చేసే చట్టాల పట్ల విశ్వసనీయత తగ్గుతుంది, మనం ఎక్కువ మాట్లాడే అవకాశం వుండదు. కాబట్టి అమలు చేయగలిగే చట్టాలను చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

ఈరోజు మరొక విషయం గురించి గౌరవ మంత్రిగారు వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఈరోజు ఇక్కడ శాసనసభ జరుగుతోంది. అనేక చట్టాలను ఆమోదం కోసం మీరు శాసనసభలో పెడుతున్నారు. గతంలో మీరు చేసినటువంటి ఆర్డినెన్స్ స్థానంలో ఈ చట్టాన్ని ఆమోదించాలని మాముందుకు ఈరోజు తీసుకొస్తున్నారు. మీరు జూన్ 21 నాడు ఈ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చారు.

సా.5.20

జూలై 22వ తేదిన శాసనసభలో చర్చిస్తున్నాము. ఈ నెల రోజుల లోపు అత్యవసరంగా ఆర్డినెన్సు ప్రొమల్గేట్ చేయడం వల్ల సాధించిన ప్రగతి ఏమైనా ఉందా? ఈ నెల రోజులలో ఏమి సాధించిందో తెలపాలని కోరుతున్నాను. మూడు చట్టాలు ఆర్డినెన్సు స్థానంలో పాస్ చేస్తున్నాము. శాసనసభలో చర్చ చేసి చట్టాన్ని తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వెంకటేశ్వర్లుగారు ఏక గవాక్ష విధానంలో ఎన్ని గడపలున్నాయో చెప్పారు. చట్టంలో ప్రతిపాదించిన ఒక అంశం నిర్ధిష్ట కాల పరిమితితో పెట్టిన దానికి అనుమతి ఇవ్వకపోతే అంటే జిల్లా స్థాయిలోనే ఆ యొక్క అనుమతులను ఇస్తారని చెబుతున్నారు. ఆ విధంగా ఇస్తే సంతోషం . ఈ రోజు అన్ని అనుమతులు తీసుకోవాలంటే అది ఎంతవరకు సాధ్యం? పరిశ్రమ పెట్టాలంటే పంచాయితీ నుండి, ఫ్యాక్టరీస్ నుండి, బాయిలర్స్ నుండి, ఎలక్ట్రికల్స్ డిపార్ట్‌మెంట్ నుండి , సేల్స్ టాక్స్ నుండి లేబర్ యాక్ట్ క్రింద మొదలైన 30 లేక 40 రకాలైన అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. ఈ పరిస్థితులలో నిర్ధిష్టమైన కాల పరిమితిని నిర్ణయించి, ఎక్కడికీ తిరగ కుండా ఒక ఆఫీసులో ధరఖాస్తు ఇస్తే , మీ ఇంటికి అనుమతులు, డీమ్డ్ అప్రూవల్స్ పంపిస్తామని మంత్రిగారు అంటే, ఈ వైష్ణవ మాయను , ఈ కలను నిజం చేస్తే ఇంకొకటి ఆశించేది లేదు. చాలా సంతోషకరము. అదెంత వరకు సాధ్యమౌతుందో నాకు బోధపడడం లేదు. వారు చెప్పినట్లుగా వ్యక్తిగతంగా విశ్వసిస్తున్నాను. జిల్లాస్థాయిలో ఏ పద్ధతి పెట్టినా కలెక్టరుగారు దానికి అధ్యక్షత వహించే వ్యవస్థ పెట్టుకుంటున్నాము. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నా, ప్రభుత్వం తరపున ఏది చేయాలన్నా కలెక్టరుగారు అధ్యక్షత వహించాలి. నేను ఈ మధ్య ఎన్ని కమిటీలకు అధ్యక్షత వహించవలసి ఉంటుందని కలెక్టరుగారిని అడిగితే 130 కమిటీలకు అధ్యక్షత వహించవలసిన పరిస్థితి ఉందని చెప్పారు. ఇన్ని కమిటీలకు అధ్యక్షత వహించాలంటే ఎలా సాధ్యమౌతుంది? వారు సమావేశాలలో పాల్గొంటారా? లేక అభివృద్ధి కార్యక్రమాల మీద దృష్టి పెడతారా? ఆయనకు ఇవన్నీ ఎలా సాధ్యమౌతాయని అడుగుతున్నాను. ల్యాండ్, ట్రీస్, వాటర్ బిల్ పెడితే జిల్లాలో కాంపిటెంట్ అథారిటీ కలెక్టరు. వీటన్నింటికి హాజరై, విధి నిర్వహణ చేయాలంటే వారి సమయం ఎలా సరిపోతుందని ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. సమయాభావం వల్ల కొన్ని సమావేశాలు పెట్టని పరిస్థితి ఉంది. ఛీఫ్ సెక్రటరీగారికి బదులుగా వృత్తి ప్రావీణ్యం వున్న వారిని ఛైర్మన్‌గా పెట్టే బిల్ ఎలా తెచ్చారో , ఆ విధంగానే కలెక్టరుగారికి బదులుగా వృత్తి పరంగా నైపుణ్యం ఉన్న వారిని ఎవరినైనా పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నేను ఈ బిల్‌కు వ్యతిరేకిని కాను. దీనిని సమర్థిస్తున్నాను. ఈ బిల్‌ను అమలు చేయడంలో ప్రాక్టికల్‌గా ఎంతవరకు సాధ్యమౌతుందో చూడాలి. మనం ఇంకా రెండు సంవత్సరాలు ఉంటాము. తరువాత ఈ బిల్ ఎంతవరకు చేయగలిగామో సమీక్ష చేసి, సరైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను. ఎంత సరళీకృతం అయితే, అంత సహాయం చేసి మంచి వాతావరణం కల్పించి పరిశ్రమలను నెలకొల్పేలా చేయాలని మనవి చేస్తున్నాను. విదేశాలలో పరిశ్రమలను స్థాపించి వాటి యొక్క ఉత్పత్తులను ప్రపంచ దేశాలలో అమ్మటానికి వీలుగా ఉండేలా చేస్తున్నారు. ఆ విధంగా వారు ఎగుమతులు చేసి, విదేశీ మారకాన్ని ఆర్జించి, ఫారెన్ ఎక్స్ఛేంజిని వృద్ధి చేసుకుంటున్నారు. మన దేశంలో కాని, మన రాష్ట్రంలో కాని పరిశ్రమలను స్థాపించిన తరువాత వాటిని మన రాష్ట్రంలోనో, మన దేశంలోనో అమ్మగలమా? అని చూస్తున్నాము. మన రాష్ట్రంలో వచ్చే పరిశ్రమల విషయంలో కూడా మన దేశంలోనే కాకుండా, నైపుణ్యమైన ఉత్పత్తిని తెచ్చి , వాటిని వేరే దేశాలకు ఎగుమతి చేయాలన్న లక్ష్యంతో చేయాలని కోరుతున్నాను. ఈ విధంగా చేసినట్లయితే మనం కూడా సమర్థవంతమైన ఫలితాలు సాధించగలము. ఇవన్నీ ఎంత వరకు సాధించగలమని అనుమానంగా ఉంది. మంత్రిగారు వీటినన్నింటిని నివృత్తి చేసి ఆంధ్ర ప్రదేశ్‌ను పారిశ్రామికంగా ముందుకు తీసుకువెళతారని, ఈ బిల్‌ను, బిల్ లక్ష్యాన్ని సమర్థిస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇది ఆర్డినెన్సు రూపంలో ఉంచి, సభ ముందుకు తెచ్చి చర్చించి, బిల్ చేయడమనేది, ఇటీజ్ మోస్ట్ అన్ డెమోక్రటిక్. ఎందుకంటే ఈ రకమైన వాటికి అలవాటు పడే దేశ ప్రజాస్వామ్యం బ్రతకదని తెలియచేస్తున్నాను. అర్జెన్సీ ఉంటే ఇటీజ్ ఎక్స్క్యూజబుల్. ప్రజాస్వామ్యం క్షమిస్తుంది. మంత్రిగారు గత సమావేశంలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కు సంబంధించి ఒక బిల్ పాస్ చేశాము. సుదీర్ఘమైన చర్చలు చేశాము. ఆ పేరుతో మీరేమైనా తెచ్చారా? వేటిని అయినా ఆకర్షించగలిగారా? ఏమి లేదు. గతంలో రెండు, మూడు నెలల నుండి చూస్తున్నాము. డ్రైవింగ్ లైసెన్సు కోసం వెళితే స్టేట్స్లో, డెవలప్డ్ కంట్రీస్లో విథిన్ మినిట్సులో వస్తుంది.
సా.5.30

అక్కడ అంత స్పీడ్గా జరుగుతున్నది. అభివృద్ధి చెందిన అనేక దేశాలలో పర్మిషన్స్ ఆరకంగా వస్తున్నాయి, మన దేశంలో రాకపోవడంవల్ల ఆరోగ్య మంత్రిగారు అనారోగ్యానికి గురికావలసి వస్తున్నది. అందువల్ల నేను అనేది ఇప్పుడున్న పరిస్థితులలో స్పీడప్ చేయడంకోసం పరిశ్రమల స్థాపనకోసం ఆ విండో ఈ విండో తిరిగి వచ్చేసరికి ఆలస్యం అవుతుంది కాబట్టి సింగిల్ విండో సిస్టం వుంటే డైరెక్ట్ రూట్, నేను కాదనడంలేదు. మంచిగానే వుంది. కాని ఈ సింగిల్ విండో సిస్టం తేవడానికి ముందు ఏమి ఇబ్బందులు వున్నాయి, ఫలానా దగ్గర, ఫలానా సెక్షన్లలో అభ్యంతరాలు వచ్చాయి కాబట్టి ఈవిధంగా చేస్తున్నామని చెప్పవచ్చు. ఉదాహరణకు కాలుష్యానికి సంబంధించిన విషయంలో డిలే జరుగుతున్నది కాబట్టి దానిని కర్బ్ చేయడానికి దీనిని తెచ్చాము, ఆర్డినెన్స్ రూపంలో పెట్టామంటే మేము హర్షిస్తాము. కాని అలాంటిదేమీ లేదు. దీనిలో చూడండి, సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అమలుపరచడం వల్ల రాజ్యంలో పరిశ్రమల స్థాపనకు, వాటిని నడిపించడానికి అవసరమైన మంజూరీలు, క్లియరెన్సులు మరియు అనుమతులు తీసుకొనేందుకు సమయం చాలా తగ్గుతుంది. అంతేకాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వ్యక్తిగతంగా అనేక విభాగాలు సందర్శించు అవసరం కూడా తగ్గుతుంది అన్నారు. ఇది బాగానే ఉంది. కాని ప్రస్తుతం డిలే జరుగుతోంటే ఈ రకమైన అడ్మినిస్ట్రేటివ్ డిలేను కర్బ్ చేయడానికి మీరు ఏ రకమైన చర్యలుతీసుకొంటారు? Government has to take steps. ఎవరెవరు ఎందుకు ఆపుతున్నారు? మీకు తెలుసు, ఇప్పుడు సింగిల్ విండో సిస్టం వచ్చినా ఫైల్ ఆగడానికి వీలు వుంటుంది. ఎందుకంటే వేలు వంకర పెడితేనే వెన్నె పెడుతుంది అనేది సామెత. ఫైలు ఆగిపోవడంవల్లనే రెండు నోట్లు వస్తాయి. అందువల్లే ఆ డిలే జరుగుతోంది. వేలు వంకర ఎందుకు పెడుతున్నారు, ఫైలు ఎందుకు ఆగిపోతున్నది అనేది చూసుకోకుండా ఈ పరిస్థితికి వస్తే బాగాలేదు. మంచిదే, You are trying to attract investment. పెట్టుబడులను ఆకర్షించడానికి ముస్తాబు అవడంలో తప్పులేదు, కాని ముస్తాబు కావాలంటే కనీస సౌందర్యం అనేది వుండాలి, కనీస సౌందర్యం వుంటేనే ముస్తాబు పని చేస్తుంది. కాని ఏ పని చేద్దామన్నా మన దగ్గం డిలే జరుగుతోంది. ఇంతకుముందు మనం ఒక చట్టం చేసాము, బ్రహ్మాండంగా వుంది అది. కాని దానికి అతి లేదు, గతి లేదు. కాని మళ్లీ ఇంకొకటి తెస్తామంటున్నారు. ఎప్పుడు బుద్ధి పుడితే అప్పుడు ఒక బిల్లు తేవడం . ఇందులో రెండవ ప్రొవిజన్ కాస్త ఇబ్బందికరంగా ఉంది. క్లియరెన్సుకు ఒక కాల పరిమితిని ప్రభుత్వం నిర్ణయిస్తుంది అన్నారు. ఎవరైనా ఈ కాల పరిమితులను పాటించని ఎడల నిర్దిష్టపరచిన క్లియరెన్స్లకు ఆటోమెటిక్గా ఆమోదం లభించినట్లు భావించబడుతుంది అని అన్నారు. ఉదాహరణకు కాలుష్య నివారణ వుంది అనుకొందాం, ఇలాంటివి లైఫ్ చాలా ప్రమాదకరం . ఇలాంటి వాటి విషయం ఎట్లా? మీరు అనేక దేశాలు తిరిగివచ్చారు, మీకు అనుభవం ఉంది. విదేశాలలో స్పీడీ స్టెప్స్ తీసుకోవడం వల్ల అక్కడ పరిశ్రమలు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు పోతున్నారు. ఇక్కడ అలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అందువల్ల నేను చెప్పదలచుకొన్నది ఏమిటంటే మీరు పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించినటువంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ను డెవలప్ చేయవలసిన అవసరం వుంది, దానికి ఆల్రెడీ ఇదివరకు ప్రయత్నం చేసాం . కాని ఇందాక సోదరుడు హరిబాబుగారు చెప్పినట్టు 1 లక్షా 29 వేలపరిశ్రమలను మీరు ఎక్స్పెక్ట్ చేస్తే వచ్చినవి 29 వేలే. ఎందుకు ఇలా జరుగుతోందంటే అనేక రకాలైన లోపాలు ఉన్నాయి. మనం అందగాళ్లం అనుకొంటే సరిపోతుందా? కురూపి కూడా నేను అందగాణ్ణే అని అనుకొంటాడు. ఇందులో ఉన్న లోపాలను సరి చేసుకోకుండా చట్టం మీద చట్టం తేవడం వల్ల అంత ప్రయోజనం వుండదని తమ ద్వారా మనవిచేస్తూ దీనిగురించి మరొకమారు ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ(శ్రీకాకుళం) : అధ్యక్షా, మంత్రిగారు ఆర్డినెన్స్ స్థానంలో 2002, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ సింగిల్ విండో క్లియరెన్స్ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిని పూర్తి స్థాయిలో నేను బలపరుస్తున్నాను. ఈ బిల్లును ఎందుకు బలపరుస్తున్నానో కారణాలు చెప్పాలి. మన రాష్ట్రంలో ఇండస్ట్రియల్ పాలసీలో మార్పు చేసి 2005 వరకు ఇండస్ట్రియలిస్ట్స్ కన్వీనియన్స్‌కోసం ఇండస్ట్రియలిస్ట్‌లతో ఇంటరాక్ట్ అయి ఈ సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టంను మనం ఎడాప్ట్ చేయడం చాలా సంతోషదాయకమైన విషయం . అయితే ఇందులో డీమ్డ్ ప్రొవిజన్ కూడా పెట్టాం . డీమ్డ్ ప్రవిజన్ కూడా అవసరమే . కొన్ని సందర్భాలలో కొన్ని కొన్ని విషయాలలో పబ్లిక్ ఇంట్రస్ట్ వుండేటప్పుడు పబ్లిక్‌కు ఏదైనా ఇన్‌కన్వీనియన్స్ కలుగుతుంది అనుకొన్నప్పుడు డీమ్డ్ ప్రొవిజన్‌ను అప్లయ్ చేయకుండా ఈ ఎనాక్ట్‌మెంట్‌లో ఎగ్జెంప్షన్ ఇవ్వడం చాలా విజ్ఞతతో కూడిన విషయం . ఎందుకంటే కొన్ని కొన్ని సందర్భాలలో డీమ్డ్ ప్రొవిజన్‌ను అప్లయిచేస్తే పబ్లిక్ ఇంట్రెస్ట్ దెబ్బతింటుంది కాబట్టి అలా జరగకుండా మీరు చర్యలు తీసుకొన్నందుకు చాలా సంతోషంగా ఉందని మనవిచేస్తున్నాను. ఏదైనా ఇండస్ట్రీ పెట్టాలనుకొన్నప్పుడు అనేక డిపార్ట్‌మెంట్లవారిని కలవవలసి వుంటుంది. దానివల్ల అనేక ఇబ్బందులు వచ్చేవి. ఇండస్ట్రీస్ పెట్టాలంటే వెనుకంజ వేసే పరిస్థితి వుండేది, ఇండస్ట్రీస్ పెట్టాలనుకొనేవారిలో 10 పర్సెంట్ మాత్రమే ముందుకు వచ్చేవారు. కాని ఇప్పుడు ఈ సదుపాయాన్ని ఏర్పాటుచేసి ప్రతి ఒక్కరు కూడా ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవడానికి ముందుకు వచ్చేట్టు ఈ చట్టాన్ని తేవడం చాలా సంతోషంగా ఉంది. రిజిస్ట్రేషన్ అయిన తరువాత డిస్ట్రిక్ట్ లెవల్లో కలక్టరు, అదేవిధంగా స్టేట్ లెవల్లో కమిషనర్ వున్నా ఎక్కడైనా ఒక అప్లికేషన్ వచ్చినప్పుడు వారే డిసైడ్ చేయకుండా 8 మంది సభ్యులు వుంటారు, నోడల్ ఆఫీసును ఎస్టబ్లిష్ చేస్తాము కాబట్టి కలక్టరుకుగాని, ఇంకెవరికైనాగాని అప్లికేషన్ ఇచ్చిన తరువాత ఆ నోడల్ ఏజెన్సీ అన్ని డిపార్ట్‌మెంట్లను కాంటాక్ట్ చేసి ఇన్‌ఫర్మేషన్ తీసుకొని డిసైడ్ చేయడం జరుగుతుంది కాబట్టి వారిపై బర్డెన్ వుండదు. డిస్ట్రిక్ట్‌లో సెర్మోనియల్ హెడ్‌గా కలక్టరు వుంటే ప్రిస్టేజియస్‌గా వుంటుంది, అదేవిధంగా స్టేట్ లెవల్లో కమిషనర్ వుంటే ప్రిస్టేజియస్‌గా వుంటుంది అని వారిని పెట్టారు తప్ప ఇంకొకటి కాదు. నోడల్ ఏజెన్సీ విల్ లుక్ ఆఫ్టర్ ఆల్ థింగ్స్ కాబట్టి దీనిని మార్చవలసిన అవసరం లేదు. అయితే మీరు ఆలోచన చేయండి, ఆలోచన చేసి ప్రత్యామ్నాయ ం వున్నప్పుడు మార్చవలసివస్తే ప్రిస్టేజ్‌కు పోవలసిన అవసరం లేదని నా అభిప్రాయం. జిల్లా లెవల్లో లైసెన్స్ ఇవ్వడానికిగాని, లేదా ఏదైనా అంశంలో పర్మిషన్ ఇవ్వడానికి గాని నిరాకరించినప్పుడు దానిపై రివిజన్‌కు – స్టేట్ లెవల్లో దానిని పంపడానికి ఒ క అవకాశం కల్పించడం మంచిది. ఏదైనా ఇండస్ట్రీకి పర్మిషన్ ఇవ్వాలన్నప్పుడు జిల్లా లెవల్లో వారిదగ్గర వున్న సమాచారాన్ని దృష్టిలో పెట్టుకొని ఇస్తారు, అయితే ఎవరికైనా పర్మిషన్ ఇవ్వనప్పుడు అది అక్కడితో ఆగిపోకుండా స్టేట్ లెవల్‌కు పంపితే క్లియరెన్స్ ఇవ్వడానికి అవకాశం వుంటుంది, ఇది సరైన విధానమని మనవిచేస్తున్నాను. డిస్ట్రిక్ట్ లెవల్ కమిటీకి కోటి రూపాయలవరకు అవకాశం ఇచ్చారు, అంతకు మించితే స్టేట్ లెవల్ అన్నారు కాబట్టి డిస్ట్రిక్ లెవల్లో అప్లికేషన్ తీసుకొన్న తరువాత ఏ కారణం చేత అయినా క్లియరెన్స్ రాకపోతే స్టేట్ లెవల్లో అప్పీలు చేసినట్లయితే అక్కడ పరిశీలన చేయడానికి ఎక్స్‌పర్ట్ కమిటీని పెట్టుకొన్నాం . అట్టడుగు ఇండస్ట్రియలిస్ట్స్‌ను సేఫ్‌గర్డ్ చేయడానికి ఈ చర్య తీసుకొన్నారు తప్ప ఇంకొకటి కాదని మనవిచేస్తున్నాను. హరిబాబుగారు చెప్పినట్టు ఒ క విషయం మీద్వారా తెలియజేస్తున్నాను . నేను ఎం .ఎల్.ఎ అయిన తరువాత మా పట్టణాన్ని ఆనుకొని అనేక కాలనీల ఏర్పాటుకు లేఔట్లు చేసారు. అయితే వాటికి సాంక్షన్ లేదు. ఇది ఎట్లా జరిగిందండీ అని అడిగితే డీమ్డ్ ప్రొవిజన్ అన్నారు. ఈరకంగా చేస్తున్నారు, మన క్రింద వున్నవారు చాలా తెలివైన వారైపోయారు.

సా .5.40

అక్కడ ప్రెసిడెంటు సంతకం పెట్టి ఫార్వార్డు చేయాలి . నేను పంచాయతి ఇ.వొ . దగ్గరికి వెళ్లాను . లేఅవుట్‌కు కనెక్టివిటి లేదు అంటె, డీమ్డ్ ప్రొవిజన్ కింద బ్రహ్మాండంగా చేయడం జరిగిందని చెప్పారు . డీమ్డ్ ప్రొవిజన్ ఉండేటప్పుడు ఎకౌంటెబిలిటి వుండాలి . తగు చర్యలు తీసుకోవాలి . ఎక్కడ తప్పు చేస్తే అక్కడ ఎకౌంటెబిలిటి ఫిక్సు చేసి, డీమ్డ్ ప్రొవిజన్

ఇంప్లిమెంటు చేస్తే బ్రహ్మాండంగా రిజల్ట్సు వస్తాయి . హరిబాబుగారు చెప్పినట్లు చట్టాలు అమలు చేయాలి . కనెక్టివిటి లేకుండా ఎలా వుండాలి? దీనికి డీమ్డ్ ప్రొవిజన్ అప్లయి చేస్తున్నారు . నాకు ఆశ్చర్యం కలిగింది . నేను ఎంఎల్ఏ అయిన తరువాత చూశాను . మార్కుల ప్రకారం సెలెక్షన్ జరుగుందాయని , తక్కువ మార్కులు వచ్చినవవారు కూడా సెలెక్టు అయ్యారని అన్నాను . వెంటనే మంత్రిగారి దగ్గరికి వెళ్లి చూశాను . ఎలా వచ్చింది అంటె, అప్లికేషన్ డిస్క్వాలిఫై అయిపోయిందని, ఆ అప్లికేషన్‌ను ప్రక్కకు పెట్టారు . అది తెలియనివారున్నారు . కాబట్టి ఖచ్చితంగా ఎకౌంటెబిలిటి పెట్టండి? మంచి రిజల్టు వస్తుంది . సెల్ఫ్ సర్టిఫికేషన్ పెట్టినందుకు చాలా సంతోషం . ఆ విధానం ద్వారా ముందుకు పోవచ్చు . మళ్లీ, తప్పు అయితే పీనల్ ప్రొవిజన్ పెట్టి ఏక్షన్ తీసుకోవచ్చు . సెల్ఫ్ డిక్లరేషన్ తప్పు అయితే, ఎందుకు తప్పు ఇచ్చారని పీనల్ ప్రొవిజన్ పెట్టడం చాలా బాగుంది . ఎనాక్టుమెంట్సు ఎన్ని పాసు చేసినప్పటికీ, రాంగ్ రూటులో పడేవారువున్నారు . కాబట్టి ఎనాక్టుమెంటు తప్పు అని అనలేము . ప్రతిదానికి ప్రొసిజరు కావాలి . డోరి వుండకూడదు అంటే ఈనాటికీ డోరీ తీసుకుంటున్నారు . ఆ చట్టం అక్కర లేదు అంటె సరైంది కాదు . ఆ చట్టం ఇంప్లిమెంటేషన్‌కు కృషిచేయాలి . సిన్సియారిటి వుండాలి అని నా తాలుకా అభిప్రాయం . ఈ బిల్లు బ్రహ్మాండంగా వుంది . ఆలోచన చేయవలసిన అవసరం వురది . రాంగ్ ఇంటర్ ప్రిటేషన్ చేయడం సరైన విధానం కాదని మనవి చేస్తున్నాను . మినిష్టరుగారు కూడా బ్రహ్మాండంగా బిల్లు పెట్టారు . నేను మనస్ఫూర్తిగా సపోర్టు చేస్తున్నాను . స్పెషల్ కేసులు ఏమైనా వుంటె, వారి కోసం ఈ బిల్లు పెట్టడం జరిగింది .

" If any doubt or difficulty arises in giving effect to the provisions of this Act, the Government may, by order, make provisions or give such directions, not inconsistent with the provisions of this Act, as may appear to it to be necessary or expedient for the removal of the doubt or difficulty. "

ఎక్కడైనా క్లారిఫికేషన్ వున్నప్పుడు డెఫినైట్‌గా బ్రహ్మాండంగా ఇంప్లిమెంటు చేయడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . రాష్ట్రం గాని, దేశం గాని బాగా ముందుకు వెళ్లాలంటే ఇండస్ట్రీస్ చాలా ముఖ్యం . మన దేశంలో రేట్ ఆఫ్ ఇంటరెస్టు చాలా ఎక్కువగా వుంది . 18 పెర్సెంటు, 20 పర్సెంటు వుంది . ఇటీవల రేటు ఆఫ్ ఇంటరెస్టు పడిపోయింది . రిజర్వు బ్యాంకు తగ్గిస్తున్నది . ఇంకా తగ్గాలి . పూర్తిగా తగ్గిపోవాలి . బ్యాంకులో డబ్బులు పెట్టుకోవడం కంటె, త క్కువ రేటుకు ఇస్తే డెఫినైట్‌గా ఇండస్ట్రీ డెవలప్ అవుతుందని నా తాలూకా అభిప్రాయం . ఎంత కష్టపడినాఇంటరెస్టు కింద పోతుంది . డౌన్‌వర్డ్ ట్రెండు వస్తున్నది . ఇది మంచి రిజల్టు ఇస్తుంది . ఇది మంచి అవకాశం – మినిష్టరుగారు మంచి పాలసిని పెట్టారు . బ్రహ్మాండంగా ఇన్‌వెస్టుమెంటు తీసుకుంటె కూడా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము . రిఫామ్స్ తీసుకువస్తాము . ఆంధ్ర రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర గా ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం వుంటుంది . ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

SRI K. R. SURESH REDDY: The Hon'ble Minister had requested me to withdraw the statutory resolution. ఇప్పుడు మాట్లాడుతూ, కొన్ని సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌కు, పెట్టుబడిని తీసుకురావడానికి నిర్ణయం తీసుకున్నప్పుడు ఏ విధంగా ఆకర్షిస్తున్నారనే విషయాలు చెప్పారు.
But unfortunately this Government has never taken us into confidence. There was lot of drum beating.

I would like the Hon'ble Minister to clarify 2/3 issues. When this Bill was brought in this House, the Minister said that this Bill ensures that there is single window system, which assures the entrepreneurs that there will not be any kind of difficulty and it will pave the way for setting up of any industry that they would desire. Last year, this Government has brought one Bill known as Andhra Pradesh Infrastructure Development Enabling Act, which was a very big Bill. At that moment, our congress party had cautioned the Government and told that don't be in a hurry because it was relating to the development of the State. We requested the Government to refer the Bill to the Select Committee by taking every body into confidence. Heavens would not fall if there were a delay of one or two months. However, at that time the Government said that they were expecting huge investments in the

State and they wanted to pass the Bill. అధ్యక్షా, లాస్టు సెషన్‌లో ఒక బిల్లును తెచ్చారు . You were very confident. అనే మాట మీరు చెప్పారు . మొన్న బడ్జెట్‌లో మినిష్టరుగారు చెప్పారు . , You were confident while presenting your demands. దాంట్లో, మీరు చెప్పారు – ది . 31.1.2002 వరకు మీకు సుమారు రూ.51 కోట్లు నుంచి 889 కోట్లు ఇన్‌వెస్టుమెంటు పెట్టడానికి ఇక్కడ ప్రతిపాదనలు వచ్చాయనే విషయాన్ని కూడా చెప్పారు . ఇంప్లిమెంటేషన్ చేయడానికి ఇబ్బంధులు తొలగించడానికి మీరు అవసరం అనుకుంటె, సీనియర్ గవర్నమెంటు ఆఫీసర్స్‌ను ఎస్కార్టు ఆఫీసర్సుగా నియమించడం జరిగింది అనే మాట చెప్పారు . Senior Government Officers are being appointed as Escort Executives to provide handling services to these entrepreneurs. దీంట్లో ఇప్పటివరకు – Out of the said units, how many have been grounded? How much help did these Escort Executives provide to the entrepreneurs? Prior to that you held Partnership Summit that was almost held at the international level. During that summit, Andhra Pradesh was exposed to lot of issues. It was a very good opportunity for the State. The Hon'ble Minister had informed to this august House that the Government received lot of proposals and at that moment we were not informed about the details of those proposals. But today, we would like to know the details of the proposals received in that Partnership Summit. How much investment did the State Government receive during that summit?

During the year 1996 the Government came out with a policy viz., Target-2000 and it was an ambitious plan for you. నాలుగు సంవత్సరాలలో లక్షల కోట్లు పెట్టుబడి ఈ రాష్ట్రంలో ఏర్పాటుచేస్తామని చెప్పారు . ఇండస్ట్రియల్ పాలసి అని తీసుకువచ్చారు . అప్పుడు సభలో మా సంఖ్య తక్కువగా వున్నప్పటికీ మా సలహాలు ఇచ్చాము . లక్షల కోట్లు తీసుకువస్తున్నామని చెప్పారు . కాని 10 నుంచి 14 కోట్లు కూడా తీసుకురాలేకపోయారు . You said 'no, no' we will achieve, wait and watch. What is that you have achieved? Not even 10-14% of what you have targetted. Now, you have come out with a new industrial policy, which will begin from 2002-2005. What is this new industrial policy? No body here knows about it. It is such a big decision and you do not want to debate about the new industrial policy. Under this new Bill the window may probably be one but it seems that there are too many winds in it.

సింగిల్ విండో క్లియరెన్సు విధానం కొత్తది ఏమీ కాదు . 1993 నుంచి వుంది . ఆ రోజు నుంచి కూడా మీరు చెప్పారు . సింగిల్ విండో ద్వారా ఎక్కువ అప్లికేషన్స్ వస్తాయని . కాని రాలేదు . So many of us know the reasons and that is why by bringing a new legislation, it could be mandatory and it could be a kind of encouragement to the entrepreneurs అనేమాట చెప్పారు . Fine, we agree.

సా 5.50

In this Bill there are five different Committees in the state i.e. District Level Committee, State Level Committee, Special Single Window Committee, Empowered Committee and last but not the least of State Level Board. Am I right? These are the five Committees at different level and they are one above the one. We are unable to understand as to what is the need for the government to have again this Single Window Committee. Are there any special people in it?

SRI K. VIDYADHAR RAO: For special sectors.

SRI K.R.SURESH REDDY: What is that special sector?

SRI K. VIDYADHAR RAO: I.T.

SRI K.R.SURESH REDDY: For example, you spoke about nodal agency. This agency is provided with secretarial staff to the district level committee. అనే మాట చెప్పారు. అసలు స్టాఫే లేరు.మీరు ఇంత తొందర తొందర గా పాస్ చేస్తాము, బయటకు వెళ్లి ఎనౌన్స్ చేస్తాము అంటే అయ్యేది కాదు. మా అనుభవం – రాష్ట్ర ప్రజలు

చూస్తున్నారు. ప్రతి అసెంబ్లీ సెషన్‌కు ఒక బిల్లు తీసుకు వస్తున్నారు. .There are so many other problems. The other day when I was in Warangal, the Hon'ble Chief Minister made a promise that an industrial corridor between Warangal and Hyderabad will be built. Immediately after his announcement, the agony is that the existing staff i.e. the Assistant Director of Industries department has been shifted out of that place. If this is the situation, how can the new industries would come up. Today, no industrialist is coming forward to set up any plant in the State. The reason being that there is no confidence among the investors. The confidence building measures which this government is supposed to initiate, is failed to initiate, as a result of which a lot of existing industries are falling sick. The State of Andhra Pradesh has got the rare distinction of closing down maximum number of small and large scale industries. One fine morning, Sri K. Vidyadhara Rao needs to bring in a new legislation for closing down all the industries in the State. That is the fate of the industries in the State. It is not an indication given by our leader, but it is a fact.

SRI K. VIDYADHAR RAO: It is not correct. You have to speak truth.

SRI K. R. SURESH REDDY: Yes, it is a fact, but you people are not able to see the correct picture. Keeping this in view as they had already amply demonstrated that they are not in a position to convince the entrepreneurs in the state, we the Congress Party is feeling that there is a very good engine for industrial growth in the state and as this particular sector is needed to be understood in its totality, this bill may please be referred to a Select Committee in order to seek the opinion from different quarters and apart from discussing the existing problems, necessary solution can be found for the purpose of creating a conducive industrial climate in the state so that justice can also be done to the bill. It is regrettable that in every session, this Government is coming with a new Bill attracting the investments into the state, but unfortunately, no new investments are pouring in. Hence, I once again request this government to please refer this bill to a Select Committee.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, విచిత్రం ఏమంటే ఒక పక్క పరిశ్రమలు ఆంధ్ర రాష్ట్రంలో నెలకొల్పడంలో ఇబ్బందులు ఉన్నాయి. ఇండస్ట్రీస్‌కు అనేక రకాల ఆటంకాలు కలుగుతున్నాయి. రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయి. ఈగ్రౌండింగ్ కావడం లేదు అని చెబుతూ ఉన్నారు. చర్యలు తీసుకోవాలంటే ఆ భాగంలో చర్యలు తీసుకుందామని ఈ నాడు ఇబ్బంది లేకుండా వారు త్వరగా రిజిస్టర్ చేయడానికి, పరిశ్రమలను ఆకర్షించడానికి, ఇతర రాష్ట్రాలకంటే ఫెసిలిటీ కలుగజేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. వెంకటేశ్వర్ గారు చక్కగా చెప్పారు. మేము ప్రతిపక్షం కాబట్టి, మా పాత్ర మేము పోషించాలి. అందుకని మీరు ఏది చేసినా మేము అపోజ్ చేస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. అది మా డ్యూటీ అన్నారు. ప్రతిపక్షం రోల్ అపోజ్ చేయడమే. But, my good friend, Sri K.R.Suresh Reddy should understand that their criticism should be in a constructive way. For the sake of Opposition, everything should not be opposed. The objections raised by you will definitely be clarified. ఉదా: మిత్రులు హరిబాబు గారు అదే విధంగా చెప్పారు. సురేష్ రెడ్డి గారు చెప్పారు. మీకు రు. 1 లక్షా 27 వేలకు రిజిస్ట్రేషన్స్ వస్తే కేవలం రు.27 వేల కోట్లకు గ్రౌండ్ అయ్యాయి అన్నారు. నా దగ్గర ఆ ఫిగర్స్ లేవు. .But, I still remember, the Secretary, Industrial Development, గవర్నమెంటాఫ్ ఇండియా లెక్కల ప్రకారం చూస్తే అది హరిబాబు గారు చూస్తే ఈనాడు భారతదేశంలో అన్ని రాష్ట్రాల కంటే grounded, implemented and under implementation తీసుకుంటే Andhra Pradesh stands first compared to any other state in the country. అదే విధంగా ఈనాడు పార్టనర్‌షిప్ సమిట్ ఒక పక్కన ఇంటర్నేషనల్ లెవల్‌లో పెట్టారు, చాలా సంతోషం కాని జరిగింది ఏమిటి అన్నారు. 2001 లో పెట్టారు. 2003 లో కూడా we are going to hold another partnership summit in Hyderabad. I am proud to announce to this august House that Confederation of Indian Industry categorically stated that the Hyderabad is the right place to have a second partnership summit in southern India when compared to other parts of India. This is their experience. As rightly pointed out by my good friend, a constructive study has been made with the past experiences in the industrial sector. Professional groups and various industrial associations have been involved in this study to find out as to what are the reasons and as to why the investors are not evincing their interest in investing in India. అని చెప్పి స్టడీ చేయడం జరిగింది. అదే విధంగా వరల్డ్ బ్యాంక్ అసిస్టెన్స్‌తో సిఏఐ కూడా కండక్ట్ చేయడం జరిగింది. వీటిని అన్నిటిని దృష్టిలో

పెట్టుకుని ఈ నాడు ఆంధ్ర రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడానికి, సౌలభ్యం కలుగజేయడానికి, పెట్టుబడులకు ఏ రకమైన ఇబ్బందులు లేకుండా ఉండడానికి కొన్ని నిర్ణయాలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఈ సింగిల్ విండో simplication of procedures లో కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. మళ్లీ సురేష్ రెడ్డి గారు వెంకటేశ్వర్ గారు గతంలో1993 లోనే ఉందని చెప్పారు. Yes. Central documentation clearence అని ఉంది. నేను చెప్పాను. I got it now. అని కూడా చెప్పాను. 10 శాతం రిజిస్ట్రేషన్స్ జరిగాయని చెప్పాను. అది కాకుండా గతంలో Central documentation clearence Centre అన్నది it is only for registration. But, today, this Single Window Clearance is not just limited up to setting up industries, but also up to they go into commercial production. This system is monitoring everything. అని చెప్పి మీకు మనవి చేసుకుంటున్నాను. మానిటరీ ఏజెన్సీ ని దానికి నోడల్ ఏజెన్సీ అని పేరు పేట్టుకుని – ఏదో ఒక పేరు పెట్టాలి కదా ఆ పేరు పెట్టాము. మిత్రులు వెంకటేశ్వర్ గారు అన్నారు. నోడల్ ఏజెన్సీ ఎందుకు? స్ట్రెయిట్‌గా స్టేట్ ఎంపవర్ కమిటీ ఉంది కదా, డైరెక్ట్‌గా ఎంపవర్ కమిటీకి పెట్టి క్లియరెన్స్ చేయవచ్చు కదా అని అన్నారు. Why 4 windows అన్నారు. This nodal agency is the secretariat in the district industries center and the Commissioner of Industries office at the state level is the office cell for registration of applications for setting up new industries and that has been named as "Nodal Agency". మీరు కొన్ని రోజుల క్రితం నోటిఫికేషన్ నెంబర్ 297 జీఓఎమ్ఎస్ నెం.266 కు అనుసరించి ఇచ్చిన నోటిఫికేషన్ చూసినట్లయితే అందులో what is Nodel Agency అని క్లియర్‌గా ఉంది. ఈ నోడల్ ఏజెన్సీ after receiving the applications, forward them to the various other concerned departments at government level. ఆ డిపార్ట్‌మంట్‌కి పంపాక ఆ డిపార్ట్‌మెంట్ చర్య తీసుకుందో, లేదో మానిటర్ చేయడం, ఈ అప్లికేషన్స్ శాంక్షన్ అయ్యి వచ్చాయా, లేదా అధికారులు డెసిషన్ తీసుకుని పంపారా, లేదా అని చెప్పి పర్స్యూ చేయమని ఉంది. వెంకటేశ్వర్ గారు 'పర్స్యూ' అనే మాటకు అభ్యంతరం చెప్పారు. I think he will withdraw the objections raised by him. It is only a monitoring cell.

SRI K.R.SURESH REDDY: I have a small clarification to be clarified by the Hon'ble Minister for Industries. The Minister says that this particular authority would pursue the matters with the other departments to get the needed approvals. My point is that don't the other concerned departments have the laws which govern them? Even they needed to be amended so that they can come within the ambit of the single window system. That is our intention. Apart from making laws here, even the existing rules in the other departments which govern the overall system are needed to be amended.

SRI K. VIDYADHARA RAO: I have already said earlier that all the state Acts which have to be amended will be amended and I am going to give a clarification to the notification and the same I am going to place on the Table of the House. We are saying "Pursue to get the necessary clearances and sanctions". That is the duty of the nodal agency.
సా 6.00

అని చెప్పి నేను ఇందాక మిత్రులు మాట్లాడినప్పుడు చాలా స్పష్టంగా చెప్పాను. అది కూడా చదివి వినిపిస్తాను. అది కాకుండా డీమ్డ్ అప్రూవల్ అని ఉంది . ప్రమాదం ఉంది అని గౌరవ సభ్యులు అప్పల సూర్యనారాయణ గారు చెప్పారు. లే అవుట్ విషయంలో ఎమ్‌టి కవర్ పంపితే డీమ్డ్ అప్రూవల్ వస్తే అన్యాయం జరుగుతుంది. ఇవ్వాళ ప్రతి ఒక్కరు తెలివిగల వారే. వారు క్రింది ఉద్యోగులకు పైసలు ఇచ్చి కాగితాలు పైకి పంపకుండా డీమ్డ్ అప్రూవల్ వస్తే ప్రమాదం జరుగుతుంది అని వెంకటేశ్వర్ గారు చెప్పారు. మరొక పక్క ఇండస్ట్రియలిస్టులకు అన్యాయం జరగకూడదు త్వరగా జరగాలి అన్నారు. So checks and counter checks పెట్టుకుంటూ time limit పెట్టుకుంటే ఉదాహరణకు for obtaining Permissions from Gram Panchayat, building permission licenses from the municipalities, we have fixed the time limit seven days. 7 రోజులలో కన్సర్న్డ్ అధారిటీస్ పంపకపోతే without raising any objection, for giving clearance deemed approval is given. డీమ్డ్ అప్రూవల్ ఇచ్చినా self certification అని కండిషన్ పెట్టాము. We have got certain set of provisions also. To

get clearance, the applicant has to abide by the prevailing acts. In case he has given any wrong declaration, he will be penalised as per the act. For giving false declaration, he will be penalised to that amount and action will be initiated as per the law. There is a provision to check and counter-check and also to prevent delays and simultaneously this nodal agency or the state level committee or the district level committee will pull up the concerned departments for not giving clearance within the stipulated time or for taking necessary action within the stipulated time. మిత్రులు నర్సింహయ్య గారిని అందుకే మహాను భావా మీ సిపిఎమ్ పార్టీ దేశంలో తిరిగి రండి, చైనా వెళ్లి రమ్మని బ్రతిమలాడుతున్నాము. వారు అక్కడకు వెళ్లి వస్తే అవగాహన అవుతుంది. వారు ఒక సామెత చెప్పారు. పెద్దలు రాఘవరెడ్డి గారు వారి స్థానం వీరికి ఇచ్చారు కాబట్టి సామెతలు, పిట్ట కథలు కూడా నేర్పి పంపినట్టున్నారు. 'వెన్నపూస తీయాలంటే వేలు వంకర పెడితే కాని రాదు' అన్నారు. ఆ వంకర తీయడం కోసమే deemed approval, check and counter checks provision పెట్టుకున్నాము. ఇంకో విషయం కూడా మీరు గుర్తించాలి. For everything there is check and counter-check. ప్రజల సేఫ్టీ విషయాలు, ప్రమాదకర విషయాలు ఏవైతే ఉన్నాయో In the interest of the society, we have not given deemed approval clause to them. We have also not given deemed approval for the Central Acts. For example, Pollution Control Board for which there is no deemed approval. It is only in the case of eight departments, permission from gram panchayat, building permission or licences from municipality, power feasibility certificate and sanction of power, license for possession and use of rectified spirit, registration of APGST, CST, water connection through Hyderabad Metro Water Supply and Sewerage Board.etc., for all this, the appropriate committee would allot a temporary number. Deemed approval would be given subject to the payment of required fee. Sanction of water supply by other agencies and license for procuring food grains, the deemed approval provision is there subject to the payment of required fee Only for these sections and for these departments, deemed approval provision is there. For other departments, for example permission from gram panchayat, seven days, approval for change of land use for industrial purpose, forty five days. There are other seventeen departments which at present taking a lot of time for giving clearance. Even for them, we have fixed a time limit for giving early clearance. In this regard, necessary notification, the government is going to place on the Table of the House, day after tomorrow. There are other nine Central Government Acts over which we don't have powers to over ride them or amend them. In this connection, already when we have requested the Government of India through an Executive Order, they have agreed for it and with their consent, necessary policy decision has been taken to hasten the process of giving clearances. My good friend, Sri K.R.Suressh Reddy just now said that why are you in haste? Sri K. Hari Babu also pointed out that what is necessity for brining in this Bill urgently and why cannot you wait for another month? మిత్రులు సురేష్ రెడ్డి గారు హరిబాబు గారు చెప్పారు. మై గుడ్ ఫ్రెండ్ నర్సింహయ్య గారు కూడా అన్నారు. ఇంత తొందరగా మీరు ఆర్డినెన్స్ తీసుకు రావలసిన అవసరం ఏమి వచ్చింది అన్నారు. మీరు అభ్యంతర పెట్టకపోతే తమరి ద్వారా వారిని అడగదలచుకున్నాను. వారికి ఇబ్బంది లేకపోతే చెబుతాను. ఇది తీసుకు వస్తే మీరు ఒక పక్క ఘోషిస్తున్నారు. బ్యూరోక్రటిక్ హర్డిల్స్ వల్ల ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఇబ్బంది కలుగజేస్తున్నారు అని చెప్పారు. ప్రొఫెషనల్ గ్రూప్స్‌తో, ఇండస్ట్రీస్‌తో ఇంటరాక్ట్ అయ్యి వారందరి అనుమతితో, సమ్మతితో ఈ సింప్లిఫికేషన్ ఆఫ్ ప్రొసీజర్స్ – ఉదాహరణకు వరల్డ్ బ్యాంక్ రిపోర్టు ఇచ్చినప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో పెట్టుబడులకు ఎందుకు వెనుకాడుతున్నారని అంటే సంవత్సరంలో 11 పర్యాయాలు ఇన్‌స్పెక్షన్ చేస్తున్నారు కాబట్టి అని చెప్పారు. Eleven times inspections are conducted over the industries. Eleven times, various departments are visiting each factory and that is causing a lot of harassment to the party. మరో పక్క పత్రికలలో మనం చూశాము. Inspections are for collections అని. ఇప్పుడు మిత్రులు నర్సింహయ్య గారు చెప్పారు. వేలు వంకర పెడితేనే వెన్న వస్తుందని. వేలు వంకర పెడితే కొర్రీ వేస్తే డబ్బులు వస్తే కాని ఆ వేలు వంకర పోదు అని అన్నారు. ఆ అనుమానం లేకుండా ఉండడానికి డీమ్డ్ అప్రూవల్ తీసుకు వచ్చాము. అదీ కాకుండా The main reason for bringing in this Bill is for monitoring purpose. ఉదాహరణకి హరిబాబు గారు చెప్పారు. కలక్టర్ గారు చైర్మన్ కావడం మూలాన ప్రతి జిల్లాలో ప్రతి నెలా మీటింగులు జరుగుతున్నాయా అన్నారు. When the State Investment Promotion Board puts up a note, the Commissioner of Industries and myself are regularly reviewing the situation every month as to how many applications are received, as to whether the SIPB is holding meetings or not every month and how many days are being taken for giving clearance by the concerned departments and whether there

is any delay in its process and so on and so forth. జాప్యం జరుగుతున్నది అన్నది కూడా క్లోజ్‌గా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. మానిటర్ చేయడం జరుగుతుంది. ఎక్కడైనా జాప్యం జరిగితే కలక్టర్‌కి వెంటనే లెటర్ పంపడం కూడా జరుగుతుంది. You have not held the SIPB meeting this month and as to why did you not hold a meeting? అని చెప్పి ఎక్స్‌ప్లనేషన్ కూడా కాల్‌ఫర్ చేయడం జరుగుతుంది అని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. కొందరు అన్నారు. 130 కమిటీలకు కలక్టర్ గారు ఛైర్మన్ గా ఉంటున్నారు కదా ఆయనకు ఓవర్ బరెన్డ్ అవుతుంది . సక్రమంగా సకాలంలో మీటింగ్స్ జరగవని చెప్పి The question is that you are having a notification. మీరు చూసుంటారు నోటిఫికేషన్‌లో. జిల్లా కమిటీలో కలక్టర్ ఛైర్మన్‌గా ఉండి for eight other departments also they are members of the committee along with the industrialists also. When the other departments are there, a man who chairs should have the stature of dictating terms and instructions to these departmental heads and that is why we have felt that if it is under the chairmanship of the District Collector, proper communication will be there and also a proper authority will be there to get necessary clearance అని చెప్పి పెట్టడం జరిగింది అని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఈ నాడు మీరు చెప్పారు. 4 విండోస్ ఎందుకు పెట్టారు అన్నారు. ఇవ్వాళ మొత్తం తీసుకు వచ్చి ఎంపవర్డ్ కమిటీల దగ్గర పెడితే The Empowered Committee is an appellant authority which takes policy decisions at state level, to a certain extent they cannot diversify the interests of the state. As a result, there is heavy work load on the part of the Empowered Committee.

సా. 6.10

ఇలాంటి దశలో జిల్లా స్థాయిలో కోటి రూపాయల వరకు పెట్టాము. ఈనాడు నోడల్ ఏజెన్సీ ఇండస్ట్రీస్ స్టేట్ లెవల్ కమిటీలు కూడా ఇన్వెస్టిమెంట్స్ అన్నీ కూడా రిజిస్ట్రేషన్స్ పెట్టాము. స్టేట్ లెవల్ కమిటీలో కూడా 10 మంది సభ్యులు వున్నారు. ఇందులో సంబంధిత డిపార్ట్‌మెంట్స్ also members of that Committee. I don't know why the Hon'ble Members have seen it. For example, the District Level Committee consists of the GM, Industries Center, the Branch Manager, APSFC, the Deputy Chief Inspector of Factories, Environmental Engineer, A.P.P.C.B., S.E. of Power Distribution Company, the District Panchayat Officer, the Regional Deputy Director of Town and Country Planning and the Representative of Industries Association. At the State Level Committee, if you see, the MD, APSFC, Director of Factories, Member Secretary, PCB, Additional Secretary or Joint Secretary, Energy Department, Commissioner, Panchayatraj Department, Additional Commissioner or Joint Secretary, Municipal Administration, Secretary to Chief Commissioner of Land Administration, Additional Director of Industries, FAPSI, Federation of CII, these are the Members. That is why we have said that the registration will be at the district level committee. Now you are asking about all these Special Committees. For example, Special Economic Zone is there. If you see the enactment, it is very clear. I don't know as to why my good friend Sri K.R.Suresh Reddy has got this doubt. The Government may by notification constitute the Special Single Window Clearance Committees for any specified purpose, for specified areas and for specified sectors and delegate to them such powers and functions of the government to them as they deem fit. The Special Committee shall consist of such member or members of whom shall be nominated by a notification by the Chairman or by the Government. Now with these objectives in mind, the main Act will be fulfilled. For example, pharmacy is there, apparel park is there and special economic zone is there and I.T. is also there which have got their own specified areas. Therefore, a provision is created in Special Committees wherein you can have a Special Clearance Committee and finalise the things. That is our intention.

SRI K.R.SURESH REDDY: What about the Empowered Committee?

